18-10Pg1exHMNWJQE:Layout 1 10/18/22 12:11 AM Page 1



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM, VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

18-10-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 258, పేజీలు : 10+6 వెల : 6.50

ప్రపంచ సుందరీమణుల్లో టాప్-9 దీపికా పదుకొనె



2లో

## కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలో 96% పోలింగ్

ఎఐసిసి కార్యాలయానికి బ్యాలట్ బాక్సులు తరలింపు

ఢిల్లీలో ఓటువేసిన సోనియా, మన్మోహన్, ప్రియాంక

కర్ణాటకలో రాహుల్, ఖర్గే, కేరళలో శశిథరూర్

19న ఫలితం వెల్లడి



ఓటు వేస్తున్న సోనియా



మల్లికార్జున్ ఖర్గే



శశిథరూర్



రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ జాతీయ అధ్యక్ష ఎన్నికల పోలింగ్ ముగిసింది. సోమవారం ఉదయం 10 గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం 4 గంటలకు ప్రశాంతంగా ముగిసింది. ఢిల్లీలోని ఎఐసిసి ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌తోపాటు వివిధ రాష్ట్రాల్లో ఏర్పాటు చేసిన 63 పోలింగ్ కేంద్రాల్లో 9000మందికి పైగా డెలిగేట్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాంగ్రెస్ అధ్యక్ష స్థానానికి జరుగుతున్న ఈ ఎన్నిక ద్వారా ఆ పార్టీలో ఓ కొత్త శకం ప్రారంభమైనట్లే. 25 ఏళ్ల తర్వాత గాంధీయేతర కుటుంబానికి చెందిన వ్యక్తి ఆ పార్టీకి అధ్యక్షుడు కానున్నారు. మల్లికార్జునఖర్గే, శశిథరూర్‌లు అధ్యక్ష స్థానానికి పోటీ పడిన విషయం తెలిసిందే. ఈ ఎన్నిక విషయంలో ఇరువురి నుంచీ చెప్పుకోదగిన ఫిర్యాదులుగానీ, ఆరోపణలుగానీ లేకుండానే పోలింగ్ జరిగింది. బ్యాలెట్ బాక్సుల్లో ఫలితం నిక్షిప్తమై ఉంది. ఈ నెల 19న కౌంటింగ్ జరగనున్నది. అదే రోజు ఫలితం వెలువడుతుంది.
అధ్యక్ష స్థానానికి పోటీపడిన కర్ణాటక సీనియర్ నేత ఖర్గే బెంగళూర్‌లోనూ, శశిథరూర్ కేరళలోనూ తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. సోనియాగాంధీ, ప్రియాంకగాంధీ, మన్మోహన్‌సింగ్, చిదంబరం, జైరామ్ రమేశ్‌వంటి పలువురు సీనియర్ నేతలు ఢిల్లీలోని ఎఐసిసి కార్యాలయంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. భారత్ జోడో యాత్రలో ఉన్న రాహుల్ గాంధీ కర్ణాటక బళ్లారిలోని క్యాంప్‌లో తన ఓటు వేశారు. ఆయా రాష్ట్రాల్లో పిసిసి అధ్యక్షులు, మిగతా డెలిగేట్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ అత్యంత ప్రశాంతంగా, పారదర్శకంగాజరిగిందని, ఎలాంటి ఫిర్యాదులు ≫2



'సుప్రీం' సిజెగా నియమితులైన చంద్రచూడ్

## 'సుప్రీం' చీఫ్ జస్టిస్‌గా చంద్రచూడ్ నియామకం

ఆమోదముద్ర వేసిన రాష్ట్రపతి ముర్ము

నవంబర్ 9న బాధ్యతల స్వీకరణ

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** డాక్టర్ జస్టిస్ డివై చంద్రచూడ్ భారత 50వ ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం ఆయన నియామకానికి ఆమోదముద్ర వేసారు. కేంద్ర న్యాయశాఖమంత్రి కిరెన్ రిజిజు జస్టిస్ చంద్రచూడ్ నియామకాన్ని వెల్లడించారు. వచ్చేనెల 9వ తేదీ ఆయన బాధ్యతలు స్వీకరిస్తారు.ప్రస్తుత జస్టిస్ యుయు లలిత్ అంతకుముందు రిటైర్ అవుతున్నారు. కొత్త న్యాయమూర్తికి రెండేళ్ల పదవీకాలం ఉంది. 2024 నవంబరు 11వ తేదీ వరకూ ఆయన సర్వీసు కాలం ఉన్నట్లు కేంద్ర న్యాయశాఖ తెలిపింది. జస్టిస్ లలిత్‌ఒక్కరే అత్యంత స్వల్ప పదవీకాలంలో చీఫ్‌జస్టిస్‌గా ≫2

## మాట తప్పం-మడమ తిప్పం

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం, రైతులకు భారీగా పెట్టుబడి సాయం: సిఎం జగన్



సోమవారం నంద్యాలజిల్లా ఆళ్లగడ్డ పట్టణంలో వైఎస్ఆర్ రైతుభరోసా నగదును జమ చేస్తున్న సిఎం జగన్

**నంద్యాల, అక్టోబరు 17ప్రభాతవార్త:** రాష్ట్రంలో కరువుకాటకాలు లేకుండా దేవుడి దయతో మీఅందరి చల్లని అశీస్సులతో ఈప్రభుత్వాన్ని మూడు సంవత్సరాల నాలుగు నెలల్లో కోట్లాది రూపాయల సంక్షేమ పథకాలకు ఖర్చుచేసిన ఏకైక ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని రైతు సంక్షేమం కోసమే ఈ ప్రభుత్వం పనిచేస్తుందని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ పట్టణ బహిరంగసభలో ఆయన మాట్లాడారు. ఆళ్లగడ్డకు విచ్చేసిన ముఖ్యమంత్రి ప్రత్యేక కాన్వాయ్‌కి ఇరువైపుల రహదారి వెంట పెద్ద సంఖ్యలో వేచివున్న ప్రజలు అభివాదం చేశారు. ముఖ్యమంత్రి ఆళ్లగడ్డకు రావడంతో నియోజకవర్గంలోని చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి ముఖ్యమంత్రిని చూసేందుకు ఉత్సాహం చూపారు. దారిపొడుగునా ప్రజలకు జగన్‌మోహన్‌రెడ్డి నవ్వుతూ నమస్కరిస్తు కాన్వాయ్‌లో ముందుకు సాగడంతో ప్రజలు కూడ ప్రతినమస్కారం చేస్తు ఆనందం వ్యక్తం చేశారు. సభా ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ మాట్లాడుతూ రైతులకు పెట్టుబడి సాయం అందించడం చాల సంతోషంగా ఉందని పేర్కొన్నారు. జిల్లాలో సహజ ఖనిజ వనరులు, తాగు, సాగునీటి వనరులు, ప్రాజెక్టులు రిజర్వాయర్లకు పుట్టినిల్లు నంద్యాల జిల్లా అని కొనియాడారు. రైతు భరోసా కింద ఏటా రూ.13,500లు అర్హులైన రైతులకు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం ఇదే అన్నారు. ఎమ్మెల్యే బిజేంద్రారెడ్డి మాట్లాడుతూ అన్నదాతకు అన్నివిధాలుగా అండగా ఉంటూ ప్రతివిషయంలో వారిని చేయిని పట్టుకొని నడిపిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఏ రైతు అప్పులపాలు కాకూడదని గొప్ప అలోచనతో వైయస్ఆర్ రైతుభరోసా పథకాన్ని ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారన్నారు. పంటకు గిట్టుబాటు ధర కల్పించి మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన సరుకును వారికి 45 రోజుల్లో రైతుల ఖాతాల్లో సొమ్ము జమచేస్తున్నామంటే అది వైయస్ జగన్‌తోనే సాధ్యమన్నారు. ఈసందర్భంగా ఆయన పట్టణంలోని పలు సమస్యలను, ఖర్చుల వివరాలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తెచ్చారు. రైతులు దస్తగిరి, నాయక్‌లు రైతు భరోసా గురించి ఉద్రేకభరితంగా మాట్లాడి వచ్చిన అతిథులను ముఖ్యమంత్రి మనసును చూరగొనే విధంగా మాట్లాడడం విశేషం. వారు ఇరువురు ప్రభుత్వంచే అందుకున్న సొమ్ము వివరాలను ఆరోగ్యశ్రీని, ఒంటరి మహిళ పెన్షన్‌ను, పంట ఈకెవైసి వివరాలను తెలిపి సభికులను కూడా అకట్టుకున్నారు.

**రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుటుంది : వ్యవసాయశాఖ మంత్రి:** రాష్ట్ర ప్రభుత్వం రైతన్నకు అండగా నిలబడేదానికి రైతుభరోసా కార్యక్రమాన్ని మేనిఫెస్టోలో ప్రకటించిన దాని కంటే కూడా రూ.1000లు అదనంగా కలిపి సంవత్సరానికి రూ.13500లు రైతు భరోసా, పిఎం కిసాన్ పథకాన్ని అమలుచేస్తు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అని రాష్ట్రవ్యవసాయ శాఖమంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమ ≫2

## తిరుమలలో రోజుకు 20 వేల టోకెన్లు! త్వరలోనే సామాన్య భక్తులకు టైమ్‌స్లాట్

3లో

## 'సుప్రీం'లో చుక్కెదురు..

ఎన్జీటి తీర్పుతో రాష్ట్రం రూ.250 కోట్ల పరిహారం చెల్లించాల్సిందే

**విజయవాడ,అక్టోబరు17ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. పోలవరం, పురుషోత్తమపట్టణం, పట్టిసీమప్రాజెక్టుల నిర్మాణంపై ఎన్జీటీ సంయుక్త కమిటీ విధించిన నష్టపరిహారాన్ని వెంటనే జమ చేయాలని సోమవారం సుప్రీం కోర్టు ఆదేశించింది. గతంలో ఎన్జీటీ ఇచ్చిన తీర్పులో అన్ని అంశాలను యథాతథంగా అమలు చేయాల్సిందేనని స్పష్టం చేసింది.దాదాపు రూ.250 కోట్ల పరిహారంపై తదుపరి విచారణ కొనసాగిస్తామని తెలిపింది.అప్పటి వరకు ఎన్జీటీ తీర్పులోని అన్ని అంశాలను అమలు చేయాలని సూచించింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో పర్యావరణ అనుమతుల ఉల్లంఘనపై ఏపీ ప్రభుత్వానికి జరిమానావిధిస్తూ ఇటీవలఎన్జీటీ తీర్పు ఇచ్చింది. పురుషోత్తం పట్నంకు రూ.2.48 కోట్లు, పట్టిసీమకు రూ.1.90కోట్లు పరిహారం చెల్లించాలని ఆదేశించింది,ఎన్జీటీ తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఈ అప్పీల్‌పై సుప్రీం కోర్టు విచారణ జరిపింది.ఎన్జీటీ తీర్పు సహేతుకంగా లేదని,తాము ఎటువంటి నిబంధనలను అతిక్రమించలేదని ఏపీ ప్రభుత్వం తరుపున న్యాయవాది కోర్టులో ≫2

## కృష్ణా బోర్డు చర్చలకు హాజరుకాని ఎపి, టిఎస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్17:** ఎలాంటి చర్చ లేకుండానే కృష్ణా నదీ యాజమాన్య బోర్డు జలాశయాల పర్యవేక్షక కమిటీ సమావేశం అర్ధాంతరంగా ముగిసింది. కెఆర్ఎంబీ సభ్యుడు రవి కుమార్ పిళ్లై ఆధ్వర్యంలో జలసౌధలో కమిటీ ఐదో సమావేశం జరిగింది. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ అధికారులు ఈ సమావేశానికి హాజరు కాలేదు. శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో జల విద్యుత్ ఉత్పత్తి కోసం మార్గదర్శకాలు, వరద జలాల లెక్కలు, రూల్ కర్వ్‌కు సంబంధించిన నివేదికను ఖరారు చేసి సంతకాలు చేసేందుకు గతంలోనే ఆర్ఎంసీ సమావేశాన్ని ఏర్పాటు చేసినప్పటికీ వివిధ కారణాల రీత్యా సమావేశం వాయిదా పడుతూ వచ్చింది. తాజాగా ఆర్ఎంసీఐదో సమావేశాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ≫2

## రైతులేనిదే అభివృద్ధి అసాధ్యం



ఏలూరులో సోమవారం కిసాన్ సమృద్ధి కేంద్రం ప్రారంభ సభలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

రైతు సంక్షేమంపై ప్రత్యేక దృష్టిసారించిన పిఎం

ఎరువుల సరఫరాలో బస్తాకు రూ.2,500 సబ్సిడీ ఇస్తున్న కేంద్రం

ఏలూరులో పిఎం కిసాన్ సమృద్ధి కేంద్రం ప్రారంభోత్సవంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**ప్రభాతవార్త-ఏలూరు:** రైతులు లేనిదే దేశాభివృద్ధి సాధ్యంకాదని, రైతు సంక్షేమంపై దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధిశాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. రైతులు పంట దిగబడిలో ఆర్థికంగా స్థిరత్వం సాధించాలంటే భూసార పరీక్షలు ఆధారంగా పంట వేయాలని సూచించారు. రైతుల మేలు కోరి బిజెపి ప్రభుత్వం ఒకఎరువుల బస్తాకు రూ.2,500లు వరకు సబ్సిడీ అందజేస్తుందన్న విషయాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తించాలన్నారు. పిఎం కిసాన్ ద్వారా ఏడాదికి రూ.6 వేలు నేరుగా రైతుల బ్యాంకు అకౌంట్లలోకి జమ చేయడం జరుగుతుందన్నారు. రైతులు లేని రాజ్యం లేదని, గ్రామ రాజ్యం లేకుండా రామరాజ్యం సాధ్య పడదనే విధానంతోనే పిఎం మోడీ రైతులకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు. దేశవ్యాప్తంగా వున్న 2.70 లక్షల ఎరువుల దుకాణాల్లో కూడా రానున్న రోజుల్లో పిఎం కిసాన్ సమృద్ధి కేంద్రాలుగా రైతులకు పూర్తి స్థాయిలో అందుబాటులో వుంచేందుకు కేంద్రం అన్ని చర్యలు తీసుకుందన్నారు. సోమవారం ఏలూరు జిల్లా కేంద్రమైన ఏలూరు నగరంలో పిఎం కిసాన్ 12వ విడత నిధులు వర్చువల్ ప్రారంభోత్సవం, ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి 600 కేంద్రాల ప్రారంభోత్సవం, వన్‌నేషన్ వన్ ఫెర్టిలైజర్‌ను ప్రారంభించే కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ సాంకేతికతతో అభివృద్ధి సాధ్యపడినా ఆకలి తీరదని, మనిషి ఆకలి తీర్చడానికి రైతు తన చెమటను కష్టంగా మార్చి పంట పడిస్తేనే ఆకలి తీరుతుందనే విషయాన్ని గమనించాలన్నారు. ఎంత కష్టం వచ్చినా మట్టిని నమ్ముకునే రైతు మనందరి కోసం దుక్కి దున్ని పంట పండిస్తారన్నారు. కరోనా సమయంలో ప్రజలందరూ ఇంట్లో కూర్చుని వుంటే ప్రజల కడుపు నింపడానికి రైతులు మాత్రం పంట పండించారన్నారు. రైతుల అభివృద్ధి కోసం మోడీ సర్కార్ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత 508 లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యాన్ని రైతుల ≫2

## పెట్టుబడిదారీ శక్తులపై పోరాటం

సిపిఐ జాతీయసభలో పలువురు వక్తలు: రాష్ట్రంలో పోలీసు పాలన సాగుతోంది: నారాయణ

**విజయవాడ,అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** దేశీయంగాను, అంతర్జాతీయంగాను సామ్రాజ్యవాదం,మతత్వం,పెట్టుబడిదారి శక్తులపై సంఘటిత పోరాటం సాగాల్సి ఉందని భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సభలు పిలుపునిచ్చాయి,సిపిఐ 24వ జాతీయ మహాసభలు విజయవాడలో జరుగుతున్నాయి.గురుదాస్ గుప్తా (ఎస్ఎస్ కన్వెన్షన్‌సెంటరు)లో ప్రతినిధుల సభలు అంతర్భాగంగా జరుగుతున్నాయి.నాలుగవ రోజుకు చేరుకున్న ఈ సభల్లో 16 దేశాలకు చెందిన 17 మంది విదేశీ ప్రతినిధులు అంతర్జాతీయంగా నెలకుని ఉన్న పరిస్థితులు,అమెరికన్ సామ్రాజ్యవాద విధానాలతో అభివృద్ధి చెందుతున్న దేశాలకు కలుగుతున్న నష్టం



సీపీఐ జాతీయసభలో ప్రసంగిస్తున్న విదేశీ పార్టీ ప్రతినిధి

తది తరంశాలపై ఉద్వేగ భరిత ప్రసంగాలు చేస్తున్నారు.భారత్ దేశంతో చైనా మెరుగ్గా సంబంధాలను కొనసాగిస్తుందని చైనా నుంచి వచ్చిన కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధులు తెలిపారు.త్వరలో తమ దేశం అంతర్జాతీయంగా అత్యాధునిక సోషలిస్టుగా ఆవిర్భవించేందుకు ప్రణాళికలు ≫2



సోమవారం గన్నవరం విమానాశ్రయంలో పవన్, నాదెండ్ల

## ఇదేనా ప్రజాస్వామ్యం?

కాపాడాల్సినవారే కాలరాస్తారా!

విజయవాడలో మీడియాతో పవన్

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు, ఇతరనేతలతో సమాలోచనలు

**విజయవాడ,అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పోలీసులపై తమకు ఎలాంటి వ్యతిరేకత లేదని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ స్పష్టం చేసారు.వైకాంగ్రెస్‌పై తాము విధానసరమైన పోరాటం మాత్రమే చేస్తున్నామన్నారు.అయితే రాష్ట్రంలో ప్రభుత్వం ఆలోచన విధానం సరిగ్గాలేదన్నారు.ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారు.అధికార పార్టీ వాళ్ళు,రెచ్చగొట్టి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే భావ స్వేచ్ఛ,తమ కార్యకర్తలు నినాదాలు చేస్తే అరెస్టులు,హత్యాయత్ననేరాలా అని ప్రశ్నించారు. జనసేన రాష్ట్రకార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ విశాఖ పరిణామాలపై న్యాయపోరాటం చేస్తాం,కార్యకర్తలను విడిపించుకుంటామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు. విశాఖలో తమ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టారన్నారు.ఏకంగా పలువురిపై హత్యాయత్న కేసులు పెట్టి బయపెట్టే ప్రయత్నం చేసారు.తమ పార్టీ కార్య కర్తలు 115మంది కేసులు పెట్టారన్నారు.వారిలో అందరిని విడిపించామన్నారు. కొందరు ≫2

## ఎంపి నామాకు ఇడి షాక్

ఆయన కుటుంబానికి చెందిన రూ.80.66 కోట్లు జప్తు

ఆరు డొల్ల కంపెనీలకు నిధుల మళ్లింపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్17:** టిఆర్ఎస్ ఎంపీ నామా నాగేశ్వరరావుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) షాక్ ఇచ్చింది. ఆయన కుటుంబానికి చెందిన 80.66 కోట్లను జప్తు చేసింది. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లోని మధుకాన్ గ్రూప్ ప్రధాన కార్యాలయంతో పాటు హైదరాబాద్, ఖమ్మం, ప్రకాశంజిల్లాలోని 28 స్థిరాస్తులను అటాచ్ చేసింది.రాంచీ ఎక్స్‌ప్రెస్ హావే పేరిట నామా నాగేశ్వరరావు రుణాలు తీసుకొని దారి మళ్లించారని ఈడీ ఆరోపించింది. సుమారు రూ.361.92 కోట్లు నేరుగా మళ్లించినట్లు గుర్తించామని పేర్కొంది. నామా నాగేశ్వరరావు, నామా సీతయ్య ఆధీనంలో ఆరు డొల్ల కంపెనీలు ఉన్నట్లు ఈడీ వెల్లడించింది. రుణాల పేరిట మోసం చేసిన కేసులో గతంలో నామాకు చెందిన రూ.73.43 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసిన విషయం తెలిసిందే.

18-10Pg2exHMNWJQE :Layout 1 10/18/22 12:11 AM Page 1






బళ్లారి సమీపంలోని సంగనకల్లు బూత్‌వద్ద ఓటు వేయడానికి క్యూలో నిలబడిఉన్న రాహుల్

# సంగనకల్లు బూత్‌లో ఓటువేసిన రాహుల్

**బళ్లారి, అక్టోబరు 17:** ఏఐసిసి అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి సోమవారం జరిగిన పోలింగ్‌లో రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్రలోనే తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.కర్ణాటకలోని బళ్లారి సమీపంలోని సంగనకల్లు వద్ద ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్‌లో ఆయన ఓటువేసారు. ఒక కంటైనర్‌ను పోలింగ్‌బూత్‌గా ఏర్పాటుచేసారు. సుమారు 53 మంది ఓటర్లు రాహుల్‌గాంధీతో పాటు ఓటుహక్కు వినియోగించుకున్నారు. మొబైల్ మీటింగ్‌రూమ్ కంటైనర్‌ను పోలింగ్‌కేంద్రంగా మార్చి పోలింగ్ నిర్వహించారు. జాతీయ కోశాధి నేటర్ దిగ్విజయ్‌సింగ్; ఏఐసిసి ప్రధాన కార్యదర్శి రణదీప్ సూర్జేవాలా, కాంగ్రెస్ సీనియర్‌నాయకుడు జైరామ్‌రమేష్, లోక్‌సభ సభ్యుడు డికె సురేష్, అఖిలభారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నెట్టా డిసౌజా, కన్నయ్యకుమార్ తదితరులు సంగనకల్లు లోనే ఓటువేసారు. లోక్‌సభ సభ్యుడు కిరణ్ మూణుసామి రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించారు. మరో ఎంపి జోతీమణి పోలింగ్‌కేంద్రం మొత్తం ఇన్‌ఛార్జిగా వ్యవహరించారు. ఓటువేసిన తర్వాత బళ్లారి ఎమ్మెల్యే బి.నాగేంద్రతో కలిసి కౌల్‌బజార్‌లో ఉన్న జీన్స్ రెడీమేడ్ ఉత్పత్తులయూనిట్లను సందర్శించారు. ఇంటివద్దనేఉంటూ జీన్స్ కుదుతున్న ఇద్దరు మహిళలతో ఈసందర్భంగా ముఖాముఖి నిర్వహించారు. వ్యాపారంలో ఎదురయ్యే సమస్యలను అడిగితెలుసుకున్నారు. రామెటీరియల్ కొనుగోలు, జీన్స్ ఉత్పత్తి వ్యయం, లాభాల మార్జిన్, రోజుకు ఎన్ని జీన్స్ కుడతారు. వారి నెలవారీ ఆదాయం ఎంతేవరకు ఉంటుందనేది అడిగి తెలుసుకున్నారు. బళ్లారిలోని జీన్స్‌ఉత్పత్తి క్లస్టర్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని, బ్యాంకింగ్, ఆర్థికసాయం, మౌలికవసతుల అభివృద్ధి, శిక్షణ సౌకర్యాలు, ఇతర పాలసీ ముఖ్యాంశాలను ఆయన ముందరోజే సంబంధిత వర్గాలతో చర్చించారు.

# 96% పోలింగ్

≫ రాజీలని కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల అథార్టీ చైర్మన్ మధుసూదన్‌మిస్త్రీ తెలిపారు. ఎన్నిక ప్రక్రియ తనకు పూర్తి సంతృప్తినిచ్చిందన్నారు. ప్రాథమిక అంచనాల ప్రకారం 95.78 శాతంమంది డెలిగేట్లు తమ ఓటు హక్కు వినియోగించు కున్నారని మిస్త్రీ ప్రకటించారు. అర్హులైన ఓటర్ల సంఖ్య 9915 కాగా, వారిలో 9500మంది ఓటు వేసినట్లు ఆయన తెలిపారు.

**విభేదాలకు తావివ్వని ఖర్గే, థరూర్**

ప్రచారం కోసం ఆయా రాష్ట్రాల్లో తిరుగుతున్నపుడు స్థానిక నేతలు తనకు సహకరించలేదంటూ ఒకింత అలకబూనిన శశిథరూర్ పార్టీ అధినాయకత్వంపై మాత్రం ఎలాంటి విమర్శలూ చేయకపోవడం గమనార్హం. తాను ఎవరి తరఫునా ప్రచారం చేయనని సోనియా ముందే హామీ ఇవ్వడమేగాక, అందుకు కట్టుబడి ఉన్నట్లర్థమవుతోంది. దాంతో, థరూర్ అధిష్ఠానంపై ఎలాంటి విమర్శలూ చేయలేదని చెప్పొచ్చు. కిందిస్థాయి పార్టీ నాయకత్వాన్ని కూడా ఎవరి తరఫునా ప్రచారం చేయొద్దంటూ అధిష్ఠానం ఆదేశించింది. రాష్ట్రాలకు అభ్యర్థులు ప్రచారానికి వచ్చినపుడు..వారికి అవసరమైన ఏర్పాట్లు చేయడానికే పిసిసి చీఫ్‌లు పరిమితం కావాలని అధిష్ఠానం స్పష్టం చేసింది. పార్టీ పదవుల్లో ఉన్నవారు ప్రచారంలో పాల్గొంటే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

ఖర్గే, థరూర్‌ల ప్రచారంకూడా హుందాగా సాగింది. తమ ప్రత్యర్థిపై ఘాటు విమర్శలేవీ చేయకుండా ఇద్దరూ సంయమనంపాటించారు. పార్టీలోని ముగ్గురు అగ్ర నేతల్లో ఖర్గే ఒకరని థరూర్ ప్రశంసించారు కూడా. మరోవైపు థరూర్ తనకు సోదర సమానుడని, విద్యాధికుడని ఖర్గే కొనియాడారు. ముఖ్య నేతల మద్దతును తాను కోరుకోలేదని, కార్యకర్తలే తన బలమని థరూర్ ప్రచారం సాగించారు. అందర్నీ కలుపుకొని పోతానని, తనకు సుదీర్ఘ అనుభవమున్నదని ఖర్గే చెప్పుకున్నారు. ఓటింగ్‌కు ముందు కూడా ఖర్గే, థరూర్‌లు ఫోన్‌లో ఒకరికి ఒకరు అభినందనలు తెలుపుకున్నారు. ఎవరు గెలిచినా, ఎవరుఓడినా పార్టీ కోసం ఐక్యంగా పని చేస్తామని థరూర్ స్పష్టం చేశారు.

**ఖర్గే గెలుపు నల్లేరు మీద నడకకే..**

అధ్యక్ష ఎన్నికకు సంబంధించి రాష్ట్రాల నుంచి వస్తున్న బ్యాలెట్ బాక్సులను ఢిల్లీలోని ఏఐసిసి కార్యాలయంలో భద్రపరుస్తున్నారు. సీల్ చేసిన బ్యాలెట్ బాక్సులను ఈ నెల 19నపోలింగ్ ఏజెంట్ల సమక్షంలో తెరిచి లెక్కించనున్నారు. అయితే, లెక్కింపుకు ముందే బ్యాలెట్‌పత్రాలన్నిటినీ ఒకే కుప్పగా [illegible] దాంతో, ఏ రాష్ట్రం నుంచి ఎవరికి ఎన్ని ఓట్లు పడింది తెలిసే అవకాశం లేదు. పార్టీ అధిష్ఠానం ఏ అభ్యర్థికీ ప్రత్యక్ష మద్దతు ప్రకటించలేదు. కానీ,ఖర్గేవైపు అధిష్ఠానం సానుకూలంగా ఉన్నారన్న టాక్‌ఉంది. దాంతో, వారి అనుయాయులంతా అధిష్ఠానం స్వయంగా చెప్పకపోయినా.. ఖర్గేకే ఓటు వేసి ఉంటారని, దాంతో ఖర్గే విజయం నల్లేరుమీద నడకేనని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఏది ఏమైనా ఈ నెల 19న కాంగ్రెస్ అధ్యక్షుడు ఎవరన్నది అధికారికంగా తేలిపోనున్నది.

# ప్రపంచ సుందరీమణుల్లో టాప్-9 దీపికా పదుకొనె

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** ప్రపంచంలోనే అత్యంత అందమైన మహిళగా జోడీకమార్ గుర్తింపు పొందింది. భారతీయనటి దీపికా పదుకొనె ఒక్కరే ప్రపంచ అందగత్తెల్లో చోటుసంపాదించారు. బియాన్స్, కిమ్ కర్దర్షియాన్‌తో టాప్ పదిలోకి వచ్చేసారు. బ్రిటన్‌కు చెందిన ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ జూలియన్ డి సిల్వా తాజాగా అందమైన మహిళల వివరాలను ప్రకటించారు. పురాతన గ్రీకుటెక్నిక్‌లకు అధునాతన కంప్యూటరైజ్డ్ మ్యాపింగ్ సాంకేతికత జోడించి, గోల్డెన్ రేషియో ఆఫ్ బ్యూటీని జోడించి డిసిల్వా మహిళలకు స్థానాలు కేటాయిస్తుంటారు. దీపికా పదుకొనె తొమ్మిదవ స్థానాన్ని సాధించింది. జెండయా, బెల్లా హడిడ్, జోడీకమార్ మొదటిస్థానంకోసం పోటీపడ్డారు. జోడీకమార్ మొదటిస్థానంలో రాగా జెండయా, బెల్లా హడిడ్ రెండుమూడుస్థానాల్లో ఉన్నారు. ముఖ కవళికలు, భౌతికరూపం అన్నీ చూసిన తర్వాత ర్యాంకులను డిసిల్వా కేటాయిస్తుంటారు. జోడీ కమార్ 98.7 పాయింట్లు స్కోరుసాధించింది. కచ్చితమైన ముఖాకృతికి కేవలం 1.3శాతం దూరంలోనే ఉండిపోయింది. జెండయా 94.37శాతం, బెల్లా హడిడ్ 94.35, బియాన్స్ 92.44 శాతం, అరియానా గ్రాండే 91.81శాతం, టేలర్‌స్విఫ్ట్ 91.64, జోర్డాన్ 31.39, కిమ్ కర్దర్షియాన్ 91.28, దీపికా పదుకొనె 91.22శాతం, హోయాన్‌జంగ్ 89.63శాతం స్కోరుతో టాప్‌టెన్‌స్థానాలు దక్కించుకున్నారు.



సోమవారం గుజరాత్‌లోని గాంధీనగర్‌లో రాష్ట్రీయ విశ్వవిద్యాలయం విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేస్తున్న రక్షణమంత్రి రాజ్‌నాథ్

# మాట తప్పం - మడమ తిప్పం

≫వారం సభా ప్రాంగణంలో కాకాని గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు ఒక్కరూపాయి కూడ చెల్లించాల్సిన అవసరం లేకుండా భీమా సొమ్ముతో పాటు పెట్టుబడికి కూడ ప్రభుత్వమే భరించి రైతాంగానికి అండగా నిలబడిందన్నారు. రైతు భరోసా కేంద్రాలను కొత్త కాన్సెప్ట్ రూపంలో పరిచయం చేసిన వ్యక్తి మన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారన్నారు. రైతులు ఎటువంటి పొరపాటు చేయకుండా ఈక్రాఫ్ బుకింగ్, ఈకెవైసి, రైతులకు ఇచ్చే ఎరువులు, విత్తనాలు, ఉత్పాదకాలు వంటి పరీక్షించడానికి ప్రభుత్వం ల్యాబ్‌లను ఏర్పాటు చేసిందన్నారు. ఏపీలోనే 147 నియోజకవర్గ స్థాయిలో 13 జిల్లాల్లో రైతు పరీక్షాకేంద్ర ల్యాబ్‌లను ఏర్పాటు చేశామన్నారు. రైతులతో వ్యవసాయ సలహామండలిని ఏర్పాటు చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదే అన్నారు. 2019-2022 వరకు రూ.5.48 వేల కోట్లు వ్యవసాయ రంగానికి రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. 2023 సంవత్సరానికి ఒకలక్షా 69 కోట్లు రూపాయలు రుణాలు ఇవ్వబోవడం జరిగిందన్నారు. వైయస్ఆర్ యంత్రపరికాల కింద ఇప్పటికి దాదాపుగా రూ.692 కోట్లు ప్రభుత్వం ఇచ్చిందన్నారు. గత ప్రభుత్వం రైతుల పేరిట దోచుకుందని విమర్శించారు. భారతదేశంలోనే కాదు ప్రపంచంలో ఎక్కడాలేనటువంటి కార్యక్రమాలు రైతులకు అమలుచేస్తున్నారని అస్ట్రేలియా ప్రతినిధులు కొనియాడినట్లు వ్యవసాయశాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి సభకు వివరించారు.

# పెట్టుబడిదారీ శక్తులపై పోరాటం

≫ రూపకల్పన చేస్తోందన్నారు.ఆసియా ఉపఖండంలో మతతత్వశక్తులను పారద్రోలేందుకు బంగ్లాదేశ కమ్యూనిస్టుపార్టీ కృషి చేస్తున్నారని ఆ దేశ కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు మహమ్మద్‌షా ఆలం తెలిపారు. క్యూబా కమ్యూనిస్టు పార్టీ నాయకుడు అలుగ్జాం డిరియా సిమాన్ కాన్ మారిన్ మాట్లాడుతూ అమెరికా పెత్తందారితనాన్ని సహించేది లేదన్నారు.తమ దేశంపై అమెరికా సాగిస్తున్న ఆర్థిక దిగ్బంధనాలను, ఆంక్షలను తిప్పికొడతామన్నారు.పెట్టుబడిదారి విధానాలపై రాజీలేని పోరాటం సాగిస్తామని ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ నాయకురాలు లీ గౌరెరెక్ మెలిని స్పష్టం చేసారు. సోషలిస్టు సమాజ ఆవిర్భావానికి రష్యా మద్దతును ఇస్తోందని ఆ దేశ కమ్యూనిస్టు పార్టీ నేత రోమన్‌కోనోనెన్‌కో తెలిపారు. ప్రపంచ శాంతి లక్ష్యంగా కొరియా వర్కర్స్ పార్టీ కృషి చేస్తోందని ఆ పార్టీ కొరియాదేశ నేత చోహుయ్ చోల్ తెలిపారు.మోదీ హయంలో దేశ ఆర్థిక వ్యవస్థ విచ్ఛిన్నం, భూకుంభకోణంపై సీబీఐతో దర్యాప్తు జరిపించాలని భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ డిమాండ్ చేసారు. విశాఖ గర్జన ఒక అట్టర్‌ప్లాప్ షో అన్నారు.విశాఖలో విషసంస్కృతికి బీజం వేస్తోందని ఆరోపించారు.జాతీయ కార్యదర్శి అమర్‌జీత్ కౌర్ దేశంలో నిరుద్యోగం విలయతాండవం చేస్తోందని వ్యాఖ్యానించారు. మూడు రాజధానుల సాకుతో జగన్ అరాచకం సృష్టిస్తున్నారన్నారు..ఏపీలో ముఖ్యమంత్రి జగన్ విపక్షనేతగా ఉన్న సమయంలో రాష్ట్రంలో అమరావతిని రాజధానిగా ఉండటానికి సంఘీభావత తెలిపారన్నారు. ఇప్పుడు ఆయన మడమ తిప్పి అమరావతికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారన్నారు.మూడు రాజధానుల పేరుతో ఏపీ ప్రభుత్వం రాజకీయాలు చేస్తోందన్నారు.ప్రజల్లో ప్రాంతీయతతత్వాలను నెలకొడుతుందన్నాభారతీయ జనతాపార్టీ,ఆ పార్టీ అనుకూల పార్టీలు ఎన్‌డిఏ కూటములుగా అధికారంలోకి వచ్చిన తరువాత దేశం ఆర్థికంగా చిన్నాభిన్నమగుతుందన్నారు. అన్నిరంగాలు ఆర్థికంగా చితికి పోతున్నాయన్నారు.మోడీ అధికారంలోకి రాకముందు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని వాగ్దానం చేసారన్నారు.ఇప్పుడా వాగ్దానం ఏమైందని ప్రశ్నించారు.

సీపీఐ మరో జాతీయ కార్యదర్శి అతుల్ కుమార్ అంజన్ మాట్లాడుతూ అమరావతి రాజధాని తీర్మానంపై మాట్లాడుతూ ఏపీలో ఏకైక రాజధానిగా అమరావతిని తమ పార్టీ గుర్తిస్తుందన్నారు.అమరావతి కోసం త్యాగాలు చేసిన రైతుల పాదయాత్రకు తమ మద్దతు ఉంటుందన్నారు. ఏపీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ మూడు రాజధానుల ముసుగులో ఏపీ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గమన్నారు.ప్రభుత్వ స్పాన్సర్డ్ ఉద్యమంగా విశాఖ మహాగర్జనను గుర్తించాలన్నారు.విశాఖ స్టీల్ ప్లాంటును ప్రైవేటుపరం చేసా_మని కేంద్రం ముందుకు దూకుతుంటే వైకాంగ్రెస్ ఎంపీలు ఏమీ చేయలేకపోయారన్నారు.

ఉద్దేశపూర్వకంగానే విశాఖలో వైకాంగ్రెస్ పార్టీ జనసేన కార్యకర్తలను రెచ్చగొట్టిందన్నారు. పవన్ కల్యాణ్‌కు నోటీసులు ఇవ్వడాన్ని ఆయన తీవ్రం దుయ్యబట్టారు.సిపిఐ జాతీయ మహా సభల నాలగవ రోజున ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి కళాకారులు తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. సమకాలీన పరిస్థితుల నేపథ్యంగా వారు ఆలపించిన గీతాలు ప్రతినిధులను ఆలరించాయి.

# చంద్రచూడ్ నియామకం

≫ వ్యవహరించారు. జస్టిస్ చంద్రచూడ్ రెండో తరం న్యాయమూర్తిగా వచ్చారు. ఆయన తండ్రి జస్టిస్ వైవిచంద్రచూడ్‌కూడా దేశ 16వ ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసారు. సుదీర్ఘకాలం వైవి చంద్రచూడ్‌పనిచేసారు .కొత్తచీఫ్‌జస్టిస్ 2016 మే 13వ తేదీ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అంతకుముందు ఆయన అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసారు. ఆయన జ్యుడిషియల్‌కెరీర్‌ను బాంబే హైకోర్టులో న్యాయమూర్తిగా 2000వ సంవత్సరం మార్చి 29నుంచి ప్రారంభించారు. 1998 నుంచి బాంబే హైకోర్టు బెంచ్‌కు నియమితులయ్యేంత వరకూ ఆయన అదనపు సొలిసిటర్ జనరల్‌గా పనిచేసారు. బాంబే హైకోర్టు 1998 జూన్‌లో ఆయన్ను సీనియర్ న్యాయవాదిగా ప్రకటించింది. బోధనా రంగంలోను, ప్రాక్టీసు పరంగా కూడా డివైచంద్రచూడ్ విశేష అనుభవం కలిగిన ప్రముఖులు.

# 'సుప్రీం'లో చుక్కెదురు..

≫ వాదించారు.ఎన్జీటీలోని పలు అంశాలపై ఆయన సుప్రీం కోర్టుకు సమగ్రంగా వివరించారు. అయితే ప్రభుత్వం తరపు న్యాయవాది వాదనలు విన్న తరువాత సుప్రీం కోర్టు ఎన్జీటీ తీర్పులోని పలు అంశాలపై విచారణ కొనసాగిస్తామని చెబుతూనే ఎన్జీటీ సిఫారుసులను యథాతథంగా అమలు చేయాలని ఏపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇందుకు సంబంధించి ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. విచారణను వచ్చే ఏడాది ఫిబ్రవరిలో చేపడతామని ధర్మాసనం తెలిపింది.

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 63 కోట్లు

మరణాలు-65.71 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు -2675

మరణాలు - 7

**తెలంగాణలో**

తాజా కేసులు- 77

మృతులు -0

# కృష్ణా బోర్డు చర్చలకు హాజరుకాని ఎపి, టిఎస్

≫అయితే ముందుగానే ఖరారైన కార్యక్రమాలు ఉన్నందున తమకు వీలు కాదని, మరో రోజు సమావేశం నిర్వహించాలని ఏపీ అధికారులు ఇప్పటికే బోర్డుకు లేఖ రాశారు. ఇటు తెలంగాణ అధికారులు సైతం ఆర్ఎంసీ సమావేశంపై అసంతృపిగా ఉన్నారు. తమ అభిప్రాయాలను పొందుపరచడం లేదని,తాము అడిగిన సమాచారం ఇవ్వడం లేదని అంటున్నారు.అలాంటి పరిస్థితుల్లో ఆర్ఎంసీ సమావేశంలో పాల్గొనడం వల్ల ఏం ఫలితం ఉంటుందని ప్రశ్నిస్తున్నారు. తమ అభిప్రాయాలను నివేదికలో పొందుపర్చడంతో పాటు తాము కోరిన సమచారం ఇచ్చిన తర్వాతే సమావేశం నిర్వహించాలని ఇప్పటికే లేఖ కూడా రాశారు.ఈ పరిస్థితుల్లో రెండు రాష్ట్రాల అధికారులు సోమవారంనాటి సమావేశానికి హాజరు కాలేదు. కాగా, తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ అధికారులు రానప్పటికీ ఆర్కే పిళ్లై నేతృత్వంలో సమావేశం జరిగింది.త్వరలోనే మరోమారు సమావేశం నిర్వహిస్తానని,ఎప్పుడు నిర్వహించాలనేది ఈ మారు అడుగుతానని పిళ్లై అన్నట్లు తెలిసింది. అప్పుడుసమావేశానికి ఎలా రారో తాను చూస్తానని ఆర్కే పిళ్లై వ్యాఖ్యానించినట్లు సమాచారం.

## వారం - వర్జ్యం

18-10-2022 మంగళవారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తె చిత్త

అష్టమి ఉ.09-12; పుష్యమి పూర్తి

వర్జ్యం మ.12-44 ల 02-30

రా.కా. మ.3-00 ల 4-30 వ

యమగండం ఉ.9-00 ల 10-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

రా.10-48 - 11-36

# ఇదేనా ప్రజాస్వామ్యం?

≫ ఇంకా రిమాండ్‌లో ఉన్నారని,వారిని విడిపిస్తామన్నారు.ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ విశాఖలో ప్రజలకు కనీసం అభివాదం చేసేందుకు కూడా అవకాశం లేకుండా తనపై పోలీసులు ఆంక్షలు విధించారన్నారు.ఇటువంటి ఆంక్షలే భవిష్యత్తులో విధించకుండా,జగన్ ప్రభుత్వాన్ని నియంత్రించేలా న్యాయపోరాటం చేయనున్నట్లు తెలిపారు.కేసులకు కార్యకర్తలు భయపడాల్సిన పనిలేదన్నారు.విశాఖలో పోలీసులు అరెస్ట్ చేసిన నాయకులు,కార్యకర్తలకు జనసేన లీగల్ సెల్ అండగా ఉంటుందన్నారు.ప్రాథమిక హక్కులకు పోలీసులు గౌరవం ఇవ్వాలని డిమాండ్ చేసారు.జనసేనాలు బలమైన పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. న్యాయపరమైన అంశాల్లో జనసేన శ్రేణులను చైతన్య పరుస్తున్నామన్నారు. ప్రజా సమస్యలపై మరింత బలీయంగా గొంతు విన్పించాలని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేసారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన వారే కాలరాస్తే న్యాయపరంగా ఎదుర్కోడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.జనసేన ఇకపై ప్రభుత్వంపై పలు ఉద్యమాలు చేపడుతుందన్నారు.ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలపై న్యాయపోరాటం చేస్తామన్నారు.ఇందుకు పార్టీ పెద్దలతో చర్చించి కార్యచరణ చేపడతామన్నారు. ఎవ్వరెవ్వరో తమ పార్టీపై అసంబద్ధంగా వ్యాఖ్యానిస్తుంటారని,వారికి గట్టిగానే ప్రజలు బుద్ధి చెబుతారన్నారు.ప్రభుత్వం ప్రజాభీష్టం మేరకు పాలన చేయాలని,పోలీసులతో పాలన కొనసాగించలేదన్నారు.క్రిమినల్ పాలిటిక్స్‌కు తాము వ్యతిరేకమన్నారు.విశాఖ గర్జన కన్నా తాము ముందుగానే జనవాణికి అనుమతి తీసుకున్నామని పునరుద్ఘాటించారు. విశాఖలో తమ పార్టీ నేతలను,మహిళలను చూడకుండా బెల్టులతో కొట్టి హింసించారన్నారు.ఈ వ్యవహారాన్ని అంత తేలికగా తీసుకోమన్నారు. పవన్‌కల్యాణ్‌ను బిజెపిరాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు,ఇతర బిజెపి నేతలు కలుసు కున్నారు. ఆయనను పరామర్శించి విశాఖఘటనకు దారి తీసిన పరిస్థితులపై సమీక్షించారు.విజయవాడ నోవెల్ హోటల్‌లో వారు బిజెపి,జనసేనల ఐక్యంగా వైకాంగ్రెస్‌పై ఉద్యమించేందుకు కార్యచరణ రూపకల్పన చర్చించారు.పలు అంశాలపై సమాలోచనను నిర్వహించారు.

## వార్తాఫలం

**మేషం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. విద్యార్థులకు శుభ యోగం.

**వృషభం:** అనుకోని ఖర్చులు వచ్చి పడతాయి. సమయస్ఫూర్తితో వ్యవహరించండి.

**మిథునం:** అనుకోని బంధువుల రాక ఆనందం కలిగిస్తుంది. స్థిరాస్తి కొనుగోలు.

**కర్కాటకం:** చిరకాల కోరిక తీరుతుంది. పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. గృహ ప్రాప్తి.

**సింహం:** స్వగృహ రుణాలు తీరుస్తారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**కన్య:** వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది. దేశాంతర ప్రయాణ సూచన.

**తుల:** దీర్ఘకాలిక రుణాలు అనూహ్యంగా రద్దు అవుతాయి. మిత్రులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** ఉద్యోగంలో వత్తిడి అధికం. శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది.

**ధనుస్సు:** తీర్థ యాత్రలు చేస్తారు. కోర్టు వ్యవహారాలు వాయిదా. చర్చలు వాయిదా.

**మకరం:** శుభ కార్యాలకు హాజరవుతారు. హోల్ సేల్ వ్యాపారులకు సామాన్యం.

**కుంభం:** అకారణంగా మానసిక సంఘర్షణకు లోనవుతారు.నూతన వాహన ప్రాప్తి.

**మీనం:** విదేశీ వస్తువులపై మక్కువ ఏర్పడుతుంది. చిరు వ్యాపారులకు సామాన్యం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రైతులేనిదే అభివృద్ధి అసాధ్యం

≫ నుండి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. రైతుల కోసం వివిధ సంక్షేమ కార్యక్రమాల రూపంలో లక్ష కోట్లకు పైగా నిధులు ఖర్చు చేయడం జరిగిందన్నారు. డిఏపి ఎరువుల విషయంలో ఒక బస్తా ధర మార్కెట్‌లో రూ.3,840లు వుండగా ఇందులో కేంద్ర ప్రభుత్వం ఒక్కొక్క బస్తాకు రూ.2,500లు సబ్సిడీగా అందిస్తుంటే రైతులు రూ.1,300లు చెల్లించి మాత్రమే డిఏపి కొనుగోలు చేస్తున్నారన్నారు. అలాగే యూరియా ఎరువుల విషయంలో కేంద్ర ప్రభుత్వం ఒక్కొక్క బస్తాకు రూ.2,236లు సబ్సిడీగా అందిస్తుంటే రైతులు రూ.266లు మాత్రమే చెల్లించి యూరియా కొనుగోలు చేస్తున్న విషయాన్ని అందరూ గుర్తించాలన్నారు. గ్యాస్ సబ్సిడీ మాదిరిగానే యూరియా సబ్సిడీని కూడా రైతుల అక్కౌంట్లలోకి జమ చేయాలని ప్రభుత్వం యోచిస్తుందన్నారు. యూరియా ఎరువుల కొనుగోలులో రైతుల ఇబ్బందులు గ్రహించిన మోదీ ప్రభుత్వం వేపపూత పూసిన యూరియా బస్తాలు అందుబాటులోకి తీసుకురావడం వల్ల రైతులకు సమృద్ధిగా మార్కెట్‌లో యూరియా అందుబాటులో వుండటంతో పాటు కెమికల్ ఫ్యాక్టరీలకు చెక్ పెట్టారన్నారు. రైతులు ఎరువులు ఆధారిత పంటలపై కాకుండా సేంద్రీయ వ్యవసాయంపై దృష్టిసారించాలని మంత్రి కిషన్ రెడ్డి సూచించారు. దేశవ్యాప్తంగా 45 కోట్ల మందితో జన్ ధన్ బ్యాంకు అక్కౌంట్లు తెరిపించగా అందులో 25 కోట్ల మంది మహిళలే వున్నారనేది గుర్తించాలన్నారు. ముందుగా మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే ఆళ్ళనానితో కలిసి కిసాన్ సమృద్ధి కేంద్రాన్ని మంత్రి కిషన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వై.ప్రసన్న వెంకటేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్‌డిఓ కె.పెంచల్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వై.రామకృష్ణ, తహశీల్దార్ సోమశేఖర్, కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ప్రతినిధి సుబ్బారెడ్డి, కె.సత్యనారాయణ, ఖాళిదాస్, ప్రమాణిక్, శ్రీరామాంజనేయ మెన్యూర్స్ కంపెనీ అధినేత మామిళ్ళపల్లి జయప్రకాష్, బిజెపి నాయకులు అంబికా కృష్ణ, పాకా సత్యనారాయణ, శరణాల మాలతీరాణి, భూపతిరాజు శ్రీనివాసువర్మ, నిర్మల కిషోర్, లక్ష్మీపతిరాజు, దేవి పాల్గొన్నారు.

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:17/10/22

DAY - SINGAM SERIES Dr No:157
1st Prize Rs.100000/- 728326
2nd Prize Rs.7000/- 15261
3rd Prize Rs.3500/-
02934 07015 27022 27573 38208
48065 57597 68471 90239 91992
4th Prize Rs.200/-
1694 2718 3024 3069 4865 6308 7185
7522 8454 9390
5th Prize Rs.100/-
0335 0870 2074 3095 4232 5068 6276
6740 8914 9272
6th Prize Rs.50/-
0007 1651 3040 4586 5956 7648 9040
0348 1654 3084 4594 6153 7829 9086
0402 1747 3092 4595 6155 7986 9192
0467 1919 3190 4680 6249 8062 9536
0493 1923 3294 4769 6316 8249 9619
0532 2094 3453 4812 6433 8285 9624
0612 2180 3522 5098 6815 8295 9628
0692 2316 3678 5383 6881 8379 9700
0742 2330 3823 5476 6955 8412 9761
0970 2741 3924 5513 7165 8426 9998
1115 2871 4271 5628 7181 8462
1302 2915 4364 5681 7250 8512
1512 2925 4379 5730 7534 8654
1568 2975 4453 5732 7571 8837
1635 3023 4496 5830 7623 8979

DAY - KUIL SERIES Dr No:157
1st Prize Rs.100000/- 348539
2nd Prize Rs.7000/- 49418
3rd Prize Rs.3500/-
04195 11749 19182 26588 35500
36354 37900 54810 96130 97882
4th Prize Rs.200/-
1131 1597 2530 3186 4938 5091 5974
6031 6652 7941
5th Prize Rs.100/-
1341 1878 1912 2882 3532 3613 4286
6983 8258 8398
6th Prize Rs.50/-
0020 1414 2719 4204 6272 7558 8914
0073 1604 2910 4305 6274 7777 9412
0189 1616 3103 4329 6297 7878 9500
0205 1667 3123 4471 6308 8070 9600
0352 1710 3134 4518 6323 8135 9699
0449 1926 3135 4537 6527 8274 9769
0483 1930 3317 4741 6540 8297 9825
0558 1984 3494 4744 6552 8473 9853
0607 2160 3500 4903 6565 8494 9922
0654 2203 3671 5003 6620 8529 9991
0869 2433 3691 5192 6748 8551
0916 2434 3800 5564 6795 8756
1119 2485 3961 5877 6825 8807
1124 2626 4066 5951 7010 8857
1135 2638 4190 6143 7368 8906

**ROSA DEER ROYAL MONDAY**
DrawDate on:17/10/22

DAY - ROSA SERIES Dr No:157
1st Prize Rs.100000/- 756258
2nd Prize Rs.7000/- 69183
3rd Prize Rs.3500/-
00302 02174 49812 59053 62191
68021 68974 71834 86668 90211
4th Prize Rs.200/-
0088 1608 1776 2006 2117 5479 5840
7654 8089 9995
5th Prize Rs.100/-
0488 0522 2128 3378 3471 4091 6139
6215 6731 6852
6th Prize Rs.50/-
0180 1504 2591 4438 5725 7101 8572
0242 1666 2880 4462 5759 7138 8630
0563 1667 2998 4498 5830 7159 8804
0608 1704 3213 4524 5974 7638 8911
0647 1805 3395 4739 5992 7726 9358
0682 1821 3478 4761 6069 7732 9484
0690 1890 3559 4794 6076 7934 9509
0741 1932 3576 4863 6105 8056 9831
0873 2015 3736 5017 6211 8065 9843
0909 2123 3866 5042 6250 8098 9881
1128 2257 4114 5117 6323 8120
1168 2303 4119 5321 6466 8191
1224 2429 4210 5566 6650 8288
1296 2439 4247 5616 6773 8306
1374 2510 4426 5673 7007 8513

DAY - DEER SERIES Dr No:157
1st Prize Rs.100000/- 134987
2nd Prize Rs.7000/- 70149
3rd Prize Rs.3500/-
14475 16914 22988 25703 26441
26789 47890 61379 67412 84996
4th Prize Rs.200/-
1131 1433 2830 4530 5660 5816 6089
6457 8191 8825
5th Prize Rs.100/-
0500 2549 3608 5612 5688 6090 8167
8207 8689 8966
6th Prize Rs.50/-
0139 1630 2947 4103 5753 7143 9157
0225 1710 2966 4130 5764 7153 9166
0242 1927 2991 4150 5784 7251 9168
0292 2103 3033 4334 5946 7280 9383
0371 2127 3074 4385 6104 7317 9426
0565 2282 3236 4574 6150 7456 9685
0657 2455 3312 4589 6466 7481 9840
0665 2472 3694 4614 6550 7489 9871
0679 2475 3811 4742 6608 7656 9931
0691 2542 3853 4956 6703 7676 9983
0830 2699 3876 5076 6762 7975
1158 2731 3880 5324 6772 8291
1205 2768 3893 5448 6848 8377
1278 2814 4084 5456 6931 8445
1414 2900 4088 5517 7088 8897

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:17/10/22

DAY - THANGAM SERIES Dr No:157
1st Prize Rs.100000/- 547542
2nd Prize Rs.7000/- 54879
3rd Prize Rs.3500/-
09763 16267 39775 42649 51638
61039 62319 67612 72924 78302
4th Prize Rs.200/-
0869 1700 3165 4627 5667 6289 7693
8447 8510 9410
5th Prize Rs.100/-
0483 0759 2614 2719 3143 6179 6302
8394 9340 9544
6th Prize Rs.50/-
0136 2266 3683 4770 5920 7334 9153
0224 2435 3773 4807 6000 7366 9177
0318 2443 3870 4857 6085 7372 9299
0354 2537 3939 4894 6106 7746 9454
0407 2656 3980 4987 6386 7847 9599
0736 2693 4068 4989 6461 7931 9638
1000 2736 4110 5019 6550 8061 9671
1295 3153 4399 5177 6592 8149 9759
1411 3346 4414 5220 6613 8153 9778
1538 3419 4439 5304 6698 8315 9929
1761 3439 4495 5315 6867 8482
1834 3487 4523 5349 6909 8563
1870 3609 4592 5462 7009 8753
2061 3630 4595 5805 7205 8850
2251 3672 4675 5817 7282 8930

DAY - VAIRAM SERIES Dr No:16
1st Prize Rs.50000/- 215946
2nd Prize Rs.7000/- 99179
3rd Prize Rs.3500/-
12133 28908 45155 60454 66000
77650 83314 84072 85298 99086
4th Prize Rs.200/-
1231 2501 2620 3773 4038 4260 4450
5061 7222 9851
5th Prize Rs.100/-
0119 1494 3303 3610 5129 5832 5975
6294 8340 9088
6th Prize Rs.50/-
0691 2067 3595 4705 5820 6808 8628
0737 2125 3719 4710 5903 6841 8724
0986 2261 3742 4778 5920 7054 8765
1030 2285 3868 4841 6026 7113 9031
1081 2363 3874 4899 6036 7124 9323
1090 2581 4061 5009 6103 7209 9439
1130 3223 4265 5021 6146 7231 9502
1277 3264 4273 5257 6226 7386 9636
1335 3285 4388 5262 6227 7394 9723
1615 3320 4444 5317 6236 7659 9800
1703 3431 4481 5396 6278 8007
1719 3442 4576 5504 6291 8359
1721 3453 4626 5597 6337 8440
1788 3466 4634 5776 6718 8454
1849 3501 4682 5786 6789 8478

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:17/10/22

DAY - NALLANERAM SERIES Dr No:157
1st Prize Rs.50000/- 378516
2nd Prize Rs.7000/- 57693
3rd Prize Rs.3500/-
15575 16512 29516 37836 40005
41766 69861 78663 84398 89849
4th Prize Rs.200/-
2262 2290 2294 3531 4758 5260 7055
7909 9034 9295
5th Prize Rs.100/-
1709 2996 3950 5634 6410 6819 8109
8157 8583 9882
6th Prize Rs.50/-
0037 2396 4154 5273 7222 8397 9167
0043 2577 4235 5322 7334 8442 9170
0085 2624 4259 5323 7424 8520 9202
0503 2650 4282 5628 7435 8532 9260
0668 2743 4293 5679 7553 8559 9287
0803 2782 4342 5813 7573 8661 9344
1058 2842 4352 6215 7690 8796 9407
1295 3106 4785 6339 7733 8825 9606
1545 3500 4890 6555 7855 8876 9928
1551 3776 4972 6738 7935 8911 9996
1661 3873 5037 6805 7944 8939
1736 3899 5048 6828 8099 9014
2037 3907 5174 6962 8192 9050
2279 3939 5202 7047 8195 9086
2363 4103 5217 7187 8283 9110

DAY - MANI SERIES Dr No:16
1st Prize Rs.50000/- 234128
2nd Prize Rs.7000/- 41490
3rd Prize Rs.3500/-
11239 14633 47001 52415 56894
57967 66100 74998 81747 92434
4th Prize Rs.200/-
3109 3140 3426 3439 4402 5035 5496
8119 9318 9769
5th Prize Rs.100/-
0555 2502 2819 3928 4183 4439 5051
5150 5807 9647
6th Prize Rs.50/-
0015 1683 3186 5045 6085 7650 9212
0181 1772 3204 5055 6136 7692 9462
0312 1853 3255 5082 6199 7783 9563
0342 1960 3372 5108 6221 7870 9693
0353 1983 3375 5179 6509 8085 9729
0480 2083 3501 5209 6560 8126 9740
0597 2182 3568 5260 6747 8231 9748
0925 2214 3595 5374 6785 8306 9768
1115 2375 3654 5437 6834 8351 9790
1175 2477 3856 5450 6863 8597 9846
1285 2518 3908 5528 6876 8601
1302 2554 4200 5573 7142 8631
1323 2581 4703 5683 7300 8633
1338 2772 4847 5749 7391 8991
1448 2879 4872 5876 7466 9020

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:17/10/22

DAY - KUMARAN SERIES Dr No:157
1st Prize Rs.50000/- 454939
2nd Prize Rs.7000/- 72109
3rd Prize Rs.3500/-
13668 19088 26489 29365 29426
41735 62617 69884 91020 95082
4th Prize Rs.200/-
1470 2911 4473 6448 6638 6732 6989
7319 7721 9328
5th Prize Rs.100/-
1657 2421 2716 4611 4620 6500 6581
7875 7979 8871
6th Prize Rs.50/-
0021 1528 3177 4726 6269 7678 9323
0033 1583 3201 4829 6420 7919 9339
0035 1666 3266 4871 6453 7993 9370
0036 1675 3303 5196 6558 8149 9428
0468 1713 3353 5342 6647 8169 9552
0609 1714 3358 5483 6650 8206 9609
0782 1906 3409 5605 6659 8273 9841
0796 2360 3822 5690 6823 8322 9857
0806 2362 3835 5919 7006 8407 9882
0875 2732 3855 5978 7039 8472 9914
1174 2741 3932 6044 7317 8731
1485 2745 3971 6096 7339 8798
1496 2811 4158 6149 7434 9000
1521 2821 4332 6228 7456 9051
1524 3076 4391 6242 7635 9193

DAY - VISHNU SERIES Dr No:157
1st Prize Rs.50000/- 137402
2nd Prize Rs.7000/- 65609
3rd Prize Rs.3500/-
02992 19298 21570 34712 34762
69037 73184 85944 89381 90358
4th Prize Rs.200/-
0983 5959 6389 6525 7123 7719 8651
8753 8846 8903
5th Prize Rs.100/-
1143 5532 5826 6259 6589 7257 8917
9056 9345 9592
6th Prize Rs.50/-
0065 0961 2856 4236 5899 7356 9012
0099 1013 2859 4470 5964 7417 9063
0135 1037 2968 4489 6095 7467 9319
0197 1076 3015 4548 6210 7501 9535
0271 1077 3062 4829 6410 7508 9631
0420 1169 3179 4952 6417 7521 9658
0465 1253 3298 4970 6431 7555 9738
0512 1493 3348 5234 6440 7594 9758
0606 1495 3878 5236 6712 7697 9759
0639 1556 3890 5372 6762 7739 9819
0712 1641 3903 5378 6907 8042
0813 1894 4027 5538 7036 8426
0900 2077 4047 5615 7076 8741
0921 2533 4112 5736 7251 8808
0960 2671 4136 5764 7317 8879

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:17/10/22

DAY - SWARNALAXMI SERIES Dr No:157
1st Prize Rs.50000/- 237177
2nd Prize Rs.7000/- 48648
3rd Prize Rs.3500/-
15110 26247 37319 48428 59981
61533 72121 72700 83321 94744
4th Prize Rs.200/-
0154 0164 2814 4568 4906 5076 7406
8946 9141 9854
5th Prize Rs.100/-
2074 3132 3256 4842 5055 7282 7784
8433 8507 9930
6th Prize Rs.50/-
0145 1194 2997 4185 5595 7113 9006
0269 1637 3002 4252 5775 7297 9076
0320 1691 3004 4349 5816 7447 9103
0327 1787 3232 4484 5911 7530 9133
0424 1824 3247 4485 6056 7797 9225
0481 2122 3630 4487 6191 7817 9294
0493 2176 3655 4699 6238 7957 9527
0503 2249 3714 4982 6383 8066 9874
0689 2284 3867 5094 6683 8231 9882
0774 2461 3924 5310 6689 8250 9946
0908 2483 3932 5430 6720 8521
0915 2573 3966 5455 6827 8533
0934 2643 4119 5462 6838 8656
1080 2731 4144 5520 6843 8764
1109 2837 4172 5585 7100 8876

DAY - LION SERIES Dr No:16
1st Prize Rs.50000/- 647828
2nd Prize Rs.7000/- 69419
3rd Prize Rs.3500/-
14861 25613 36293 47113 58562
69813 71660 82525 82952 93209
4th Prize Rs.200/-
0047 1442 2886 3499 4886 5265 7735
8368 8992 9772
5th Prize Rs.100/-
0777 1039 2883 3553 3971 4610 4635
8447 8728 9742
6th Prize Rs.50/-
0320 1861 3385 5123 6902 8063 9235
0409 1982 3433 5326 6903 8152 9334
0436 2026 3751 5433 6929 8207 9494
0601 2050 3765 5645 6966 8247 9497
0729 2116 3805 5696 7011 8258 9561
0757 2172 3999 5712 7059 8266 9618
0844 2448 4195 5968 7112 8301 9749
0902 2678 4402 5989 7348 8350 9854
0955 2722 4533 6030 7450 8367 9943
1184 2744 4614 6077 7593 8539 9975
1251 2903 4666 6214 7835 8615
1377 2908 4688 6538 7899 8731
1487 2913 4822 6540 7930 9000
1541 3086 4823 6545 8024 9011
1711 3256 4865 6742 8027 9016

# రోజుకు 20వేల టోకెన్లు!



## త్వరలోనే సామాన్యభక్తులకు టైమ్‌స్లాట్

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఆటు వెంకన్న సాలకట్ల బ్రహ్మోత్సవాలు ముగియడం...ఇటు పెరటాసి మాసం శనివారాలు దాదాపు పూర్తికావడంతో భక్తుల రద్దీ మోస్త రుగా కొనసాగుతోంది. దేశంలోని పలు ప్రాంతాలనుంచి తిరుమలకు వచ్చే భక్తులు రోజువారీగా సుమారుగా 90వేలమంది వరకు ఉంటుంది. ఇంతమంది కొండపైకి చేరుకుంటే సర్వదర్శనం సమయం కూడా 12గంటలు పైగానే పడుతుంది. ఈ నేపథ్యంలో సాధారణ సర్వ దర్శనం విధానాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం కొన సాగిస్తూ ఏకంగా బయటి ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు సాఫీగా, సంతృప్తిగా తక్కువ సమయంలో ఇష్టదైవమ్ దర్శనం చేయించేలా టిటిడి పెద్దలు చర్యలు తీసుకుం టున్నారు. ఇందుకోసం తిరుపతిలో రోజుకు 20వేలవరకు సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేసేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. టోకెన్లు పొందిన భక్తులు ఆయా తేదీల్లో ఆ సమయానికి కొండకు చేరుకుంటే వసతి ఇబ్బం దులు తగ్గుతాయి. పైగా సామాన్యభక్తులు కొంత సుల భంగా స్వామివారిని దర్శనం చేసుకునే వెసులుబాటు కలుగుతుంది. రానున్న పదిరోజుల్లోనే తిరుపతిలో టైమ్‌స్లాట్ సర్వదర్శన టోకెన్లు జారీచేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

**సత్వరదర్శనం కోసమే టైమ్‌స్లాట్:** వెంకన్న దర్శనం కోసం వస్తున్న అశేషసంఖ్యలో సామాన్యభక్తులకు మరింత సం తృప్తికరంగా, సత్వరం దర్శనం చేయించేందుకు వీలుగా టైమ్‌స్లాట్ సర్వదర్శనం టోకెన్లు జారీ చేయాలని పాల కమండలి ఇప్పటికే నిర్ణయించింది. ఈ టోకెన్లు తిరు పతిలోని శ్రీనివాసం, భూదేవికాంప్లెక్స్‌తోబాటు టిటిడి సత్రాల్లో కౌంటర్లలో జారీచేయాలని నిర్ణయించారు. భక్తు లు సాఫీగా కౌంటర్లవద్దకు చేరుకునేందుకు వీలుగా క్యూ లైన్లు, భక్తుల మధ్య తోపులాట జరగకుండా నియం త్రించేలా ఏర్పాటుచేశారు. సరాసరిగా రోజువారీగా దేశం లోని అనేక ప్రాంతాలనుంచి భక్తులు 70వేలవరకు తిరుపతికి చేరుకుంటున్నారు. ఇక్కడ భక్తులు తమ దర్శనానికి సంబంధించి ఉచిత టైమ్‌స్లాట్ సర్వదర్శన టోకెన్లను పొందిన తరువాత అదేరోజుగానీ, మరుసటిరోజు దర్శనం కేటాయించేలా చూడనున్నారు. భక్తుల రద్దీ పెరిగే వారాంతరోజుల్లో 24గంటలు సమయం పట్టేనా ముందు వచ్చిన భక్తులకు ముందుగానే అనే విధంగా టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేయనున్నారు.

రోజువారీగా సుమారుగా 20వేల వరకు ఈ టోకెన్లుజారీచేయాలని టిటిడి వర్గాలు ఆలోచన. భక్తులు తమకు సంబంధించి ఆధార్‌కార్డుతో తిరుపతికి వస్తే టైమ్‌స్లాట్ దర్శన టోకెన్లు జారీచేస్తారు. ఆరునెల క్రిందట వరకు తిరుపతిలో భక్తులకోసం ఆఫ్‌లైన్‌లో సర్వదర్శనం టోకెన్లు జారీచేసేవారు. గత ఏప్రిల్ నెలలో తలెత్తిన పరిణామాలతో తాత్కాలికంగా రద్దుచేశారు. ఇటీవల జరిగిన 'డయల్ యువర్ ఇఒ'కార్యక్రమంలోనూ పలువురు భక్తులు అడిగిన ప్రశ్నలకు ఇఒ ఏవి ధర్మారెడ్డి సమాధానంగా త్వరలోనే తిరుపతిలో సర్వదర్శనం టైమ్‌స్లాట్‌ఎస్ఎస్‌డి టోకెన్లు జారీచేస్తామని వెల్లడించారు. ఉదయం 6గంటల నుంచి ఆయారోజుకు సంబంధించి టోకెన్లు జారీకానున్నాయి.రోజుకు 20వేల టోకెన్లు జారీఅయితే ఆ తరువాత మరుసటిరోజు దర్శనానికి సంబంధించిన టోకెన్లు ఇస్తారు. టైమ్‌స్లాటెడ్ టోకెన్లు పొందిన భక్తులు నిర్దిష్టసమయానికి తిరుపతిలోనే వసతి పొందాలని టిటిడి అధికారుల విజ్ఞప్తి. తిరుమలలో ఉన్న అతిథిగృహాలు, కాటేజీల గదులు 30వేలమంది వరకు మాత్రమే బసకల్పించే వీలుంది. ఆ పై భక్తులు కొండకు వస్తే వసతి కష్టంగామారింది. ఈ నేపథ్యంలో తిరుపతిలోని టిటిడి శ్రీనివాసం వసతి సముదాయం, మాధవం, విష్ణునివాసం, టిటిడి సత్రాలు తదితర చోట్ల భక్తులు గదులు తీసుకుని బసచేయాలని కోరుతున్నారు.



## శ్రీవారి సేవలో ప్రముఖులు

**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని సోమవారం ఉద యం ప్రముఖులు దర్శించుకున్నారు.విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో మాజీ ఎంపి వి.భాస్కరశాస్త్రి,పుదుచ్చేరి స్పీకర్ సెల్వంకుటుంబంతో కలసి వెంకన్న సేవలో పాల్గొని ఆశీస్సులందుకున్నారు.వీరికి టిటిడి అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.



## తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

**తిరుమల,అక్టోబర్ 17 ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన పెరటాసిమాసం చివరకు చేరుకోవడంతో తిరుమలలో భక్తులరద్దీ మోస్తరుగా కొనసాగుతోంది. తమిళ భక్తు లకు పవిత్రమైన మాసం కావడంతో కాలినడకన తమిళభక్తులు ఎక్కువసంఖ్యలో తిరుమలకు వస్తున్నారు. సోమవారం సాయంత్రానికి వైకుంఠం-2లో 28కం పార్టుమెంట్లలో నిండిపోయి సర్వదర్శనానికి 12గంటలు కేటాయిస్తున్నారు. సాయం త్రం వరకు 51వేలమంది భక్తులు మహాలఘులో దర్శనం చేసుకున్నారు. దర్శనా నంతరం భక్తులు తిరుగుప్రయాణానికి బస్సుల్లో రద్దీ కనిపించింది.

# దాడులు చేస్తే అరెస్టు చేయకుండా సన్మానాలు చేయాలా?

### రాష్ట్ర జలవనరులమంత్రి అంబటి రాంబాబు



**సచివాలయం, అక్టోబర్17, ప్రభాతవార్త:** చంద్రబాబుకు పవన్ 3 రోజులు కాల్‌షీట్ ఇచ్చారని, అందులో భాగంగానే విశాఖలో అలజడి సృష్టించారని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు దుయ్యబట్టారు. ఏపీలో అతిపెద్ద నగరం విఖాఖపట్నం దేశంలోని నరగరాలతో పోటీపడగల నగరం అన్నారు. చంద్రబాబు నుంచి ప్యాకేజ్ తీసు కొని కుట్రలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర మంత్రు లపై దాడులు చేయించారు. విశాఖ గర్జనకు ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందన్నారు. దాడులు చేస్తే అరెస్టు చేయకుండా సన్మానాలు చేయాలా.. హింసను ప్రోత్సహిస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోవాలా అంటూ మంత్రి ప్రశ్నించారు. అమరావతి పాదయాత్ర పేరుతో రెచ్చగొడుతున్నారని మండిప డ్డారు. అమరావతిలో తప్ప మరో చోట అభివృద్ధి జరగడం చంద్ర బాబు, రామోజీరావులకు ఇష్టం లేదన్నారు. టీడీపీ రౌండ్ టేబుల్ సమావేశంలో నోటికొచ్చినట్టు మాట్లాడారు. మా గర్జనకు 10 వేల మంది వచ్చారన్నారు.. మీకు అసలు కళ్లుఉన్నాయా అని ప్రశ్నించారు. చంద్రబాబు వాణి వినిపిం చేందుకు పవన్ విశాఖ వచ్చారని ధ్వజమెత్తారు. మేం గర్జన తేదీ ప్రకటించిన తర్వాతే పవన్ తన పర్యటనను ఖరారు చేశారన్నారు. గర్జనకు వచ్చిన ప్రజా దారణను డైవర్ట్ చేయడానికే పవన్ ప్రయత్నం చేశాడన్నారు. జనసేన పేరు మార్చుకుని, బాబు సేన..అహింసా సేనగా పెట్టుకోవాలన్నారు.హింసను ప్రేరే పించిన ఏ రాజకీయపార్టీ బతికిబట్టగట్టిన చరిత్ర లేదన్నారు. విశాఖకు పాలనా రాజధాని వచ్చి తీరుతుందని, ఇది తథ్యం అని అంబటి రాంబాబు అన్నారు.



కెమికల్స్ నీరు కలిసిన చేపల చెరువు

# కెమికల్స్ కలిసిన నీటితో రూ.3లక్షల విలువైన చేపలు మృత్యువాత

**ఎ కొండూరు, అక్టోబరు 17, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం గొల్లమందల వావిలాల చెర్వులో సుమారు రూ.3లక్షల విలువగల చేపలు విషపూరిత కెమికల్స్‌ను కొందరు గుర్తు తెలియని ప్రయివేట్ కెమికల్స్ ఫ్యాక్టరీ యజమానులు రేపూడి విప్పలవాగు, దాని పక్కనే మరో పంట కాల్వ లో ట్యాంకర్ ద్వారా వదలటంతో ఆ నీరు చెఱువులోకి వెళ్లడంతో ఆ నీరు చెరువులోకి వెళ్లడంతో చేపలు మృతి చెందాయి. ఈ వావిలాల (గొల్లమందల చెర్వు)లో మలమంటి నాని, వంకలపాటి సాంబశివరావు, షేక్ తురాబ్, సిం గిశాల వెంకయ్య అనే లీజుదారులు చెరువులో చేపలు పెంచే నిమిత్తం రూ. 8లక్షల విలువ గల చేప పిల్లలను పెంచి పోషిస్తున్నారు. రేపూడి గ్రామం వద్ద గల విప్పలవాగు, పక్కనే మరో పంట కాల్వలో ఈ కెమికల్స్‌ను ట్యాంకర్ ద్వారా విడుదలచేయడంతో ఆ కెమికల్స్ నీరు చెరువుతో పాటు వరిపంట పొలాలకు సరఫరా కావడంతో కొన్ని వరిపొల్లాల్లో వరిపంట పూర్తిగా మాడిపో వడంతో ఆరుకాలం కష్టించి వరిపంట పండిస్తున్న సన్న,చిన్నకారు రైతులు ఆర్థికంగా నష్టపోయి గగ్గోలు పెడుతున్నారు. ఇకనైనా రేపూడి ప్రాంతంలోని విప్పలవాగు, మరో పంటకాల్వ వద్ద ట్యాంకర్ ద్వారా కెమికల్స్ విడుదల చేసి చేపలుపెంచే లీజుదారులను,వరిపంట దెబ్బతిని నష్టపోయిన సన్న, చిన్నకారు రైతులను ఆదుకోవాలని, అలాగే కెమికల్స్‌ను ట్యాంకర్ ద్వారా వేరే ప్రాంతాల నుండి తీసుకువచ్చి రేపూడి విప్పలవాగు వద్ద, పంట కాల్వ వద్ద విడుదల చేసిన గుర్తు తెలియని కెమికల్స్ ఫ్యాక్టరీ యజమానులను గుర్తించి తమకు న్యాయం చేయాలని బాధితులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై ఎ కొండూరు పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేసినట్లు మలమంటినాని అనే చేపల చెర్వు పెంపకం లీజుదారుడు స్థానిక విలేకరులకు తెలిపారు.

# జూటూరులో వైఎస్సార్సీ సానుభూతిపరులపై టిడిపి నాయకుల దాడి

### ఒకే కుటుంబానికి చెందిన 5గురికి తీవ్రగాయాలు

### దాడిలో 11మంది టిడిపి నాయకులు

### గ్రామంలో పోలీసులు అలర్ట్

### భయాందోళనలో గ్రామస్తులు

**పెద్దపప్పూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** మండలంలోని జె.సి సోదరుల స్వగ్రామం జూటూరులో ఫ్యాక్షన్ పడగ విప్పింది. సోమవారం పొలాలకు వెళ్లే దారి విషయమై గ్రామానికి చెందిన వైసిపి సానుభూతిపరులను ఇదే గ్రామానికి చెందిన నారాయణరెడ్డితో పాటు 11 మంది టిడిపి నాయకులు కొడవళ్లు, కర్రలతో ఇంటిపైకి వెళ్లి దాడికి పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు. దీంతో వైసిపి సానుభూతిపరులైన ఒకే కుటుంబానికి చెందిన రామ్మోహన్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, రామిరెడ్డి, వినయ్‌కుమార్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డిలు తీవ్రంగా గాయపడ్డారు. తలకు, చేతులకు, కాళ్లకు రక్తగాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు గ్రామంలో రంగప్రవేశం చేసి గాయపడిన వారిని అంబులెన్స్‌లో తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇందులో ఒకరి పరిస్థితి విషమంగా వున్నట్లు తెలిసింది. ప్రశాంతంగా వున్న గ్రామంలో ఒక్కసారిగా ఫ్యాక్షన్ పడగవిప్పడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. ఎప్పుడు ఏమి జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. పెద్దఎత్తున పోలీసులు గ్రామాన్ని చుట్టుముట్టి ఎలాంటి గొడవలకు ఆస్కారం లేకుండా బందోబస్తు నిర్వహిస్తున్నారు. డిఎస్‌పి చైతన్య, సిఐ రామకృష్ణ, ఎస్ఐ ఖాజాహుసేన్ గ్రామంలోని బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు.

# రాజధానిపై ప్రభుత్వం స్పష్టమైన వైఖరితో ఉండాలి

### వచ్చే ఎన్నికల్లో ఆంధ్రా నుంచి పోటీ: లోక్‌సత్తా అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ



**విజయవాడ,అక్టోబరు17.ప్రభాతవార్తప్రతినిధి:** రాజధానిపై ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వం ఒక స్పష్టతతో ఉండాలని,తికమకలు చేస్తే ఇబ్బందులు పాలవుతుందని లోక్ సత్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ కీలక వ్యాఖలు చేసారు.రాష్ట్రానికి ఏకైక రాజధానిగా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేయాలన్నారు ముందు చూపులేకుండా ఏపీ ప్రభుత్వం సంక్షేమం పేరటి ఎడాపెడా అప్పులు చేస్తే,చివరికి శ్రీలంక మాదిరిగా మారుతుందన్నారు.సంక్షేమం ఒక్కటే అమలు చేస్తే సరిపోదని, ఆ వంకతో అభివృద్ధిని విస్మరించడం సరికాదన్నారు. ఏపీకి ప్రత్యేకహోదా అంశం పెండింగ్‌లో ఉందని,విభజన హామీలు నేరవేరలేదన్నారు. అందు వలన ఏపీ నుంచి వచ్చే ఎన్నికల్లో లోక్‌సత్తా పోటీ చేస్తోందన్నారు. విజ యవాడలో జరిగిన లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సమావేశం ఈ పర్యాయం ఏపీకి ప్రయోజనం కలిగించేందుకు జెపీ పోటీ చేయాలని ఈ కార్యవర్గం సమావేశం ఏకగ్రీవంగా తీర్మా నించింది. లోక్‌సత్తా కలిసి వచ్చే వారితో నూతన రాజకీయ వేదిక నిర్మాణం చేయాలని సమావేశంలో నిర్ణయించారు.త్వరలో పార్టీ నేతలు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో పర్యటించాలని తీర్మానించారు.రాష్ట్రంలో మౌలిక మార్పులకు ప్రజలు సిద్ధం కావాలని ఈ సందర్భంగా జయప్రకాశ్‌నారాయణ పిలుపునిచ్చారు.ఏపీలో పాలన గాడితప్పిందని,ఈ పరిస్థితి మారాలన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి.రుణాలు పెరగడంపై జేపీ ఆందోళన వ్యక్తం చేసారు.అప్పు చేసి పప్పుకుడా సరైన పద్ధతి కాదన్నారు. రేపటి భవవిష్యత్తు కోసం పునాదులు వేయాలన్నారు. రాష్ట్ర ఆర్థిక స్దితిని పణంగా పెట్టి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేయవద్దని ప్రభుత్వాన్ని కోరారు. ముందు చూపులేకుండా ప్రభుత్వం రాజకీయ పార్టీలు వ్యవహరించడం సరైంది కాదన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరిగాయని ఏపీ ప్రభుత్వం చెబుతుంది నిజం కాదన్నారు. ఆ పాఠశాలల్లో ఇంగ్లీషు అర్థం కావడం లేదన్నారు. అయితే ఇంగ్లీషు మాధ్యమానికి వ్యతిరేకం కాదన్నారు.

# లోబావిని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దుతాం

### దేవస్థానం చైర్మెన్ శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 17 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహించబడుతున్న కైలాసగిరుల్లోని తీర్థాలను అభివృద్ధికి ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నామని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు.సోమవారం ప్రత్యేక నిపుణుల కమిటీతో పలు ప్రాం తాలను పరిశీలించి ప్రణాళికలు రూపొందించుటకు సమాలోచనలు జరిపారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి నాడు పరిపాలించిన రాజులు కైలాసగిరుల్లో 24వేల ఎకరాల భూములు కేటాయించారు. అయితే కాల క్రమేణ ఈ భూములు అక్రమ ణలకు గురై ప్రస్తుతం సుమారు 5వేల ఎకరాలు ఉన్నట్లు రెవెన్యూ రికార్డుల్లో ఉందని వాస్తవంగా ఎంత భూమి మిగిలి ఉందో సర్వే జరిపి రాతమూలకంగా తమకు భూములు అప్పగించాలని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆర్‌డిఓను కోరినట్లు వివరించారు.శ్రీకాళహస్తీశ్వరాలయ స్థల పురాణంలో 324 తీర్థలున్నట్లు చెబుతుందని అయితే అవి అన్ని కాలగర్భంలో కలసి పోయాయని అయితే అందుబాటులో ఉన్న వాటికి పూర్వ,మహాదశ కల్పించుటకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు.

**భరద్వాజ తీర్థం పర్యాటక కేంద్రం:** శ్రీకాహస్తీశ్వరాలయానికి సమీపంలో కొండల మధ్య భరద్వాజ తీర్థం ఉందన్నారు.ఈ ప్రాంతాలను పర్యాటక అభివృద్ధికి చర్యలు తీసుకున్నామని చైర్మెన్ వివరించారు. ఇక్కడ కోట్ల రూపాయలతో దేవస్థానం 125గదుల సత్రాలను నిర్మిస్తే, మరో డార్మెంటరీని టిటిడి నిర్మిం చిందన్నారు.ఇక్కడ సదుపాయాల కల్పనకు దేవస్థానం చర్యలు తీసుకుంటుందన్నారు.అలాగే ఇక్కడి భరద్వాజేశ్వరాలయంతోపాటు ప్రకృతి అందాలను ఆహ్లాదంగా వచ్చే భక్తుకు స్థానికులకు ఆహ్లాదంగా తీర్చి దిద్దుటకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.ఇక్కడి ఆలయాన్ని చోళరాజులు నిర్మించినట్లు దాఖలాలు ఉన్నాయని వివరించారు.కైలాసగిరుల్లో వెలసిన తీర్థాలను అభివృద్ధికి పక్కా ప్రణాళికలు రూపొందించుటకు చర్యలు తీసుకుం టున్నామని ఇందులో భాగంగానే సోమవారం పరిశీలనలు జరిపామని తెలిపారు.హరహర తీర్థంలో వెలసిన మూలవిరాట్టుకు సోమవారం షోడషా భిషేకాలు సమర్పించి నైవేద్య ప్రసాదాలు అందించినట్లు వివరించారు. ఆలయంతో పాటు కైలాసగిరుల్లోని ఆలయాలను దర్శించుకునే విధంగా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు.అందుకు తగ్గ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.ఇక భరద్వాజ తీర్థంలో శిధిలమైన నందీశ్వరుని స్థానంలో కొత్త నందిని ప్రతిష్ఠించుటకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కైలాసగిరులను అద్భుతంగా తీర్చి దిద్దాలనే లక్ష్యంతో, ముందుచూపుతో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనంరెడ్డి కైలాసగిరి చుట్టూ 21 కిలో మీటర్లు రూ.18కోట్లతో సిమెంటు రోడ్డును ఏర్పాటు చేసారని తెలిపారు.అలాగే హర హర తీర్థంలో ప్రకృతి అందాలు భిన్నం కాకుండా శోభాయమాంగా తీర్చి దిద్దుటకు భక్తులు ఇక్కడ కొంత సేపు సెద తీరటానికి మండపాన్ని నిర్మించాలని కూడా ఇంజనీరింగ్ విభాగం అంచనా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించినట్లు చైర్మెన్ వివరించారు.ఆయనతో పాటు పరిశీలనల్లో ఇంజనీరింగ్ సిబ్బంది హరి,కుమార్, వేణు,కుమారస్వామి, నరసింహా, మురళిలతో పాటు స్థానిక అనుభవం ఉన్న భక్తులు పాల్గొన్నారు.



హర హర తీర్థంను పరిశీలిస్తున్న చైర్మెన్ శ్రీనివాసులు



# వదలని వానలతో సాగని వ్యవసాయ పనులు

### దిక్కుతోచని స్థితిలో విలీన మండలాల రైతులు

### దుక్కులు చెయ్యడానికి అనువుకాని పరిస్థితి

**కూనవరం, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** విలీన మండలాల్లో గోదావరి వరదల అనంతరం వదలని వానలతో వ్యవసాయం ముందుకు సాగని పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది వరదలు నాలుగు పర్యాయాలు రావడం, అనంతరం ఎడతెరిపి లేకుండా వర్షాల కారణంగా కూనవరం, విఆర్‌పురం, చింతూరు, ఎటపాక మండలాల్లోని కొన్ని వ్యవసాయ భూముల్లో దుక్కులు చెయ్యని పరిస్థితి నెలకొంది. ఈ మండలాల్లో ప్రధానంగా వాణిజ్య పంటలైన మిర్చి, లంక పొగాకు, పత్తి పంటలతో పాటు ఆహార ధాన్యాలు పెసరి, మినుము, కంది, వరి, తదితర పంటలు పండిస్తారు. పోలవరం కాఫర్ డ్యాం కారణంగా వరదల సమయంలో ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉండటం జరిగింది. వరదలు తగ్గిన వెంట వెంటనే వర్షాలు రావడం కారణంగా పోలాల్లో దుక్కులు చెయ్యలేని పరిస్థితి ఏర్పడింది. మిర్చి సాగు కోసం లంక పొగాకు సాగుకోసం రైతులు వేసిన నారుముళ్ళు పెరిగిపోవడం జరుగుతుంది. పెరిగిన నారును వేస్తే దిగుబడి రాదని రైతులు అంటున్నారు.

ఇదే పరిస్థితి లంక పోగాకు నారుముళ్ళలో కూడా కొనసాగుతోంది. పెరిగిన నారు ఏమాత్రం పనికివస్తుందో.. రాదో అని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రాంతంలో సారవంతమైన నేలలు ఉండటం, మిర్చి పంటకు అనుకూలంగా ఉండటం కారణంగా ఎక్కువ మంది రైతులు మిర్చిని సాగు చేస్తారు. ఎకరానికి లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి మిర్చి, లంక పోగాకు సాగు చేస్తుంటారు. మిర్చి పంట ఇప్పటికే మొక్కవేత పూర్తి చేసి, పైపాటుకు మొక్కలు పెరగాల్సి ఉందని, కాని నేటికి వర్షాల కారణంగా దుక్కులు చేసిన పరిస్థితి ఉందని రైతులు వాపోతున్నారు. ఇక ఆహార ధాన్యాలు మినుము, పెసర, కంది, మొక్కజొన్న పంటలు వేసే సమయం ఆసన్నమైనా పోలాలు ఎండకపోవపడం వల్ల దుక్కులు కూడా చెయ్యలేదు. ప్రతి పంట పండించే రైతుల పరిస్థితి కూడా ఈ విధంగానే ఉంది. వదలని వర్షాల కారణంగా వ్యవసాయ పనులు ముందుకు సాగక రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఇదిలా ఉండగా మళ్ళీ ఆంధ్రకు తుఫాన్ వాయుగుండం రాగలదని సిత్రాంగ్‌గా నామకరణం చెయ్యడం జరిగిందన్న వార్తలతో రైతాంగం దిగులు చెందుతున్నారు. ఏది ఏమైనా ఈ ఏడాది రైతులకు పరిస్థితులు అనుకూలంగా లేవని చెప్పవచ్చు.

# మార్చి 23 నాటికి టిడ్కో ఇళ్లు పూర్తి

### లబ్ధిదారులకు అప్పగింత

### రుణం చెల్లించటానికి కొందరు విముఖత

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 17 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేపట్టినే ఎన్ టి ఆర్ భరోసా ' పథకం ఇళ్ళ అప్పగింతలో ప్రస్తుత సర్కార్ కసరత్తు చేస్తుంది. 2019 నాటికి అర్థాంతరంగా ఆగిన ఇళ్ళకు పూర్తి స్థాయి సామర్థ్యం కల్పించి మార్చి 23 నాటికి అప్పగించుటకు చర్యలు తీసుకుం టున్నారు. అయితే గతంలో సొమ్ములు చెల్లించిన కొందరు లబ్దిదారులు బ్యాంకు రుణం చెల్లించటానికి తమకు స్థోమత లేదని రాతమూలకంగా ఇస్తున్నారు. అలాంటి వారికి సొమ్ములు వాపసు ఇవ్వటానికి సాధ్యాసాధ్యాలను అధికారులు పరిశీలిస్తున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చేపట్టిన ఇళ్ల నిర్మాణం కొత్త ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాంట్రాక్టర్లు పనులు ఆపేసారు.ఇలా మూడేళ్ళు గడిచింది, ప్రభుత్వం వత్తిడితో అధికారులు పరుగులు తీస్తున్నారు. మౌళిక సదుపాయాల కల్పనకు ముగ్గురు కాంట్రాక్టర్లకు పనులు అప్పగించి చకచకా పూర్తి చేయటానికి కృషి చేస్తున్నారు.మొదట డిసెంబర్ ఆఖరుకు పూర్తి చేయాలని భావించారు.కానీ పనులుకు వర్షాకాలం అడ్డుగా ఉన్నందువల్ల మార్చి నాటికి అందించుటకు యుద్ధ ప్రాతిపదికపై పనులు సాగిస్తున్నారు. కొత్తగా ప్రస్తుతం ప్రారంభం కాని ఇళ్ళ డిడిలు వాపసు తీసుకెళ్ళాలని అపిట్‌కో అధికారులు లబ్దిదారులకు చెబుతుండటంతో ఆందోళన చోటు చేసుకుంది. ఐదేళ్ళ క్రితం అప్పులు చేసి వడ్డీలకు సొమ్ములు తెచ్చి డిడిలు అందిస్తే ఇప్పుడు సాధ్యం కాదంటే ఎలా అని లబ్దిదారులు వాపోతున్నారు. ఇంత కాలం చెల్లించిన వడ్డీ ఏమైందని ప్రశ్నిస్తున్నారు. అయితే పూర్తి అయిన ఇళ్ళ అప్పగింతకు సంబంధించి పరిశీలనల మీద పరిశీలనలు వీరు అర్హులా? కాదా? అని సర్వేలు జరిగి ఖరారు చేసారు.

**శ్రీకాళహస్తిలో ఇళ్ల పయనమెటు సాగింది?!**

శ్రీకాళహస్తి నియోజకవర్గ కేంద్రంలో ఎన్ని పట్టాలిచ్చినా, ఎన్ని పక్కా గృహాలు నిర్మించినా లబ్దిదారుల సమస్య తీరటం లేదు. 2004కు ముందు అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సుమారు 5వేల పట్టాలు మంజూరు చేశారు. 2004లో డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి అధికారానికి వచ్చిన తరువాత స్థానిక శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు 7వేల పట్టాలు, పక్కాగృహాలకు సంబంధించి భూమి కొనుగోలు చేసి రాజీవ్‌నగర్‌ను నిర్మించారు. తరువాత 2014లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం సర్కార్ ఇక్కడే ఎన్‌టిఆర్ భరోసా పథకంలో అందరికి ఇళ్ళను ఇవ్వాలని ప్రజల భాగస్వామ్యంతో అపార్టు మెంటులను నిర్మించుటకు నిర్ణయించారు. ప్రజల భాగస్వామ్యానికి సంబంధించిన సొమ్ములకు డిడిలు తీసుకున్నారు. ఇక్కడ మొత్తం6015 మంది లబ్దిదారుల్ని ఎంపిక చేశారు. అపార్టుమెంట్ నిర్మాణానికి టెండర్లు పిలిచి నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ వారికి అప్పగించారు. ఇందులో డబుల్‌బెడ్‌రూం లబ్దిదారులకు రూ.7లక్షల విలువ చేసే ఇంటిని ఇస్తారు. ఇందులో రూ.1లక్ష లబ్దిదారుడు డిడి చెల్లించాలి, ఇలా 2వేల మంది సొమ్ములు చెల్లించారు. తరువాత రూ.50వేల సింగిల్ బెడ్‌రూంలను నిర్మించుటకు సామాన్యమైన లబ్దిదారులకు రూ.500ల సొమ్ములతో నిర్మించుటకు నిర్ణయించారు.ఈ మేరకు టెండర్లు పిలిచి 6015 ఇళ్ళు నిర్మించుటకు కాంట్రాక్టర్‌కు 2016లో అప్పగించారు. టెండర్ దారునికి 5984 ఇళ్ళ నిర్మాణానికి టెండర్లు పిలిచి నిర్ధారించారు. ఈ నిర్మాణాలకు లబ్దిదారులు 5244 మంది డిడిలు చెల్లించినట్లు అప్పటిలో అధికారులు తెలిపారు. మొదటి దశలో 2912 ఇళ్ళను పూర్తి చేశారు.అయితే ఇక్కడ మౌళిక సదుపాయాలు రోడ్లు, ఇళ్ల కిటికీలు,విద్యుత్ సదుపాయం కల్పించాల్సి ఉంది.

**దేశం హయాంలోనే పలు సార్లు పరిశీలనలు:**

ఎవరైతే లబ్దిదారుల్ని ఎంపిక చేసి మంజూరు చేశారో వారి హయాంలోనే పలుమార్లు అర్హుల జాబితాల్ని మళ్ళీ మళ్ళీ పరిశీలించారు. మొదట ఎవరి వద్ద అయితే డిడిలు తీసుకున్నారో వారిలో కూడా అనర్హులున్నారని నిర్ధారించారు. పలు ఆంక్షలు విధించారు. రెండవ ఫేస్‌లో 3099 ఇళ్ళకు అర్హులని ప్రకటిం చారు. ఇందులో 50శాతం పూర్తి అయినట్లు రికార్డు చేశారు. మూడవ దశ ఇళ్ల మంజూరు కాలేదు.అయితే డిడిలు తీసుకున్నారు.ఎన్నికలకు ముందు 2018 ఉగాదికే ఇళ్ళు ప్రారంభం అని ప్రకటించారు. కానీ జరగలేదు. తరువాత 2019 సంక్రాంతికి ప్రారంభం అని ప్రకటించారు.అయినా లబ్దిదారులకు అందించలేదు. నిర్మించిన ఇళ్ళకు సంబంధించి కేటాయింపులో పలు నిబంధనలతో డిప్ పద్దతిలో ఎవరెవరికి ఏప ఇల్లు అనేది నిర్ధారించి నిర్ధారించారు.దీనికి పెద్ద పండగ అన్నట్లు లబ్దిదారుల్ని ఊరించారు.

**కదలిన పక్కాగృహాల నిర్మాణం: మౌలిక సదుపాయాలకు ఏర్పాట్లు:**

జుప్రస్తుత ప్రభుత్వం ఏర్పడి 40నెలలు కావస్తుంది. గతంలో చేపట్టిన పనులుకు సంబంధించి రీటెండరింగ్‌కు ప్రభుత్వం నిర్ణయించింది.దాంతో కాంట్రాక్టర్ మాను కున్నారు. ఇక్కడ పనులు 75 శాతం పూర్తి అయినా కాంట్రాక్టర్ కంపెనీ ముందుకు రాలేదు. ప్రస్తుతం పూర్తి అయిన ఇళ్ళకు సంబంధించి 4464 మంది అర్హతను బ్యాంకు లింకేజీతో కంప్యూటరీకరణ చేశారు. ఇక పునాదుల స్థాయిలో ఉన్న 1632 మంది లబ్దిదారులు చెల్లించిన డిడిలను తీసుకోవాలని టిట్‌కో అధికారులు సూచిస్తున్నారు.అయితే ఇందులో అర్హులుంటే వారికి ప్రభుత్వమే ఉచితంగా ఇళ్ళ స్థలాలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఇలా రూ.లక్ష డిడిలు చెల్లించిన వారు సుమారు 400 మంది ఉన్నారు. అలాగే రూ.50వేలు చెల్లించిన లబ్దిదారులు 300 మంది ఉన్నారు. వారి డిడిలు వాపసు తీసు కోవాలని సూచి స్తున్నారు.దాంతో లబ్దిదారుల్లో తీవ్ర నిరాశ నిస్పృహలు చోటు చేసుకున్నాయి. డిడిలు అప్పగించి ఐదేళ్ళ తరువాత మీకు ఇళ్ళు లేవంటే ఎలా అని వాపో తున్నారు.అయితే ఈ లబ్దిదారులకు న్యాయంచేయాలంటే స్థలంలేదు. ప్రభుత్వం కొనుగోలు చేయాలి. ప్రస్తుతం భూములరేట్లుఆకాశంలో చుక్కలు చూపిస్తు న్నాయి. మరి వీరి పరిస్థితి ఏమిటో ఏమో? ముక్కంటీశునికే ఎరుక.

**కమిషనర్ వివరణ:** శ్రీకాళహస్తి పొలిమేరల్లో నిర్మించిన 6వేల పక్కాగృహాలకు మౌళిక సదుపాయాల కల్పనకు ముగ్గురు కాంట్రాక్టర్లకు బాధ్యత అప్పగించినట్లు కమిషనర్ బి.బాలాజి నాయక్ వివరించారు. ఇక కొందరు తాము బ్యాంకు రుణం తీర్చే స్థోమత లేదని మానుకున్నారని అలాంటి వారు 160 మంది ఉన్నారని తెలిపారు. ఒక కాంట్రాక్టర్‌కు రోడ్డు పనులు,మరో కాంట్రాక్టర్‌కు ఎస్‌టిపి, ఇంకొక కాంట్రాక్టర్‌కు మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకున్నామన్నారు. మార్చి 2023 నాటికి లబ్దిదారులకు అప్పగించుటకు చర్యలు తీసుకున్నామని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగము
నిట్ నెం. 20 నుండి 22/2022-23 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేది: 13.10.2022
టెక్కలి, PRI డివిజను యందు GGMP గ్రాంటు క్రింద 3 పనులకుగాను రూ. 19.40 లక్షల అంచనా వ్యయంతో టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. ఆసక్తి గల బిడ్డర్లు బిడ్‌లను ఇ-ప్లాట్‌ఫాం నుండి 23.10.2022 తరువాత డౌన్‌లోడ్ చేసికొనవచ్చును. మరిన్ని వివరములను దిగువ సంతకందారు నుండి పొందవచ్చును. ఫోన్ నెం. 8919665967, 7780413165.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పంచాయతీరాజ్ డివిజను, టెక్కలి.
DIPR.No. 6320/CL/Advt/1/1/2022-23 తేదీ: 17.10.2022

వార్త

ప్రజాస్వామ్యం, సోషలిజం రెండూ మార్గాలే కానీ గమ్యాలు కావు.

-నెహ్రూ

# ఇంకెన్నాళ్లీ కష్టాల సాగు?

తెలుగు రాష్ట్రాల ప్రజానీకాన్ని వర్షాలు, వరదలు ముంచెత్తుతున్నాయి. గతంలో ఎన్నడూలేని విధంగా వరుణదేవుడు విరుచుకుపడడంతో అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇటు తెలంగాణలోనూ వేలాది కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. కోట్లాది రూపాయల విలువ చేసే ప్రధానంగా మెట్టపంటలు ఇప్పటికే దెబ్బతిన్నాయి. గోదావరి, కృష్ణాతోపాటు చిన్నచిన్న నదులు, వాగులు, వంకలు, పొంగి పొర్లడంతో వందలాది గ్రామాలు జలమయ్యమయ్యాయి. నిత్యం కరవుతో అల్లాడే రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లోని గ్రామాల్లో నీరు ప్రవేశించింది. శాశ్వత కరవు నిలయమైన పాలమూరు జిల్లాలో ఈసారి ఎడతెరపి లేకుండా పడుతున్న వర్షాలు, కుంభవృష్టితో అనేక ప్రాంతాలు వరద తాకిడికి గుర య్యాయి. రాజధాని నగరం హైదరాబాద్‌ను కూడా వానదేవుడు వదిలిపెట్టలేదు. తెలుగు రాష్ట్రాల్లో కోట్లాది రూపాయల విలువచేసే రహదారులు దెబ్బతిన్నాయి. ప్రకృతితోపాటు ప్రభుత్వాలు కూడా ప్రజానీకంతో ఆడుతున్న నాటకాల దుష్ఫలితం ఇది. వేడిసోకిన మైనం ముద్దలాగా నీటితడి తగలగానే చెరువుకట్టలు తెగడం, కాలువలకు గండ్లుపడడం, రోడ్లు కొట్టుకుపోవడం మనిషికి మనిషి చేస్తున్న ద్రోహం. రాజకీయజోక్యం కొందరి ఇంజినీర్ల అసమర్థత, అవినీతి, కాంట్రాక్టుల కక్కుర్తి వల్ల వందలాది నీటివనరులు నిరుపయోగంగా మిగిలిపోతున్నాయి. ఇప్పటికే పంటలకు అపారనష్టం జరిగింది. ఇప్పుడు తెలంగాణలో వానాకాలం పంటలు కోతల దశకు వచ్చాయి. పత్తి ఏరివేత అక్కడక్కడ ఆరంభమయింది. అయినా వర్షాలు వదిలిపెట్టకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వాస్తవంగా చూసినా ఈ ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుండి వర్షాలు ఆరంభమయ్యాయనే చెప్పొచ్చు. అప్పటి నుండి తెలుగు రాష్ట్రాల్లో ఏదోఒక ప్రాంతంలో ప్రతిరోజూ వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. కొన్ని చోట్ల ముసుర్లతో పరిమితం కాగా, మరికొన్ని ప్రాంతాల్లో కుంభవృష్టి కురుస్తున్నది. ఇప్పుడు వరి, మెట్టపంటల కోతలు రైతులకు సమస్యగా మారిపోయింది. పోనీ వరిపంటను అలాగే కొంతకాలం ఉంచితే ధాన్యం రంగు మారుతుంది. ఆదిలాబాద్ జిల్లాలో కోతకు వచ్చిన సోయాపంటను పొలాల్లోనే వదిలివేస్తున్నారు. పత్తి తీసే దశకు చేరుకున్నా వర్షాలతో రైతులు ముందుకు అడుగువేయలేకపోతున్నారు. ఈ యేడాది వానాకాలంలో కోటినలభైమూడు లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేయాలని అధికారవర్గాలు నిర్ణయించాయి. గతంలో ఎన్నడూలేని విధంగా రికార్డు స్థాయిలో వరి పంట సాగు అయింది. వరిసాగు లక్ష్యం నలభైఐదు లక్షల ఎకరాలు కాగా, లక్ష్యాన్ని మించి దాదాపు మొత్తం అరవైనాలుగు లక్షల యాభైవేల ఎకరాల్లో వరిసాగు చేశారు. పత్తి డెబ్బైలక్షల ఎకరాలు సాగు చేయాలని అధికారులు నిర్ణయిస్తే యాభై లక్షల ఎకరాల్లో మాత్రమే సాగు అయింది. పత్తి దిగుబడి గణనీయంగా తగ్గే పరిస్థితి కన్పిస్తుంది. ఇక మొక్కజొన్న రైతుల పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. వర్షాలకు తడవడంతో మొలకలు వస్తున్నాయి. మొత్తం మీద అధికవర్షాలు, వరదలతో పంటలకు భారీ నష్టం ఇప్పటికే జరిగింది. రాబోయే వారం పదిరోజుల్లో మరిన్ని భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనే వార్తలు రైతులను కుదిపేస్తున్నాయి. ఉత్తర అండమాన్ సముద్రంలో ఉపరితల ఆవర్తన ప్రభావంతో రాగల నాలుగు రోజుల్లో తేలిక పాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాస్త్రజ్ఞులు అంచనా వేస్తున్నారు. మరొకపక్క కోస్తాకు తుఫాన్ గండం పొంచి ఉందని వాతావరణ శాఖ తాజాగా హెచ్చరించింది. రాబోయే రెండు రోజుల్లో అండమాన్ సముద్రం పరిసరాల్లో ఏర్పడనున్న అల్పపీడనం, వాయుగుండంగా, తుఫాన్‌గా బలపడి ఈ నెల 22 తర్వాత కోస్తా దిశగా వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇక పశ్చిమ పసిఫిక్ మహాసముద్రంలో ఉన్న వాయుగుండం థాయిలాండ్ మీదుగా ఈ నెల 18కల్లా ఉత్తర అండమాన్ సముద్రంలోకి ప్రవేశించి ఉపరితల ఆవర్తనంగా మారే అవకాశం ఉందని మరొక అంచనా. ఇది పశ్చిమ వాయువుగా ప్రయాణించి క్రమంగా బలపడి వాయుగుండంగా ఆ తర్వాత తుఫాన్‌గా మారుతుందని వాతావరణ శాఖ చెప్తున్నది. మొత్తం మీద తెలుగు రాష్ట్రాల్లో వానలు ఆగడం లేదు. మరికొంతకాలం కొనసాగే అవకాశం ఉన్నట్లు అంచనాలు వెలువడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో రైతులకు దిక్కుతోచడం లేదు. ఇప్పటికే ఈ వానాకాలంలోనే రైతుల బలవన్మరణాలు నిత్యకృత్యమైపోయాయి. పంటలు విఫలమైతే పెట్టిన పెట్టుబడి రాక, తిరిగి అప్పుపుట్టక, వడ్డీవ్యాపారుల ఒత్తిడి తట్టుకోలేక ప్రాణాలు తీసుకుంటున్నారు. ఈ పరిస్థితి ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చింది కాకపోయినా గత రెండు,మూడు దశాబ్దాలుగా వ్యవసాయ రంగాన్ని పాలకులు నిర్లక్ష్యం చేయడం, పొరుగనే ఉన్న జపాన్, చైనా, తైవాన్, కొరియా లాంటి దేశాలు వ్యవసాయరంగంలో నూతన పరిశోధనల ద్వారా పంటల దిగుబడి పెంచడమేకాక, వ్యవసాయాన్ని లాభసాటి వ్యాపకంగా మార్చుకుంటుంటే మనం మాత్రం వ్యవసాయ పరిశోధనలను పాడుపెట్టి, మూడు దశాబ్దాల నాటి కాలంచెల్లిన వంగడాలతో పొద్దుబుచ్చుతున్నాం. ఎరువులు,పురుగుమందులు వాడకంలో మెలుకువలు కనిపెట్టడం లేదు. కనిపెట్టినా అవి రైతులకు అందుబాటులోకి తీసుకురాలేకపోతున్నారు. వ్యవసాయాన్ని ఆధునీకరించడానికి విస్తృతస్థాయిలో చర్యలు చేపట్టాలి. అదొక ఉద్యమ స్థాయిలో జరిగితే తప్ప గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడే పరిస్థితి కన్పించడం లేదు.

> పరుగులెత్తించే ప్రతిపక్షమే ప్రజాప్రభుత్వానికి భద్రత చేకూరుస్తుంది.
>
> బెంజమిన్ డిజ్రాయలీ



> చెవిటి ప్రభుత్వం, మూగ ప్రజలు ఉంటే ప్రజాస్వామ్యం వర్ధిల్లలేదు.
>
> రాజగోపాలాచారి



# ప్రజావాక్కు



### ఇవేం దారుణాలు

**పట్టణాలలో** రోడ్లన్నీ అధ్వాన్నంగా తయారయ్యాయి. ముఖ్యంగా బస్తీలలో మరీ దారుణంగా ఉన్నాయి. చినుకుపడితే చాలు రహదారులన్నీ చెరువులను తలపిస్తాయి. దీని ఫలితంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారులన్నీ కంకర తేలి ప్రత్యక్ష నరకాన్ని చూపిస్తూ ప్రజల ఒల్లును, వాహనాలను గుల్ల చేస్తున్నాయి. గతుకుల రోడ్లు చిన్న వర్షానికే బురద గుంటలా మారుతున్నాయి. ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా ప్రమాదాల బారిన పడటం జరుగుతోంది. ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. రోడ్లకు వందల కోట్లుఖర్చు చేస్తున్నామని ఆర్భా ప్రకటనలు చేస్తున్నారే తప్ప క్షేత్ర స్థాయిలో చూస్తే వాస్తవ పరిస్థితులు తెలుస్తాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్లను బాగు చేయించడంలో చొరవ చూపాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### తీర్మానం ఎందుకు ఉపసంహరించుకున్నారు?

రాష్ట్రరాజధాని విషయంలో పాలకుల తీరు పూర్తిగా బాధ్యతారాహిత్యంగా ఉంది. ఎన్నికలకు ముందుఅమరావతే రాజధాని అన్నారు. వచ్చిన తర్వాత మూడు రాజధానులంటూ అసెంబ్లీలో తీర్మానంచేశారు. మరల తీర్మానాన్ని ఉపసంహరించుకుని అదే విషయం న్యాయస్థానానికి తెలిపారు. మూడు రాజధానులు కావాలంటూ తుళ్లూరులో ఓ శిబిరాన్ని పెట్టి తామాషా చేశారు. ఇప్పుడా శిబిరంలేదు. అక్కడ కావాలని ఆందోళన చేసే వారులేరు. మరల విశాఖలో మూడు రాజధానులు అంటూ కొత్త డ్రామాకు తెరలేపారు. మీ నాటకాలన్నీ ప్రజలు గమనిస్తున్నారు. మూడు రాజధానులు అంటున్న మూడు ప్రాంతాలలో ఎక్కడైనా ఆ దిశగా అభివృద్ధి జరిగిందా? ప్రజలను ఎల్లకాలం మభ్యపెట్టలేమన్న వాస్తవాన్ని గుర్తించకపోతే భంగపాటు తప్పదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### సైబర్ వల

**ఈమధ్య** కొందరు మోసగాళ్లు కేవైసి (నో యువర్ కస్టమర్) డిటెయిల్స్ అప్‌డేట్ చేసుకోవాలని లింకులు పంపిస్తూ, లేదంటే బ్యాంక్ అకౌంట్ బ్లాక్ అవుతుందని భయపెడుతూ బురిడి కొట్టిస్తున్నారు. పొరపాటున ఎవరైనా ఆ లింకులు తెరచి తమ వివరాలు పొందుపరిచిన వెంటనే వారి ఖాతాలోని డబ్బులు కాజేస్తున్నారు. కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి. ఆ మాయగాళ్ల వలలో పడకుండా జాగ్రత్తగా ఉండాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### రైతులను అవమానపరచడం సరికాదు!

**అమరావతి** రాజధాని రైతులయాత్ర న్యాయస్థానం అనుమతితో, రైతులు పోలీసుల గుర్తింపు కార్డులతో యాత్ర చేస్తుంటే కొంత మంది ఫేక్‌రైతులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు అంటూ ప్లకార్డులు, నల్ల బెలూన్లతో ఘర్షణ వాతావరణం సృష్టించడం సరైన విధానంకాదు. ఇదిరైతులను అవమానించడమే. అందరూ ఆమోదించిన తరువాతేరైతులు భూములు ఇచ్చారు. ప్రభుత్వం రైతులతో చేసుకున్న ఒప్పందం షరతులను ప్రభుత్వం ఉల్లంఘించడం ధర్మకాదు. వారుచేస్తున్నది అరసవల్లి సూర్యభగవానుని న్యాయం చేయమని వేడుకోవడానికి చేస్తున్న పాదయాత్ర. దానికి వక్రభాషాలు చెప్పి,ప్రజలను తప్పుదారి పట్టించే కుయుక్తులు సమాజానికి మంచిది కాదు. విశ్వసనీయత లేని పాలకుల వలన ఆ రైతులే కాదు, రాష్ట్ర ప్రజానీకం మొత్తం నష్టపోతున్నది. ఈ వాస్తవాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ప్రచారానికే పథకాలు!

రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం అమలు చేసిన పలు సంక్షేమ పథకాలను మరింత మెరుగ్గా అమలు చేస్తామని వాగ్దానం చేసి అమలు చేయకుండా అటకెక్కించింది. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్నందునా, ఆయాలబ్ధిదారులు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతోనూ మరల అమలు చేయడానికి తెరలేపారు. అయితే ఆయా పథకాలకు బడ్జెట్ కేటాయింపులు లేవు. ఇప్పటికే అమలులో ఉన్న పథకాల అమలుకు అప్పు తీసుకువస్తున్నారు. ఈ నేపథ్యంలో అర్హులను ఎంపిక చేయడానికి ఆచరణసాధ్యంకాని అనేక నిబంధనలు పెట్టి మసిపూసిమారేడు కాయ చేస్తున్నారు. ఈనిబంధనలతో ఆశపడి వస్తున్నవారు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగి నిరాశగా వెనుదిరుగుతున్నారు. ప్రచారం కోసం తప్పితే పేదల సంక్షేమం నీటి మీద రాతలే!

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### కోర్టు అనుమతి అవసరం లేదా?

**అమరావతి** రైతుల పాదయాత్రను అడ్డుకోవద్దు, వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు చేసుకోమని వైకాపా వారికి రాష్ట్ర డిజిపి విన్నవిస్తున్నారు.రైతుల పాదయాత్రకు పోలీసులు శాంతి భద్రతలు నెపంతో అనుమతి ఇవ్వలేదు. రైతులు కోర్టు అనుమతి తెచ్చుకునే పాదయాత్ర చేస్తున్నారు. మరి నిరసన ప్రదర్శనలకు పోలీసులు ఎలా అనుమతి ఇస్తారు? పోలీసులు చెప్పిన శాంతి భద్రతల సమస్య ఏమైనట్లు? నిరసన ప్రదర్శనలు చేయడానికి కోర్టు అనుమతి అవసరం లేదా? ఇదెక్కడి ద్వంద్వ నీతి?

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# వ్యవసాయ బోర్లకు మీటర్ల ఏర్పాటు సబబేనా?

**పెట్రోలు, డీజిల్, రవాణా రేట్లు, వ్యవసాయ పెట్టుబడి రెట్టింపు అయ్యాయి. దిగుబడి, గిట్టుబాటు ధరలు తగ్గాయి. రాబోయే రోజులలో వ్యవసాయం కష్టంగా మారుతున్నది. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మరోవైపు అతివృష్టి అనావృష్టి తో పంట నష్టం ఎక్కువగా ఉంది. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవసాయ కనెక్షన్లకు విద్యుత్ మీటర్లను బిగించేందుకు సిద్ధమవ్వడం దుర్మార్గమైన చర్య. రైతులు వినియోగించే విద్యుత్‌కు అయ్యే ఖర్చును రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉంది. రైతులకు 9 గంటలు విద్యుత్ అందించాల్సిందిపోయి, 7గంటలు మాత్రమే అందిస్తున్నారు. రైతులు విద్యుత్ సంస్కరణలు క్షుణ్ణంగా అధ్యయనం చేసి వాటిని ఉపసంహరించుకునే వరకు ఉద్యమబాట పట్టాలి.**

డాక్టర్ యం. సురేష్‌బాబు

మాది రైతు సంక్షేమ ప్రభుత్వం అని జబ్బలు చరుచుకునే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నాయి. కేంద్రం దగ్గర అప్పుపుడితే చాలు సంస్కరణల పేరుతో రైతులకు ఉరితాళ్లు బిగించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. మూడున్నర సంవత్సరాల క్రింద అధికారంలోకి వచ్చిన వైఎస్ఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని బలోపేతం చేసి ఆర్థిక, సాంకేతిక, సుస్థిరమైన శక్తివంతమైన సమర్థవంతమైన వ్యవస్థను రూపొందించాలి అన్న మాటలకు విరుద్ధంగా పనిచేస్తున్నది.మొదట్లో మేకపోతు గంభీర్యం ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం క్రమంగా కేంద్రం ప్రవేశపెట్టిన సంస్కరణల్లో భాగమయింది. నిర్దేశిత మూడు విద్యుత్ సంస్కరణలు అమలు చేసి, మధ్యప్రదేశ్ తర్వాత విద్యుత్ రంగంలో సంస్కరణలు అమలు చేసిన రెండో రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. తద్వారా జిఎస్‌డిపిలో 0.15 శాతం మేర అంటే రూ.1,515కోట్ల మేర అదనపు రుణాలు స్వీకరించేందుకు కేంద్ర ఆర్థికశాఖ అనుమతి పొందింది. కొవిడ్ మహమ్మారి ఆర్థిక వ్యవస్థపై చూపిన ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు వీలుగా జిఎస్‌డిపిలో రెండు శాతం అదనంగా రుణాలు తీసుకునేందుకు పరిమితిని పెంచింది. అయితే ఇందులో 1 శాతానికి షరతులు విధించింది. పౌర కేంద్రీకృత సంస్కరణలు అమలు చేస్తే ఈ ఒక శాతం రుణ పరిమితినీ వాడుకోవచ్చని పేర్కొంది. విద్యుత్ సంస్కరణలు మూడింటిలో ఒకటైన విద్యుత్ సబ్సిడీల ప్రత్యక్ష నగదు బదలీని 2020 డిసెంబర్ 31లోపు ఒక్క జిల్లాలోనైనా పూర్తి చేస్తే జిఎస్‌డిపిలో 0.15 శాతం మేర అదనపు రుణాలు అర్హత లభిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సంస్కరణలను అమలు చేసింది. 2020 సెప్టెంబర్ నుంచి విద్యుత్ రాయితీలను ప్రత్యక్ష నగదు బదలీ ద్వారా ఇస్తూ శ్రీకాకుళం జిల్లా నుంచి శ్రీకారం చుట్టింది. ఏప్రిల్ ఒకటి కల్లా అన్ని జిల్లాల్లో ఇలాగే అమలు చేయనుంది. ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ అమలు చేసిన సంస్కరణల కారణంగా రూ.9,190 కోట్ల మేర అదనపు రుణాలకు అర్హత లభించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మరో వెసులుబాటు కల్పించింది. ఏపితోపాటు పది రాష్ట్రాలకు అదనంగా అప్పులు చేసుకునేందుకు కేంద్రం అనుమతిచ్చింది. విద్యుత్ సంస్కరణలు అమలు చేస్తున్నందుకు వీలుగా ఈ వెసులుబాటు కల్పించింది. మొత్తంగా పది రాష్ట్రాలకు రూ. 28,204 కోట్లు అదనపు అప్పులు చేయడానికి అనుమతి ఇచ్చింది. విద్యుత్ సంస్కరణలు అమలు చేసిన రాష్ట్రాలకు మాత్రమే ఎఫ్ఆర్‌బిఎం పరిమితి అరశాతం పెంచినట్లు తెలుస్తోంది. కేంద్రం తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణలను తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకించింది. అదనంగా అప్పు చేసేందుకు కేంద్రం అనుమతి ఇవ్వకపోయినా, విద్యుత్ సంస్కరణల్లో భాగంగా వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టేది లేదని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు. సుమారు 25వేల కోట్ల నష్టం వచ్చినప్పటికీ తాము కేంద్ర విద్యుత్ సంస్కరణలను అమలు చేయలేమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే అదనంగా అప్పులు చేసుకునేందుకు అనుమతిచ్చిన రాష్ట్రాల జాబితాలో తెలంగాణ రాష్ట్రం లేదని తెలుస్తోంది. విద్యుత్ రంగంలో సంస్కరణలు తెచ్చేందుకు ముందుకు రాని రాష్ట్రాలకు రుణాలివ్వడం నిలిపివేయాలని కేంద్రప్రభుత్వం ఆర్థిక



సంస్థలను ఆదేశించింది. తెలంగాణ జెన్‌కోకు జాతీయ విద్యుత్ ఆర్థికసంస్థ (పిఎఫ్‌సి), గ్రామీణ విద్యుత్ విద్యుదీకరణ సంస్థ (ఆర్ఇసి)ల నుంచి రూ.20వేల కోట్ల రుణాల పంపిణీ నిలిచిపోయింది. కేంద్రప్రభుత్వ నూతన సంస్కరణలు రైతుల పాలిట శాపంగా మారనున్నాయా? అంటే అవుననే సమాధానమేవస్తోంది. కేంద్రం చెప్పిన సంస్కరణలు అమలు చేస్తేనే రాష్ట్ర ప్రభుత్వాలు రుణాలు అందుతుండడంతో ఈ సంస్కరణలు తప్పనిసరి అయ్యాయి. ఆత్మనిర్భర్ భారత్ పథకం కింద రుణాల కోసం ఈ నిబంధనలు తప్పనిసరిగా మారాయి. ఇన్నాళ్లు రైతులకు ఉచిత విద్యుత్ అందగా కేంద్ర సంస్కరణలతో మోటార్లకు మీటర్లు బిగించనున్నారు. దీంతో వ్యవసాయ విద్యుత్‌కు ఇక నుంచి లెక్క పక్కా కానుంది. ఇప్పటికే విద్యుత్ సంస్థలు రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ విద్యుత్ లెక్కను తేల్చేపనిలో నిమగ్నమయ్యాయి. ఇప్పటికే వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్ అందించే ట్రాన్స్‌ఫార్మర్‌లకు మీటర్ల బిగింపు కార్యక్రమం మొదలైంది. ఈనేపథ్యంలో వ్యవసాయ బోర్లకు మీటర్లను బిగిస్తే రైతులకు ఉచిత విద్యుత్ అందుతుందా? లేదా? మీటర్లు బిగిస్తే రైతులు బిల్లులు చెల్లించాల్సిందేనా? అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్‌లకు మీటర్లు బిగిస్తే ఒక్కో బోరు మోటారు ఎంత విద్యుత్‌ను వినియోగిస్తోందన్న లెక్కలు తేలడంతోపాటు అందుకు సంబంధించిన బిల్లులు సైతం రానున్నాయి. దీంతో రైతులకు కొత్త చిక్కులు ఎదురుకానున్నాయి. గతంలో 2004కు మునుపు రైతులు సర్‌ఛార్జీలు, ఇతర ఛార్జీలను వ్యవసాయ బోర్లకు చెల్లించేవారు. అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు ఉచిత విద్యుత్ పేరిట అన్నింటినీ మాఫీ చేసింది.2004 నుంచి ఇప్పటి వరకు రైతులకు ఉచిత విద్యుత్ పథకం కొనసాగుతూ వస్తోంది.వ్యవసాయ బోర్లకు రైతులు నయాపైసా చెల్లించకుండా పంటలు పండించుకుంటున్నారు. కానీ అలాంటిది తాజాగా కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో ట్రాన్స్‌ఫార్మర్‌లకు మీటర్లను బిగించే ప్రక్రియ మొదలై రైతులకు ఇబ్బందికరంగా మారుతోంది. ఈ కొత్త నిబంధనలు ఉచిత విద్యుత్‌కు దూరం చేస్తాయా? అన్న సందేహాలను కలిగిస్తున్నాయి. కేంద్రం తానా అంటే రాష్ట్ర ప్రభుత్వం తందానా అంటున్నది. రైతులకు ఉచిత విద్యుత్ అమలు చేయకుండా బిల్లుల భారం తప్పదని ప్రజలు గ్రహించాలి. మీటర్ల బిగింపు ప్రక్రియ మొదలు కావడంతో రైతుల్లో దడమొదలైంది. అయితే ఉచిత విద్యుత్‌కు బ్రేకులు పడితే కేంద్రప్రభుత్వంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఎంతైనా ఉంది. బిజెపి ప్రభుత్వం గద్దె నెక్కేందుకు బూటకపు హామీలు ఇచ్చి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న ప్రభుత్వం అందుకు విరుద్ధంగా నడుచుకుంటుంది. పెట్రోలు, డీజిల్, రవాణా రేట్లు, వ్యవసాయ పెట్టుబడి రెట్టింపు అయ్యాయి. దిగుబడి, గిట్టుబాటు ధరలు తగ్గాయి. రాబోయే రోజులలో వ్యవసాయం కష్టంగా మారుతున్నది. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మరోవైపు అతివృష్టి అనావృష్టి తో పంట నష్టం ఎక్కువగా ఉంది. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవసాయ కనెక్షన్లకు విద్యుత్ మీటర్లను బిగించేందుకు సిద్ధమవ్వడం దుర్మార్గమైన చర్య. రైతులు వినియోగించే విద్యుత్‌కు అయ్యే ఖర్చును రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉంది. రైతులకు 9 గంటలు విద్యుత్ అందించాల్సిందిపోయి, 7గంటలు మాత్రమే అందిస్తున్నారు. రైతులు విద్యుత్ సంస్కరణలు క్షుణ్ణంగా అధ్యయనం చేసి వాటిని ఉపసంహరించుకునే వరకు ఉద్యమబాట పట్టాలి. ●

# సామాజిక మాధ్యమాలకు బానిసలుగా యువత

కామిడి సతీష్‌రెడ్డి

నేడు యువత సామాజిక మాధ్యమాల బారినపడి విలువైన భవిష్యత్‌ని సర్వనాశనం చేసుకుంటూ ఉన్నారు. కొంత మందికి క్రికెట్ పిచ్చి. స్నేహితులతో కలిసి ఐపిఎల్‌లో ప్రతి క్రికెట్ మ్యాచ్ తిలకించిన తర్వాత సెల్‌ఫోన్లో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లోకి ప్రవేశించి పందేలు కట్టడం ప్రారంభించడం జరుగుతుందని ఆరోపణలు వినవస్తూ ఉన్నాయి. ఆరంభంలో నగదు రావడంతో మరింత ఉత్సాహం చూపిస్తారు. తరువాత పందేల్లో రూ.వేల నగదు పోగొట్టుకున్న సందర్భాలు ఉన్నాయి. తొలుత బంధువులు, తెలిసినవారి వద్ద అప్పులు చేయడం, నగదు కోసం ప్రైవేట్ వ్యాపారుల వద్ద అధిక వడ్డీకి రుణాలు తీసుకున్న తర్వాత బకాయిలు పెరిగిపోవడంతో చోరీలకు దిగి పోలీసులకు చిక్కిపోతూఉన్నారు. అరచేతిలో ఇమిడే సెల్‌ఫోన్‌తో సమస్త ప్రపంచాన్ని వీక్షించే అవకాశం వచ్చింది. తాము చదివే కోర్సులకు సంబంధించి సమాచారాన్ని సేకరించి, జ్ఞానాన్ని విస్తృతం చేసుకుంటున్నారు. కొందరు మాత్రం సామాజిక మాధ్యమలు, క్రికెట్ బెట్టింగులు, ఓటీటీల్లో సినిమాల వీక్షణతో కాలక్షేపం చేస్తూ జీవితాన్ని బలిచేసుకుంటున్నారు. డిగ్రీ, ఇంజినీరింగ్ విద్యార్థులు సెల్‌ఫోన్‌లను ఎక్కువగా వాడతారు. తల్లిదండ్రులు కొనిఇస్తే అప్పటి నుంచి వానిని రోజూ రాత్రి ఫోన్లో ఓటీటీ ఫ్లాట్‌ఫాం,యాప్‌లలో వీడియోలు చూడటం ప్రారంభించడం,రాత్రి నిద్రపోకుండా తెల్లవారుజామున రెండు, మూడు గంటల వరకు సెల్‌ఫోన్ చూస్తూ గడిపేస్తున్నారు. రాత్రి నిద్రపోకపోవడం వల్ల ఉదయం తరగతి గదిలో మత్తుగా ఉండి అధ్యాపకులు చెప్పేపాఠాలు వారికి అర్థం కావడం లేదు.ఏకాగ్రత దెబ్బతిని చదువుపై దృష్టి కేంద్రీకరించలేకపోతున్నారు.అనారోగ్య సమస్యలు తలెత్తాయి. కరోనా లాక్‌డౌన్ కారణంగా ఇంట్లోనే ఉండాల్సి రావడం, ఖాళీ సమయం ఎక్కువగా లభించడంతో యువత ఓటీటీలు, యాప్‌లు చూడటానికి అలవాటుపడ్డారు. ఓటీటీలో కొత్త సినిమాలు, వెబ్ సిరీస్‌ల్లో అశ్లీల సన్నివేశాలు, సంభాషణలు నేరుగా ప్రసారమవుతున్నాయి. ప్రస్తుతం ఎలాంటి సెన్సార్‌షిప్ లేకపోవడంతో వీటిని చూసి పిల్లలు, యువత పాడైపోతున్నారని సామాజికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హింసాత్మక, లైంగిక కార్యకలాపాల దృశ్యాలు నేరుగా ప్రసారం అవుతుండడంతో యువత తీవ్రంగా ప్రభావితమై చెడిపోతున్నారు. విద్యార్థులు ఏకాగ్రత దెబ్బతిని సరిగా చదువుపై



దృష్టిసారించలేకపోతున్నారు. తలనొప్పి, కంటిచూపు ఇతర అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. యాంత్రిక జీవనంలో సంస్కృతి, సంప్రదాయాలు మరిచిపోతున్నారు. నైతిక విలువలు, ప్రమాణాలు దిగజారిపోయి అడ్డదారులు తొక్కుతున్నారు. గంజాయి, మత్తుపదార్థాలు, మద్యం అక్రమ రవాణా చేస్తూ పోలీసులకు చిక్కుతున్నారు. జల్సాలకు అటవాటుపడి ఈ దందాలోకి దిగినట్లు పోలీసుల విచారణలో తేలుతుంది. ఎనిమిది నుంచి పది గంటలు స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లలో సినిమాలు, వీడియోలు చూడటం వల్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోంది. పిల్లలు, యువతలో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. తలనొప్పి, కంటిచూపు సమస్యలు వస్తున్నాయి. మానసిక కుంగుబాటుకు లోనవుతున్నారు. మత్తు పదార్థాల సేవనానికి అలవాటుపడి బానిసలై నగదు కోసం నేరాలకు దిగడం చాలా ఆందోళనకరం. ఆన్‌లైన్ బెట్టింగ్‌లు వచ్చిన తర్వాత పోలీసులు నిఘాపెట్టి పట్టుకోవడం కష్టసాధ్యంగా మారింది. ఐపిఎల్ సమయంలో పెద్దఎత్తున బెట్టింగ్‌లలో యువత భారీఎత్తున నగదు పోగొట్టుకున్నారు. రూ.లక్షల అప్పు చేసి తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతూ తల్లిదండ్రులకు పుత్రశోకాన్ని మిగుల్చుతున్నారు. సెల్‌ఫోన్‌ను సద్వినియోగం చేసుకుంటే ఎన్నో కొత్తవిషయాలు తెలుసుకోవచ్చు. విద్యార్థులు, యువత పలురకాల ఆటలు ఆడేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని నిపుణులు సూచిస్తున్నారు. వారికి ఇష్టమైన కళలో శిక్షణ ఇప్పిస్తే రాణిస్తారు. యోగ, ధ్యానం, సాధన చేయించడం ద్వారా ఏకాగ్రత సాధిస్తారు. పిల్లల నడవడికపై ప్రత్యేక దృష్టి పెట్టి తర్వాత దారితప్పక ముందే వారు సన్మార్గంలో నడిచేలా చూడాలి. తల్లిదండ్రులు ఎంత తీరిక లేకుండా ఉన్నా పిల్లలకు మాత్రం తగిన సమయం కేటాయించాలి. వారితో ప్రేమగా మాట్లాడి ఇష్టాయిష్టాలు తెలుసుకోవాలి. మంచి, చెడు గురించి వివరంగా చెప్పాలి. సానుకూల దృక్పథంలో ఆలోచించేలా ఉండాలి. విద్యార్థులు, యువత బలహీనతలను ఆసరాగా తీసుకొని బెట్టింగ్ తరహా వ్యాపారాలు కొంత మంది చేస్తున్నారని సామాజికవేత్తల అభిప్రాయం వెలిబుచ్చుతూ ఉన్నారు. తొమ్మిది గంటల కల్లా పిల్లలని నిద్రపుచ్చి తెల్లవారుజామున ఐదు గంటలకే నిద్రలేపి ధ్యానం, యోగా సాధన చేయించాలి. యువత సెల్‌ఫోన్‌కి దూరంగా ఉండి మితంగా వాడాలి. అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండాలి. ●

# ఇక భాగ్యసీమగా భారతదేశం!



పుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

భారతదేశమిప్పుడు భాగ్యసీమగా మారుతోంది. నైపుణ్యం, ఆధునిక సాంకేతిక మూలస్తంభాలుగా దేశ శీఘ్రగతిన అభివృద్ధి చెందుతోంది. పిఎం గతిశక్తి విధానం ఇందుకు ఉపకరిస్తోంది. పరిణితి చెందిన నాయకత్వం దిశానిర్దేశం మరింత ఉత్సాహాన్ని ఇస్తోంది. సమాజంలోని చివరి వ్యక్తికి సైతం సంక్షేమ ఫలాలు అందేందుకు మార్గం మరింత సుగమం అవుతోంది. ఇది అద్భుతమంటే అతిశయోక్తి అవదు. ప్రపంచంలో ఎక్కడాలేనంతగా భారతదేశంలో సృజన శక్తిగల యువత ఉంది. ఇదోవరం. బంగారు భవిష్యత్‌కు సోపానం. సాంకేతికత, నైపుణ్యాలను ఒడిసిపట్టడానికి ఈ యువతే కీలకం. ఆ శక్తి గతిశక్తిగా రూపాంతరం చెందుతూ ఉండడంతో దేశ భాగ్యసీమగా పరిఢవిల్లుతోంది. ఇందుకు సంబంధించిన అన్ని శుభశకునములు ఇప్పుడు ఇబ్బడిముబ్బడిగా కనిపిస్తున్నాయి. ఇటీవల హైదరాబాద్‌లో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ జియో స్పేషియల్ ఇన్ఫర్మేషన్ సదస్సులో వాటి ఛాయలు కొన్ని దర్శనమిచ్చాయి. ఈ ప్రతిష్టాత్మక నాలుగు రోజుల సదస్సును ప్రధాని నరేంద్రమోడీ వర్చువల్‌గా ప్రారంభిస్తూ ప్రపంచ స్టార్టప్ హబ్‌లలో భారత యువతనే అగ్రస్థానంలో ఉందనీ, ఆవిష్కరణల్లోనూ ముందువరుసలో నిలిచామని పేర్కొన్నారు. సాధికారత, స్వావలంబన అన్న మాటలు ఇప్పుడు ఉత్ప్రేరకంగా పనిచేస్తున్నాయి. యువత తమ స్వప్న సాకారం కోసం సమస్త శక్తుల్ని ఒడ్డుతున్నారు. అందులో ఈ జియో స్పేషియల్ డేటా కీలక భూమిక వహిస్తోంది. అభివృద్ధికిది ఇరుసుగా ఉపకరిస్తోందని ప్రధాని అభిప్రాయపడ్డారు. నూతన సాంకేతికత సమాచారం సమాజ పరివర్తనకు అత్యంత కీలకమేగాక అదొక 'టూల్'గా సాధనంగా ఉపయోగపడుతోందని కూడా అని ప్రధాని చెప్పారు. కీలక రంగాలైన ఇస్రో, సర్వే ఆఫ్ ఇండియా, ఎన్ఐసి లాంటి జాతీయ సంస్థలు జియో ఇన్ఫర్మేషన్ ఆధారంగా అనేక ప్రాజెక్టులు ప్రారంభించాయి. గ్రామీణ అభివృద్ధి రోడ్లు, పంచాయతీల మ్యాపింగ్ సమర్థవంతంగా కొనసాగుతోంది. ఇదంతా గ్రామ సీమల్ని భాగ్యసీమలుగా తీర్చిదిద్దడానికి దోహదపడుతోంది. ఇటీవల ప్రారంభమైన 5-జి సాంకేతికత ఆధారంగా అనేక కొత్త అవకాశాలు ఉబికి వస్తున్నాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వల్ల అంతరిక్ష సాగర సంపద పరిశోధనల్లోనూ వేగం పెరుగుతోంది. ఈ రంగాలలో ఇప్పుడు ప్రైవేట్ సంస్థలు ప్రవేశించడంతో అవకాశాలు విస్తృతమవుతున్నాయి. ఇందుకు 'డేటాబేస్' ఊపిరిగా నిలుస్తోంది. భారత్‌ను భాగ్యసీమగా మార్చడంలో



భాగంగా దేశంలో 'వందే భారత్' రైళ్ల ప్రారంభమయ్యాయి. గతవారం ప్రధాని హిమాచల్ ప్రదేశ్‌లోని ఉనా రైల్వేస్టేషన్ నుంచి నాల్గవ వందే భారత్ రైలును ప్రారంభించారు. ఇది ఉనా 'హిమాచల ప్రదేశ్' నుంచి చండీగఢ్ మీదుగా ఢిల్లీకి చేరుకుంటుంది. అత్యాధునిక టెక్నాలజీ ఆధారంగా వేగంగా నడిచే ఈ రైళ్ల కొత్త తరానికి ప్రతీకగా కనిపిస్తున్నాయి. వచ్చే యేడాది స్వాతంత్ర్య దినోత్సవం నాటికి దేశంలో 75 వందేభారత్ రైళ్లను నడిపేందుకు రైల్వేలు ప్రణాళికను సిద్ధం చేసింది. రానున్న ఐదేళ్లలో మొత్తం 400 వందే రైళ్ల దేశం నలుమూలలా తిరగనున్నాయి. గత నెలలో గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి ముంబైకి వచ్చే రైలును ప్రధాని ప్రారంభించిన విషయం విదితమే. భారతమాల, సాగరమాల ద్వారా ఇప్పటికే రోడ్లు- జలమార్గాల ప్రయాణం రవాణాలో విప్లవాత్మక మార్పు కనిపిస్తోంది. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ సందర్భంలో ఆత్మనిర్భర్ భారత్‌లో అంతర్భాగంగా భారత ప్రజలకు ప్రణమిల్లే ఈ వందే భారత్ ప్రాజెక్టు కొత్త చరిత్రను సృష్టిస్తోంది. వీటిని సెమిస్పీడ్ రైళ్లుగా తీర్చిదిద్దారు. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయి. దక్షిణాదిన శ్రీ పెరంబదూర్‌లో ఉత్తరాదిన లక్నో తదితర ప్రాంతాల్లో వేలాది మందికి దీనివల్ల ఉపాధి లభిస్తోంది. అభివృద్ధికి ఊతం అందుతోంది. విస్తృత అవకాశాలకు మార్గం ఏర్పడుతోంది. ప్రైవేట్ రంగంలో పెట్టుబడుల వరద ఇటు తెలంగాణలో, అటు గుజరాత్, రాజస్థాన్‌లో కొనసాగుతోంది. ఆయా పరిశ్రమలు ఆధునిక సాంకేతికత-నైపుణ్యం కేంద్రంగా ఆవిర్భవిస్తూ ఉండటం విశేషం. హైదరాబాద్‌లోని ఔషధ జీవరసాయనాల కంపెనీల రాక, ఫార్మ్యానూనె శుద్ధి కర్మాగారంగాని, జినోమ్ వ్యాలీలో జంతువుల కోసం టీకా తయారీ ఇతర రంగాల్లో పెట్టుబడి అంతా ఓ అద్భుత ప్రపంచపు ఆనవాళ్లుగా కనిపిస్తున్నాయి. ఐటి, సేవల రంగంలో స్టార్టప్స్‌లలో అనూహ్యమైన, ఎమర్జింగ్ టెక్నాలజీలతో కొత్త-సరికొత్త ప్రపంచాన్ని ఆవిష్కరిస్తున్నాయి. ఈ జీవనాడిని పట్టుకోవడంలో ఎవరు విఫలమైనా వారు వెనుకబడటం ఖాయం. భారత్‌లో ఐఫోన్ తయారీకి టాటాలు ముందుకు రావడం విప్లవాత్మక పరిణామం. ఇంధన, సౌర విద్యుత్, పవన విద్యుత్, హరిత హైడ్రోజన్ తయారీకి నూతన టెక్నాలజీ దోహదపడుతోంది. దీనికి సంబంధించి ముఖ పారిశ్రామిక-వాణిజ్యవేత్త అదానీ రాజస్థాన్‌లో రూ.8 లక్షల కోట్ల పెట్టుబడితో 10వేల హెక్టార్లలో ఓ అత్యద్భుత ప్రాజెక్టును ప్రారంభించనున్నట్లు ఇటీవల ప్రకటించారు. పునరుత్పాదక విద్యుత్, హైబ్రిడ్ ఇంధనం తయారీ శకం ప్రారంభం కాబోతోంది.ఇది పూర్తిగా పర్యావరణహితం కావడం గమనార్హం. వీటిని చౌకగా ఉత్పత్తి చేయడమంటే ప్రజలకు, వినియోగదారులకు ఎంతో ప్రయోజనం. మేలు ఒనగూరనున్నదన్నమాట. చైనాను వెనక్కినెట్టేసి భారత్ వృద్ధి గాథ ఘనంగా ముందుకెళ్తోంది. మాంద్యం కొంత కనిపించినా అమెరికా,చైనా కన్నా భారత్ వృద్ధి రేటు ఇప్పుడు చాలా ఎక్కువ అన్న విషయం విస్మరించరానిది. అందుకే భారత్ భాగ్యసీమ బంగారుసీమ అని అంటున్నది. ●

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

వార్త

మంగళవారం 18 అక్టోబర్ 2022


## డిప్యూటీ సీఎం సమక్షంలో టిడిపి నుంచి వైసీపీలోకి భారీ చేరికలు



12లో

### ఆడారి తులసీరావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా

## ఉచిత గుండె సంబంధిత వ్యాధుల పరీక్షా వైద్య శిబిరం



**పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్**

అల్లిపురం, అక్టోబర్ 17, ప్రభాతవార్త

ఉచిత గుండె సంబంధిత వ్యాధుల పరీక్షా వైద్యశిబిరం పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించారు. ఆడారి తులసీరావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత గుండె సంబంధిత వ్యాధుల పరీక్షా వైద్యశిబిరం ఈనెల 18న మంగళవారం ఉదయం 9గంటల నుంచి 89వ వార్డు నందు నిర్వహించబడును. ఈ శిబిరంలో తెల్లరేషన్ కార్డు కలిగిన వారికి గుండె సంబంధిత పరీక్షలు పూర్తి ఉచితంగా అందించబడునని మిగతా12లో

# తగ్గని పొలిటికల్ హీట్...!

**9 మంది జనసేన నేతలకు రిమాండ్ -రూ.10వేల సొంత పూచికత్తుపై 61 మంది విడుదల -హైకోర్టును ఆశ్రయించనున్న జనసేనాని...?**

## ఉత్కంఠకు తెర

**వివిధ చర్చల నడుమ పవన్‌కళ్యాణ్ విజయవాడకు పయనం - ఊపిరి పీల్చుకున్న పోలీసు యంత్రాంగం**



12లో

విశాఖ క్రైం - ప్రభాతవార్త

విశాఖలో పొలిటికల్ హీట్ తగ్గలేదు. విశాఖ ఎయిర్‌పోర్టు వద్ద మంత్రులపై జరిగిన దాడి ఘటనలో అరెస్టు అయిన జనసేన నేతలు, కార్యకర్తలను హైడ్రామా మధ్య పోలీసులు న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. ఈ నేపథ్యంలో 61 మందికి ఊరట కలుగగా తొమ్మిది మందికి మాత్రం రిమాండ్ చెప్పారు. పోలీసులు సమాచారం మేరకు ఈ నెల 15న విశాఖ ఎయిర్ పోర్టులో జనసేన కార్యకర్తలు మంత్రుల మీద వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులపై దాడి చేశారు. ఈ నేపథ్యంలో తీవ్రంగా గాయపరచడం, హత్యాయత్నం, ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసిన సంఘటనకు సంబంధించి ఫిర్యాదీ దారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 70 మంది ముద్దాయిలను పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం వారిని ఏడో అదనపు మెట్రోపాలిటిన్ న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. వారిలో కోన తాతారావు, సుందరపు విజయ్ కుమార్, పంచకర్త సందీప్, కొల్లూరి రూప, పీతల మూర్తి యాదవ్, పివిఎస్ఎన్ రాజు, మిగతా12లో

### 26,944 మంది రైతులకు..

# రూ.5.83 కోట్లు రైతు భరోసా నిధులు విడుదల

**జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున**




ప్రభాతవార్త, విశాఖపట్నం

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కాను పిఎం కిసాన్ పథకం కింద 26,944మంది రైతులకు రెండవ విడతగా రూ.5.83 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని కలెక్టర్ ఎ.మల్లికార్జున పేర్కొన్నారు. సోమవారం ఉదయం పెందుర్తి, మండలం, జిల్లా మహిళ సమైక్య ప్రాంగణంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ జె.సుభద్రతో కలిసి రైతులతో జిల్లా స్థాయిసమావేశం నిర్వహించారు. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో వైయస్సార్ రైతు భరోసా, పిఎం కిసాన్ పథకం కింద నాలుగో ఏడాది రెండవ విడత సాయాన్ని బటన్ నొక్కి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి రైతుల ఖాతాల్లో జమ చేశారు. జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసా పథకం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ఇప్పటివరకూ 11 విడతల్లో మొత్తం రూ.51 వేల రూపాయలు రైతులు ఖాతాల్లో జమ అయ్యాయని అన్నారు. ఒక వేళ ఎవరికైనా రైతు భరోసా జమకానట్టయితే స్థానిక సచివాలయాల్లో తిరిగి నమోదు చేసుకోవాలన్నారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్ జె.సుభద్ర మాట్లాడుతూ వైయస్సార్ రైతు భరోసా పథకం ద్వారా రైతులను ఆర్థికంగా ఆదుకుంటూ రైతు భరోసా కేంద్రాల మిగతా12లో

## కమనీయం అప్పన్న కళ్యాణం

**భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు -ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయదేవేరులతో కళ్యాణం -విశ్వక్సేనారాధన, పుణ్యావచనాలు**



6లో

### విశాఖకు పరిపాలన రాజధాని కావాలంటూ...

# దేవన్‌రెడ్డి 'గర్జించారు'..!

- విశాఖ గర్జన విజయవంతంలో కీలక పాత్ర
- గాజువాక నుంచి 100 బస్సులు, కార్లతో కార్యక్రమంలో భాగస్వామ్యం
- ఏ కార్యక్రమమైనా సరే.. విజయవంతం చేయడంలో 'తిప్పల' పాత్ర అధికమే



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

కార్యక్రమం ఏమైనా విజయవంతానికి కృషి చేయడమే ఆయన లక్ష్యం. ఉమ్మడి విశాఖ జిల్లాలో గాజువాక నియోజకవర్గానికి ప్రత్యేకమైన స్థానముంది. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌ను ఓడించిన ఘనత ఆ నియోజకవర్గానికి స్వంతం. పవన్ కళ్యాణ్‌ను ఓడించి రాజకీయ హీరోగా మారారు ఆ నియోజకవర్గం ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి. నాగిరెడ్డి విజయంలో ఆయన తనయుడు తిప్పల దేవన్‌రెడ్డి పాత్ర అధికంగానే వుందన్నది అందరికీ తెలిసిన విషయమే. తండ్రికి చేదోడి.. వాదోడిగా వుంటూ.. పార్టీ బలోపేతానికి విశేషంగా కృషిచేస్తున్నారు దేవన్‌రెడ్డి. ఆయన ఏ కార్యక్రమంలో భాగస్వామ్యమైనా సరే... ఆ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేందుకు తనవంతు కృషి శక్తివంఛన లేకుండా వుంటారు. వికేంద్రకరణలో భాగంగా విశాఖకు రాజధాని కావాలంటూ జెఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 15న జరిగిన 'విశాఖ గర్జన'లో పాల్గొనేం దుకు పెద్ద ఎత్తున జన సమీకరణ చేశారు దేవన్ రెడ్డి. గాజువాక నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో ప్రజలు.. ఆ కార్యక్రమంలో స్వచ్ఛం దంగా పాల్గొనేటట్టు చేశారాయన. వంద బస్సులు, కార్లలో పెద్దఎత్తున ఆ నియోజకవర్గం నుంచి 'విశాఖ గర్జన'లో భాగస్వామ్యమయ్యారు. 'విశాఖ గర్జన' విజయవంతంకావడంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డితో పాటు తిప్పల దేవన్‌రెడ్డి పాత్ర అధికంగానే వుందని గాజువాక వైఎస్సార్‌సీపీ నాయకులు బహిరంగంగానే చెబుతున్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కార్యక్రమాల్లో మిగతా12లో

### డివైడర్‌ను ఢీకొని

## ఆటో డ్రైవరు మృతి

ఆరిలోవ, అక్టోబర్ 17, ప్రభాతవార్త



బక్కన్నపాలెం నుండి డైయిరీ ఫారం వస్తుండగా సీబీఐ ఆఫీసుకు వెళ్ళే దారిలో ఆటో బోల్తాపడి ఆటో డ్రైవరు మృతి చెందిన సంఘటన సోమవారం ఉదయం 8.30 గంటలకు చోటుచేసుకుంది. ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాలు మేరకు బక్కన్నపాలెం, మధురవాడలో నివాసముంటున్న రామ్‌సింగ్ అప్పలనారాయణ(59) అనే ఆటో డ్రైవరు ఉదయాన్నే ఇంటి నుండి బయలుదేరి డైయిరీఫారం జంక్షన్‌లో ఉన్న ఆటో స్టాండ్‌కు వెళ్తుండగా ఎసీబీ ఆఫీసు దరిలో ఆటో బోల్తాపడింది. దీంతో ఆటో డ్రైవరు డివైడర్‌ను డీకొనండతో తలకి బలమైన గాయం అయింది. స్థానికులు సహాయంతో కొన ఊపిరితో ఉన్న ఆటో డ్రైవరును కె.జి.హెచ్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు డాక్టరు నిర్ధారించారు. ఈ కేసు ఆరిలోవ సీ.ఐ. ఇమ్మాన్యూయేల్‌రాజు ఆధ్వర్యంలో కాన్స్‌స్టేబుల్ నీలకంఠం కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

### పేడాడ ఆతిథ్యాన్ని స్వీకరించిన

## వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎమ్మెల్సీ పోతుల సునీత



అల్లిపురం అక్టోబర్ 17, ప్రభాతవార్త

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎమ్మెల్సీ పోతుల సునీతకు సోమవారం విశాఖ వచ్చిన సందర్భంగా వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమార్ నివాసానికి సాదరంగా ఆహ్వానిం చారు. ఈమేరకు పేడాడ రమణికుమారి అందించిన ఆతిథ్యం స్వీకరించారు. ముందుగా ఆమెకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కాసేపు పోతుల సునీతతో రాజకీయాల గురించి చర్చించారు.

### బాలికపై లైంగిక దాడికి పాల్పడిన

## వ్యక్తికి కఠిన కారాగార శిక్ష

**నిందితునికి 20 ఏళ్ల జైలు శిక్ష తీర్పును వెల్లడించిన పోక్సో న్యాయస్థానం -బాధిత బాలికకు రూ.4లక్షల పరిహారం -సత్వర దర్యాప్తు, విచారణలో దిశా పోలీసులు గ్రేట్**



12లో

## ఆర్టీసీ బస్సులో మేయర్ గొలగాని ప్రయాణం



విశాఖపట్నం, అక్టోబర్ 17, ప్రభాతవార్త

వారానికోరోజైనా అందరూ తమ సొంత వాహనాలు వదిలి ప్రజారవాణా వ్యవస్థను వినియోగించుకోవాలని మేయర్ గొలగాని హరి వెంకటకుమారి కోరారు. ప్రతి సోమవారం జీవీఎంసీ ఉద్యోగులు, అధికారులు సొంత వాహనాల్ని వదిలి కార్యాలయానికి వస్తున్న నేపథ్యంలో మేయర్ కూడా ఆర్టీసీ బస్సులో ప్రయాణించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఆమె తన క్యాంపు కార్యాలయం నుంచి సోమవారం అక్కడి బస్టాప్ వద్దకు నడుచుకుంటూ వచ్చి అనంతరం బస్సు ఎక్కారు. జీవీఎంసీ కార్యాలయం వద్ద దిగి అనంతరం స్పందన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పరంపర వైభవం బ్రాండింగ్ క్యాంపెయిన్ ప్రారంభం








అల్లిపురం, అక్టోబర్ 17, ప్రభాతవార్త

ప్రతి భారతీయ కుటుంబానికి ఆభరణాలు జీవితంలో అంతర్భాగం, సామాజిక భద్రత వారి కుటుంబ సంస్కృతి, సంప్రదాయానికి ప్రాతినిధ్యం వహిస్తాయి. వీటిని పూర్తిగా గౌరవిస్తూ కస్టమర్ల మనోభావాలకు అనుగుణంగా విలువలతో కూడుకున్న వ్యాపార సంస్థగా మనోజ్ వైభవ్ జెమ్స్ ఎన్ జూయలర్స్ లిమిటెడ్ (వైభవ్ మిగతా12లో

### గడప గడపకు మన ప్రభుత్వం 37వ రోజు కార్యక్రమంలో

## పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి





అల్లిపురం, అక్టోబర్ 17, ప్రభాతవార్త

గడపగడపకు మన ప్రభుత్వం 37వ రోజు కార్యక్రమంలో భాగంగా పల్లి వీధి సచివాలయం పరిధిలో విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ కి బ్రహ్మరథం పట్టిన ప్రజలు సోమవారం సాయంత్రం 61వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధా జగన్మోహన్‌రావు ఆధ్వర్యంలో 3వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో 400గడపలను సందర్శించడం జరిగింది ముందుగా డ్వాక్రా అక్కచెల్లెమ్మలతో సమావేశమై జగనన్న ప్రభుత్వం మహిళలకు ఆసరా, చేయూత జగనన్న తోడు, సున్నా వడ్డీ, అమ్మ ఒడి, ఇండ్లు పట్టాలు మొదలగు నవరత్న పథకాలు ద్వారా మహిళలకు ఆర్థిక అభివృద్ధికి ఏ విధంగా ప్రోత్సహించారో వివరించారు. భవిష్యత్తులో జగనన్న ప్రభుత్వంను ఆశీర్వదించాలని కోరడం జరిగింది. జగనన్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయంటూ జనం మెచ్చుకోలుగా పలకరించారు. మల్కాపురం పల్లి వీధిలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం 3వ రోజు కార్యక్రమానికి జనం పెద్ద ఎత్తున హాజరై బ్రహ్మరథం పట్టారు. ప్రతి ఇంట సమన్వయకర్త ఆనంద్‌కుమార్‌కి హారతులు పట్టి తమ ఆనందాన్ని వ్యక్తపరిచిన అక్క చెల్లెమ్మలు ఈసందర్భంగా జగనన్న మిగతా12లో

# కమనీయం అప్పన్న కల్యాణం

సింహాచలం, ప్రభాతవార్త

శ్రీవరాహలక్ష్మీనృసింహస్వామివారి నిత్య కల్యాణం నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయదేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తులు ,గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమ శాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచ నాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణ ధారణ, నేతన యజ్ఞోపవీత సమర్పణ. జీలకర్ర, బెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళ శాసనాల తరువాత భక్తులకు వేదాశీర్వచనం శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

# పంచాయితీ పనులపై సమీక్షా సమావేశం

పాయకరావుపేట రూరల్, అక్టోబర్ 17 ప్రభాతవార్త

పంచాయితీ పనుల నిర్వహణ పట్ల ఇఓపిఆర్డి చంద్రశేఖర్ సోమవారం కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించా చారు. సీజనల్ వ్యాధులు ప్రబల కుండా పారిశుద్ధ్యం మెరుగు పరచాలని సచివాలయ కార్య దర్శులను ఆదేశించారు. ప్లాస్టిక్ నిషేధం, జెసిఎస్ యాక్టివిటీస్ తదితర అంశాలపై సమావేశంలో మాట్లాడారు. ఈకార్యక్రమంలో శ్రీరామపురం సెక్రటరీ సత్య నారాయణ ఉన్నారు.

# రంగస్థలం కళాకారుడు చిన్ని రాముకి ఘనసత్కారం

గాజువాక, అక్టోబర్17, ప్రభాతవార్త



జీవీఎంసీ 86వ వార్డు కూర్మన్నపాలెం సామాజిక భవనం వద్ద కూర్మన్నపాలెం గ్రామ కమిటీ, ఏపీఎస్ ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం, గాజువాక పద్య పౌరాణిక నాటక సమాజం సమన్వ యంతో ఏపీఎస్ఆర్టీసీ డ్రైవర్ గా పద్య నాటక కళాకారు డుగా ప్రదర్శనలు ఇచ్చిన కూర్మన్నపాలెం నివాసి చిన్ని రామును ముఖ్య అతిధులు 86,87వ వార్డు కార్పొరేటర్లు లేళ్ల కోటేశ్వర రావు, బొండ జగన్, ఏపీఎస్ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వివికె రాయి, ఏడీసీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ శాలువా కప్పి పూలమాలలు వేసి జ్ఞాపికలు పట్టు వస్త్రా లు ఇచ్చి ఘనంగా సత్కరించారు. అనంతరం వారు ప్రసంగిస్తూ చిన్ని రాము క్రమశిక్షణ అంకిత భావంతో తన డ్రైవర్ వృత్తిని నిర్వహిస్తూ పౌరాణిక కళాకారుడుగా పలు పాత్రలో ప్రదర్శించి ప్రేక్షకుల వద్ద ప్రశంసలు పొందారని అంతరించిపోతున్న మన పౌరాణిక నాటకాలను బ్రతికించడానికి చిన్ని రాము ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో కట్ట పైడిరాజు, బిట్ర దేముడు, శ్రీకు ఈశ్వరరావు, పరదేశి, వీవీ రావు, పైడి రాజు, కెవిఎస్ రావు, స్వామి, రాజు, తీగల దుర్గారావుచౌదరి, వై.కనకారావు, టి.శ్రీనివాసరావు, బోని అప్పలనాయుడు, మాస్టర్ సిరసపల్లి అప్పారావు, గంట్ల శ్రీను, కళాకారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. శ్రీకృష్ణ రాయబారం నాటకం కదరమ్యంగా ప్రదర్శించడం జరిగింది.

# ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు

గాజువాక, అక్టోబర్17, ప్రభాతవార్త



గాజువాక మండలం ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు అక్కిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ తరగతులు ఈనెల 17వ తేదీ నుండి 20వ తేదీ వరుకు జరుగుతాయని పాఠశాల హెచ్ఎం కాంతమ్మ తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ బి.పైడి నాయుడు, పీఈటీ ఇస్మాయిల్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఛలో భారత్ జోడో యాత్ర

గాజువాక, అక్టోబర్17, ప్రభాతవార్త



గాజువాక నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక భెల్ యూనియన్ ఆఫీసు నుండి భారత్ జోడో యాత్రకు బయలుదేరారు. ఈ యాత్రలో నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గవర వెంకట రమణారావు, గాజువాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఉరుకూటి అచ్చిబాబు, రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు శ్రీమతి మాచిపాడు స్వర్ణ, దానబోయిన అప్పలనాయుడు, సీహెచ్ మురళీశ్వరరావు, సింహాచలం, శ్రీనివాసరావు, అప్పలనాయుడు, బొద్దేపల్లి వెంకట్ తదితరులు బయలుదేరారు.అక్కడ పరిస్థితిని బట్టి విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంపై కాంగ్రెస్ అధినేత రాహూల్గాంధీ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు.

# ఇంటక్ రాష్ట్ర కమిటీలో చోటు దక్కిన వారికి సత్కారం

గాజువాక, అక్టోబర్17, ప్రభాతవార్త



తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఇంటక్ రాష్ట్ర కమిటీ ఎన్నికలలో ఆర్గనైజింగ్ సెక్రటరీగా నర్సింగ్యాదవ్, శెట్టి తాతబాబును నియమించినందుకు విశాఖ జిల్లా 59వ వార్డు వైసీపీ అధ్యక్షులు పుర్రె సురేష్యాదవ్ వీరి ఇరువురికి ఆత్మీయ సత్కారం చేశారు. వీరి నాయకత్వంలో పారిశ్రామిక ప్రాంతం యువతకి ఉపాధి అవకాశం పెరుగుతందని ఆశాభావం వ్యక్తం చేశారు. కమిటీ కార్యవర్గంలో అవకాశం కల్పించిన పెద్దలు సంజీవరెడ్డికి మంత్రి రాజశేఖర్కి, బోగవిల్లి నాగభూషణంకి, నీరుకొండ రామచంద్రరావుకి, నర్సింగ్యాదవ్, తాతబాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### పవన్ కళ్యాణ్ విశాఖ పర్యటనపై

# ప్రభుత్వం ఆంక్షలు పెట్టడం సమంజసం కాదు:కెఎన్ఆర్

గాజువాక, అక్టోబర్17, ప్రభాతవార్త



జనసేన పార్టీ అధినేత ప్రముఖ సినీ హీరో పవన్కళ్యాణ్ విశాఖ పర్యటనపై ప్రభుత్వం ఆంక్షలు పెట్టడం సమంజసం కాదని గాజువాక నియోజకవర్గ బిజెపి కో-ఆర్డినేటర్ డా.కరణంరెడ్డి నరసింగరావు(కెఎన్ఆర్) అన్నారు. రాష్ట్రంలో రోజురోజుకు వైకాపా పాలన పట్ల ప్రజలు విసిగివేసారిపోయారని ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి పర్యటనలో నిరసనలు తెలపడం సమంజసమన్నారు. అయితే ప్రభుత్వ విధి విధానాలను ఉండగట్టడానికి జనసేన అధ్యక్షులు పవన్కళ్యాణ్ విశాఖ పర్యటనకు వచ్చినప్పుడు ఆంక్షలు పెడుతూ పోలీసులు నోటీసులు ఇవ్వడం సమంజసం కాదని దీన్ని భారతీయజనతాపార్టీ సమర్దిం చదన్నారు. పోలీసులను ఉపయోగించుకుని ప్రభుత్వం ఆంక్షలు పెడితే త్వరలో ప్రజలే ప్రభుత్వం పై తిరగబడే రోజులు వస్తాయని ఈ సందర్భంగా కెఎన్ఆర్ అన్నారు.

# యామిని షోరూమ్ను ప్రారంభించిన ఎంపి ఎంవీవీ

ఆరిలోవ, అక్టోబర్ 17, ప్రభాతవార్త



స్థానిక 10వ వార్డు తోటగరువు ప్రాంతంలో సోమవారం యామిని షోరూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విశాఖ ఎంపి ఎంవీవీ సత్యనారాయణ హాజరయ్యారు. ఆయనకు షోరూమ్ యాజమాన్యం పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి షోరూమ్ను ప్రారంభించారు. సూరత్ నుంచి డ్రెస్ మెటీరియల్ తీసుకొని వచ్చి ఎజెన్సీ తరుపున శివారు ప్రాంతా వాసులకు తక్కువ ధరలకు అందించనున్నట్లు షోరూమ్ యాజమాన్యం తెలిపారు.

# పట్టభద్రులు ఓటరు నమోదును సద్వినియోగం చేసుకోవాలి

పాడేరు,అక్టోబర్ 17,ప్రభాతవార్త



గ్రాడ్యుయేట్ ఎన్నికలకు సంబందించి మండలంలో ఉన్న గ్రాడ్యుయేట్లు తమ ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొట్టగుల్లి కండాజీ, కొట్టగుల్లి నాగేంద్ర,అల్లాడ నాగేష్, పిట్ట నవీన్ పిలుపు నిచ్చారు. సోమవారం పాడేరు పట్టణంలో ఉన్న పట్టభద్రుల వద్దకు నాయకులు వెళ్లి గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు పత్రాలను అందజేసి ఓటరుగా పేరు నమోదు చేసు కొని పట్టభద్రుల ఎన్నికల్లో ఓటును సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞాప్తి చేసారు. ఈనెల 1వతేదీ నుంచి నవంబర్ 7వ తేదీ వరకూ ఓటరు నమోదు కార్యక్రమం ఉంటుందన్నారు. డిగ్రీ ఆపై దానికి సమానమైన డిప్లొమా, ఓపెన్ డిగ్రీ, ఎంబిబిఎస్, అగ్రికల్చర్, ఆయుర్వేధిక్, డిగ్రీ పట్టభద్రులు ఓటరుగా నమోదుకు అర్హులని వారు తెలిపారు. 2019 అక్టోబర్ 30 తేదీ నాటికి డిగ్రీ పూర్తయి ఉండాలన్నారు. ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఆధార్, డిగ్రీ సర్టిఫికేట్, గెజిటెడ్ సంతకంతో కూడిన జెరాక్సులతో పాటు ఓటరు ఐడి కార్డు, పాస్పోర్టు సైజ్ ఫోటోవిధిగా తీసుకొని ఓటరు నమోదు వెళ్లాలన్నారు. తహాశీల్దార్ తెలిపారు. సకాలంలోఓటరు నమోదు చేసుకుంటే పట్టభద్రుల ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవచ్చని వైసిపి నాయకులు కొట్టగుల్లి కిండాజీ,కొట్టగుల్లి నాగేంద్ర,అల్లాడ నాగేష్,పిట్ట నవీన్ పిలుపు నిచ్చారు.

# టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు

ఆరిలోవ, అక్టోబర్ 17, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిని గాడు చిన్నిలక్ష్మికుమారిని భారీ మెజారిటీతో గెలిపించాలని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు అన్నారు. ఈ మేరకు సోమవారం తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు అదేశాలు మేరకు స్దానిక 12వ వార్డులో ఆరిలోవ ప్రాంతానికి చెందిన 9,10,11,12,13 వార్డుల తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సిద్దం కావాలని, ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని, పట్ట భద్రులను ఓటర్లుగా చేర్పించడంతో పాటు వారు ఓటేసేలా ప్రోత్సాహించి టీడీపీ విజయానికి శ్రమించాలన్నారు. టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్ధిని గాడు చిన్నిలక్ష్మి కుమారిని భారీ మెజారిటీతో గెలిపించేలా కృషి చేయాలన్నారు. అక్టోబర్ 2019 నాటికి డిగ్రీ పూర్తి చేసిన విద్యావంతులను కలిసి వారిని ఎమ్మెల్సీ ఓటు హోక్కును పొందెందుకు కావల్సిన ఆన్లైన్, ఆఫ్లైన్ల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐదు వార్డుల పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# మెరుగైన భోదనా అంశాలపై శిక్షణా తరగతులు

గొలుగొండ అక్టోబర్ 17, ప్రభాతవార్త



విధ్యార్ధులకు మెరుగై విద్యా విధానం అలవర్చడంకోసం ఉపాధ్యాయులకు ప్రధమ సంస్థ ద్వారా శిక్షణా తరగతులు ప్రారంభిచినట్లు ఎంఇఓ కె సత్యనారాయణ తెలిపారు ఈ మేరకు టీచింగ్ ఎట్ ద రైట్ లెవెల్ కార్యక్రమం గొలుగొండ యూపి పాఠశాలలో ప్రాంభించారు. మండలంలో ఈనెల 17నుండి 20 వరకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ శిక్షణతో తెలుగు గణితంలో విధ్యార్ధుల స్థాయిలను మెరుగుపరుస్తుదని అన్నారు. వెనుకబడిన విద్యార్థులు మరింత మెరుగ్గా విధ్యలో రాణించాలని ఉద్దేశంతో ప్రాధమిక పాఘశాలల ఉపాధ్యాయులకు నాల్గురోజులు పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. తరగతుల్లో వెనుకబడిన విద్యార్దులకు శిక్షణ పోందిన ఉపాధ్యాయులు మెరుగైన విధ్యా విధానంలో బోనను కోత్త వరవడిగా భోదించేందకు వీలు ఉంటుదన్నారు. ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్లు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చోద్యంలో కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

గొలుగొండ అక్టోబర్ 17, ప్రభాతవార్త



విద్యత్ వినియెగంలో తలెత్తుతున్న సమస్యలను అధికమిం చేందకు చోద్యం గ్రామంలో ఉన్న పాత ట్రాన్సుఫార్మర్ స్ధానంలో కోత్తది ఏర్పాటు చేసారు. గ్రామంలో ఏప్పటి నుండి లోఓల్టేజ్ సమస్యలు తలెత్తుతు వస్తుంది. పాత ట్రాన్సుఫార్మర్ మరామత్తుగు గురికావడంలో సోమవారం కోత్త 100కేవి ట్రాన్సుఫార్మన్ను సిబ్బంది బిగించారు. పాత ట్రాన్సుఫార్మర్లో కోంత కాలంగా వినియెగ దారులు పడుతున్న ఇబ్బందులుపై అధికారులకు చేసుకున్న అభ్యర్ధనను పరిశీలించారు. కోత్తది అవసరమని గుర్తించి ఉన్నతాధికారులకు నివేధిక ఇవ్వడంతో కోత్త ట్రాన్సుఫార్మర్ మంజూరు చేసారని సిబ్బంది తెలిపారు. సోమవారం గ్రామంలో ఉన్న పాత విధ్యుత్ ట్రాన్సుఫార్మర్ స్థానంతో కోత్తది ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా విధ్యుత్ శాఖ అధికారులకు,సహాయక సిబ్బందికి గ్రామ ప్రజల తరుపున సర్పంచ్ అదపురెడ్డి గోపాలకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

# చదరంగ పోటీల్లో జిల్లాస్థాయి విజేతలు

మాకవరపాలెం అక్టోబర్ 17, ప్రభాతవార్త



యువత పోటీలలో పాల్గోని విజేతలు కావాలని ఇమ్మానియేలు అధినేత కె జీవన్రాయ్ అన్నారు. జిల్లా స్థాయి చదరంగ పోటీలు ముగింపు సభలో ఆయన పాల్గోని మాట్లాడుతూ పోటీ తత్వం ఉన్నప్పుడే యువకుల్లో సాదించాలని పట్టుదల పెరుగుతుదన్నారు. అనంతరం తామరం ఇమ్మానియేల్ ఇఈడి కాళాలలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలలో విజేతలను ప్రకటించారు. విశాఖపట్నంకు చెందిన ఎం లోకేష్ 6పాయింట్లు సాదించి ప్రథమ స్థానం, ఎస్ చంద్రశేఖర్ విశాఖ 5.5 పాయింట్లుతో రెండవస్థానం, కన్నూరుపాలెంకు చెందిన కె అనతం కుమార్ 5పాయింట్లుతో తృతియస్థానం,ఇదే గ్రామానికి చెందిన జి రామకృష్ణ 5పాయింట్లుతో నాల్గో స్థానం, బాలికల విభాగంలో విశాకకు చెందిన యం యమున నాల్గు పాయింట్లుతో ప్రాధమ స్థానం, ద్వితియస్థానంలో బిఎస్పేట,మాకరపాలెం మండలానికి చెందిన దుర్గామంగ 3పాయింట్లు,దుర్గాసాయితీ బిబిపాలెం 2.5పాయింట్లుతో తృతియస్థానం,కె సమస్రిత కన్నూరుపాలెం 2.5పాయింట్లుతో నాల్గో స్థానం ఉన్నట్లుగా ప్రగతి చెస్ అర్గనైజేషన్ అర్గనైజర్,సుధీర్ తెలిపారు. వీరు ఈనెల 22,23 తేదీలలో విజయవాడలలో జరుగు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గోటారని అన్నారు. ఈ కార్యక్రమంలో వి శ్రీకాంత్, ప్రిన్సిపాల్ సుందరరావు, రంగరాజు, ఎం.శేషగిరిరావు, జిఆర్ఎస్ఎన్ రాజు,పి అధినారాయణ, దోర ఎవిసిఎ సెక్రెట్రీ మణికంఠ తదితరులు పాల్గోన్నారు.

# ఫించన్ కోసం వృద్ధురాలు వినతి

ఈ నెల 19వ తేదీ ఉదయం 11 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపిపి ఉత్తరవిల్లి సురేష్‌ముఖర్జీ అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ బిహెచ్ శంకరరావు సోమవారం తెలిపారు. ఈ సాధారణ సర్వసభ్య సమావేశానికి మండల స్థాయి అధికారులంతా మండలానికి సంబంధించిన సమాచారంతో హాజరు కావాలని కోరారు. మండలంలోని మండల స్థాయి రాజకీయ నాయకులతో పాటు ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు హాజరవ్వాలని తెలిపారు.

## నిరుపేదల కోసమే అన్న క్యాంటీన్



సీతంపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త

నిరుపేదల ఆకలి తీర్చాలనే ఉద్దేశ్యంతోనే తెదేపా ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్‌లు నిర్వహిస్తున్నట్టు మండల తెదేపా నాయకులు బిడ్డిక దమయంతి నాయుడు, చంద్రరావు, సవరతోట మొకలింగంలు అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయ ఆవరణలో తెదేపా ఇన్‌చార్ జయక్రిష్ణ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్‌ను నిర్వహించారు. వైకాపా ప్రభుత్వ పాలన అంతా అక్రమ అరెస్టులు, భూ దందాలేనని విమర్శంచారు. రానున్న రోజుల్లో వైకాపా ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు సొడంగ, పవన్, సుబ్బారావు, ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

## పాపారావు కుటుంబానికి అండగా సీమూరు యువత



కవిటి, అక్టోబరు17ప్రభాతవార్త:

తెప్పల పాపారావు కుటుంబానికి సీమూరు గ్రామ యువత అండగా నిలిచిన సంఘటన చోటుచేసుకుంది. కవిటిమండలం కపాస్కుద్ది గ్రామానికి చెందిన తెప్పల పాపారావు వృత్తి రీత్యా (కూలీపనులు) బొంబాయిలో నివాసము ఉంటున్నారు. ఇటీవల గుండెపోటుకు గురై ఆయన మృతిచెందాడు. పాపారావుకు భార్య లక్ష్మితోపాటు ఇద్దరు కుమార్తెలు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రం కావడంతో సీమూరు గ్రామానికి చెందిన యువత పాపారావు భార్య లక్ష్మికి 21వేల రూపాయిల ఆర్థిక సహకారాన్ని అందించి ఆదుకున్నారు. ఈమేరకు సోమవారంనాడు సీమూరు యువత కపాస్కుద్ది గ్రామానికి వెళ్లి పాపారావు భార్య లక్ష్మికి ఈ ఆర్థిక సహకారాన్ని అందించారు. ఈ కార్యక్రమములో కపాస్కుద్ది గ్రామపెద్దలుతోపాటు సీమూరు గ్రామానికి చెందిన పెద్దలు యువత పాల్గొన్నారు.

## విద్యారంగానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం
### ఉన్నతవిద్యతో విద్యార్థుల భవితను తీర్చిదిద్దండి
### రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంబా రవిబాబు



పాలకొండ, అక్టోబర్ 17 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హయాంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తుందని, విద్యార్థులకు ఉన్నత విద్యను అందించి వారి భవితను తీర్చిదిద్దే బాధ్యత గురువులపైనే వుందని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంబా రవిబాబు పేర్కొన్నారు. సోమవారం పాలకొండ మండలం బుద్ధమానంగి గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో కాసేపు ముచ్చటించి విద్యాప్రగతిపై ఆరాతీశారు. భోజనసదుపాయంపై అడిగి తెలుసుకున్నారు. వసతిగృహంలో ప్రతి రోజు అమలవుతున్న మెనూను పరిశీలించారు. గిరిజన విద్యార్థులకు ఉత్తమ బోధన అందించడంతో పాటు మంచి ఆహారాన్ని అందివ్వాలన్నారు. ప్రభుత్వం విద్యారంగంపై ఎంతో దృష్టిసారించిందని, అందులోనూ పాలకొండ ఎస్టీ నియోజకవర్గంలో గిరిజనవిద్యపై ప్రత్యేకమైన శ్రద్ధ ముఖ్యమంత్రి కనబరుస్తున్నారన్నారు. నాడునేడు పనుల ద్వారా పాఠశాలలకు అన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నారన్నారు. ఆయన వెంట డిఎస్‌పి ఎం.శ్రావణి, సిఐ మహేందర్, విద్యాశాఖాధికారులు వున్నారు.

**జంపరకోట రిజర్వాయర్ పనులపై వినతించిన నిర్వాసితులు**

పాలకొండ మండలం జంపరకోటలో అర్ధాంతరంగా నిలిచిపోయిన జంపరకోట రిజర్వాయర్ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు, జంపరకోట నిర్వాసితులు, రైతులు ఎస్టీ కమిషన్ చైర్మన్ రవిబాబుకు వినతించారు. దాదాపు ఐదేళ్ళ కాలవ్వినా ఇంతవరకు జనుమంతైనా కదలిక లేదని, గతంలో ఎంతో మంది వచ్చి చూసి వెల్లడం తప్ప జంపరకోట జలాశయం పనులు మాత్రం జరగడం లేదన్నారు. ఈ జలాశయంతో ఎంతో ఆయకట్టు రైతులు ఆధారపడి వున్నారని చైర్మన్ దృష్టికి తెచ్చారు. జలాశయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి దృష్టికి తీసుకువెళ్లానని ఆయన హామీఇచ్చారు. చైర్మన్‌కు వినతించిన వారిలో పైలసత్తిబాబు, లక్ష్మణరావు, రైతులు వున్నారు.

## బాదములతో చక్కటి ఆరోగ్యం

సరుబుజ్జిలి, అక్టోబర్ 17 ప్రభాతవార్త

పండుగ స్వీట్లు, స్నాక్స్ అనేవి అన్ని పండుగల్లాగానే దీపావళి పండుగలో అంతర్భాగంగా ఉంటాయని దీనిలో బాదంలతో చేసివని ఎంపిక చేసుకోవాలని పలువురు ఆరోగ్య రంగ నిపుణులు వెల్లడించారు. ఆరోగ్యవంతమైన స్నాక్స్ స్వీట్లు వైపు పయనిద్దామని, చక్కటి ఆరోగ్యానికి ఉత్తమ బహుతి బాదములన్నారు. బాదములలో 15 రకాల పోషకాలు ఉంటాయని, విటమిన్ ఈ, డైటరీ ఫైబర్, ప్రోటీన్, రిబోప్లావిన్, మంగనీస్, ఫోలేట్ వంటివి ఉంటాయన్నారు. పలు శాస్త్రీయ అధ్యయనాలు వెల్లడించే దాని ప్రకారం క్రమం తప్పకుండా బాదములు తింటే పలు రకాల ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. వీటిలో గుండె ఆరోగ్యం మెరుగు పడటం, మధుమేహం, చర్మ ఆరోగ్యం మెరుగు పడటం, బరువు నియంత్రణలో ఉండటం వంటివి ఉన్నాయని ఈ ప్రయోజనాలన్నీ కూడా బాదములను ఆరోగ్యవంతమైన బహుమతిగా నిలుపుతున్నాయని చెప్పారు.

## జియో మార్ట్, స్మార్ట్ స్టోర్లలో 'బెస్టివల్ సేల్'

అరసవిల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త

రిలయన్స్ రిటైల్ జియోమార్ట్, స్మార్ట్ స్టోర్స్‌లో దీపావళిని పురస్కరించుకుని అక్టోబర్ 14 నుంచి 24వ తేదీ వరకు బెస్టివల్ సేల్‌ను ప్రకటించినట్లు గ్రోసరీ రిలయన్స్ రిటైల్ సీఈఓ దామోదర్ తెలిపారు. ఈరోల్-అవుట్ అనేక ఈ మార్కెట్ ప్లేస్‌లను వేగంగా విస్తరించిందన్నారు. ఫ్యాషన్, జీవనశైలి, వినియోగదారు ఎలక్ట్రానిక్స్, హోమ్, కిచెన్ తదితర ఉన్నాయన్నారు. ఈ విక్రయం జియోమార్ట్, ఈ-మార్కెట్ ప్లాట్‌ఫారమ్‌తో పాటు దేశవ్యాప్తంగా స్మార్ట్‌బజార్, స్మార్ట్ సూపర్ స్టోర్, స్మార్ట్‌పాయింట్‌లను కలిగి ఉన్న 3000 పైగా స్మార్ట్ స్టోర్‌లలో ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుందని పేర్కొన్నారు.

## భారీ కస్టమర్ ట్రాక్షన్‌కు ప్రతీకగా మారిన జైపూర్ రగ్గులు

బలగ, అక్టోబర్ 17 ప్రభాతవార్త

భారతదేశంలో హ్యాండ్‌మేడ్ రగ్గుల తయారీలో అతిపెద్ద సంస్థ జైపూర్ రగ్గులు తాము ఎంతో ఇష్టపడే రగ్ ఉత్సవ్ - నాట్‌సో ఆర్డినరీ చివరి దశలోకి ప్రవేశించబోతున్నట్లు ప్రకటించింది. హస్తకళాకారులను మరియు వినియోగదారులను ఒక చోట చేర్చే ఈ ఉపక్రమం, కార్పెట్‌ను నేయడం ఎలాగో తెలుసుకోవడం కోసం భారీ సంఖ్యలో కస్టమర్‌లు చేరుకోవడంతో పాటు, టాప్‌లైన్‌లో కూడా గణనీయమైన పెరుగుదలకు దారి తీసింది. రగ్ ఉత్సవ్ త్వరలో ముగియనుంది. దేశ వ్యాప్తంగా ఉన్న కస్టమర్లు వేల వేల ప్రీమియం నాణ్యత, ప్రత్యేకమైన స్టైల్స్, డిజైన్‌లు మరియు హ్యాండ్ నాటెడ్, హ్యాండ్-టఫ్టెడ్, హ్యాండ్-లూమ్ మరియు ఫ్లాట్-వీవ్ ధుర్రీల రంగులను 60శాతం వరకు తగ్గింపు వరకు ఎంచుకోవడానికి చాలా కొద్ది రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి.

## సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీఓకు వినతి



మెళియాపుట్టి, అక్టోబర్ 17 ప్రభాతవార్త

గ్రామ సచివాలయ ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న సమస్యలు కోసం సోమవారం తహశీల్దార్, ఎంపీడీఓలకు సచివాలయ ఉద్యోగుల తరపున వినతిపత్రం వినతిపత్రం అందజేశారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రంగంపేట మండలం దొంతలూరు రైతు భరోసా కేంద్రంలో గ్రామ ఉద్యాన సహాయకులుగా పనిచేస్తున్న సుభాష్ చంద్ర వర్మ బలవన్మరణానికి పాల్పడడం అత్యంత బాధాకరం, దురదృష్టకరమని, అలాగే ముప్పాల సునీల్ రాజు గ్రామ సర్వేయర్ పొన్నలూరు మండలం ప్రకాశం జిల్లా అధికారుల ఒత్తిడి, పనిఒత్తిడికి గురై ప్రమాదవశాత్తు మరణించడం జరిగిందని, సమయపాలన లేని ఉద్యోగాల వలన తోటి ఉద్యోగస్తులు చనిపోతున్నారని సెలవు దినాల్లో కూడా బలవంతంగా పని చేయించడం వల్ల మానసిక ఒత్తిడికి లోనై బలవన్మరణానికి పాల్పడుతున్నారని ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా పై అధికారుల దృష్టికి గ్రామ సచివాలయ ఉద్యోగుల సమస్యలను తీసుకెళ్తారని విన్నవించడం జరిగిందని సచివాలయ ఉద్యోగులు తెలిపారు. పైవిషయాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించి పరిష్కారం అయ్యేవిధంగా చూస్తామని ఎంపీడీఓ చంద్రకుమారి, డిప్యూటీ తహశీల్దార్ వాన శంకరరావు తెలిపారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ



కోటబొమ్మాళి, అక్టోబర్17 ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను వైసిపి నాయకులు సోమవారం పరామర్శించారు. ఈమేరకు రామేశ్వరం సర్పంచ్ వెలమర మహేష్ అమ్మమ్మ, కొత్తపల్లి గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త జెడ్పీటిసి బంధువు బేసిల్ల సీతారాం, అలాగే టెక్కలి పిఎసిఎస్ అధ్యక్షుడు జనక మోహన్ (చంటి) సోదరుడు కుటుం బాలను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ పరామర్శలలో ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటిసి సభ్యులు దుబ్బ వెంకటరావు, సీనియర్ నాయకులు అన్నెపు రామారావు, పేడాడ వెంకటరావు, ఎస్.వినోద్ తదితరులు ఉన్నారు.

## ఈనెల 21న జాబ్‌మేళా : కలెక్టర్ నిశాంత్‌కుమార్

పాలకొండ, అక్టోబర్ 17 ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ పట్టణంలో స్థానిక డిగ్రీకళాశాలలో ఈనెల 21వ తేదీ శుక్రవారం జాబ్‌మేళా నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ తెలిపారు. సోమవారం జాబ్‌మేళా పోస్టర్‌ను శ్రీకాకుళం తన కార్యాలయంలో ఆవిష్కరించి మాట్లాడారు. పాలకొండ ప్రభుత్వ డిగ్రీకళాశాల మైదానంలో జాబ్‌మేళా జరుగుతుందని, మొత్తం 12 కంపెనీలు భాగస్వామ్యం వహిస్తున్న ఈ జాబ్‌మేళాలోమొత్తం 1140 పోస్టులను వివిధ కేటగిరిలలో భర్తీ చేస్తున్నట్టు వివరించారు. నిరుద్యోగ యువత ఈ జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ నిశాంత్‌కుమార్ కోరారు.

## రెండు పతకాలు సాధించిన పాపారావు



కోటబొమ్మాళి, అక్టోబర్ 17 ప్రభాతవార్త

విశాఖపట్నంలోని మారికవలస జీవిఎంసి ఫంక్షన్ హాలులో విక్టరీ షోటోఖాన్ కరాటే అకాడమీ ఫౌండర్ ఆర్.మల్లిఖార్జున గౌడ్ ఆధ్వర్యంలో వింగ్స్ షోటోఖాన్ చీఫ్ ఆర్గనైజర్ టి.సాయికుమార్ పర్యవేక్షణలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కోటబొమ్మాళికి చెందిన కరాటే మాస్టర్ సామ గౌతమ్‌కుమార్ వద్ద శిక్షణ పొందిన సీతన్నపేటకు చెందిన మొగిలి పాపారావు కుమిటి విభాగంలో రజత పతకం, కటా విభాగంలో స్వర్ణపతకం కైవసం చేసుకున్నాడు. అందుకు గ్రామపెద్దలు, సర్పంచ్ కాళ్ల సంజీవరావు, మండల ఉపాధ్యక్షుడు బోయిన నాగేశ్వరరావు, బోయిన రమేష్, ఎల్.కరుణాకర్, సామ సంజీవరావు, తదితరులు అభినందనలు తెలిపారు.

## అంగన్వాడీల్లో పౌష్టికాహారం పక్కదారి
### రెండు నెలలుగా అందని పాలు

ఆమదాలవలస, అక్టోబర్ 17 ప్రభాతవార్త

అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ, బాలింత, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలన్న ఉద్దేశ్యంతో గతంలో కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ పరిపాలనలో కేంద్రాలను ఏర్పాటు చేశారు. పక్కాగా పౌష్టికాహారం అందించాల్సిన కేంద్రాలు నేడు ఐసిడిఎస్ అధికారుల పర్యవేక్షణ లోపం వలన పక్కదారి పడుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. రెండు నెలల నుంచి కేంద్రాలకు సరఫరా చేయాల్సిన పాల ప్యాకెట్లు ఇప్పటి వరకు అందించకపోవడంతో చిన్నారులు పౌష్టికాహారానికి దూరమవుతున్నారు. ఆమదాలవలస ప్రాజెక్టు పరిధిలో ఆమదాలవలస టౌన్, రూరల్, సరుబుజ్జిలి, ఎల్.ఎన్.పేట మండలాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టు పరిధిలో ఉన్న కేంద్రాలన్నింటికీ ఎఫ్‌సిఐ గొడౌన్ సమీపంలో ఉన్న ఓ ప్రైవేటు కళ్యాణ మండపం నుంచి పాలప్యాకెట్లును సరఫరా చేస్తున్నారు. గత రెండు నెలల నుంచి పాలు సరఫరా చేయకుండా బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతున్నాయని పలువురు చెబుతున్నారు. ఈ బ్లాక్ మార్కెట్ దందాలో ఐసిడిఎస్ కార్యాలయంకు చెందిన అధికారులు, దిగువస్థాయి సిబ్బంది హస్తం ఉందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పాలప్యాకెట్లు సరఫరా చేసే కాంట్రాక్టర్ ఐసిడిఎస్ అధికారులకు ప్రతి నెలా మామూళ్లు అందించడం వలనే పాల సరఫరా లేకపోయినా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని లబ్ధిదారులు అంటున్నారు. ప్రభుత్వం మాత్రం అంగన్వాడీ కేంద్రాల ద్వారా బలమైన ఆహారాన్ని సరఫరా చేస్తున్నట్లు ప్రచారాలు చేస్తున్నారు తప్ప అమలు కావడం లేదు. మరోవైపు కేంద్రాల్లో అందించాల్సిన పౌష్టికాహారం కూడా పక్కదారి పడుతుంది. చాలా కేంద్రాల్లో లబ్ధిదారులు, చిన్నారులు లేకుండానే హాజరు నమోదు చేస్తూ పౌష్టికాహారం దుర్వినియోగం చేస్తున్నట్లు పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. పౌష్టికాహారం పర్యవేక్షించాల్సిన సూపర్‌వైజర్లు కార్యాలయానికే పరిమితం అవుతున్నారు. వీరికి కూడా ప్రతి నెలా వారికి అందాల్సిన మామూళ్లు అందుతున్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి. మరోవైపు అంగన్వాడీ కార్యకర్తలకు ట్యాబ్‌లను ఇటీవల పంపిణీ చేశారు. ఈ ట్యాబ్‌లు పొందిన కార్యకర్తల నుంచి 100 వరకు వసూలు జరిపినట్లు కార్యాలయ సిబ్బంది చెబుతున్నారు. గ్రామాల్లో బాలింతలు, గర్భిణీలు, చిన్నారులకు అండగా ఉండాల్సిన కేంద్రాల్లో ఇలా ఆరోపణలు ఎదుర్కొంటున్నాయి. వీటిపై అధికారుల పర్యవేక్షణ లోపం వలనే ఇలా జరుగుతుందని పలువురు చర్చించుకుంటున్నారు.

## బాల్య వివాహాలను ప్రోత్సహించవద్దు



పాతపట్నం, అక్టోబర్ 17 ప్రభాతవార్త

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలను ప్రోత్స హించవద్దని పాతపట్నం సిఐ వినోద్‌బాబు అన్నారు. పాతపట్నం పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం బాల్య వివాహాలపై ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా సిఐ వినోద్‌బాబు మాట్లాడుతూ బాల్య వివాహాల ద్వారా ఎన్నో అనర్ధాలు చోటు చేసుకుంటున్నాయని, వీటిపై గ్రామస్థాయిలో ప్రతి వ్యక్తికి అవగాహన కల్పించే అవసరం ఉందని అన్నారు. అనంతరం పాతపట్నం మెయిన్‌రోడ్డు గుండా స్థానిక ఎస్‌సి బాలికలతో ర్యాలీ నిర్వహించి నినాదాలతో పంచాయతీ కార్యాలయం వద్దకు సాగింది. ర్యాలీ అనంతరం మెయిన్‌రోడ్డుపై మానవహారం నిర్వహించి, విద్యార్థులకు బాల్య వివాహాలతో కలిగే అనర్ధాలు గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కామేశ్వరరావుతో పాటు పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కంటి శుక్లాల ఆపరేషన్లకై 28 మంది తరలింపు



కొత్తూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాలకు చెందిన 28 మంది అవ్వాతాతలను కంటి శుక్లాల ఆపరేషన్లకై జిల్లా కేంద్రమైన శ్రీకాకుళం పట్టణానికి తరలించినట్లు ప్రముఖ ఆప్తాలమిక్ ఆఫీసర్ ఇప్పిలి జానకిరామయ్య స్థానిక విలేకర్లకు తెలిపారు. సోమవారం స్థానిక శ్రీవెంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల పదో తేదీన జరిగిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో కంటి శుక్లాల ఆపరేషన్లకై కొంత మందిని గుర్తించామన్నారు. అదే రోజు కంటి తనిఖీల్లో గుర్తించిన 25 మంది అవ్వాతాతలకు ఇది వరకు ఆపరేషన్లు జరిపించగా మిగిలిన 28 మందిని సోమవారం జిల్లా కేంద్రానికి తరలించామన్నారు. ఇదిలా ఉండగా ఉచిత కంటి వైద్య శిబిరానికి ఆంధ్రా ప్రాంతం నుండే కాకుండా సరిహద్దు రాష్ట్రం ఒడిశా నుంచి కూడా అధిక సంఖ్యలో కంటి రోగులు రావడం విశేషమని ఈ సందర్భంగా జానకిరామయ్య అన్నారు. రోగులకు ఉచితంగా ఖరీదైన కళ్లాద్దాలతో పాటు మందులు, భోజనం, ప్రయాణ సౌకర్యం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆప్తాలమిక్ అధికారి ఇప్పిలి జానకిరామయ్య, కొత్తూరు మాజీ సర్పంచ్ లోతుగెడ్డ లక్ష్మీనారాయణ నాయుడు, ప్రముఖ సామాజిక కార్యకర్త పొగిరి రవి, ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమాచార్యులు, ఎంఎల్‌హెచ్‌పిలు నీలిమ, రాజేశ్వరిలు పాల్గొన్నారు.

## బకాయి వేతనాలను చెల్లించండంటూ ఎంపీడీఓకు వినతిపత్రం



కొత్తూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త

పంచాయతీ పారిశుధ్యం కార్మికులకు గత 8 నెలలుగా ఉన్న బకాయి వేతనాలను తక్షణమే కార్మికులకు చెల్లించాలని పంచాయతీ పారిశుధ్య కార్మిక సంఘం పేర్కొంది. సోమవారం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి బంట్రోతు చిన్నమ్ముడు వద్ద తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మిక సంఘం సభ్యులు మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య విధులు నిర్వహిస్తున్న మేము గత 8 నెలలుగా వేతనాలు అందక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని కుటుంబ పోషణ చాలా కష్టంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం పారిశుధ్య కార్మికుల ఇబ్బందులను గుర్తెరిగి తక్షణమే వేతన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం పారిశుధ్య సంఘం సభ్యులు కొత్తూరు మండల ఎంపిడిఓ బి.చిన్నమ్ముడుకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వెంకటమ్మ రామారావు, నూకరాజు, లక్ష్మి రమణ, రాము తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం వార్త
25 Glorious years

## ధాన్యం కొనుగోలుకు రైతులకు ఇబ్బంది లేకుండా చేస్తా
### మండల సమావేశంలో స్పష్టం చేసిన ఎమ్మెల్సీ విక్రాంత్



వీరఘట్టం, అక్టోబర్ 17 ప్రభాతవార్త

ధాన్యం కొనుగోలుకు రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేస్తానని ఈ విషయంలో రైతన్నలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన పని లేదని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ అన్నారు. సోమవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి దమలపాటి వెంకటరమణనాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ధాన్యం కొనుగోలులో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, మిల్లర్ల దగ్గర మోసాలకు గురవుతున్నారని కొందరు సభ్యులు సభ దృష్టికి తీసుకు వచ్చారు. గత ఏడాది కాలవ్యవధి లేకపోవడంతో పాటు సరైన ప్రణాళికలు లేని కారణంగా కొంత వరకు ఇబ్బందులు ఏర్పడడం వాస్తవమేనని, ఈ ఏడాది ముందస్తు ప్రణాళికలతో రెవెనూ య, వ్యవసాయ శాఖ అందరూ కలిసి సంయుక్త ప్రణాళికలతో ముందుకెళ్లాలని అధికారులను సూచించారు. దీనిపై తాను ప్రత్యేకంగా పరిశీలించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూస్తానన్నారు. అదే విషయంపై వ్యవసాయాధికారి మన్మధరావు మాట్లాడుతూ ఇక్రాప్ వందశాతం పూర్తయినప్పటికీ ఇకెవైసి మాత్రం 85 శాతం పూర్తయ్యిందన్నారు. సెల్‌ఫోన్‌లకు ఒటిపిలు వచ్చినా చెప్పకపోవడమే ఇందుకు కారణమన్నారు. చిడిమి, ఎంవిపురం గ్రామాలలో లోవోల్టేజ్, విక్రమపురం గ్రామాల్లో హైవోల్టేజ్ సమస్యలు ఉన్నాయని ఆయా సర్పంచ్‌లు దమలపాటి ఉమామహేశ్వరరావు, పట్నాన వెంకటరమణ, మాచర్ల మహేష్, వెంకటరమణ సభ దృష్టికి తీసుకు వచ్చారు. ఇందుకు ఎఇ బాలాజీ సమాధానమిస్తూ ట్రాన్స్‌ఫార్మర్లు వచ్చాయని, త్వరలో సమస్యను పరిష్కరిస్తామని సమాధానమిచ్చారు. అనంతరం ఎంఎల్‌సి విక్రాంత్ మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి తీసుకున్న మూడు రాజధానులు అభివృద్ధి వికేంద్రీకరణకు మద్ధతుగా సభ ఏకగ్రీవంగా తీర్మానిస్తుందని ఆయన ప్రకటించారు. ఇందుకు సభ్యులంతా చప్పట్లతో మద్ధతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి జంపు కన్నతల్లి, ఎంపిడిఓ ఎ.ప్రభాకరరావు, ఉప తహశీల్దార్ సూర్యారావు, పిఎసిఎస్ అధ్యక్షులు కర్రి గోవిందరావు, వ్యవసాయ సంఘ అధ్యక్షులు కర్రి లీలా ప్రసాదరావు, డైరెక్టర్ భోగిమణి, వైస్ ఎంపిపి పర్రి విజయకుమారి, ఎపిఓ జి.సత్యంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కళావతిని పరామర్శించిన ఎస్టీ కమీషన్ చైర్మన్ రవిబాబు



వీరఘట్టం, అక్టోబర్ 17 ప్రభాతవార్త

స్థానిక ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి మాతృమూర్తి శాంతమ్మ ఇటీవల మృతి చెందారన్న విషయం తెలుసుకున్న ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంచా రవిబాబు సోమవారం వండువ గ్రామానికి చేరుకుని కళావతిని పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా శాంతమ్మ దొరమాసి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆమెకు మనోధైర్యాన్నిచ్చారు. ఈయనతో పాటు ఎఎంసి చైర్మన్ హిశురిక మోహనరావు, సీతంపేట ఎంపిపి ఆదినారాయణ, సర్పంచ్ మిడితాన కళ్యాణితో పాటు పలువురు ఉన్నారు.

## విద్యాభ్యాసంతో విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచండి



వీరఘట్టం, అక్టోబర్ 17 ప్రభాతవార్త

విద్యాభ్యాసంతో విద్యార్థుల స్థాయిని పెంచాలని ఇందుకు ఈ శిక్షణా తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని ఎంఇఓ పర్రి కృష్ణమూర్తి అన్నారు. సోమవారం స్థానిక బాలికోన్నత పాఠశాలలో జరిగిన టర్ల్ శిక్షణా తరగతులకు హాజరైన సందర్భంగా మాట్లాడారు. 3, 4, 5 తరగతుల విద్యార్థులకు తెలుగు, గణితం బోధిస్తున్న సబ్జెక్టులకు సంబంధించిన ఉపాధ్యాయులకు నాలుగు రోజులు పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు లెవల్ 1 నుంచి లెవల్ 2కు తీసుకు వచ్చేందుకు ఏ విధంగా విద్యాభ్యాసం చేయాలి, ఎటువంటి మెలకవులు పాటించాలి తదితర అంశాలపై శిక్షణను అందించారు. ఈ కార్యక్రమంలో బిటివాడ, వీరఘట్టం హైస్కూళ్ల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రత్నాకరరావు, దూసి నాగమణి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## వేటకు బయలుదేరిన మత్స్యకారులు



మందస, అక్టోబర్ 17 ప్రభాతవార్త

మందస మండలం గెద్దవూరు గ్రామంలో మత్స్యకారులు వేటకు వేళాయరా అంటూ ఊరకలు వేస్తూ మత్స్యకారులు సముద్రపు తీరంలో సిద్ధమయ్యారు. ఈ ఆనందంలో గెద్దవూరు మత్స్యకార మహిళలు, పెద్దలు, యువకులు గంగమ్మతల్లికి ఘనంగా పూజలు చేశారు. ఇటీవల కురుస్తున్న వర్షాలు, తుఫానుల కారణంగా మత్స్యకారులు నష్టపోతున్నారు. కావున మత్స్యకార భరోసా సుమారు 15వేలు రూపాయలు చేయాలని ప్రభుత్వానికి కోరుతున్నారు. కార్యక్రమంలో మత్స్యకార సొసైటీ అధ్యక్షులు ఢిల్లీరావు, పెద్దలు, పాపారావు, దానేషు, లింగరాజు పాల్గొన్నారు.

## అర్హులకు సంక్షేమ పథకాలు



జలుమూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త

పాగోడు సచివాలయ పరిధిలో వెలిసోద గ్రామంలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి మాజీ డిప్యూటీ సిఎం, నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాసు పాల్గొన్నారు. స్థానిక సర్పంచ్ దామ మన్మధరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మాన కృష్ణదాసు మాట్లాడుతూ అర్హులందరికి సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత సిఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని అన్నారు. కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న సిఎం జగనన్న ప్రభుత్వం దేశానికే ఆదర్శమన్నారు. రైతన్నలకు వైఎస్సార్ భరోసా కింద ఏటా 13,500 రూపాయలు రైతు భరోసా సాయం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మనదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వాన గోపి, జెడ్పీటిసి మెండ రాంబాబు, విజయశాంతి, పోలాకి జెడ్పీటిసి ధర్మాన కృష్ణచైతన్య, వైస్ ఎంపిపి తంగి మురళీకృష్ణ, మండల ప్రత్యేక సలహాదారు పైడి విఠల్‌రావు, అల్లాడ, చల్లవానిపేట పిఎసిఎస్ అధ్యక్షులు ముసలినాయుడు, రాజప్పలనాయుడు, వైసిపి మండల కన్వీనర్ ఎం.శ్యామలరావు, ఎంపిటిసి ప్రతినిధులు విజయభారతి, కృష్ణారావు, సర్పంచ్‌లు నేతాజీ శిమ్మ నాగేశ్వరరావు, బుద్దాల శ్రీనివాసరావు, సర్పంచ్ ప్రతినిధులు దుంగ ప్రసాదరావు కనుసు సీతారాం, బలగ అర్జున్, అంపోలు భాను తిరుపతిరావు, అధికారులు ఎఓ సురేష్, ఆర్‌డబ్ల్యు జెఇ చైతన్య, న్యాయవాది, సీనియర్ వైసిపి నాయకులు తండ్యాల జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## పూర్వవిద్యార్థుల ఆత్మీయ కలయిక



సారవకోట, అక్టోబర్ 16 ప్రభాతవార్త

బోయిన రత్నాలు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1980-81 సంవత్సరం 10వ తరగతి వరకు చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఆత్మీయ కలయిక సభ ఏర్పాటు చేసి వారి గురువులను పాదాభివందనాలు చేసి ఘనంగా సన్మానించారు. స్వర్గీయులైన గురువులను, తోటి విద్యార్థులను జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేసి కంటతడి పెట్టారు. ఈ పాఠశాలకు వారి జ్ఞాపకార్ధంగా ఒక లక్ష రూపాయలు విరాళం మంచినీటి సౌకర్యంకు చేతిపంపు త్రవ్వకం పనులు ప్రారంభిస్తామని తెలిపారు. గురువులు హెచ్‌ఎం సివి కృష్ణారావు చౌదరి శశిభూషణరావు వ్యాయామ ఉపాధ్యాయులు మరికొందరు హాజరయ్యారు. విద్యార్థులు రావాడ వెంకటరమణ (జెడ్పీ సిఇఓ) చౌదరి సురేష్, తాటిపురం శ్రీనివాసరావు, బోయిన గోవిందరావు, విశ్వేశ్వరరావు, (విలేకరి), మండకురిటి భరత్‌కుమార్ ఆధ్వర్యంలో అప్పటి తీపి చేదు జ్ఞాపకాలు నెమరు వేసుకుని ప్రస్తుతం వారి ఉన్న పరిస్థితులు తెలియజేసుకున్నారు.

## 24న కోటదుర్గమ్మ గుడిలో ధనలక్ష్మి పూజ

పాలకొండ, అక్టోబర్ 17 ప్రభాతవార్త

పాలకొండ పట్టణంలో వెలసియున్న శ్రీ కోటదుర్గమ్మ ఆలయంలో ప్రతి యేటా నిర్వహిస్తున్న మాదిరిగా ధనలక్ష్మిపూజను ఈనెల 24వ తేదీన జరుపుతున్నట్టు ఆలయ కార్యనిర్వహణాధికారి వి.రాధాక్రిష్ణ, ఆలయ అర్చకులు దార్లపూడి లక్ష్మీప్రసాద్ శర్మలు సోమవారం తెలిపారు. ఆ రోజు ఉదయం 9 గంటలకు దీపావళి సందర్భంగా నిర్వహిస్తున్నట్టు, భక్తులు సాంప్రదాయబద్ధంగా నిర్ణీత సమయానికి హాజరు కావాలని కోరారు. పూజలో పాల్గొన్న భక్తులకు ధనలక్ష్మి కాయిన్ అందిస్తున్నట్టు తెలిపారు. అదేవిధంగా ఈనెల 25వ తేదీ సూర్యగ్రహణం సందర్భంగా కోటదుర్గ అమ్మవారి దేవస్థానం ఉదయం 10 గంటలకు మూసివేయబడి తిరిగి 26 బుధవారం ఉదయం 6గంటలకు తెరిచి భక్తులకు దర్శనం కల్పించనున్నట్టు ఆలయ అర్చకులు తెలిపారు. ధనలక్ష్మి పూజకై భక్తులు ఆలయ అర్చకులను సంప్రదించి పూజకు తగిన సామాగ్రితో తరలిరావాలన్నారు.

## ఎన్టీఆర్ పేరు మార్చడం విచాకరం

కురుపాం, అక్టోబర్ 17 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి తెలుగుదేశంపార్టీని స్థాపించిన స్వర్గీయ నంద మూరి తారక రామారావు పేరున ఉన్న హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చటం తీవ్ర విచారకర మని మాజీ మంత్రి ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయ రామరాజు అన్నారు. సోమవారం జియ్యమ్మవలస మండలంలో మేరింగి సెంటర్లో నందమూరి తారకరామారావు పేరున ఉన్న హెల్త్ యూనివర్సిటీ పేరును మార్పునకు నిరసనగా రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శత్రుచర్ల విజయరామరాజు మాట్లాడుతూ వైఎస్సార్‌కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విదానాలు చేపడుతూ ప్రజలను పట్టిపీడిస్తుందని ఆయన విమర్శించారు. రాబోవు రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్దంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కురుపాం నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి జగదీశ్వరి తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంటు అధికారి ప్రతినిధి దొంకాడ రామకృష్ణ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పి.రాంబాబు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు బలరామస్వామినాయుడు, రంజిత్‌కుమార్, అక్కెన మధుసూదనరావు, సత్యంనాయుడు, గురాన శ్రీరామ్మూర్తి నాయుడు, వెంకటరావు, భారతి, కృష్ణబాబు, కళావతి, పూర్ణచంద్రరావు, పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

శృంగవరపుకోట, అక్టోబర్ 17 ప్రభాతవార్త



వివాహవయస్సు 18 ఏళ్లు నిండకుండా అమ్మా యిలకు బాల్యవివాహాలు చేయడం 2006 చట్టం ప్రకారం నేరమని ఎస్.కోట న్యాయవాదుల సంఘ అద్యక్షులు అల్లు సత్యాజీ హెచ్చరించారు. బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే అనార్థాలపై మండల లీగల్ సెల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్.కోట పట్టణంలో సోమవారం అవగాహన ర్యాలీని నిర్వహిం చారు. ఈ సందర్భంగా సత్యాజీ మాట్లాడుతూ వివాహ వయస్సు రాని అమ్మాయిలకు బాల్య వివాహాలు చేయడం వల్ల ఆడపిల్లలు తరచుగా అనారోగ్యం బారిన పడతారని, రక్తహీనతతో కూడిన పిల్లలు పుడతారని వెల్లడించారు. సీనియర్ న్యాయవాది మూలవీసాల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఆడపిల్లలకు తల్లిదండ్రులు బాగా చదివించి కుటుంబాలకు అండగా నిలబడేలా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ అవ గాహన ర్యాలీలో న్యాయవాదులు బి.త్రిమూర్తులు, డబ్ల్యు.ఎస్.వర్మ, ఎం.దొరబాబు, వియ్యపు రమణ, బి.సత్యనారాయణ, ఎం.రామకృష్ణ, బి.వెంకటరావు, కె.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విషయ పరిజ్ఞానం పెంపొందించేందుకు వర్క్‌షాపుల దోహదం

గరివిడి, అక్టోబర్ 17 ప్రభాతవార్త




విద్యార్థుల్లో విజ్ఞాన వికాసానికి, విషయ పరిజ్ఞానం పెంపొందించే దుకు వర్క్‌షాపులు ఇతోధికంగా తోడ్పడతాయని స్థానిక అవంతీస్ సెయింట్ థెరిసా ఇంజనీరింగ్ కళా శాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ ఉన్నారు. గరివిడి అవంతీస్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు రూప కల్పన తయారీకి సంబందించి మూడురోజులు పాటు జరిగే వర్క్‌షాపుని జ్యోతి ప్రజ్వల చేసిన ప్రారం భించిన ఆయన ఉపన్యసిస్తూ విద్యార్థులు తమ ప్రజ్ఞను విరసింపజేసేందుకు వర్క్‌షాపుల ఉపకరి స్తాయన్నారు. ఎం.టె టెక్నాలజీస్ సంస్థ వర్క్‌షాపులో పలు అంశాలు వివరిస్తుందన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాల్లో పి.సి.బి ఉంటుందని, దీనివలన సర్క్యూట్‌కి స్థిరత్వం, మన్నిక, అనుకూలత వస్తాయన్నారు. మూడురోజులు పాటు పిసిబికి సంబందించిన అంశాలు వివరిస్తారని, విద్యార్థులు వర్క్‌షాపులో నిష్ణాతులైన బోధకులు చెప్పే అంశాలు అవగాహన చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సదస్సులో వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, పరిపాలనాధికారి జి.అనిల్‌కుమార్, వర్క్‌షాప్ రిసోర్స్ పర్సన్ జి.మణికంఠ, ఇసిఇ విభాగాధిపతి ఎన్.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలపై గిరిజనులకు చైతన్యపరచాలి

పాచిపెంట, అక్టోబర్ 17 ప్రభాతవార్త



సంక్షేమ పథకాలపై గిరిజ నులను చైతన్య పరచాలని ఉప ముఖ్యమంత్రి గిరిజన సం క్షేమశాఖ మంత్రి పీడిక రాజన్నదొర సూచిం చారు. మండలంలో సోమవారం గుమ్మడి గూడ పంచాయతీ పరిధిలో గల కటారికోట బీటిరిడ్, ఆదారివలస, నీలమ్మ వలస, తదితర గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమా న్ని సర్పంచ్ కుర్ర పోలమ్మ ఆధ్వర్యంలో జరిగింది. అంతకుముందు నీలమ్మవలస జంక్షన్ నుంచి బి.టి రోడ్డు గుమ్మడిగూడ కొత్తూరు మంజూరైన రోడ్డు పనులకు శంకుస్థాపన డిప్యూటీ సిఎం శ్రీకారం చుట్టారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి విచ్చేసిన ఉప ముఖ్యమంత్రికి గిరిజనులు డింసా నృత్యాలతో స్వాగతం పలికారు. వైకాపా నాయకులుతో గడపగడపకు తిరుగుతూ సంక్షేమ పథకాలు ఏ మేరకు అందాయో గిరిజనులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లా డుతూ గిరిజన ప్రాంతాల అభివృద్ధి వైకాపా ప్రభుత్వంతోనే సాధ్యమని చెప్పారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో గిరిజన ప్రాంతాలకు మౌళిక సదుపాయాలు కొరవడ్డాయని ఆరోపించారు. నియోజకవర్గ పరిధిలో గిరిజన గ్రామాలకు 11 బి.టి రోడ్లు మంజూరయ్యాయని ఈ గుమ్మిడిగూడ రోడ్డుకు సుమారు నాలుగు కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి లక్షలాది రూపాయలు లబ్ది చేకూర్చున్నారని గుర్తు చేశారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కోరుకుంటున్న జగన్మోహన్‌రెడ్డికి గిరిజనులంతా తోడుగా అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కోటికిపెంట సర్పంచ్ ఇజా ఏడ్ అప్పలనాయుడు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కె.సింహాచలం, ఎంపిపి ప్రతినిధి పాచిపెంట వీరంనాయుడు వైస్ ఎంపిపి కొట్టు రవీంద్రనాథ్, మాజీ వైస్ ఎంపిటిసి గౌరీశ్వరరావు గిరిజన సర్పంచ్‌లు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## పొగ రహిత పొయ్యిలను వినియోగించాలి : జెడ్‌పిటిసి సన్యాసినాయుడు

నెల్లిమర్ల, అక్టోబర్ 17 ప్రభాతవార్త



పొగ రహిత పొయ్యిలను మహిళలు విని యోగించాలని జెడ్‌పిటిసి గదల సన్యాసి నాయుడు అన్నారు. మండలం లోని కొండ వెలగాడ గ్రామంలో ఉజ్వల యోజన పథకం కింద ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా 304 మందికి మంజూరైన గ్యాస్ కనెక్షన్‌లను జెడ్‌పి టిసి సన్యాసినాయుడు చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సన్యాసి నాయుడు మాట్లాడుతూ పొగ రహిత పొయ్యిల వినియోగం వల్ల వ్యాధులకు దూరంగా ఉండవచ్చని అన్నారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ఈ కనెక్షన్‌లను ఉచితంగా అంద జేస్తున్నదని అన్నారు. ఈ పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే గ్యాస్ పొయ్యిల వినియోగం గురించి పూర్తి అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. గ్యాస్ వినియోగం పూర్తయిన తర్వాత పొయ్యిలను ఆపే విధానాన్ని తెలుసుకోవాలని అన్నారు. పంచా యతీ కార్యదర్శి యర్ర రమణ,ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ చంద్రశేఖర్,మహిళలు పాల్గొన్నారు.

## నేషనల్ చిల్డ్రన్స్ కాంగ్రెస్ ప్రారంభం

బొబ్బిలి, అక్టోబర్ 17 ప్రభాతవార్త

నేషనల్ చిల్డ్రన్స్ సైన్ కాంగ్రేస్‌కు స్థానికి ఎస్ఎస్ఎస్ డిగ్రీ కళాశాలో ఎం ఇఒ చెల్లా లక్ష్మణ రావు ప్రారంభించారు.సోమవారం టీచింగ్‌ఎట్ రైట్‌లెవిల్ 345 తరగతులకు తెలుగు ,గణితం ఆంశాలపై సులభతరమైన బోదన విధానం అవలంబించి విద్యార్థులకు బోదన చేసేందుకు ఈ వర్కుషాపు నిర్వహించ బడతాయని అన్నారు. ఈశిక్షణకు అక్టోబర్ 17నుంచి 20 వరకు జరుగుతాయని అన్నారు. ఈకార్యక్రమం కు మండల ఉప విద్యాశాఖాధికారి నల్ల తిరుపతిరావు పరివేక్షణ చేసారు. ఎంఇఒ చెల్లా లక్ష్మణరావు కోర్స్ డైరెక్టర్‌గా వ్యవహరించగా, రిసోర్స్ పర్సన్స్‌గా రామమూర్తి, స్రవంతి, సూర్యనారాయణలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అభినందనలు

విజయనగరం, అక్టోబర్ 17 ప్రభాతవార్త



భారత ప్రభుత్వ సే ్పస్ విభాగం రీసర్చ్ ఆర్గనైజేషన్ ఎస్‌డిఎస్‌సి శాప్ ఇస్రో శ్రీహరి కోట ఆధ్వర్యంలో వరల్స్ స్పేస్ వీక్‌లో భాగం గా సీతం ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వ హించిన జిల్లాస్థాయి సైన్స్ ఫేర్‌లో పోర్టసిటీ పాఠశాలలో చదువుతున్న టి.విహన్ ద్వితీయ, వకృత్వం విభాగంలో ఆరోతరగతి చదువుతున్న ఎల్.సంజయ్‌లను ప్రథమ అదేవిధంగా విజయనగరం ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో దేదీప్య రఘువంశీ తృతీయ సాధించారు. ఈవిధంగా తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభను కనబరుస్తున్నందుకు పాఠశాల చైర్మన్ కె.ఎ.పి రాజు విద్యార్థులను అబినందిస్తూ విద్యార్థులు ఇలాంటి సైన్స్ పేర్‌లో పాల్గొని అందరినీ ఆకర్షించే విధంగా ప్రాజెక్టులను చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపాల్ గిరిజారాణి, అకడమిక అడ్వైయిజర్ రోయినాఖాన్, డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ, సైన్స్ ఉపాధ్యాయులు ప్రతిభను కనబరిచిన విద్యార్థులను అబినందించారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

**జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు -జిల్లాలో 2.51 లక్షల మందికి రూ.106 కోట్ల రైతు భరోసా నిధులు విడుదల**

విజయనగరం (ప్రభాతవార్త)



అందరికీ అన్నం పెట్టే రైతన్నల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన ధ్యేయమని.. దానిలో భాగంగానే ఎన్నో బృహత్తర కార్య క్రమాలు చేపడుతోందని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు పేర్కొన్నారు. రైతుల సంక్షేమం దృష్ట్యా ఆయా గ్రామాల పరిధిలోని రైతు భరోసా కేంద్రా లను ఏర్పాటు చేసి స్థానికంగానే అన్ని రకాల సేవలు అందిస్తోందని గుర్తు చేశారు. వారిని ఆర్థికంగా ఆదుకుంటూ అన్ని వేళలా అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. వరుసగా నాలుగో ఏట రైతు భరోసా పథకం కింద ఈ ఏడాది రెండో విడత నిధుల విడుదల కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సోమవారం ఆళ్లగడ్డ నుంచి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారితో కలిసి జెడ్పి చైర్మన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. నాడు పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అను నిత్యం కృషి చేస్తున్నారని కొనియాడరాఉ. రైతు భరోసా ద్వారా ఆర్థిక సహాయం అందించడంతో పాటు భీమా సదుపాయం, రుణ సదుపాయం ప్రభుత్వం కల్పిస్తోందని ఉద్ఘాటించారు. రైతు భరోసా పథకం కింద జిల్లాలో 2,51,390 మంది లబ్ది పొందారని వివరించారు. రూ.106.23 కోట్ల నిధులను వారి ఖాతాలకు జమ చేశామని తెలిపారు. రూ.106.23 కోట్ల విలువ గల మెగా చెక్కును జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీలు సురేష్‌బాబు, రఘురాజు, జిల్లా కలెక్టర్ సూర్యకుమారి, డిసిఎంఎస్ చైర్ పర్సన్ అవనాపు భావన, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జి.వెంకటేశ్వరరావు చేతుల మీదుగా లబ్ధిదారులైన రైతులకు అందజేశారు. వ్యవసాయ శాఖ జెడి వి.టి.రామారావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వెంకటేశ్వరరావు, ఇతర సభ్యులు, డిసిఎంఎస్ చైర్‌పర్సన్ భావన, ఇతర సభ్యులు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, వ్యవసాయశాఖ ఏడి అన్నపూర్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అశోక్‌పై వైసీపీ విమర్శలు అర్ధరహితం : టీడీపీ

విజయనగరం (ప్రభాతవార్త)



మాజీ కేంద్రమంత్రి పి.అశోక్‌గజపతి రాజుపై అధికార పార్టీ నాయకులు చేసిన ఆరోపణల్లో అర్థం లేదని టీడీపీ జిల్లా అధ్య క్షులు కిమిడి నాగార్జున తీవ్రంగా ఖండించారు. సోమవారం పార్టీ కార్యాల యం అశోక్ బంగ్లాలో నిర్వ హించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెద్దలను గౌరవించుకోవడం మన బాధ్యతని చెప్పారు. మహారాజా కేంద్ర ఆసుపత్రిగా ఉన్న పేరును ప్రభుత్వ సర్వజని ఆసుపత్రిగా మార్చడం సబబు కాదన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చారని, ఇక్కడ కేంద్ర ఆసుపత్రి పేరు మారుస్తుంటే వైకాపా అధిష్టానానికి ఆవిధంగా మార్చవద్దని, మంచిది కాదని చెప్పాల్సిన విజయనగరం శాసనసభ్యులు, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, వైకాపా నాయకులు ఆసుపత్రికి స్థలం అశోక్ ఇచ్చి ఉంటే చెప్పాలని అనడం ఎంతవరకు సమంజసమన్నారు. అశోక్ గజపతిరాజు బయటకు వచ్చి ఎక్కడైనా అలా మాట్లాడారా అని నిలదీశారు. ఆయన హుందాగా వ్యవహరించార న్నారు. విజయనగరం లోని రాజీవ్ స్టేడియంకు భూమి రాజీవ్‌గాంధీ ఇచ్చారా?, వైఎస్ఆర్ నగర్‌కు వైఎస్ రాజశేఖరరెడ్డి ఏమైనా భూమి ఇచ్చారా? స్టేడియంకు భూమి ఎవరిచ్చారని ఆ సందర్భాన్ని బట్టి పెద్దలను గౌరవిం చుకునేందుకు పేర్లు పెట్టారని కానీ టెక్నికల్‌గా ఎటువంటి జీవోలు లేకపోయినా కేంద్రాసుపత్రి పేరు మార్చడం రాజకీయ కోణంలో జరిగిందని ధ్వజమెత్తారు. ఆంధ్రా మెడికల్ కళాశాల పేరు కేజీహెచ్‌గానే ఉందని, అక్కడ లేని అభ్యంతరం ఇక్కడ ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. విశాఖ అభివృద్ధిని అడ్డు కుంటున్నామని సీనియర్ మంత్రి బొత్స సత్యనారాయణ అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అమరావతిలో ఎయిర్‌పోర్టు ఉందా? రైల్వేస్టేషన్ ఉందా? అన్నప్పుడు పీసీసీ అధ్యక్షులుగా ఎందుకు మాట్లాడలేదన్నారు. అటువంటి స్థాయి వ్యక్తి అటువంటి మాటలు అనడం సరైనది కాదన్నారు. గన్నవరంలో ఎయిర్‌పోర్టు ఉందన్నారు. రాజధానులపై విశాఖపట్నంలో ఇంటింటికి తిరుగుతామని, ప్రజలను కలుస్తామని చెబుతున్న మంత్రి బొత్స విజయనగరం, శ్రీకాకుళం, ఈస్ట్‌గోదావరి, అనంతరం జిల్లాల్లో కూడా అడిగి అభిప్రాయాలు తెలుసుకోవాలని సూచించారు. విశాఖ అభివృద్ధిని అడ్డుకుంటు న్నారని ఆయన చేసిన వ్యాఖ్యల్లో అర్థం లేదన్నారు. అభివృద్ధిని ఎవరూ అడ్డుకోరని, రాష్ట్రాభివృద్ధిని తాము కోరుకుంటున్నామన్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ చిన్న శ్రీను గంటల తరబడి ప్రెస్‌మీట్‌లు పెట్టి చేస్తున్న విమర్శల్లో అర్థం లేదని కొట్టిపారేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, పార్లమెంటరీ పార్టీ మీడియా కోఆర్డినేటర్ బొద్దుల నర్సింగరావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ పైడితల్లి అమ్మవారి పండగ నిర్వహణలో జరిగిన లోపాలు, పండగ ఆలస్యం కావడం, విశాఖలో గర్జన విఫలమవడం ఆ వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకే నల్లచొక్కాలు ధరించి ఇటువంటి నిరసనలకు దిగారని విమర్శించారు. అశోక్ గజపతిరాజు నాయకత్వంలో జిల్లా అభివృద్ధి చెందిందన్నారు. ఆయన రాజకీయాల్లో లేకుంటే ఇంకా ఎన్నో దోపిడీలు జరిగేవని ఆందోళన వ్యక్తం చేశారు. మహారాజా ఆసుపత్రి పేరును మార్చడం సరైనది కాదన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు కంది మురళీనాయుడు, ప్రసాదుల ప్రసాద్, మైలపల్లి పైడిరాజు, కోండ్రు శ్రీను, తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధి మా ప్రభుత్వానికి రెండు కళ్లు

మెరకముడిదాం, అక్టోబర్ 17 ప్రభాతవార్త



రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం అనేవి మా ప్రభుత్వానికి రెండు కళ్లు లాంటివని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే రాజ ధానుల వికేంద్రీకరణ జరగాల్సిందేనన్నారు. అన్ని ప్రాంతాల అభివృద్ధి మూడు రాజదానులే శరణ్యమని అన్నారు. విశాఖ గర్జనల వచ్చిన జనసందోహమే రాజదాని ప్రజాభి ప్రాయసేకరణగా ప్రతిపక్షాలు బావిం చాలని అన్నారు. ఎల్లో మీడియా దుష్ప్రాచారం దుష్ట చతుష్ట మాటలు ఎవరూ నమ్మే పరిస్థితిలో లేర న్నారు. 2024లో జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని సంక్షేమ పథకాలు కొనసాగడం ఖాయమని తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు తాడ్డి వేణుగోపాలరావు, మండల నాయకులు కోట్ల విశ్వేశ్వరావు, శిరిపూరి రమణరాజు, సర్పంచ్ బూరడ గోవిందరావు, తహశీల్దార్ రత్నకుమార్, ఎంపిడిఓ రామకృష్ణ సర్పంచ్‌లు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## జూనియర్ అర్చరీ చాంపియన్‌షిప్ ఎంపిక పోటీలు

పార్వతీపురం, అక్టోబర్ 17 ప్రభాతవార్త



42జాతీయ జూనియర్ అర్చరీ చాంపియన్ షిప్ రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ మైదానంలో సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ పోటీలను ప్రారం భించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు పరిచయ కార్యక్రమం జరి గింది. విల్లు ఎక్కుపెట్టి షూట్ చేసి క్రీడల ఎం పిక పోటీలు ప్రారంభించినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటిసారిగా రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో పాల్గొనాలని పిలుపునిచ్చారు. క్రీడాకారులకు పార్వతీపురం ప్రసిద్ది చెందిన ప్రాంతమని ఎంతో మంది రపతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని చెప్పారు. రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలు నిర్వహించడం వలన మరింత సూ ్ఫర్తి కలుగుతుందని ఆయన చెప్పారు. క్రీడాకారులకు సహకారం అందిస్తామని, జిల్లాలో మరిన్ని పోటీలు నిర్వహించుటకు, క్రీడాకారులు, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రానించుటకు తోడ్పాటు అందిస్తామని ఆయన చెప్పారు. క్రీడలకు ప్రభుత్వం మంచి ప్రోత్సహం అందిస్తుందని ఆయన గుర్తు చేశారు. ఎమ్మెల్యే అలజంగి జోగారావు మాట్లాడుతూ క్రీడల వలన మానసిక, శారీరక వికాసం కలుగుతుందని అన్నారు. జిల్లా క్రీడల చీఫ్ కోచ్ ఎస్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 19వ తేదీ వరకు పార్వతీపురంలో ఆర్చరీ చాంపియన్‌షిప్ పోటీలు జరుగుతాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ జూనియర్ బాలురు, బాలికలు, ఇండియన్ గ్రౌండ్ రిర్వ్ కాంపౌండ్ పోటీలకు ఎంపిక జరుగుతుందని ఆయన వివ రించారు. జిల్లా ఆర్చరీ అసోసియేషన ఆధ్వర్యంలో విజయనగరం జిల్ల అర్చరీ అసోసియన్ చెరుకూరి ఒల్గా అర్చరీ అకాడమీ సంయుక్తంగా ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తున్నారన్నారు. ఇందులో ఎంపికైన వారు నవంబర్ 3 నుంచి 12 వరకు గోవాలో అర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించే జాతీయ పోటీలలో పాల్గొంటారని చెప్పారు. సోమవారం ఇండియన్ రౌండ్, మంగళవారం రికర్వ్, బుధవారం కాంపౌండ్ పోటీలు జరుగుతాయన్నారు. ప్రతిరోజు ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎంపిక పోటీలు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్మన్లు కొండపల్లి రుక్మిణి, ఇందుపురి గున్నేశ్వరరావు రాష్ట్ర అర్చరీ సెక్రటరీ చెరు కూరి సత్యంనారాయణ, ప్రిన్సిపాల్ ఎ.రాజు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాఅధికారి డి. మంజులవీణ, జిల్లా అర్చరీ సంఘం అద్యక్షులు డి.టి గాంధీ, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 19న ఎపిఎన్‌జిఓ ఎన్నికలు

నెల్లిమర్ల, అక్టోబరు 17 ప్రభాతవార్త

ఎపిఎన్‌జిఓ నెల్లిమర్ల తాలూకా యూనిట్ ఎన్నికలు ఈనెల 19వ తేదీన బుధవారం స్థానిక అమరవీరుల భవనం (ఇఫ్టూ కార్యాలయం)లో జరుగుతుందని సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎ.గణేష్, వై.రమణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 9 గంటలకు నామినేషన్‌ల ప్రక్రియ జరుగుతుందని, అనంతరం ఎన్నికలు జరుగుతాయని అన్నారు. ఈ ఎన్నికల నిర్వహణకు జిల్లా కమిటి నుంచి ఆనంద్‌కుమార్ ఎన్నికల అధికారిగా రానున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికకు నెల్లిమర్ల, గుర్ల మండలాలకు చెందిన సభ్యులు శత శాతం హాజరు కావాలని సూచించారు.

విజయనగరం వార్త 25 Glorious years

## నేతల నీడలో కురకూటి హెచ్‌ఎం

సాలూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త



సాలూరు మండలం కురకూటి గిరిజన ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థినిలపై లైంగికంగా వేదిసుతన్నాడని హెచ్.ఎం ఎం.కృష్ణారావు ఆరోపణలు చేయడం దీనిపై ఎపిడబ్ల్యుఒ శ్రీనివాసరావు సమగ్రత విచారణ చేయడం ఈ మద్యన ఈ విషయం సంచలన రేపిన వార్తగా పలు దినపత్రికలలో వచ్చిన ఇంతవరకు అతనిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. గతంలో విధులు నిర్వహించిన అన్ని చోట్ల హెచ్.ఎం విద్యార్థినిలను తోటి సిబ్బందిని లైంగికగా వేదిస్తున్నాడని ఆరోపణలు ఉన్నా రాజకీయ నేతల అండదండలతో ఎప్పకప్పుడు ఏ చర్యలు లేకుండా తప్పించుకుటున్నాడని బహిరంగ రహస్యం. కురుకూటి గిరిజన బాలికల విషయానికొస్తే హెచ్ం సహ ఉద్యోగి మండల ప్రజాప్రతినిధు బంధువు. కృష్ణారావును రక్షించే ప్రయత్నంలో అన్నీ తానై నడిపినట్లు సమాచారం. అంతేకాకుండా హెచ్‌ఎం వద్ద డబ్బు తీసుకుని ఎటిడబ్ల్యుఒకు ఇచ్చి ఈ విష యాన్ని బయటకు రాకుండా కొంత మొత్తం నగదు పంచినప్పటికీ అందరికీ సంతృప్తి పరచకపోవడంతో ఈ సంచలన వార్త పలు పత్రికల్లో వెలుగజూసింది. ఈ నేపథ్యంలో పలు గిరిజన సంఘం నాయకులు డిప్యూటీ సిఎం రాజన్నదొర దృష్టికి తీసుకెళ్ళిన జిల్లా నేత ఒత్తిడితో ఏం చేయాలో తోచక జిల్లా కలెక్టర్ సంబందిత అధికారులతో ముగ్గురు మహిళల ఉద్యోగులతో కమిటీ వేయడం జరిగింది. ఈ కమిటీ ఆశ్రమ పాఠశాల సమగ్ర దర్యాప్తు చేసి విచారించాల్సి ఉంది. ఏదిఏమైనప్పటికీ నిజం అన్నది నిప్పులాంటిది అది ఎప్పటికైనా చీకట్లు చీల్చుకుని వచ్చే సూర్యుని వెలుగులా ఈ ఆరోపణలు కూడా వెలుగులోకి రావాలని హెచ్‌ఎంపై చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని అమాయకులైన గిరిజన బాలికలకు వారి తల్లిదండ్రులకు న్యాయం జరగాలని అందరూ కోరుకుంటున్నారు.

**ఎస్‌ఎఫ్ఐ నాయకులు హెచ్చరిక**

ఆశ్రమ పాఠశాల చదువుతున్న గిరిజన బాలికలకు రక్షణ కరువైందని ఈ సంఘటనతో రుజువైందని, కురకూటి పాఠశాల గిరిజన బాలికపై లైంగిక వేదింపులకు పాల్పడిన హెచ్.ఎం కృష్ణారావును సస్పెండ్ చేయకుండా మరో పాఠశాలకు బదిలీ చేయడంపై రాజకీయ నాయకులు అధికారులు కొమ్ముకాయడంపై ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.రాజశేఖర్ తీవ్రంగా ఖండించారు. హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలని లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## డాక్టర్ బొంతలకోటి శంకరరావుకు ఘన సత్కారం

గజపతినగరం, అక్టోబరు 17 ప్రభాతవార్త



జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, స్ఫూర్తి వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు, మండ లంలోని గంగచోళ ్లపెంట ఉన్నత పాఠశాల సాం ఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు డాక్టర్ బొంతలకోటి శంకరరావుకు పార్వతీపురంలో ఘన సత్కారం జరిగింది. గత పది సంవత్సరాలుగా సామాజిక చైతన్య విద్య, పర్యావరణ స్ఫూర్తి దాయక కార్య క్రమంలో విరివిగా పాల్గొనడంతో పాటు విశిష్ట సేవలతో వినూత్నంగా పాఠ్యబోధన చేయడం, జీవ వైవిధ్యం, ప్రజా చైతన్య కార్యక్రమాలు చేపట్టినం దుకు శంకరరావు మాస్టార్ని పార్వతీపురం వాకర్స్ ఇంటర్నేషనల్ క్యాబినెట్ సమావేశంలో వాకర్స్ గవర్నర్ పిజి గుప్తా, వాకర్స్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ఐ.గున్నేశ్వరరావు, బుల్లితెర నటుడు పేర్రాజు తదితరులు సత్కరించారు.

## డిప్యూటీ స్పీకర్ ఇలాకాలో మున్సిపల్ కాంట్రాక్టర్ల బరితెగింపు

విజయనగరం కార్పొరేషన్ (ప్రభాతవార్త)




Saturday
Yesterday

Cont Matsa Satyana
Forwarded
గౌ..శ్రీ ఎమ్మెల్యే గారు రేపు తే.17/10/2022 న ఉదయం బుచ్చన్న కోనేరు దగ్గర డ్రైన్ శంకుస్థాపన చేయు నున్నారు. ఆ డ్రైన్ కంట్యూనేషన్ లో రేపు టెండర్ యొక్క ఐ డి నెంబర్ :- 548662 గల డ్రైన్ గౌ.. శ్రీ ఎమ్మెల్యే గారు ఆదేశాలు మేరకు టెండర్ నేను {మత్స సత్యనారాయణ } వెయసున్నాను కావున నా యందు దయ ఉంచి ఈ టెండర్ ఐ డి నెంబర్ :-548662 పై ఎవ్వరు వేయకుండా సహా కరిస్తారని నా మనవి
ఇట్లు
మత్స సత్యనారాయణ
కంట్రాక్టర్
విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్
8:02 PM

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ప్రాతినిధ్యం వహిస్తున్న విజయ నగరం నియోజకవర్గంలోని నగర పాలక సంస్థలో కాంట్రాక్టర్లు బరి తెగిస్తున్నారు. రాజ కీయ నాయకుల సిఫా ర్సులు, పేర్లు చెప్పుకుని టెండర్లను దక్కించుకుంటు న్నారు. రాజకీయ నాయ కుల సిఫార్సులు తమకు అనుకూలంగా ఉన్నాయం టూ ఫైరవీలు సాగిస్తున్నా రు. ఇందుకు తాజా ఉదా హరణ ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి సోమవారం బుచ్చన్న కోనేరు దగ్గర 35 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేసిన డ్రైన్ నిర్మాణానికి ఎవరు టెండరు వేయరాదని, ఎమ్మెల్యే ఆదేశాల మేరకు టెండర్ వేస్తున్నానని మత్స సత్యనారాయణ అనే కాంట్రాక్టర్ వాట్సాప్ గ్రూప్‌లో పంపిన మెసేజ్ చర్చనీయాంశమైంది. డ్రైవ్ కంట్యూనేషన్‌లో టెండర్ ఐ.డి.నెంబరు 548662లో ఎవరూ పాల్గొనరాదని ఆ మెసేజ్‌లో ఆయన కోరారు. ఈ మెసేజ్‌ను చూసిన చాలా మంది కాంట్రాక్టర్లు ముక్కున వేలేసుకున్నారు. ఇదిలా ఉంటే రాజకీయ నాయకుల పేర్లు చెప్పుకుని అనేక మంది కాంట్రాక్టర్లు టెండర్లను దక్కించుకుంటున్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా విజయనగరం నగర పాలక సంస్థలో కాంట్రాక్టర్లు పెత్తనం చెలాయిస్తున్నారు. నేతలు సిఫార్సులతో ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. బిల్లుల చెల్లింపునకు సంబంధించిన రికార్డుల (ఫైళ్ల)ను ఏఈ, డీఈ స్థాయి అధికారులు కమిషనర్ పేషీకి తీసుకువెళ్లవలసి ఉండగా సంతకాల కోసం కొంత మంది కాంట్రాక్టర్లు నేరుగా కమిషనర్ పేషీకి తీసుకువెళుతున్నారంటే నగరపాలక సంస్థ కార్యాలయంలో కాంట్రాక్టర్ల హవా ఎలా కొనసాగుతుందో అర్థం చేసుకోవచ్చని కార్యాలయ సిబ్బంది వ్యాఖ్యానిస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఇక్కడే కొనసాగుతుండడం పట్ల వారు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా అభివృద్ధి పనులకు సంబంధించి సగం పనులు చేయడం, పార్ట్ పేమెంట్‌లు తీసుకోవడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది. రాజకీయ నాయకుల సిఫార్సులు, జోక్యం పెరగడంతో ఏమి చేయాలో తెలియక ఇంజనీరింగ్ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. పార్ట్ పేమెంట్‌లు జరిగిన పనులు నిర్ణీత గడువులోగా పూర్తి కావడం లేదు. ఇవే పరిస్థితులు కొనసాగితే భవిష్యత్తులో మరిన్ని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పలువురు ఉద్యోగులు భావిస్తున్నారు.

## అర్ధశాస్త్రంలో భవానీకి 36వ ర్యాంకు

విజయనగరం (ప్రభాతవార్త)



ఆంధ్రవిశ్వవిద్యాలయం పోస్టుగ్రాడ్యుయేషన్ ప్రవేశపరీక్ష లో జిల్లాకు చెందిన పట్టా భవానీ అర్ధశాస్త్రంలో 36వ ర్యాంకు సాధించి తన ప్రతిభను చాటింది. ఈ ప్రవేశ పరీక్షలో మొత్తం 66 మార్కులు సాధించిన భవానీ బీసీ-డి విభాగంలో 11వ ర్యాంకును, మహిళా విభాగంలో 15వ ర్యాంకును సాధించింది. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం తులసిపేటకు చెందిన భవానీ డిగ్రీ విద్యను విజయనగరంలోని ఏజీఎల్ డిగ్రీ కళాశాలలో పూర్తి చేసింది. బిఎ చదివిన భవానీ అదే స్ఫూర్తితో ఎంఎ అర్ధశాస్త్రం చదవాలన్న ఆశయంతో అడుగు ముందుకేసింది. ఇటీవల జరిగిన ఏయూ ప్రవేశపరీక్షలో తన సత్తా చాటింది. తండ్రి పట్టా దశమయ్య, తల్లి పట్టా రుద్రవేణిలు వ్యవసాయ కుటుంబానికి చెందినవారు. ఎలాంటి కోచింగ్ లేకుండానే స్వయంకృషితో ర్యాంకు సాధించిన భవానీ వెనుక ప్రభుత్వం జూనియర్ కళాశాల రిటైర్డ్ ప్రధానాచార్యునిగా పనిచేసి ప్రైవేటు డిగ్రీ కళాశాల ప్రధానాచార్యునిగా కూడా పనిచేసిన జె.కె.మహేశ్వరరావు పాత్ర ఇతోధికంగా ఉందని చెప్పవచ్చు. ఆయన రెండు నెలల పాటు ఇచ్చిన ప్రత్యేక శిక్షణతో భవానీ అత్యుత్తమ ర్యాంకును సాధించగలిగింది. అర్ధశాస్త్రంలో విశేష అనుభవం ఉన్న జె.కె.మహేశ్వరరావు భవానీతో పాటు పలువురికి పిజి ప్రవేశ పరీక్షకు ఉచితంగా శిక్షణ ఇచ్చారు. కాగా ఉత్తమ ర్యాంకు సాధించిన భవానీ ప్రభాత వార్తతో మాట్లాడుతూ పీజీ పూర్తి చేసిన తరువాత సివిల్ సర్వీస్ చేయాలన్న లక్ష్యాన్ని వెల్లడించింది. దీనితో పాటే రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-1 పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించే ఆశయంతో కృషి చేస్తున్నట్లు తెలియజేసింది. భవానీకి ర్యాంకు రావడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# గడప గడపకు మన ప్రభుత్వం

## యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు



యలమంచిలి, అక్టోబర్ 17, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం సోమవారం ఏడు గంటల నుంచి యలమంచిలి మండలం పులపర్తి సచివాలయం పరిధి పులపర్తి గ్రామంలో ఎలమంచిలి శాసన సభ్యులు యువి రమణమూర్తి రాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ (డేజ) గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికి తిరుగుతూ జగనన్న మూడేళ్ల పాలనలో వారి కుటుంబాలకు అందిన లబ్ధి గురించి వివరించారు. గ్రామ ప్రజలు ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాల ద్వారా సంతృప్తి ఉన్నామని తెలియజేశారు. గ్రామంలో కొంతమంది ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన పలు సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికార్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గం ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కృష్ణ కళాశాలలో యుజిసి-హెచ్ఆర్డిసి ట్రైనింగ్ ఆఫ్ ట్రైనీస్ ముగింపు

అల్లిపురం, అక్టోబర్ 17 ప్రభాతవార్త



ఆంధ్ర విశ్వవిద్యాలయం యుజిసి హెచ్ఆర్డిసి విశాఖపట్నంలో ఐదు రోజులుగా ట్రైనింగ్ ఆఫ్ ట్రైనీస్ (టిఓటి) కార్యక్రమం ముగింపు పురస్కరించుకొని జరిగిన వెలిడిక్టరీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ డాక్టర్ పోలా భాస్కరరావు ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని లైఫ్ స్కిల్స్ కోర్సు అయినటువంటి ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్, ఎనాలిటికల్ స్కిల్స్ గురించి వాటి వలన సమాజానికి కలిగే ప్రయోజనాలు వివరించారు. ఈ లైఫ్ స్కిల్స్ కోర్సులు ద్వారా విద్యార్థులలో నైపుణ్యాలు పెంపొందించుటలో అధ్యాపకులు ప్రముఖపాత్ర పోషించాలని వివరించారు. ఈనెల 12 నుండి 16 వరకు జరిగిన రెసిడెన్షియల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ట్రైనింగ్ ఆఫ్ ట్రీనీస్ ఆన్ ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్‌వర్గం 49 పాల్గొన్నారు. 4 అధ్యాపకులు ట్రైనీస్, ఇద్దరు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు. సోమవారం కార్యక్రమంలో డాక్టర్ వి.ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ విజయబాబు, విశాఖపట్నం గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శోభరాణి, ఏయూ యుజిసి-హెచ్ఆర్డిసి డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్ఏడి పాల్, డాక్టర్ వి.ఎస్ కృష్ణగవర్నమెంట్ డిగ్రీ కళాశాల లో వైస్ ప్రిన్సిపాల్ డా.సి వి ఎస్ ఎస్ శాస్త్రి, కోఆర్డినేటర్ డా.డి అప్పారావు, డా.ఏ హైమావతి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 20, 21 తేదీల్లో కేరళ ఆయుర్వేద శిబిరం

అల్లిపురం, అక్టోబర్ 17, ప్రభాతవార్త



కేరళ ఆయుర్వేద పంచకర్మ కేంద్ర వైద్య రాజ్ కౌశికాధారయం ఆధ్వర్యంలో ఈనెల 20, 21 తేదీల్లో ప్రముఖ వైద్య నిపుణులు కె ఎమ్ ఉన్నికృష్ణ నాయర్ వైద్య శిబిరం నిర్వహించ నున్నారని మేనేజర్ దినూప్ ఒక ప్రకటనలో తెలిపారు. కీళ్ల నొప్పులు, లింగ సమస్యలు స్పాండిలైటిస్, మానసిక వత్తిడులు, మతిస్థిమితం వంటి అనేక దీర్ఘకాల సమస్యల పరిస్కారం నిమిత్తం రెండు రోజుల పాటు కేరళ నుంచి వచ్చిన ఉన్న కృష్ణన్ నాయర్ వైద్య సలహాలు అందిస్తారని సేవలు అందిస్తారని పేర్కొన్నారు. మురళినగర్ బ్యాంక్ స్ట్రీట్ శ్రీదేవి పార్క్ సమీపంలో ఉన్న తమ కేంద్రంలో సేవలు అందిస్తారని తెలిపారు. అపాయింట్మెంట్ ఇతర వివరాల కొరకు 9030568264 నంబర్లో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

# దివి గ్రాండ్ బే హోటల్ 10 కార్డు ప్రమోట్ ప్రజంట్

## ఈనెల 15 నుంచి 31 వరకు - వివిధ రకాల ఇటాలియన్ ఫుడ్



అల్లిపురం, అక్టోబర్ 17, ప్రభాతవార్త

వెల్‌కమ్ హోటల్ బై ఐటిసి హోట్స్, దివీ గ్రాండ్ బే హోటల్ నందు ఈనెల 15వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఇటాలియన్ ఫుడ్ (ఇటిలియన్ మెయిన్ కోడ్ డిస్స్) ఈలొసికోండో ఫుడ్ లభ్యమవుతుందని హోటల్ యాజమాన్యం తెలిపారు. ఈ కార్య క్రమంలో వివిధ రకాల ఇటాలియన్ ఫుడ్ లభ్యమవుతుందన్నారు. హ్యాండ్ మైయిడ్ పాస్టితా, గరోచి, రవియిలో, కెనలోని, వివిధ రకాల స్టప్పింగ్స్‌తో బేక్ చేయబడు తుందన్నారు. ఈ వంటకాలలో సీఫుడ్స్, వెజ్-నాన్‌వెజ్ రకాలు లభ్యమవు తాయని అన్నారు. ఇవి అన్ని ఆలుకాటీ బేసిస్స్‌లో తయారు చేయబడుతుందన్నారు. మధ్యాహ్నం భోజనం రాత్రి డిన్నర్ వరకు రాత్రి 11గంటల వరకు ఫుడ్ దొరుకుతుందన్నారు. ఈ వంటకాలు అన్ని ఎగ్జిక్యూటివ్ ఛెఫ్ షరాఫాత్‌ఖాన్ తెలిపారు. వివిధ రకాల ఇటాలియన్ ఫుడ్‌తో ప్రజలను ఆకట్టుకుంటుందన్నారు.

# అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు

## -54వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో కె కె రాజు

అల్లిపురం, అక్టోబర్ 17, ప్రభాతవార్త



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 54వ వార్డు శివానిపాలెం-4 సచివాలయం 104 ఏరియా రెడ్డిలవీధి ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు 54వ వార్డు కార్పొరేటర్ చల్లా రజిని ఈశ్వరరావుతో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటి వరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళులా ముందుకు సాగుతున్నారని ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన నాటినుంచి నేటి వరకు ప్రజా సంక్షేమమే



లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, కార్పొరేటర్ కె అనిల్‌కుమార్‌రాజు, కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, కిరణ్‌రాజు, వార్డు అధ్యక్షులు గుజ్జు వెంకటరెడ్డి, పైడి రమణ, డైరెక్టర్లు కాయిత వెంకటలక్ష్మి, రాయుడు శ్రీను, రవికుమార్, 54వ వార్డు నాయకులు కడితి చిరంజీవి, అచ్యుతరావు, కె రమణ, బాబు వై శ్రీనివాసరావు, ఎన్ శంకర్, దిలీప్ ప్రసాద్ జి లక్ష్మీ, రెడ్డి నాగరాజు, నర్సింగ్, సారిపల్లి జగదీష్, రవణమ్మ రామకృష్ణ, నాగరాజు, చందు, జనార్ధన్, సీనియర్ నాయకులు వసంతల అప్పారావు షేఖ్ బాజ్జి, చిన్నా, రాఘవులు, సునీల్, కృపా దుర్గా, నాయుడు, సచివాలయం సిబ్బంది, వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింహాద్రినాధుని దర్శించుకున్న బ్రహ్మానందంరెడ్డి

సింహచలం, ప్రభాతవార్త

సింహగిరిపై కొలువుతీరి ఉన్న శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారిని రాష్ట్రప్రభుత్వ సలహాదారు మార్కె టింగ్, కోఆపరేటివ్ బత్తుల. బ్రహ్మా నందంరెడ్డి దంపతులు దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారలు పూలమాలలు ఇచ్చి ఘనస్వాగతం పలి కారు. అర్చక స్వాములు పూర్ణకుం భముతో ఆహ్వానించారు. తొలుత కప్ప స్థంభం ఆలింగనం చేసుకున్నారు. అనంతరం స్వామివారికి తమగోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు. ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి స్వామివారి శేషవ స్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వీరితో ట్రస్టిలు వారణాసి దినేష్‌రాజు, శ్రీదేవి వర్మ, సువ్వాడ.శ్రీదేవి పాల్గోన్నారు.

# ఎటువంటి అసమానతలు లేని సమాజం వైసీపీ ఏర్పాటు చేసింది

## - అందుకే గడప గడపకు మన ప్రభుత్వం వెళ్ళగల్గుతున్నాము : డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

మాడుగుల, అక్టోబర్ 17, ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గం దేవరాపల్లి మండలం నాగయ్యపేట సచివాలయం పరిధిలోని సీతంపేట వేచలపువారి కలలులో ఏర్పాటుచేసిన గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ప్రజల కష్టాలు సమస్యలు వింటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ముందుకు సాగుతున్నారు.

**వాలంటీర్‌కు ఘన సత్కారం**

గ్రామంలో వాలంటీర్ ఉద్యోగం ద్వారా ప్రజలకు ఉన్నత సేవలు అందిస్తున్న సతీష్‌కి మంత్రి శాలువాతో



అభినందించారు. కేటాయించిన యాభై ఇళ్లకు నిస్వార్ధంగా చేస్తున్న సేవల పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేసి ప్రతి వార్డులోని వాలంటీర్ అదే స్థాయిలో పనిచేయాలని అన్నారు. వేచలపుకాలనీకి తాగే నీరు ఏర్పాట్లను పరిశీలించారు. వేచలపు కాలనీలో ఉంటున్న ప్రజల అవసరాల నిమిత్తం ఇంటింటికి కొళాయిలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి అన్నారు. కాలనీకి కావలసిన నిధులు మంజూరు చేసి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి హామీ ఇచ్చారు. సాహు మహారాజ్ దళిత యువజన సేవ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ నిరా ్మణానికి యువత ఆర్థిక సమయాన్ని



కోరగా మంత్రి ముత్యాలనాయుడు 5 లక్షల రూపాయలను మంజూరు చేయనున్నట్టు ప్రకటించారు. పలు సమస్యల పరిష్కార దిశ కృషి చేస్తున్నారు. గ్రామ పర్యటనలో భాగంగా పలు సమస్యలను గుర్తించి వాటి వాటి శాఖల అధికారులకు సమస్య తాలూఖా వివరాలు నమోదు చేయించి పరిస్కరించారు. ప్రమాదకర స్థాయిలో ఉన్న విద్యుత్ స్తంబాలను మార్పు చేయాలని ఆదేశించారు. డ్రైనేజీ సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రణాళికలు రూపొందించారు. అంగన్వాడీ కేంద్రం పరిశీలనా కార్యక్రమం జరిగింది. అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులతో మంత్రి సరదాగా గడిపి వారికీ అందుతున్న పౌష్టిక ఆహార వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలతో మాట్లాడి అంగన్వాడీ నిర్వహణ పనితీరును పరిశీలించారు. అనంతరం గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అత్యవసరంగా పంచాయితీ అభివృద్ధి పనులు కొరకు 20 లక్షలు రూపాయలు, జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి తాగునీరు అందించుటకు దాదాపుగా పంచాయితీలో ఉన్న అన్ని శివారు గ్రామాల్లో ఒక 1.60 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి తక్షణమే పనులు జరిపించడానికి సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలపరిషత్ అధ్యక్షులు కిలపర్తి రాజేశ్వరి, జెడ్పిటిసి సత్యం, బూరె ఆబురావు, ఎంపిడిఓ పలువురు ప్రజాప్రతినిధులు, మండల గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి యోగ పోటీల్లో చోడవరం విద్యార్థులు ప్రతిభ

చోడవరం, అక్టోబరు 17, ప్రభాతవార్త



బీచ్‌రోడ్డు ఆంధ్రా యూనివర్సిటీ యోగ విలేజ్‌ల విశాఖ జిల్లా యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన జరిగిన ఉత్తరాంధ్ర యోగాసనం పోటీల్లో చోడవరం పతం జలి యోగ శిక్షణ కేంద్రం యోగా గురువు పుల్లేటి సతీష్ వద్ద యోగ విద్యను అభ్యసిస్తున్న 8-11 సంవత్సరాల బాలురు విభాగంలో వి.హరిదుర్గ ప్రథమస్థానం, జి.హేమంత్ శ్రీను రెండో స్థానం, 12-16 సంవత్సరాల బాలుర విభాగంలో పనవ్‌కుమార్ మొదటి స్థానం, జి.లయవర్ధన్ రెండోస్థానం, ఏ.హేమంత్‌కుమార్ నాలుగో స్థానం, బాలికల విభాగంలో పీ.వెన్నెలశ్రీ మొదటి స్థానం, 17-20 సంవత్సరాల బాలుర విభాగంలో కొట్టాపు హరికిరణ్ మొదటిస్థానం, బాలికల విభాగంలో కార్తిక్ మొదటి స్థానం దక్కించుకున్నారు. ఈ పోటీల్లో పదిమంది విద్యార్థులు పాల్గొనగా ఎనిమిది మంది విద్యా ర్థులు పథకాలు సాధించారని యోగ గురువు పుల్లేటి సతీష్ తెలిపారు. ఈ విజేతలను యోగ కేంద్రం అధ్యక్షులు పప్పల రమణమూర్తి యోగ కేంద్రం చైర్మన్ పసుమర్తి అశోక్ పసుమర్తి బంగారు శెట్టి నానాజీ, యోగ టీచర్ భోగవిల్లి గణేష్, లాయర్ శ్రీనివాసరావు పడమట వెంకటరాజు యోగ కేంద్రం సభ్యులు అభినందించారు.

# టీచింగ్ ఎట్ రైట్ లెవెల్‌పై ఉపాధ్యాయులకు శిక్షణ



చోడవరం, అక్టోబరు 17, ప్రభాతవార్త

టార్ల(టీచింగ్ ఎట్ రైట్ లెవెల్) శిక్షణ కార్యక్రమాన్ని చోడవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఈవో, కోర్సుడైరెక్టర్ శ్రీనివాస రావు సోమవారం ప్రారం భించారు. ఈ నెల 26వ తేదీ వరకు శిక్షణ కార్య క్రమాలను నిర్వహిస్తారు. కార్యక్రమంలో చోడవరం లో గల 48ప్రాథమిక పాఠశాలల నుంచి 3-5తరగుతలు తెలుగు, గణితం బోధిస్తున్న ఉపాధ్యాయులు మొదటి విడతగా 45మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ కోవిడ్-19 కరోనా మహమ్మారి సమయంలో ప్రత్యే కంగా పిల్లల యొక్క చదువులపై ప్రభావం పడి రెండు సంవత్సరాలు పాఠశాలలన్నీ మూతబడి పిల్లలు చదవ డం రాయడం మరియు గణితం చేయడంలో చాలా వరకు వెనుకబడి వున్న విషయాన్ని దృష్టిలో వుంచుకుని పిల్లలను అర్థం చేసుకుంటూ వారి యొక్క ఉపాధ్యాయుల ద్వారా ఏవిధంగా డిజిటల్ నాన్ డిజిటల్ బోధన చేయాలో ఈ శిక్షణంలో వివరించారు. ఉపాధ్యాయులంతా ఈ శిక్షణను ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్ర మానికి రీసోర్సు పర్సన్ శ్రీనివాసరావు, జి.శ్రీనివాసరావు, జి.నాయుడు, కేవీఎంనాయుడు వ్యవహరించారు.

# 45వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కె కె రాజు





అల్లిపురం, అక్టోబర్ 17, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 45వ వార్డు చిట్టిబాబు కాలనీ, సంతోషిమాత కాలనీ (రాజీవ్ గృహాలు) సెప్టిక్ పైపులు మరమ్మత్తులు నిమిత్తం రూ. 18 లక్షల 80 వేల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులకు సంబంధించి శంకుస్థాపన కార్యక్రమం డిప్యూటీ ఫ్లోర్ లీడర్, 45వ వార్డు కార్పొరేటర్ కంపా హనుక్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్రనెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో 45వ వార్డు అధ్యక్షులు పైడి రమణ, డిఈ శ్రీనివాస్‌వర్మ, ఏఈ మోహన్, సన్నీ దుర్గా, ఆది లక్ష్మీ, బాబురావు, నాయుడు, కార్యకర్తలు, కాలనీ మహిళలు పెద్దలు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# 'గ్రేటర్' స్పందనకు 75 ఫిర్యాదులు




విశాఖపట్నం, అక్టోబర్ 17, ప్రభాతవార్త

జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో సోమవారం ఉదయం 'స్పందన' కార్యక్రమాన్ని మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జీవీఎంసీ కమిషనర్ రాజాబాబుతో కలసి నిర్వహించారు. 'స్పందన' కార్యక్రమంలో ప్రజల నుంచి నేరుగా స్వీకరించిన ఫిర్యాదులను స్వీకరించారు. ఒకటవ జోన్‌కు రెండు, రెండవ జోన్‌కు ఎనిమిది, మూడవ జోన్‌కు 11, నాల్గో జోన్‌కు తొమ్మిది, ఐదవ జోన్‌కు 11, ఆరవ జోన్‌కు 18, ఎనిమిదవ జోన్‌కు తొమ్మిది, ప్రధాన కార్యాలయానికి ఎనిమిది.. మొత్తం 75 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు రమణి, సన్యాసిరావు, యాదగిరి శ్రీనివాసరావు, సీఈ రవికృష్ణరాజు, సీఎంహెచ్ఓ శాస్త్రి, సీపీపీ సురేష్, జెడీ అమృత్ విజయభారతి, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవరెడ్డి, ఎడి హార్టికల్చర్ దామోదర్, రీజనల్ ఫైర్ ఆఫీసర్ నిరంజన్‌రెడ్డి, డీపీఓలు ఫణిరాం, విజయలక్ష్మీ, చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాలను పోలీసులతో అనిచివేయడం సిగ్గుచేటు

## మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్



అనకాపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వం పోలీసుల్ని అడ్డుపెట్టుకొని ప్రజాస్వామ్యం వ్యవస్థలను సర్వనాశనం పాలకులు, పోలీసులు, కలిపి చేస్తున్నారని సోమవారం ఉదయం పార్లమెంట్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాజీ శాసనమండలి సభ్యులు అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్ జగన్‌రెడ్డి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. జనవాణి కార్యక్రమానికి జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ అన్ని అనుమతులు తీసుకొని విశాఖకు వచ్చి నోవాటెల్ హోటల్‌లో బస చేసిన దగ్గరికి వెళ్ళి సోదాలు చేయడం నాయకులను కార్యకర్తలను బెదిరించి ఉద్యమాన్ని ఆపాలని అనుకోవడం నియంతపాలనకు పరాకాష్టకు చేరిందని నాగజగదీష్ మండిపడ్డారు. విశాఖ పోలీసులు రూల్ 30 ప్రకారం సభలు సమావేశాలు ఊరేగింపులు జరపకూడదని ఆకాంక్షలు విధించిన పోలీసు అధికారుల విశాఖలో అక్టోబర్ 15న అధికార పార్టీ తలపెట్టిన విశాఖ గర్జనకు ఏ విధంగా అనుమతులు ఇచ్చారో ప్రకటన చేయాలని పోలీసు అధికారులను నాగజగదీష్ డిమాండ్ చేశారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్‌ను ప్రజలకు కనపడకుండా కారులోనే వెళ్లాలని పోలీస్ అధికారులు ఏ అధికారంతో రాజకీయాలకు నిబంధన పెడుతున్నారని ఇది ముమ్మాటికి ఎమర్జెన్సీ రోజులు తలపించే విధంగా ఉన్నాయని గతంలో విశాఖపట్నం ప్రశాంతత వాతావరణంతో ప్రజలు జీవన ప్రమాణాలు ఉండేవని వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దోపిడీలు దొంగతనాలు హత్యలు నిత్యకృత్యం అయిపోయాయని విశాఖలో క్రైమ్ రేటు పెరిగిపోయాయని 76 హత్యలు జరిగాయని హంతకులు పట్టుకోవడంలో విఫలమైన పోలీసులు వ్యవస్థకే కలంకంగా తయారయ్యారని నాగజగదీష్ ఆవేదన వ్యక్తపరిచారు. జనసేన అదినేత పవన్‌కళ్యాణ్‌కు పోలీసులు నోటీసులు ఇవ్వడం సరికాదని ఆయన పర్యటనపై ఆంక్షలు తొలగించి ఆయన స్వేచ్ఛగా ప్రజల మధ్యన తిరిగే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ర్యాలీకి అనుమతి అడిగిన నేతలపై హత్యాయత్నం సెక్షన్ల 307 కింద కేసులు పెట్టి అరెస్టులు చేయడం దుర్మార్గమైన చర్యని పోలీసులు వ్యవహార తీరును న్యాయమూర్తి పరిశీలించి పోలీసులు పెట్టిన హత్యాయత్నం సెక్షన్ నుంచి 326కు మార్చి పదుల సంఖ్యలో నాయకులను కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలని నాగజగదీష్ అన్నారు. ఎన్నికలకు ముందు కోడికత్తి కేసు వివేకానంద హత్య కేసు తమ స్వప్రయోజనాలకు వాడుకున్నారే తప ్ప నిజానిజాలను బయటపెట్టలేక అసమర్ధ ప్రభుత్వంగా ప్రజలు గుర్తించారని ఇకనైనా మూడు ముక్కలకు స్వస్తి చెప్పి ఏపీగా విభజన చట్ట ప్రకారంగా ఏర్పడిన రాజధాని అమరావతిని కొనసాగించి కళ్ళు తెరిచి పరిపాలన చేయాలని అమరావతి రైతులు చేస్తున్న పాదయాత్ర హైకోర్టు నిష్పక్షపాతంగా తీర్పు ఇచ్చిందని దాన్ని గౌరవించి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని దీనికి ఉత్తరాంధ్ర మంత్రులు సహకరించి వారి నిజాయితీని నిరూపించుకోవాలని నాగజగదీష్ వ్యాఖ్యానించారు.

# విజేతలకు బహుమతుల ప్రధానం

నక్కపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త

సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో ఇటీవల పలు పాఠశాలల్లో నిర్వహించిన పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాలు సాధించిన విజేతలకు సోమవారం బహు మతులు అందచేసినట్లు సేవా సమితి సభ్యులు నున్న విశ్వే శ్వరరావు, కక్కిరాల సురేష్, కొత్తభగవాన్‌లు తెలియ చేసారు. దీనిలో భాగంగా నక్కపల్లి హైస్కూలులో తెలుగు ఉపాధ్యాయుడు ఎన్‌విఎస్ ఆచార్యులు విద్యార్థులకు ప్రత్యేకశిక్షణ అందించారని వారు పేర్కొన్నారు. త్వరలో విజేతలకు ప్రశంసాపత్రాలు కూడా సేవాసమితి తరుపున అందచేయనున్నట్లు వారు తెలిపారు. కళాశాలలో తెలుగు అధ్యాపకుడు వైభీమసేన, బాలికోన్నతపాఠశాలలో మదీనావళిబీ తదితర ఉపాధ్యాయులు ఈపోటీలను నిర్వహించారని విజేతలైన వారందరికీ బహుమతులు అందచేసామన్నారు.

# కంటైనర్‌లో పట్టుకున్న మాంసం పూడ్చివేత

పాయకరావుపేటరూరల్, అక్టోబర్ 17 ప్రభాతవార్త

కంటైనర్‌లో నిభం దనలకు విరుద్ధంగా ఎటు వంటి అనుమతులు లేకుండా వెళుతున్న పశు మాంసంను గతరోజు పట్టుకున్న సిఐ అప్పల రాజు ఆదివారం రాత్రి కోటలోవప్రాంతం వద్ద సంభందిత అధికారుల సమక్షంలో ఉన్నతాధి కారుల ఆదేశాలమేరకు భూమిలో పూడ్చివేయించారు. కలకత్తానుండి చెన్నైయ్‌కు కంటైనర్‌లో వెళుతున్న రూ30 లక్షలు విలువచేసే13టన్నుల పశుమాసంను అందిన సమాచారం మేరకు సిఐ అప్పలరాజు 15వతేదీ శని వారం అర్ధరాత్రి సమయంలో పట్టుకున్న సంగతి తెలిసిందే. ఈనేఫద్య ంలో పట్టుకున్న 13టన్నుల పశుమాసంను కోటలోవప్రాంతంలో భూమిలో పూడ్చివేయించారు. ఈకార్యక్రమంలో సిఐ అప్పలరాజుతో పాటుగా తహసిల్ధార్ జయప్రకాష్, డిటిలు, ఎస్ఐలు రమేష్, జోగారావు తదితరులు ఉన్నారు

## తగ్గని పొలిటికల్ హీట్...!

5వ పేజీ తరువాయి...

చింతపల్లి శ్రీను, బోగి శ్రీనివాస పట్నాయక్, రాయపురెడ్డి కృష్ణలవ 307 సెక్షన్ తొలగించి 326 సెక్షన్‌గా మార్చి 14 రోజులు రిమాండ్ విధించగా మిగిలిన 61 మందికి రూ.10 వేల సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఇదిలా ఉండగా జనసేనాని పవన్ కళ్యాణ్ హైకోర్టుకు వెళ్లనున్నట్లు ప్రచారం సాగుతుంది.

## డిప్యూటీ సీఎం సమక్షంలో టిడిపి నుంచి వైసీపీలోకి భారీ చేరికలు

అల్లిపురం, అక్టోబర్ 17, ప్రభాతవార్త

చీడికాడ మండలం అర్జునగిరి గ్రామానికి చెందిన 50మంది తెలుగుదేశం నాయకులు వైసీపీ పార్టీ కండువాలు కప్పుకున్నారు. వైసీపీ సంక్షేమ పథకాలు సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఆదర్శాలు తమని ప్రభావిత చేశాయని బూడి ముత్యాలనాయుడు నాయకత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందం సంతోషంగా ఉందని నూతనంగా పార్టీలో చేరిన వారు అన్నారు. పంచాయితీ బోర్డు కాళ్ళ మంగా, అచ్చిబాబు, పెద్దింటి రాము నాయుడు దోకల రాయుడు, పెద్దింటి మహాలక్ష్మి నాయుడు, టి.దేముడు, హేమల మహాలక్ష్మి నాయుడు తదితరులు డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయం తారువలో ఉపముఖ్యమంత్రి సమక్షంలో పార్టీలో చేరారు.

## ఆడారి తులసీరావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా...

5వ పేజీ తరువాయి...

తెలిపారు. సేవలన్నీ పూర్తి ఉచితంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడునని ఆడారి ఆనంద్‌కుమార్ తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

## 26,944 మంది రైతులకు..

5వ పేజీ తరువాయి...

ద్వారా మంచి ఎరువులు అందిస్తూ ముఖ్యమంత్రి రైతులకు వెన్నుదన్నుగా నిలిచారన్నారన్నారు. ప్రతి పథకాన్ని సకాలంలో అమలు చేస్తూ దేశంలోనే ఆదర్శంగా నిలిచారన్నారు. ఎమ్మెల్యే అదీప్‌రాజ్ మాట్లాడుతూ గతంలో విత్తనాలు కావాలంటే చాలా సమస్యలు ఎదురయ్యేవని, నేడు రైతు భరోసా కేంద్రాల ద్వారా నేరుగా ఇంటికి అందుతున్నాయని అన్నారు. అదే విధంగా పండించిన పంట తమ గ్రామంలోనే కొనుగోలు జరుగుతుందన్నారు. అనంతరం కలెక్టర్ ప్రజా ప్రతినిధులతో కలిసి 26,499 మంది రైతులకు ఒక్కొక్కరికి రెండువేల రూపాయల వంతున 5,83,34,000 మెగా చెక్కును రైతులకు అందించారు. ఈ ప్రాంగణ ఆవరణలో వ్యవసాయ, ఉద్యానశాఖ, పశుసంవర్ధక శాఖల ఆధ్వర్యంలో పలు స్టాల్స్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏడీ మాణిక్యాంబిక, ఆర్డీఓ హుస్సేన్ సాహెబ్, ఎమ్మార్వో ఆనంద్ కుమార్, ఎంపిపి, సర్పంచ్‌లు, వ్యవసాయశాఖ, ఉద్యానవన శాఖ, పశు సంవర్ధకశాఖ అధికారులు, పలువురు మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖకు పరిపాలన రాజధాని కావాలంటూ...

5వ పేజీ తరువాయి...

కూడా తిప్పల దేవన్‌రెడ్డి కీలకంగానే వ్యవహరిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ తరుపున జరిగే కార్యక్రమాలను విజయవంతం చేయడంలో 'తిప్పల' కుటుంబం కృషి అధికంగానే వుంటుందని పలువురు వివరిస్తున్నారు.

## పరంపర వైభవం బ్రాండింగ్ క్యాంపెయిన్ ప్రారంభం

5వ పేజీ తరువాయి...

జ్యూయలర్స్) ఈ సంస్థ అధినేత దివంగత మనోజ్‌కుమార్ గ్రంధి తీర్చిదిద్దారు. 1994లో స్థాపించబడినప్పటి నుంచి వైభవ్ జ్యువెలర్స్ దాదాపు 3 దశాబ్దాలుగా తరతరాలుగా మా వినియోగదారుల డిజైన్ ప్రాధాన్యతకు అనుగుణంగా గోల్డ్ డైమండ్, ప్లాటినం, వెండి ఆభరణాల ప్రత్యేక డిజైన్లతో సేవలు అందిస్తోందని మనోజ్ వైభవ్ జెమ్స్ జ్యూయలర్స్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ మార్కెటింగ్ రఘునాథ్ తెలిపారు. సంస్థ సాంప్రదాయాలను తరతరాలకు అందించాలని వైభవ్ నమ్ముతుంది. అదే దృక్పథంతో మేము మా కస్టమర్ల అభిరుచి మేరకు 3 తరాలకు పైగా ప్రతి శైలికి సరిపోయే డిజైన్లను అందించడంలో సఫలీకృతమయ్యాము. వైభవ్ జ్యూయలర్స్ డిజైన్లు, మా కస్టమర్ల వైభవ పరంపర కొనసాగేలా ఆకాంక్షిస్తూ మా సరికొత్త బ్రాండింగ్ పరంపర వైభవం (తరాలు మారినా మారని వైభవం) అనే ప్రచారాన్ని తరతరాలుగా మాతో ఉన్న నమ్మకమైన కస్టమర్లచే ఆవిష్కరించడం మా అదృష్టంగా భావిస్తున్నాము. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా 3 తరాలకు పైబడిన కస్టమర్లు కుటుంబ సమేతంగా విచ్చేసి వైభవ్‌తో తమకున్న అనుభందాన్ని, వారి అభిరుచులకు అనుగుణంగా ప్రతి తరానికి నచ్చేవిధంగా వైభవ్ అందిస్తున్న సాంప్రదాయ సమకాలిన ఆభరణాలను కొనయాడారు. ఈ సందర్భంగా తరతరాలుగా రూపాంతరం చెందుతున్న ప్రతి తరానికి సరిపోయే సాంప్రదాయ, సమకాలీన, కాసులపేరు, నల్లపూసలు వడ్డాణాలు, వజ్రాభరణాలు, ప్రత్యేక ప్రదర్శనతో తరాల తరబడి జ్యూయలరీలో వస్తున్న మార్పులను, వాటి విశిష్టతలను తెలియజేశారు.

## గడపగడపకు మన ప్రభుత్వం 37వ రోజు కార్యక్రమంలో..

5వ పేజీ తరువాయి...

సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అలాగే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని అలాగే అర్హత ఉండి పథకాలు అందని లబ్దిదారులకు వెంటనే ఆ పథకాలు అందేలా తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈకార్యక్రమంలో 61వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధా జగన్మోహన్‌రావు , స్టాండింగ్ కమిటీ సభ్యులు పి వి సురేష్, పార్టీ నాయకులు, పీలక రామ్మోహన్‌రెడ్డి దాడి సత్యనారాయణ, నమ్మి శ్రీను, కొల్లి నూకరెడ్డి, కర్రి బాలు, చల్లి నూకరాజు, భూశా అప్పల రెడ్డి పెద్ద ఎత్తున వార్డు నాయకులు కార్యకర్తలు యువత, మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడం జరిగింది.

## ఉత్కంఠకు తెర

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు విజయవాడకు బయల్దేరారు. రెండు రోజులుగా ఇక్కడ జరుగుతున్న పరిణామాలతో పోలీసు వ్యవస్థ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్టు తెలుస్తోంది. ఎయిర్‌పోర్టులో వైఎస్సార్‌సీపీ మంత్రులపై జరిగిన దాడి నేపథ్యంలో.. పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. సీసీ ఫుటేజీల ఆధారంగా పలువురిపై కేసులు పెట్టడం.. కొందర్ని రిమాండ్‌కు తరలించడం.. మరికొందర్ని కోర్టులో హాజరుపరిస్తే.. విడుదల చేయడం జరిగింది. అయితే.. మూడు రోజులు పర్యటన నిమిత్తం విశాఖ వచ్చిన పవన్ కళ్యాణ్ కార్యక్రమాల్లో పాల్గొనకుండానే.. ఇక్కడ జరిగిన పరిణామాలతో వెనుతిరగాల్సి వచ్చింది. ఆయన ఇక్కడుండటే.. గొడవలు జరిగే అవకాశముందని యోచనతో పవన్‌కళ్యాణ్‌తో ఆదివారంతో పాటు సోమవారం ఉదయం వరకు చర్చలు జరపడం జరిగింది. తమ కార్యకర్తలను అన్యాయంగా అరెస్టులు చేయడంతో పాటు...... తాను ముందస్తుగా చేసుకున్న కార్యక్రమాలు చేపట్టకుండా చేయడం కారణంగా... పవన్‌కళ్యాణ్ ఇక్కడే వుంటానంటూ భీష్మించుకొని వున్నారు. సోమవారం ఉదయం వరకు భీష్మించుకొని వున్న పవన్‌కళ్యాణ్... ఇక్కడ నుంచి విజయవాడకు వెళ్లేందుకు ఒప్పుకున్నారు. దీంతో.. హుటాహుటిన విజయవాడకు పంపించేందుకు పోలీసు యంత్రాంగం ఏర్పాట్లుచేసింది. ప్రత్యేక విమానంలో పవన్‌కళ్యాణ్‌తో పాటు నాదెండ్ల మనోహర్, మరికొరు విజయవాడకు పయన మయ్యారు. దీంతో పోలీసు యంత్రాంగం ఊపిరిపీల్చుకున్నట్లయింది.

## బాలికపై లైంగిక దాడికి పాల్పడిన...

విశాఖ క్రైం – ప్రభాతవార్త

సత్వర దర్యాప్తు, విచారణ చేపట్టిన దిశా పోలీసులు ఓ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తికి కఠిన కారాగార శిక్ష పడేలా కృషి చేశారు. దీంతో దిశా పోలీసులకు ప్రజల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఆలోచన పోలీస్ స్టేషన్ పరిధిలో తొమ్మిదేళ్ల బాలిక మూడవ తరగతి చదువుతూ తల్లితోపాటు నివాసం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది మార్చి 23న పాఠశాల నుంచి వచ్చిన తర్వాత అదే వీధిలో ఉండే తన స్నేహితులతో ఆడుకుంటుంది. ఆ సమయంలో అదే ప్రాంతానికి చెందిన కోలాటి బాలయోగి (73) మైనర్ బాలికను వాళ్ల ఇంట్లోకి తీసుకువెళ్లాడు. సెల్‌ఫోన్లో అమ్మా నాన్న ఆటలని బూతు సినిమాలు చూపించి మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆ విధంగా 5 నెలలు నుంచి బాలికపై లైంగిక దాడి చేస్తూ వచ్చాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే బాలికను ఆమె తల్లిని చంపుతానని బెదిరించాడు. ఇదిలా ఉండగా బాలికకు తరచూ కడుపు నొప్పి రావడంతో హాస్పిటల్‌కి తీసుకువెళ్లగా పరీక్షలు నిర్వహించారు. రిపోర్ట్‌లో బాలిక గర్భవతిగా ఉన్నట్లు బయటపడింది. దీంతో బాలిక తల్లి ఫిర్యాదు మేరకు ఆలోచన సిఐ ఇమ్మానుయేల్ రాజు కేసు నమోదు చేశారు. సీపీశ్రీకాంత్ ఉత్తర్వుల మేరకు దర్యాప్తు బాధ్యతను దిశా ఏసీపీ ప్రేమ్ కాజల్ చేపట్టి కేసు అధికారిగా రంగంలోకి దిగారు. దర్యాప్తు వేగంగా చేసి, భౌతిక ఆధారాలు సేకరించి ముద్దాయిని నేరం రుజువుచేయడంతో అరెస్ట్ చేసి సంబంధిత పోక్సో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ మేరకు పోలీస్ కమిషనర్ శ్రీకాంత్ మేరకు డీసీపీ క్రైం నాగన్న పర్యవేక్షణలో దిశా పోలీస్ స్టేషన్ దర్యాప్తు అధికారి ఏసీపీ ప్రేమ్ కాజల్ సిబ్బందితో సాక్షుల ద్వారా సరైన పద్ధతిలో, నిర్భయంగా సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీదు ఇచ్చి, సరైన సమయంలో కోర్టులో హాజరు పరిచారు. స్పెషల్ ప్రాసిక్యూటర్ కరణం కృష్ణ కోర్టులో వాదించి నిందితునిపై నేరాన్ని నిరూపించాగా, పోక్సో కోర్టు న్యాయమూర్తి కె.రామశ్రీనివాస్ సోమవారం నిందితుడు కోలాటి బాలయోగి (73)కి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధించారు. బాధిత బాలికకు రూ.4 లక్షల పరిహారం ఇవ్వాలని తీర్పు వెల్లడించారు.

## సాంప్రదాయిక ఫ్యాషన్ షో

విశాఖపట్నం, ప్రభాతవార్త



సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబమైన భారతదేశంలో డిజైనర్స్ సాంప్రదాయక వస్త్రాల ఫ్యాషన్ షో దీపావళి పండుగకోసం సిరాస్ ప్రత్యేక కలెక్షన్స్ సంపత్ వినాయక రోడ్డు వైజాగ్ స్టోర్ వద్ద నిర్వహించింది. ఈ కార్యక్రమంలో స్టోర్ మేనేజర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## భాషలపై పట్టుసాధించాలి

నక్కపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త



ప్రాథమికస్థాయిలో విద్యార్థులు భాషలతో పాటు గణితంలో పట్టుసాధించేలా ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలని ఎంఈఓ డివిడిప్రసాద్ తెలియచేసారు. నక్కపల్లి హైస్కూలులో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల 4 రోజుల ఓరియంటేషన్ శిక్షణాతరగతులను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా 3నుండి 5వతరగతి భోదించే విద్యార్థులకు ప్రాథమికస్థాయిలో కనీస సామర్థ్యాలను పొంపొందించే లక్ష్యంతో ఈతరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. కరోనా కాలంలో విద్యార్థులు వెనుకబడి ఉన్న కారణంగా వారిని తీర్చిదిద్దేవరకూ ఈతరగతులలో చర్చించాలన్నారు. తెలుగు గణితంపై ప్రత్యేకదృష్టి కనపరచాలన్నారు. ఈశిక్షణ తరగతులు రెండు దశలలో జరుగుతాయని మొదటిదశలో 4రోజులు సగంమందికి ఉపాధ్యాయులు శిక్షణ ఇస్తారన్నారు. మొదటి రెండురోజులు తెలుగు భాషపై తరువాత రెండురోజులు గణితంపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఎంఈఓ డివిడి ప్రసాద్ తెలియచేసారు. రిసోర్సు పర్సన్‌లుగా సిహెచ్‌ప్రసాద్, అనిల్, విశాలాక్షిలను నియమించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సిఆర్‌పిలు జ్యోతి, దేవి, అప్పారావు, శేఖర్, గంగేశ్వరరావు, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సాగుభూములు తొలగిస్తున్న ఇళ్ళకు నష్టపరిహారం పెంచి చెల్లించాలి

నక్కపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త



సాగుభూములు తొలగిస్తున్న ఇళ్ళకు నష్టపరిహారం పెంచి చెల్లించాలని, దళితులకు డీఫారం, గుల్లబట్టీల భూములకు నష్టపరిహారం చెల్లించా లని కోరుతూ సోమవారం నక్కపల్లి మండలం చందనాడ, బుచ్చిరాజుపేట, కొత్తూరు గ్రామాల దళితులు, నిర్వాసితులు అనకాపల్లి జిల్లాజాయింట్‌కలెక్టర్‌కు స్పందనలో వినతిపత్రాలు అందచేసారు. ఈసందర్భంగా రైతుసంఘం జిల్లాకార్యదర్శి ఎంఅప్పలరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఎపిఐఐసి ద్వారా వైజాగ్–చెన్నై ఇండస్ట్రీరియల్ కారిడార్ పేరుతో భూములు సేకరిస్తున్నారన్నారు. ఈసందర్భంగా చందనాడలో 1975దళితులకు ఇచ్చిన డీఫారం భూములు, గుల్లబట్టీల భూములు సేకరిస్తున్నారని వీటికి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. బుచ్చిరాజుపేట, కొత్తూరు గ్రామం మొత్తం తరలిస్తున్నారని అయితే ఇళ్ళకుసంభందించిన నష్టపరిహారం చెల్లించడానికి ఆర్‌అండ్‌బి అధికారులు సక్రమంగా సర్వే చేయని కారణంగా భాగా నష్టపరిహారం తగ్గిపోయిందని అంతేకాకుండా 1016లో అవార్డుప్రకటించారని ఇళ్ళకు నష్టపరిహారం 2015లో నక్కపల్లి సబ్‌రిజిష్టార్ వారి లెక్కలప్రకారం నష్టపరిహారం చెల్లించారన్నారు. అర్హత కలిగిన 18ఏళ్ళు నిండిన ప్రతిఒక్కరికీ 25లక్షల ప్యాకేజీ చెల్లించాలని, 0.10సెంట్లు ఇంటిస్థలం భూసేకరణ జరుపుతున్న ప్రాంతానికి 6కిలోమీటర్లు దూరంలో ఇవ్వాలని పునరావాసం పుననిర్మాణం చేసేంతవరకూ భూములలోనికి అధికారులు రావద్దని కోరారు. ఈకార్యక్రమంలో బుచ్చిరాజుపేట గ్రామసర్పంచ్ కాళ్ళశ్రీనువాసరావు, మానివెల్తిబాబ్జీ, ఏడిదసన్యాశి, ఏడిదమన్నియ్య, పెదపూడిరమణ, మానివెల్తిలక్ష్మి, మైలపల్లి బాబ్జి పాల్గొన్నారు.

## అడుగడుగునా పవన్‌కు ఆటంకాలు కల్పించారు

పాయకరావుపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త



జనవాణి కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నం విచ్చేసిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు ప్రజా స్వామ్యానికి విరుద్ధంగా అడుగడుగునా ఆటంకాలు కలుగచేసారని పాయకరావుపేట జనసేన నాయకులు గెడ్డంచైతన్య తెలియచేసారు. సోమవారం జనసేన పార్టీ కార్యాలయం వద్ద జనసేన పార్టీసీనియర్ నాయకులు గెడ్డంబుజ్జి ఆదేశాల మేరకు ఆపార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో స్థానిక విలేఖరులతో గెడ్డంచైతన్య మాట్లాడారు. ఎయిర్‌ఫోర్టుకు పవన్‌కళ్యాణ్ వస్తున్నట్లు తెలిసి ఆసమయంలో రెచ్చగొట్టేప్రయత్నాలు చేసిన వారికి పోలీసులు అండగా ఉన్నట్లు తెలిపారు. పవన్‌వెళ్ళేత్రోవలో స్ట్రీట్‌లైట్లు ఆపేయడం దారుణంగా తెలిపారు. 70మందివ్యక్తులపై కేసులు పెట్టిన పోలీసులు ఎట్టకేలకు 61మందికి బెయిల్ రావడం జరిగిందని మరో9మంది వ్యక్తులపై కేసులు పెట్టారన్నారు. జనసేన కార్యకర్తలను కాపాడుకుంటామని పవన్‌కు ఏఆపదవచ్చినా జనసేన సైనికులు అండగా ఉంటారని చైతన్య తెలిపారు. జనసేన నాయకులు ఆచంటిదొర, నారపురెడ్డిపద్మావతి, పల్లిదుర్గారావు పవన్‌కళ్యాణ్‌పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుతెన్నులపై వీరంతా మాట్లాడారు. భూకుంభకోణాలు పవన్‌కళ్యాణ్ ఎక్కడ బైటపెడతారో అన్న భయం వారిని వెంటాడుతుందని ఆభయంతోనే ఇటువంటి దారుణాలకు పూనుకున్నారని తెలియ చేసారు. ఈకార్యక్రమంలో అరట్లకోట గ్రామసర్పంచ్ అప్పలనర్స, అనిశెట్టిసూర్యనారాయణ, జగన్నదొర, శివలంక నాగమల్లి, బిఎస్ఎన్, సిహెచ్‌నాగేశ్వరరావు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నాయకులు పరామర్శ

పాయకరావుపేటరూరల్, అక్టోబర్ 17 ప్రభాతవార్త



అరెస్టు కాబడిన జనసేన నాయకులను సోమవారం విశాఖపట్నం సెంట్రల్‌జైలుకు వెళ్ళి జనసేన నాయకులు పరామర్శించారు. పరామర్శించిన వారిలో జనసేన పార్టీసీనియర్ నాయకులు గెడ్డంబుజ్జి, పంతంనానాజీ, పితాని బాలకృష్ణ, రియాజ్ తదితరులు ఉన్నారు.

## ఏఐసిసి అధ్యక్ష ఎన్నికలో ఓటుహక్కు

**వినియోగించుకున్న జగతా- తాళ్ళూరి**

పాయకరావుపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త



ఏఐసిసి అధ్యక్ష ఎన్నిక సోమవారం దేశవ్యాప్తంగా జరిగాయి. ఆంధ్రప్రదేశ్‌కు సంభందించి కర్నూల్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పోలింగ్‌కేంద్రం ఏర్పాటుచేసారు. ఈ ఎన్నికల్లో ఓటు వేసేందుకు పాయకరావుపేట నియోజకవర్గం నుంచి ఏఐసిసి సభ్యులుగా ఇటీవల నూతనంగా ఎన్నికైన జగతా శ్రీనివాస్, తాళ్ళూరి విజయకుమార్ వీళ్ళు కర్నూలు వెళ్ళి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. కాగా రేపు కర్నూల్ నుంచి ప్రారంభం కానున్న భారత్ జోడోయాత్రలో వీరు పాల్గొంటారు.

## మిగిలిపోయిన ఫార్మా నిర్వాసితులకు ఇళ్ల పట్టాలు అందించాలి

**- వైసిపి మండల అధ్యక్షులు చిన్నారావు**



పరవాడ, అక్టోబర్ 18 ప్రభాతవార్త

ఫార్మాసిటి నిర్వాసితుల్లో మేజర్ సన్సుకు ఇళ్ల పట్టాలు అందించడానికి ప్రభత్వం చర్యలు చేపట్టి 147 మందిని అర్హులుగా గుర్తించిందని వారికి నేటికి ఇళ్ల స్థలాల కేటాయింపు జరగలేదని మండల వైసిపి అధ్యక్షులు బొద్దపు చిన్నారావు అన్నారు. సోమవారం ఫార్మా నిర్వాసిత మేజర్ సన్సుకు వెంటనే ఇళ్ల పట్టాలు, స్థలాలు కేటాయించాలంటు అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యమ్రంలో వినతి పత్రంను అందించారు. ఈ మేరకు చిన్నారావు మాట్లాడుతు ఫార్మానిర్వాసిత మేజర్ సన్సుకు ఇళ్ల స్థలాల కేటాయింపు లాటరీ పద్దతిలో మాత్రమే చేపట్టాలంటు తాను జిలా కలెక్టర్, ఎపిఐఐసి పిడి వారికి లేఖ అందించానని అన్నారు. ఇప్పటికే కొందరు దళారులు, మధ్యవర్తులు ప్రభుత్వ నిభందనలు పాటించకుండా కొందరు రెవెన్యు అధికారుల ద్వారా మీరు కోరిన చోట ప్లాట్ ఇప్పిస్తామని మాయ మాటుల చెపుతున్నారని వీటిపై అధికారులు వెంటనే దృష్టి పెట్టి సమస్య పరిష్కారం చేయాలని కోరుతున్నామని అన్నారు.

## ఎపిపిజిసిఇటిలో శ్రీప్రకాష్ విద్యార్థులకు ర్యాంకులు

పాయకరావుపేటరూరల్, అక్టోబర్ 17 ప్రభాతవార్త



పాయకరావుపేట శ్రీప్రకాష్ విద్యా సంస్థల అనుభందసంస్థ స్పేసెస్ డిగ్రీకళాశాల విద్యార్థులు సెప్టెంబర్ 3నుండి 11వరకూ జరిగిన ఎపిపిజిసిఇటిలో ర్యాంకులు సాధించినట్లు సంస్థయాజమాన్యం సోమవారం తెలియచేసారు. కెమిస్ట్రీ విభాగంలో నేమాలశేఖర్ జనరల్‌కేటగిరిలో 17వ ర్యాంకు, బిసి–డి కేటగిరిలో 6వ ర్యాంకు, ఎ సుమలహరి జనరల్ కేటగిరిలో 38వర్యాంకు, కెసత్యసాయిశివకుమార్ జనరల్‌కేటగిరిలో 45వర్యాంకు, ఆర్‌సాయి జనరల్‌కేటగిరిలో 116వర్యాంకు, ఎస్‌టికేటగిరిలో మొదటిర్యాంకు సాధించినట్లు తెలిపారు. గణితవిభాగంలో జిశివాజీ జనరల్ కేటగిరిలో 18వర్యాంకు బిసి–డికేటగిరిలో 3వర్యాంకు సాధించగా, లైఫ్‌సైన్సు విభాగంలో కెనాగదీపిక జనరల్ కేటగిరిలో 18వర్యాంకు, బిసి–బి కేటగిరిలో 2వర్యాంకు సాధించడమే కాకుండా కేరళ సెంట్రల్‌యూనివర్శిటీ జాతీయ స్థాయిలో నిర్వహించిన పరీక్షలో పిజి సీట్ సాధించినట్లు తెలిపారు. విజయం సాధించిన విద్యార్థులను సంస్థ యాజమాన్యం నరసింహారావు, సంయుక్తకార్యదర్శి విజయప్రకాష్, కళాశాల ప్రిన్సిఫాల్ డాక్టర్ కెవీర్రాజు, వైస్‌ప్రిన్సిఫాల్ పెనుగొండసుబ్బారావు, కెమిస్ట్రీవిభాగాధిపతి శివగంగాధర్ విద్యార్థులు తల్లిదండ్రులు అభినందించారు.

## 'గడపగడప'లో సమస్యల పరిష్కారమే ధ్యేయం!

**మూలపేటలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి**

కొయ్యూరు, అక్టోబర్17, ప్రభాతవార్త



'గడపగడప'లో ఉన్న సమస్యలను అడిగితెలుసుకుని వాటిని పరిష్కరించడమే 'గడపగడపకూ మనప్రభుత్వం 'కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. సోమవారం మండలంలోని మూలపేటపంచాయితీ, రామాపురం, కొండసంత గ్రామాల్లో గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులోపాల్గొన్న ఎమ్మెల్యేమాట్లాగుతూ–ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చినప్పటినుండి పాడేరు నియోజకవర్గంలోని ప్రతిమండలంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంద్వారా గ్రామస్థాయిలో నెలకొన్న సమస్యలను తెలుసుకునే వీలుకలుగుతుందన్నారు. కొన్నిసమస్యలను అక్కడికక్కడే పరిష్కరించి, మరికొన్ని ధీర్ఘకాలిక సమస్యలను ఉన్నతాధికారుల, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. ఈ మూడేళ్లలో ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ.అభివృద్ధిపథకాలు ప్రజలకు ఎలా అందుతున్నాయో? తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతిచోట గడపగడపలో ప్రజలను అపూర్వఆదరణ లభిస్తుందన్నారు. సిఎంజగన్ తన తండ్రిలాగే గిరిజనపక్షపాతిఅనీ, గిరిజనులకు తండ్రీకొడుకులుచేసిన మేలు మరేముఖ్యమంత్రి చేయలేదన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రావులవెంకటలక్ష్మి, ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, ఎంపిటిసి బిడిజానఅప్పారావు, డౌనూరుసర్పంచ్ పొట్టికభవాని, మండలవైసిపి అధ్యక్షులు జల్లిబాబులు, పిఎసిఎస్‌చైర్మన్ అప్పనగజ్జయదొర, వైసిపిసీనియర్‌నేతలు గాడిసత్యనారాయణ, కొప్పు రాజులమ్మ, పొట్టికపోతురాజు, సురేష్‌పట్నాయక్, నూకాలమ్మ, ములిసినాయుడు,సుధాకర్, సూరిబాబు, శేఖర్, చిన్నబ్బాయి, తిరుపతి, రామ్మూర్తి,సతీష్, కొండలరావు, వైస్‌సర్పంచ్ చంటి, సాయికిరణ్, వివిధశాఖల మండల స్థాయి అధికారులు, సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

## కంప్యూటర్ పరిజ్ఞానంవైపు 'గిరిజన యువత'

**ధృవీకరణపత్రాల పంపిణీలో డౌనూరుహెచ్‌ఎం ప్రభుదాస్**

కొయ్యూరు, అక్టోబర్17, ప్రభాతవార్త



గిరిజనయువత కంప్యూటర్ పరిజ్ఞానంవైపు పయనించాలని, శిక్షణకై వచ్చిన అవకాశాలను అంది పుచ్చుకోవాలని మండలంలోని డౌనూరు గిరిజనసంక్షేమ ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం ప్రభుదాస్ అభిప్రాయపడ్డారు. సిఫ సంస్థ డైరెక్టర్ డా.ఎస్.శశిప్రభ ఆధ్వర్యంలో డౌనూరు పంచాయితీ పరిధిలోగల 14మంది గిరిజన యువతులకు నెలరోజులపాటు బేసిక్ కంప్యూటర్‌లో శిక్షణను అందించారు. ఈమేరకు సోమవారం శిక్షణపొందిన 14మంది యువతులకు ధృవీకరణపత్రాలను అందజేసారు. దీనికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న హెచ్‌ఎం ప్రభుదాసు మాట్లాడుతూ–నేటి ప్రపంచం అంతా కంప్యూటర్‌తో ముడిపడి ఉన్నందున ప్రతీఒక్కరికి కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరన్నారు. సర్పంచ్ పొట్టికభవాని మాట్లాడుతూ వృత్తివిద్య కార్యక్రమంలో శిక్షణతీసుకున్నట్టయితే ప్రైవేటురంగంలో అనేక ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. సిఫసంస్థ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎం.సురేష్ మాట్లాడుతూ–గిరిజన రైతులు, మహిళలు, పిల్లలు, యువత ఇలా అందరికీ సంస్థ ఆధ్వర్యంలో వివిధరకాల శిక్షణనిచ్చి ఉపాధిఅవకాశాలు కల్పించేందుకు సిఫ సంస్థ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం సర్వ జెటి మరియు ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్(ఇండియా) (మినిస్ట్రీ లా జస్టిస్ డిపార్ట్‌మెంట్) అనే గుర్తింపుపొందిన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో శిక్షకులు ప్రత్యూష, కోర్సు కోఆర్డినేటర్ హరిప్రసాద్, పలువురు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పునప్రారంభమైన దూరపాలెం ప్రాథమికపాఠశాల!

**అధికారుల కృషిపై హర్షంవ్యక్తంచేస్తున్న గ్రామస్థులు**

కొయ్యూరు, అక్టోబర్17, ప్రభాతవార్త



మండలంలోని మారుమూల బూదరాళ్ల పంచాయితీ, దూరపాలెం ప్రభుత్వప్రాథమిక పాఠశాల (టిడబ్ల్యు) పునప్రారంభం కావడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. ఈ విద్యాసంవత్సరం నుండి గ్రామంలో పాఠశాలను ప్రారంభిస్తున్నట్టు ఉన్నతాధికారులు ప్రకటించి, కౌన్సిలింగు ప్రక్రియలో ఉపాధాయుడ్ని కూడా నియమించినప్పటికీ పాఠశాలకు సంబంధించి యుడైస్ ఓపెన్‌కాని సాంకేతికసమస్యతో మధ్యలో కొన్నిరోజులు పాఠశాల నిర్వహణ ప్రశ్నార్ధకంగా మారింది. ఈ దశలో మరలా పాఠశాల మూతపడిపోతుందేమోనని గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్కూలుకమిటిచైర్మన్ మర్రిశిరీష ఆందోళన వ్యక్తంచేసారు. అయితే ఎట్టకేలకు ఎటిడబ్ల్యుఓ క్రాంతికుమార్, స్కూలుకాంప్లెక్సు హెచ్‌ఎం ఎస్‌బి మూర్తి తదితరుల ప్రత్యేకచొరవతో ఆన్‌లైన్‌లో యుడైస్ ఓపెన్‌కాబడటంతో మరలా గతకొన్నిరోజులుగా పాఠశాల పునప్రారంభింపబడి నడుస్తుంది. దీనిపై గ్రామస్థులు అధికారులు, హెచ్‌ఎం చొరవకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## గీతంలో మెగా రక్తదాన శిబిరం

రుషికొండ, అక్టోబర్ 17, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు కొనసాగే మెగా రక్తదాన శిబిరాన్ని గీతం ఆసుపత్రి రక్త నిధి కేంద్రంలో సోమవారం గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చునని, దేశంలో అత్యవసర పరిస్థితులలో ఉన్నవారిని రక్షించడానికి ఏటా 5కోట్ల యూనిట్ల రక్తం అవసర పడుతుందని పేర్కొన్నారు. యువత, స్వచ్ఛంద రక్తదానం ద్వారా సమాజంలో ఎందరో ప్రాణాలను కాపాడ వచ్చునని పేర్కొన్నారు. గీతం బ్లడ్ బ్యాంక్ అధికారి డాక్టర అంజనచౌదరి మాట్లాడుతూ దేశంలో ప్రతి రెండు సెకండ్లకు ఒకరికి రక్తం అవసర పడుతోందని తెలిపారు. రక్త దానం ద్వారా మాత్రమే డిమాండ్‌కు తగిన విధంగా అత్యవసర సరిస్థితులో ఉన్నవారిని రక్షించగలవన్నారు. రక్తదానం చేసిన వారి శరీరంలో తిరిగి కొత్త రక్త కణాలు తయారవుతాయని తెలిపారు. ఒక వ్యక్తి రక్తదానం చేయడం ద్వారా ముగ్గురి ప్రానాలు రోఇంచవచ్చునన్నారు. కార్యక్రమంఓ పాల్గొన్న గీతం ప్రొఐవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై గౌతమ్‌రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ గీతం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ శ్రీనివాస్ స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు వచ్చిన విద్యార్థులను, ప్రొగ్రామ్ ఆఫీసర్‌లను అభినందించారు దాదాపు 500మందికి పైగా వాలంటీర్లు రక్తదానానికి ముందుకువచ్చినట్లు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ తెలిపారు. మంగళవారం కూడా రక్త దాన శిబిరం కొనసాగుతుందని రక్తసేకరణలో ఎన్ టి ఆర్ బ్లడ్ బ్యాంక్‌తో సహ లయన్స్‌క్లబ్ , కె జి హెచ్ రక్తనిధికేంద్రాలు పాల్గొంటాయని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ ఆఫీసర్‌లు వలంటీర్లు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 172 | 17P | పట్టా భూమి | 1-68/1/839 | 170 | బట్టా సత్యం తండ్రి లక్ష్మయ్య | తాటియాకుల ఇల్లు గదులు -1 | -- | పూనేము ముత్తయ్య | పూనేము దుర్గయ్య | ఖాళీస్థలం | బట్టా లక్ష్మయ్య | AC షీట్ బాత్ రూమ్ |
| 173 | 17P | పట్టా భూమి | 2-68/117 | 172 | పూనేమ్ దుర్గయ్య తండ్రి పిచ్చయ్య | తాటియాకుల ఇల్లు గదులు -2 | -- | బట్టా సత్యం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | మట్టి రోడ్ | AC షీట్ బాత్ రూమ్, పశువుల పాక, వంటపాక, పందిరి |
| 174 | 17P | పట్టా భూమి | 2-67/116 | 173 | పాయం సీతారామయ్య తండ్రి వెంకయ్య | తాటియాకుల ఇల్లు గదులు -1 | -- | ఖాళీస్థలం | ఖాళీస్థలం | మట్టి రోడ్ | R & B రోడ్ | AC షీట్ ఓపెన్ షెడ్, AC షీట్ పశువుల పాక, AC షీట్ బాత్ రూమ్, బోర్ వెల్ |
| 175 | 17P | పట్టా భూమి | 2-65/2/880 | 175 | కారం వెంకటేష్ తండ్రి రత్తయ్య | తాటియాకుల ఇల్లు గదులు -1 | -- | కాలిబాట | ఖాళీస్థలం | ఖాళీస్థలం | మడకం బూబమ్మ | AC షీట్ బాత్ రూమ్, తాటియాకుల పందిరి |
| 176 | 17P | పట్టా భూమి | 2-64/113 | 174 | కారం రత్తయ్య తండ్రి దేశయ్య | తాటియాకుల ఇల్లు గదులు -1 | -- | ఖాళీస్థలం | ఖాళీస్థలం | మట్టి రోడ్ | R & B రోడ్ | -- |
| 177 | 17P | పట్టా భూమి | 2-69/118 | 176 | మడకం బూబమ్మ భర్త నాగేశ్వర రావు | పాడుబడిన తాటియాకుల ఇల్లు | -- | కాలిబాట | కారం రత్తయ్య | కారం వెంకటేష్ | R & B రోడ్ | -- |
| 178 | 17P | పట్టా భూమి | 2-70/119<br>2-70/2/879 | 177A<br>177B | గాలి రాములమ్మ భర్త వెంటయ్య<br>మడకం కాంత తండ్రి పొద్దయ్య | తాటియాకుల ఇల్లు గదులు -2 | -- | పూనేము రాములమ్మ | కాలిబాట | మట్టి రోడ్ | R & B రోడ్ | AC షీట్ బాత్ రూమ్, మేకలు పాక |
| 179 | 17P | పట్టా భూమి | 2-71/120 | 178 | పూనేమ్ రాములమ్మ భర్త శివయ్య | RCC బిల్డింగ్ గదులు -2 | -- | కారం రాంబాబు | గాలి రాములమ్మ | మట్టి రోడ్ | R & B రోడ్ | AC షీట్ బాత్ రూమ్, AC షీట్ హాల్, AC షీట్ ఓపెన్ షెడ్, AC షీట్ పశువుల షెడ్, బోర్ వెల్ |
| 180 | 17P | పట్టా భూమి | 2-262/328 | 179 | కారం రాంబాబు తండ్రి దారయ్య | తాటియాకుల ఇల్లు గదులు -2, హాల్ | -- | ఖాళీస్థలం | పూనేము రాములమ్మ | మట్టి రోడ్ | కారం చిన్నక్క | AC షీట్ బాత్ రూమ్, పశువుల పాక, బోర్ వెల్ |
| 181 | 17P | పట్టా భూమి | 2-72/121 | 180 | కారం చిన్నక్క భర్త దారయ్య | తాటియాకుల ఇల్లు గదులు -1 | -- | ఖాళీస్థలం | పూనేము రాములమ్మ | కారం రాంబాబు | R & B రోడ్ | -- |
| 182 | 17P | పట్టా భూమి | 2-271 | 182 | పాయం నాగేశ్వర రావు తండ్రి రామిశెట్టి | తాటియాకుల ఇల్లు గదులు -2 | -- | చిచ్చడి నారాయణ | పాయం వెంటమ్మ | కారం రాంబాబు | R & B రోడ్ | -- |
| 183 | 17P | పట్టా భూమి | 2-84<br>2-59/3 | 181 | పాయం వెంటమ్మ భర్త రామయ్య<br>గాలి రామయ్య తండ్రి లచ్చయ్య | తాటియాకుల ఇల్లు | -- | పాయం నాగేశ్వర రావు | ఖాళీస్థలం | ఖాళీస్థలం | R & B రోడ్ | AC షీట్ బాత్ రూమ్ |
| 184 | 11/2 | పట్టా భూమి | 2-85/ | 183 | చిచ్చడి నారాయణ తండ్రి వీరయ్య | AC షీట్ ఇల్లు గదులు -4 | -- | మట్టి రోడ్ | పాయం నాగేశ్వర రావు | దర్ముల కమల | R & B రోడ్ | AC షీట్ బాత్ రూమ్, AC షీట్ ఓపెన్ షెడ్, పందిరి, బోర్ వెల్ |
| 185 | 11/2 | పట్టా భూమి | 2-265 | 184 | దర్ముల కమలా భర్త లక్ష్మణ రావు | తాటియాకుల ఇల్లు | -- | మట్టి రోడ్ | ఖాళీస్థలం | దర్ముల కమల | చిచ్చడి నారాయణ | పశువుల పాక |
| 186 | 11/2 | పట్టా భూమి | -- | 185 | కమ్యూనిటీ హాల్ | తాటియాకుల ఇల్లు | -- | ఖాళీస్థలం | మట్టి రోడ్ | వంజం లచ్చయ్య | R & B రోడ్ | -- |
| 187 | 11/2 | పట్టా భూమి | 2-86 | 186 | వంజం లచ్చయ్య తండ్రి దూలయ్య | AC షీట్ ఇల్లు గదులు -2, హాల్ | -- | వంజం వంజం బాలకృష్ణ | మట్టి రోడ్ | మట్టి రోడ్ | కమ్యూనిటీ హాల్ | AC షీట్ ఇల్లు, వంటపాక, పందిరి |
| 188 | 11/2 | పట్టా భూమి | 2-87 | 187 | వంజం వంజం బాలకృష్ణ తండ్రి దూలయ్య | తాటియాకుల ఇల్లు | -- | పాయం బొజ్జమ్మ | వంజం లచ్చయ్య | మట్టి రోడ్ | R & B రోడ్ | AC షీట్ ఇల్లు, వంటపాక |
| 189 | 11/2 | పట్టా భూమి | 2-88 | 188 | పాయం బొజ్జమ్మ భర్త సత్యనారాయణ | తాటియాకుల ఇల్లు | -- | కుంజా భద్రమ్మ | వంజం వంజం బాలకృష్ణ | మట్టి రోడ్ | R & B రోడ్ | బాత్ రూమ్, వంటపాక |
| 190 | 11/2 | పట్టా భూమి | 2-88/1<br>2-88/2 | 189 | కుంజా బజారు (లేటు) తండ్రి ముత్తయ్య కుంజా భద్రమ్మ భర్త బజారు<br>కుంజా చంద్రయ్య తండ్రి బజారు | తాటియాకుల ఇల్లు గదులు -2 | --<br>-- | పళ్ళ నాగరత్నం | పాయం బొజ్జమ్మ | కుంజా రాము | R & B రోడ్ | AC షీట్ బాత్ రూమ్ |
| 191 | 11/2 | పట్టా భూమి | 2-89 | 190 | కుంజా రాము తండ్రి బజారు | తాటియాకుల ఇల్లు | -- | పళ్ళ నాగరత్నం | పాయం బొజ్జమ్మ | మట్టి రోడ్ | కుంజా భద్రమ్మ | AC షీట్ బాత్ రూమ్, వంటపాక, పశువుల పాక |
| 192 | 11/2 | పట్టా భూమి | 2-90/1 | 191 | పళ్ళ రాంబాబు తండ్రి సత్యం | తాటియాకుల ఇల్లు | -- | పోయం సుధారాణి | కుంజా భద్రమ్మ | పళ్ళ నాగరత్నం | R & B రోడ్ | వంటపాక |
| 193 | 11/2 | పట్టా భూమి | 2-90 | 192 | పళ్ళ నాగరత్నం భర్త సత్యం | తాటియాకుల ఇల్లు | -- | పోయం సుధారాణి | కుంజా రాము | మట్టి రోడ్ | పళ్ళ రాంబాబు | AC షీట్ బాత్ రూమ్ |
| 194 | 11/2 | పట్టా భూమి | 2-91 | 193 | పోయం సుధారాణి భర్త సత్యనారాయణ | RCC బిల్డింగ్ గదులు -2, హాల్ | -- | బొగ్గ కాంతమ్మ | పళ్ళ రాంబాబు | మట్టి రోడ్ | R & B రోడ్ | AC షీట్ వంటిల్లు మరియు పాప్, AC షీట్ స్టోర్ గది, AC షీట్ ఓపెన్ షెడ్, AC షీట్ బాత్ రూమ్, బోర్ వెల్ |
| 195 | 11/2 | పట్టా భూమి | 2-93 | 194 | బొగ్గ కాంతమ్మ భర్త పాపయ్య | తాటియాకుల ఇల్లు గదులు -2 | -- | కాలిబాట | పోయం సుధారాణి | మట్టి రోడ్ | R & B రోడ్ | AC షీట్ బాత్ రూమ్, వంటపాక, పశువుల పాక |
| 196 | 11/2 | పట్టా భూమి | 2-99 | 195 | గాలి వెంకటేష్ తండ్రి నాగయ్య | తాటియాకుల ఇల్లు గదులు -2 | -- | అగరం బ్రహ్మయ్య | కాలిబాట | మట్టి రోడ్ | R & B రోడ్ | AC షీట్ బాత్ రూమ్ |
| 197 | 11/2 | పట్టా భూమి | 2-100 | 196 | అగరం బ్రహ్మయ్య తండ్రి ముత్తయ్య | తాటియాకుల ఇల్లు గదులు -2 | -- | చిచ్చడి తిరుపతిరావు | గాలి వెంకటేష్ | అగరం దూలమ్మ | R & B రోడ్ | AC షీట్ బాత్ రూమ్ |
| 198 | 11/2 | పట్టా భూమి | 2-101 | 198 | చిచ్చడి తిరుపతిరావు తండ్రి రామయ్య | AC షీట్ ఇల్లు గదులు -2, | -- | పూనేము బొజ్జమ్మ | అగరం బ్రహ్మయ్య | చిచ్చడి ముత్తమ్మ | R & B రోడ్ | వంటపాక, AC షీట్ ఓపెన్ షెడ్, పశువుల పాక |
| 199 | 11/2 | పట్టా భూమి | 2-102 | 199 | చిచ్చడి ముత్తమ్మ భర్త రామయ్య | తాటియాకుల ఇల్లు గదులు -2 | -- | పూనేము బొజ్జమ్మ | అగరం బ్రహ్మయ్య | మట్టి రోడ్ | చిచ్చడి తిరుపతిరావు | AC షీట్ బాత్ రూమ్ |
| 200 | 17P | పట్టా భూమి | 2-98/149 | 200 | మడకం సీతయ్య తండ్రి పుల్లయ్య | తాటియాకుల ఇల్లు | -- | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | పశువుల పాక |
| 201 | 10P | పట్టా భూమి | -- | 201 | పంచాయతి కార్యాలయము | RCC బిల్డింగ్ గదులు -2 | -- | ఖాళీస్థలం | MPP స్కూల్ | BT రోడ్ | ఖాళీస్థలం | RCC టాయిలెట్స్ |
| 202 | 10P | పట్టా భూమి | -- | 202 | MPP స్కూల్ | RCC బిల్డింగ్ గదులు -2, AC షీట్ బిల్డింగ్ s | -- | పంచాయతి కార్యాలయము | ఖాళీస్థలం | BT రోడ్ | ఖాళీస్థలం | RCC టాయిలెట్స్, బోర్, AC షీట్ బాత్ రూమ్, చేతిపంపు |
| 203 | 11/P | పట్టా భూమి | 2-248 | 1 | చిచ్చడి భద్రయ్య తండ్రి మల్లయ్య | తాటియాకుల ఇల్లు గదులు -2, హాల్ | -- | ఖాళీస్థలం | చిచ్చడి లక్ష్మీనారాయణ | రోడ్ | ఖాళీస్థలం | ACC బాత్ రూమ్ -1, పశువుల షెడ్ -1, మేకలు షెడ్ -1 |
| 204 | 11/P | పట్టా భూమి | -- | 2 | చిచ్చడి లక్ష్మీనారాయణ తండ్రి భద్రయ్య | తాటియాకుల ఇల్లు గదులు -1 | -- | చిచ్చడి భద్రయ్య | చిచ్చడి పిచ్చయ్య | రోడ్ | ఖాళీస్థలం | -- |
| 205 | 11/P | పట్టా భూమి | 2-249 | 3 | చిచ్చడి పిచ్చయ్య తండ్రి కన్నయ్య | తాటియాకుల ఇల్లు గదులు -2, హాల్ | -- | చిచ్చడి లక్ష్మీనారాయణ | చిచ్చడి తమ్మయ్య | రోడ్ | ఖాళీస్థలం | ACC బాత్ రూమ్ -1, పశువుల షెడ్ -1, మేకలు షెడ్ -1, వంటగది -1 |
| 206 | 11/P | పట్టా భూమి | 2-250 | 4 | చిచ్చడి తమ్మయ్య తండ్రి కన్నయ్య | తాటియాకుల ఇల్లు గదులు -1, హాల్ | -- | చిచ్చడి పిచ్చయ్య | ఖాళీస్థలం | రోడ్ | ధర్ముల నారాయణ | ACC బాత్ రూమ్ -1, వంటగది -1 |
| 207 | 11/P | పట్టా భూమి | 2-251 | 5 | ధర్ముల రామిశెట్టి తండ్రి నారాయణ | తాటియాకుల ఇల్లు గదులు -2, హాల్ | -- | ఖాళీస్థలం | ఖాళీస్థలం | చిచ్చడి తమ్మయ్య | ఖాళీస్థలం | ACC బాత్ రూమ్ -1, తాటియాకుల వంటగది, పశువుల షెడ్ -1 |
| 208 | 11/P | పట్టా భూమి | -- | 6 | వాటర్ ట్యాంక్ | -- | -- | -- | -- | -- | -- | -- |
| 209 | 17/P | పట్టా భూమి | 2-257 | 7 | మినప వీరయ్య తండ్రి వెంకయ్య | తాటియాకుల ఇల్లు గదులు -1, హాల్ | -- | రోడ్ | ధర్ముల ఎర్రయ్య | ఖాళీస్థలం | ఖాళీస్థలం | పశువుల షెడ్ -1, పందిరి |
| 210 | 17/P | పట్టా భూమి | -- | 9 | అంగన్ వాడి కేంద్రం | RCC ఇల్లు గదులు, హాల్ | -- | ఖాళీస్థలం | BSNL | R & B రోడ్ | ధర్ముల ఎర్రయ్య | -- |
| 211 | 17/P | పట్టా భూమి | -- | 10 | BSNL టవర్ | -- | -- | అంగన్ వాడి కేంద్రం | ఖాళీస్థలం | R & B రోడ్ | ఖాళీస్థలం | -- |
| 212 | 17/P | పట్టా భూమి | 2-259 | 8 | ధర్ముల ఎర్రయ్య తండ్రి నాగయ్య | తాటియాకుల ఇల్లు గదులు -1, హాల్ | -- | మినప వీరయ్య | ఖాళీస్థలం | అంగన్ వాడి కేంద్రం | ఖాళీస్థలం | ACC బాత్ రూమ్ -1, పందిరి, తాటియాకుల పశువుల పాక -1 |
| 213 | 17/P | పట్టా భూమి | 2-245 | 11 | పాయం నారాయణ తండ్రి రామిశెట్టి | తాటియాకుల ఇల్లు గదులు -1, హాల్ | -- | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | గాలి వెంటయ్య | తాటియాకుల వంటగది |
| 214 | 17/P | పట్టా భూమి | 2-244 | 12 | గాలి వెంటయ్య తండ్రి కన్నయ్య | తాటియాకుల ఇల్లు గదులు -1, హాల్ | | ఖాళీస్థలం | ఖాళీస్థలం | పాయం నారాయణ | ఖాళీస్థలం | ACC బాత్ రూమ్ -1, వంటగది |
| 215 | 17/P | పట్టా భూమి | 2-255 | 13 | పాయం లాలమ్మ భర్త పాపయ్య | తాటియాకుల ఇల్లు గదులు -1, హాల్ | -- | కాలిదారి | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | -- |
| 216 | 11/P | పట్టా భూమి | 2-240 | 14 | మినప చంద్రయ్య తండ్రి జోగయ్య | తాటియాకుల ఇల్లు గదులు -1, హాల్ | -- | గాలి భద్రయ్య | కాలిదారి | తారు రోడ్ | తుష్టి సుబ్బమ్మ | ACC బాత్ రూమ్ |
| 217 | 11/P | పట్టా భూమి | 2-241 | 15 | తుష్టి సుబ్బమ్మ భర్త వెంకయ్య | తాటియాకుల ఇల్లు గదులు -1, హాల్ | -- | గాలి చంద్రమ్మ | కాలిదారి | తారు రోడ్ | మినప చంద్రయ్య | -- |
| 218 | 11/P | పట్టా భూమి | 2-99 | 16 | గాలి నాగయ్య తండ్రి పుల్లయ్య | తాటియాకుల ఇల్లు గదులు -1, హాల్ | -- | తారు రోడ్ | మినప చంద్రయ్య | తారు రోడ్ | గాలి భద్రయ్య | తాటియాకుల పందిరి |
| 219 | 11/P | పట్టా భూమి | 2-237 | 17 | గాలి భద్రయ్య తండ్రి బుచ్చయ్య | తాటియాకుల ఇల్లు గదులు -2, హాల్ | -- | గాలి రామారావు | మినప చంద్రయ్య | ఖాళీస్థలం | గాలి నాగయ్య | ACC బాత్ రూమ్ -1, తాటియాకుల పాక |
| 220 | 11/P | పట్టా భూమి | 2-234 | 18 | గాలి రామారావు తండ్రి బుచ్చయ్య | తాటియాకుల ఇల్లు గదులు -2, హాల్ | -- | ఖాళీస్థలం | గాలి భద్రయ్య | తారు రోడ్ | సొంది రాములమ్మ | తాటియాకుల వంటగది, తాటియాకుల పశువుల పాక, ACC బాత్ రూమ్ -1 |
| 221 | 11/P | పట్టా భూమి | 1-190 | 19 | సొంది రాములమ్మ భర్త వెంకయ్య | RCC షీట్ ఇల్లు గదులు -2, హాల్ | -- | పూసం ప్రసాద్ | ఖాళీస్థలం | గాలి రామారావు | కట్టం రామకృష్ణ | ACC బాత్ రూమ్ -1, పందిరి, తాటియాకుల వంటగది |
| 222 | 11/P | పట్టా భూమి | 2-236 | 20 | కట్టం రామకృష్ణ తండ్రి తమ్మయ్య | తాటియాకుల ఇల్లు గదులు -1, హాల్ | -- | పూసం శ్రీరాములు | ఖాళీస్థలం | సొంది రాములమ్మ | ఖాళీస్థలం | ACC బాత్ రూమ్ -1, తాటియాకుల వంటగది, సిమెంటు రేకుల కోళ్ళ షెడ్ |
| 223 | 18/P | పట్టా భూమి | 2-225 | 21 | పూసం తమ్మయ్య తండ్రి బుచ్చయ్య | తాటియాకుల ఇల్లు గదులు -1 | -- | పూసం ప్రసాద్ | ఖాళీస్థలం | తారు రోడ్ | పూసం శ్రీరాము | -- |
| 224 | 18/P | పట్టా భూమి | 2-230 | 22 | పూసం ప్రసాద్ తండ్రి తమ్మయ్య | తాటియాకుల ఇల్లు గదులు -1 | -- | పూసం చిన్నరాజయ్య | పూసం తమ్మయ్య | రోడ్ | పూసం శ్రీరాము | ACC బాత్ రూమ్ |
| 225 | 18/P | పట్టా భూమి | 2-231 | 23 | పూసం శ్రీరాముడు తండ్రి తమ్మయ్య | తాటియాకుల ఇల్లు గదులు -2, హాల్ | -- | ఖాళీస్థలం | ఖాళీస్థలం | పూసం ప్రసాద్ | ఖాళీస్థలం | ACC బాత్ రూమ్ |
| 226 | 18/P | పట్టా భూమి | 2-229 | 24 | పూసం చిన్నరాజయ్య తండ్రి తమ్మయ్య | తాటియాకుల ఇల్లు గదులు -2, హాల్ | -- | ఖాళీస్థలం | పూసం ప్రసాద్ | తారు రోడ్ | ఖాళీస్థలం | ACC బాత్ రూమ్, పశువుల షెడ్ -1 |
| 227 | 18/P | పట్టా భూమి | 2-226 | 25 | పూసం పెదరాజులు తండ్రి తమ్మయ్య | ACC షీట్ ఇల్లు గదులు -2, హాల్ | -- | సొంది మల్లయ్య | ఖాళీస్థలం | తారు రోడ్ | ఖాళీస్థలం | ACC బాత్ రూమ్, పశువుల షెడ్ -1, పెండుల షెడ్ -1, వంటగది -1 |
| 228 | 18/P | పట్టా భూమి | 2-224 | 26 | సొంది మల్లయ్య తండ్రి బుచ్చయ్య | ACC షీట్ ఇల్లు గదులు -3 | -- | ఖాళీస్థలం | పూసం పెదరాజులు | తారు రోడ్ | ఖాళీస్థలం | ACC బాత్ రూమ్ -1, వంటగది -1, పశువుల షెడ్ -1, తాటియాకుల ఇల్లు గదులు -2 |
| 229 | 18/P | పట్టా భూమి | 2-221 | 27 | మోసం సత్యనారాయణ తండ్రి ముత్తయ్య | తాటియాకుల ఇల్లు గదులు -1, హాల్ | -- | ఖాళీస్థలం | ఖాళీస్థలం | తారు రోడ్ | ఖాళీస్థలం | ACC బాత్ రూమ్ -1, పశువుల షెడ్ -1 |
| 230 | 18/P | పట్టా భూమి | 2-222 | 28 | మోసం సంకురయ్య తండ్రి ముత్తయ్య | తాటియాకుల ఇల్లు గదులు -1, హాల్ | -- | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ACC బాత్ రూమ్ -1 |
| 231 | 18/P | పట్టా భూమి | 2-223 | 29 | మోసం రాము తండ్రి ముత్తయ్య | తాటియాకుల ఇల్లు గదులు -2, హాల్ | -- | ఖాళీస్థలం | పూసం సంకురు | ఖాళీస్థలం | తారు రోడ్ | ACC బాత్ రూమ్ -1, పశువుల షెడ్ -1 |
| 232 | 18/P | పట్టా భూమి | .. | .. | వాటర్ ట్యాంక్ | .. | -- | : | : | : | : | .... |
| 233 | 18/P | పట్టా భూమి | 2-225 | 30 | పూసం సంకురు తండ్రి తమ్మయ్య | తాటియాకుల ఇల్లు గదులు -2, హాల్ | -- | వాటర్ ట్యాంక్ | సొంది బుల్లమ్మ | పూసం రాము | తారు రోడ్ | ACC బాత్ రూమ్ -1, వంటగది -1, పందిరి, పశువుల షెడ్ -1 |
| 234 | 18/P | పట్టా భూమి | 2-227 | 31 | పూసం రాము తండ్రి తమ్మయ్య | ACC షీట్ ఇల్లు గదులు -1, హాల్ | -- | ఖాళీస్థలం | సొంది బుల్లమ్మ | ఖాళీస్థలం | పూసం సంకురు | ACC బాత్ రూమ్ -1, వంటగది -1, పందిరి |
| 235 | 18/P | పట్టా భూమి | -- | 32 | గాలి తిరుపతిరావు తండ్రి నాగేశ్వర రావు | తాటియాకుల ఇల్లు గదులు -1, హాల్ | -- | పూసం రాము | మోసం భద్రమ్మ | గాలి నాగేశ్వర రావు | తారు రోడ్ | -- |
| 236 | 18/P | పట్టా భూమి | 2-219 | 33 | గాలి నాగేశ్వర రావు తండ్రి బుచ్చయ్య | తాటియాకుల ఇల్లు గదులు -2, హాల్ | -- | ఖాళీస్థలం | మోసం భద్రమ్మ | ఖాళీస్థలం | గాలి తిరుపతిరావు | ACC బాత్ రూమ్ -1, వంటగది -1, తాటియాకుల మేకలు షెడ్, పశువుల షెడ్ |
| 237 | 18/P | పట్టా భూమి | 2-217 | 34 | బొగ్గ ప్రసాద్ తండ్రి రాజులు | తాటియాకుల Open ఇల్లు | -- | ఖాళీస్థలం | కారం మధు | ఖాళీస్థలం | గాలి కాంతమ్మ | ACC బాత్ రూమ్ |
| 238 | 18/P | పట్టా భూమి | 2-217/1 | 35 | బొగ్గ రాజులు తండ్రి బొజ్జి | తాటియాకుల ఇల్లు గదులు -2, హాల్ | -- | ఖాళీస్థలం | కారం మధు | ఖాళీస్థలం | గాలి కాంతారావు | ACC బాత్ రూమ్ -1, వంటగది, పశువుల షెడ్ -1 |
| 239 | 18/P | పట్టా భూమి | 2-92 | 36 | మోసం దూలమ్మ తండ్రి కన్నయ్య | తాటియాకుల ఇల్లు గదులు -1, హాల్ | -- | కాలిదారి | గాలి కాంతారావు | బొగ్గ రాజులు | మోసం భద్రమ్మ | ACC బాత్ రూమ్ |
| 240 | 18/P | పట్టా భూమి | 2-218 | 37 | మోసం భద్రమ్మ భర్త శ్రీరాములు | తాటియాకుల ఇల్లు గదులు -2, హాల్ | -- | కాలిదారి | గాలి సూరమ్మ | మోసం దూలమ్మ | తారు రోడ్ | ACC బాత్ రూమ్ |
| 241 | 18/P | పట్టా భూమి | 2-232 | 38 | గాలి సూరమ్మ భర్త బుచ్చయ్య | తాటియాకుల ఇల్లు గదులు -1, హాల్ | -- | మోసం భద్రమ్మ | తారు రోడ్ | గాలి కాంతారావు | తారు రోడ్ | -- |
| 242 | 18/P | పట్టా భూమి | 2-220 | 39 | గాలి కాంతరావు తండ్రి నాగేశ్వర రావు | తాటియాకుల ఇల్లు గదులు -1 | -- | మోసం దూలమ్మ | తారు రోడ్ | బొగ్గ రాజులు | గాలి సూరమ్మ | ACC బాత్ రూమ్ |
| 243 | 11/P | పట్టా భూమి | 2-233 | 40 | కారం రమేశ్ తండ్రి తమ్మయ్య | తాటియాకుల ఇల్లు Open ఇల్లు -1 | -- | తారు రోడ్ | కారం మధు | ఖాళీస్థలం | తారు రోడ్ | ACC బాత్ రూమ్ |
| 244 | 11/P | పట్టా భూమి | 2-252 | 41 | కారం మధు తండ్రి తమ్మయ్య | తాటియాకుల ఇల్లు గదులు -2, హాల్ | -- | ఖాళీస్థలం | వంజం కాంతమ్మ | ఖాళీస్థలం | తారు రోడ్ | ACC బాత్ రూమ్ |
| 245 | 11/P | పట్టా భూమి | 2-238 | 42 | పాయం చిట్టెమ్మ భర్త ధర్మారావు | తాటియాకుల ఇల్లు గదులు -1, హాల్ | -- | ఖాళీస్థలం | పూసం రాములమ్మ | ఖాళీస్థలం | వంజం కాంతమ్మ | -- |
| 246 | 11/P | పట్టా భూమి | 2-239 | 43 | వంజం కాంతమ్మ భర్త దూలయ్య | తాటియాకుల ఇల్లు గదులు -1, హాల్ | -- | కారం మధు | పూసం రాములమ్మ | పాయం చిట్టెమ్మ | తారు రోడ్ | ACC బాత్ రూమ్ |
| 247 | 11/P | పట్టా భూమి | 2-242 | 44 | పూసం రాములమ్మ భర్త పాపయ్య | తాటియాకుల ఇల్లు గదులు -1, హాల్ | -- | వంజం కాంతమ్మ | తారు రోడ్ | ఖాళీస్థలం | తారు రోడ్ | ACC బాత్ రూమ్, వంటగది |
| 248 | 111/P | పట్టా భూమి | 1-18 | 1 | గొడిసెల రాము తండ్రి వెంకటేశ్వర్లు | RCC బిల్డింగ్ గదులు -2 | -- | ముర్రం ముత్తయ్య | మట్టి రోడ్ | చిచ్చడి బుచ్చయ్య | కొండ్ల సీతయ్యరెడ్డి | AC షీట్ హాల్, AC, షీట్ ఓపెన్ షెడ్, AC షీట్ బాత్ రూమ్, మేకలు పాక, పందిరి |
| 249 | 111/P | పట్టా భూమి | 1-17 | 2 | కొండ్ల స్వర్ణక్క భర్త ఆదిరెడ్డి | తాటియాకుల ఇల్లు గదులు -1 | -- | ముర్రం ముత్తయ్య | మట్టి రోడ్ | గొడిసెల రాము | కొండ్ల సీతయ్యరెడ్డి | AC షీట్ బాత్ రూమ్, మేకలు పాక |
| 250 | 111/P | పట్టా భూమి | 1-16 | 3 | కొండ్ల భూమలమ్మ తండ్రి సీతారెడ్డి | RCC బిల్డింగ్ గదులు -1, హాల్ | -- | ఖాళీస్థలం | మట్టి రోడ్ | కొండ్ల స్వర్ణక్క | చెదల ఎర్రపురెడ్డి | AC షీట్ బాత్ రూమ్ |
| 251 | 111/P | పట్టా భూమి | 1-1 | 4 | చెదల ఎర్రపురెడ్డి తండ్రి లింగారెడ్డి | RCC బిల్డింగ్ గదులు -2 | -- | ఖాళీస్థలం | మట్టి రోడ్ | కొండ్ల భూమలమ్మ | చెదల భీమిరెడ్డి | AC షీట్ హాల్, AC షీట్ బాత్ రూమ్, వంటపాక |
| 252 | 111/P | పట్టాభూమి | 1-8/8 | 9 | పళ్ళ నరేంద్రరెడ్డి తండ్రి నూసిరెడ్డి | తాటియాకుల ఇల్లు | -- | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | మేకలు పాక |
| 253 | 111/P | పట్టా భూమి | 1-3/3 | 6 | పళ్ళ భూమిరెడ్డి తండ్రి మంగిరెడ్డి | RCC బిల్డింగ్ గదులు -2 | -- | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | చెదల లచ్చిరెడ్డి | తాటియాకుల వంట షెడ్, తాటియాకుల ఇల్లు |
| 254 | 111/P | పట్టా భూమి | 1-4/4 | 7 | చెదల లచ్చిరెడ్డి తండ్రి ఆదిరెడ్డి | RCC బిల్డింగ్ గదులు -2 | -- | ఖాళీస్థలం | చెదల వెంటరెడ్డి | పళ్ళ భూమిరెడ్డి | ఖాళీస్థలం | AC షీట్ హాల్, AC షీట్ బాత్ రూమ్, వంటపాక, AC షీట్ ఓపెన్ షెడ్ |
| 255 | 111/P | పట్టా భూమి | 1-5/5 | 8 | చెదల వెంటరెడ్డి తండ్రి ఆదిరెడ్డి | RCC బిల్డింగ్ గదులు -2 | -- | పళ్ళ భూమిరెడ్డి | కాలిబాట | చెదల భీమిరెడ్డి | ఖాళీస్థలం | AC షీట్ బాత్ రూమ్, తాటియాకుల ఇల్లు |
| 256 | 111/P | పట్టా భూమి | 1-12/12 | 5 | చెదల భూమిరెడ్డి తండ్రి ఆదిరెడ్డి | RCC బిల్డింగ్ గదులు -2 | -- | కాలిబాట | ఖాళీస్థలం | ఖాళీస్థలం | చెదల వెంటరెడ్డి | వంటపాక |
| 257 | 111/P | పట్టా భూమి | 1-7/7 | 10 | చెదల కన్నపురెడ్డి తండ్రి వెంటరెడ్డి | తాటియాకుల ఇల్లు గదులు -2 | -- | ఖాళీస్థలం | ఖాళీస్థలం | చెదల సోములమ్మ | ఖాళీస్థలం | -- |
| 258 | 111/P | పట్టా భూమి | 1-6/6 | 11 | చెదల సోములమ్మ భర్త కన్నపురెడ్డి | RCC బిల్డింగ్ గదులు -2 | -- | ఖాళీస్థలం | ఖాళీస్థలం | చెదల కన్నపురెడ్డి | ఖాళీస్థలం | AC షీట్ బాత్ రూమ్, వంటపాక |
| 259 | 111/P | పట్టా భూమి | 1-9/9 | 12 | చెదల కన్నపురెడ్డి తండ్రి తమ్మిరెడ్డి | RCC బిల్డింగ్ గదులు -2 | -- | కొండ్ల సన్యాసిరెడ్డి | ఖాళీస్థలం | చెదల ఆదిరెడ్డి | చెదల సోములమ్మ | తాటియాకుల ఇల్లు |
| 260 | 111/P | పట్టా భూమి | 5-22/28 | 13 | చెదల భీమిరెడ్డి తండ్రి కన్నపురెడ్డి | తాటియాకుల ఇల్లు గదులు -2 | -- | సొందల ఆదిరెడ్డి | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | AC షీట్ బాత్ రూమ్, కోళ్ళ పాక |
| 261 | 111/P | పట్టా భూమి | 1-11/11 | 14 | సొందల ఆదిరెడ్డి తండ్రి సోమిరెడ్డి | RCC బిల్డింగ్ గదులు -2 | -- | సొందల బుల్లమ్మ | చెదల భీమిరెడ్డి | ఖాళీస్థలం | చెదల కన్నపురెడ్డి | AC షీట్ హాల్ |
| 262 | 111/P | పట్టా భూమి | 1-61/747 | 15 | సొందల బుల్లమ్మ భర్త సోమిరెడ్డి | తాటియాకుల ఇల్లు | -- | చెదల భూమిరెడ్డి | సొందల ఆదిరెడ్డి | కొండ్ల సన్యాసిరెడ్డి | ఖాళీస్థలం | AC షీట్ బాత్ రూమ్ |
| 263 | 111/P | పట్టా భూమి | 1-13/13 | 16 | చెదల బాబురెడ్డి తండ్రి భూమిరెడ్డి | RCC బిల్డింగ్ గదులు -2 | -- | చెదల భూమిరెడ్డి | సొందల బుల్లమ్మ | కారం రవికుమార్ | కొండ్ల సన్యాసిరెడ్డి | AC షీట్ బాత్ రూమ్ |
| 264 | 111/P | పట్టా భూమి | 1-14/14 | 17 | కొండ్ల సన్యాసిరెడ్డి తండ్రి బొర్రపురెడ్డి | RCC బిల్డింగ్ గదులు -2 | -- | చెదల సోమిరెడ్డి | చెదల కన్నపురెడ్డి | చెదల బాబురెడ్డి | చెదల సోములమ్మ | AC షీట్ హాల్ |
| 265 | 111/P | పట్టా భూమి | 1-15/15 | 18 | చెదల సోమిరెడ్డి తండ్రి కన్నపురెడ్డి | RCC బిల్డింగ్ గదులు -2 | -- | కాలిబాట | కొండ్ల సన్యాసిరెడ్డి | చెదల భూమిరెడ్డి | వాటర్ ట్యాంక్ | AC షీట్ బాత్ రూమ్, తాటియాకుల ఇల్లు, వంటపాక |
| 266 | 111/P | పట్టా భూమి | 1-2/2 | 19 | చెదల భూమిరెడ్డి తండ్రి ఆదిరెడ్డి | తాటియాకుల ఇల్లు గదులు -2 | -- | కాలిబాట | చెదల బాబురెడ్డి | చెదల బుల్లమ్మ | చెదల సోమిరెడ్డి | AC షీట్ బాత్ రూమ్ |
| 267 | 111/P | పట్టా భూమి | -- | 20 | వాటర్ ట్యాంక్ | -- | -- | -- | -- | -- | -- | -- |
| 268 | 111/P | పట్టా భూమి | 1-57/57 | 21 | కారం రవికుమార్ తండ్రి రామయ్య | తాటియాకుల ఇల్లు | -- | కాలిబాట | ఖాళీస్థలం | ఖాళీస్థలం | చెదల భూమిరెడ్డి | -- |
| 269 | 111/P | పట్టా భూమి | 1-45 | 22 | చిచ్చడి సుబ్బయ్య తండ్రి పెదరాజయ్య | RCC బిల్డింగ్ గదులు -4 | -- | కాలిబాట | కాలిబాట | చిచ్చడి రాజేశ్ | గొడిసెల రాము | AC షీట్ ఓపెన్ షెడ్, వంటపాక, AC షీట్ బాత్ రూమ్, మేకలు పాక, పశువుల పాక |
| 270 | 111/P | పట్టా భూమి | 1-46 | 23 | చిచ్చడి రాజేశ్ తండ్రి రాంబాబు | RCC బిల్డింగ్ గదులు -3 | -- | ఖాళీస్థలం | ఖాళీస్థలం | మట్టి రోడ్ | చిచ్చడి సుబ్బయ్య | AC షీట్ ఓపెన్ హాల్, AC షీట్ బాత్ రూమ్ |
| 271 | 111/P | పట్టా భూమి | 1-49 | 24 | చిచ్చడి నాగిరెడ్డి తండ్రి చిన్నరాజయ్య | RCC బిల్డింగ్ గదులు -5 | -- | చిచ్చడి వీరమ్మ | కాలిబాట | ఖాళీస్థలం | కాలిబాట | AC షీట్ ఓపెన్ హాల్, AC షీట్ బాత్ రూమ్, వంటపాక, ఆవుల పాక |
| 272 | 111/P | పట్టా భూమి | 1-50 | 25 | చిచ్చడి వీరమ్మ భర్త బుచ్చయ్య | RCC బిల్డింగ్ గదులు -2 | -- | చిచ్చడి కన్నయ్య | చిచ్చడి నాగిరెడ్డి | ఖాళీస్థలం | కాలిబాట | తాటియాకుల వంటగదులు -2, AC షీట్ బాత్ రూమ్ |
| 273 | 111/P | పట్టా భూమి | 1-51 | 26 | చిచ్చడి కన్నయ్య తండ్రి బొజ్జి | RCC బిల్డింగ్ గదులు -2 | -- | ఖాళీస్థలం | చిచ్చడి వీరమ్మ | ఖాళీస్థలం | కాలిబాట | -- |
| 274 | 111/P | పట్టా భూమి | 1-52 | 27 | పూసం వెంకయ్య తండ్రి కన్నయ్య | RCC బిల్డింగ్ గదులు -2 | -- | ఖాళీస్థలం | ముర్రం భద్రయ్య | కాలిబాట | ఖాళీస్థలం | AC షీట్ హాల్, AC షీట్ బాత్ రూమ్, వంటపాక |
| 275 | 111/P | పట్టా భూమి | 1-53 | 28 | పూసం ప్రసాద్ తండ్రి వెంకయ్య | తాటియాకుల ఇల్లు | -- | ఖాళీస్థలం | చిచ్చడి కన్నయ్య | ఖాళీస్థలం | కాలిబాట | -- |
| 276 | 111/P | పట్టా భూమి | 1-59 | 29 | ముర్రం భద్రయ్య తండ్రి ముత్తయ్య | RCC బిల్డింగ్ గదులు -2 | -- | పూసం వెంకయ్య | ముర్రం చందారావు | కాలిబాట | ఖాళీస్థలం | తాటియాకుల వంటగదులు -2, AC షీట్ బాత్ రూమ్, పందిరి, పశువుల పాక |
| 277 | 111/P | పట్టా భూమి | 1-55 | 30 | ముర్రం చందారావు తండ్రి ముత్తయ్య | RCC బిల్డింగ్ గదులు -2 | -- | ముర్రం ముత్తయ్య | ముర్రం భద్రయ్య | చిచ్చడి నాగిరెడ్డి | ఖాళీస్థలం | తాటియాకుల వంటగదులు -2, AC షీట్ బాత్ రూమ్, తాటియాకుల పందిరి, పశువుల పాక, మేకలు పాక |
| 278 | 111/P | పట్టా భూమి | 1-54 | 31 | ముర్రం ముత్తయ్య తండ్రి బుచ్చయ్య | RCC బిల్డింగ్ గదులు -2 | -- | ముర్రం చందారావు | ఖాళీస్థలం | చిచ్చడి నాగిరెడ్డి | ఖాళీస్థలం | AC షీట్ బాత్ రూమ్, పందిరి, వంటపాక |
| 279 | 108/4 | పట్టా భూమి | 1-44 | 1 | చిచ్చడి బొజ్జి తండ్రి మల్లయ్య | తాటియాకుల ఇల్లు గదులు -2, హాల్ | -- | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | దారి | ACC బాత్ రూమ్ -1, పశువుల షెడ్ -1, పందిరి |

# 'నా నటజీవితంలో దిబెస్ట్ మూవీ'

## రాజేంద్రప్రసాద్

'నటకిరీటీ' రాజేంద్రప్రసాద్, నరసింహరాజు ప్రధాన పాత్ర ల్లో నటిస్తున్న చిత్రం 'అనుకోని ప్రయాణం' ఆపిల్ క్రియేషన్స్ బ్యానర్‌పై డాక్టర్ జగన్‌మోహన్ డి.వై. నిర్మాతగా వెంకేటష్ పెదిరెడ్ల దర్శకత్వంలో రూపొందిన చిత్రమిది.. బెక్కం వేణుగోపాల్ సమర్పిస్తు న్నారు. ఈచిత్రం అక్టోబర్ 28న థియేటర



లో విడుదల కానుంది.. ఈచిత్రం ట్రైలర్ లాంచ్ ఈ వెంట్‌ను ఘనంగా నిర్వ హించారు. యూనిట్‌తోపాటు సోహెల్, దర్శకులు వీరభద్రమ్, ఎస్వీకృష్ణారెడ్డి, అచ్చి రెడ్డి, విజయభాస్కర్, కె.నందిని రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాజేంద్రప్రసాద్‌మాట్లాడుతూ, నా నట జీవితంలో చేసిన చిత్రాల్లో ది బెస్ట్ అనుకోని ప్రయాణం అన్నారు. కెరీర్‌లో తొలిసారి ఒక సినిమా విషయంలో టెన్షన్‌గా ఫీలయ్యానని అన్నారు. అద్భుతమైన కథ అన్నారు. మనసుకు ఎంతగానో నచ్చి నటించిన చిత్రమన్నారు. ఆ నలుగురు తర్వాత విడుదలైనపుడు కొంత టెన్షన్‌పడ్డానని అన్నారు. ట్రైలర్, పోస్టర్ లో నేను సీరియస్‌గా కన్పిస్తే అందూ కాస్త సర్‌ప్రైజ్ అయ్యారన్నారని అన్నారు. ఒక వ్యక్తి చనిపోయిన తర్వాత తన పరిస్థితి ఎలా ఉంటుందో చూపించే కథ అన్నారు. అందరూ నవ్వినవ్వి వందరోజులు చూశారని అన్నారు. అనుకోని ప్రయాణం కూడ అంతే పెద్ద విజయం అందుకుంటుందన్నారు. ప్రాణానికి ప్రాణమైన ఇద్దరు స్నేహితులు మధ్య జరిగే అద్భుతమైన కథ అన్నారు. ఒరిస్సా నుంచి రాజమండ్రి వరకు జరిగే అనుకోని న ప్రయాణం అన్నారు. ఇది బాధలు చూపించే సినిమా కాదని, గోల గోల చేసే సినిమా అన్నారు.. కచ్చితంగా ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారన్నారు. ఈసినిమా కోసం చాలా కష్టపడి చేశానన్నారు.. ప్రేక్షకులు ఎంతమంది చూస్తే అంతమంది సంతోషపడతారని అన్నారు.. నరసింహరాజుగారు ఈచిత్రంలో నటించటమే గొప్ప విజయం అన్నారు.. ఆయన అనుభవం ఈసినిమాలో ఎంతగానో ఉపయోగపడిం దన్నారు..నరసింహరాజు మాట్లాడుతూ, రాజేంద్రప్రసాద్‌గారు లేకపోతే ఈసినిమా లేదన్నారు. వైవిధ్యమైన సినిమాలు చేయటంలో ఆయనకు ఆయనే సాటి అన్నారు. షూటింగ్ సమయంలో మాకు ఎంతగానో సపోర్ట్‌చేశారన్నారు. కార్యక్ర మంలో నిర్మాత డాక్టర్ జగన్‌మోహన్ మాట్లాడుతూ మంచి ఎమోషన్ కూడ ఉంటుందన్నారు. సినిమా అందరికీ నచ్చుతుంద న్నారు. దర్శకుడు వెంకటేష్ పెదిరెడ్ల, సోహెల్, విజయభాస్కర్.కె, ఎస్వీకృష్ణారెడ్డి, బెక్కం వేణు గోపాల్, నందినిరెడ్డి మాట్లాడారు.




విష్ణు మంచు టైటిల్ పాత్రలో నటిస్తున్న చిత్రం జిన్నా. తెలుగు హిందీ, తమిళ, మలయాళ భాషల్లో రూపొందుతున్న ఈచిత్రమిది. అవా ఎంటర్‌టైన్ మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. ఈషాన్ సూర్య దర్శకత్వం వహించిన ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లేను స్టార్ రైటర్ కోన వెంకట్ అందించారు.. పాయల్‌రాజ్‌పుత్, సన్నీ లియోన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.. దీపావళికానుకగా జిన్నామూవీని అక్టోబర్ 21న ప్రపంచ వ్యాప్తంగా భారీఎత్తున రిలీజ్ చేస్తున్నారు. తాజాగా ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. కలెక్షన్ కింగ్ మోహన్‌బాబు పాల్గొన్నారు. 560కి సినిమాల్లో పైగా యాక్ట్ చేశానని, 75 సినిమాలను నిర్మించినట్టు తెలిపారు. విష్ణు ఎంతగొప్పగా నటించాడనేది సినిమాలో నటించినవారు, టెక్నీషియన్లు చెప్తారన్నారు.. ఆ భగవంతుడి ఆశీస్సులతో ఈ మూవీ అద్భుతమైన విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఢీ తర్వాత 10 రెట్లు సక్సెస్ సాధించాలన్నారు. తను ఇప్పటి వరకు చేయని విధంగా రిస్కీ షాట్స్ చేశాడని అన్నారు. చాలా కష్టపడ్డాడని అన్నారు. దర్శకుడు చాలా గొప్పగా చిత్రీకరించినట్టు తెలిపారు. హీరోయిన్లు సన్నీలియోన్, పాయల్‌రాజ్‌పుత్ చక్కగా నటిం చారని అభినందించారు. విష్ణు మాట్లాడుతూ, జిన్నా విషయంలో ముందుగా కోన వెంకట్‌గారికి ధన్యవాదాలు అన్నారు. ఆయన వల్లే ఈప్రాజెక్టు సెట్ అయ్యిందన్నారు. ప్రతిఒక్కరికీ పేరు పేరునా థాంక్స్ అని అన్నారు.. 21న రిలీజ్ అవుతున్న ఈసినిమాను ఆశీర్వదించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో కోన వెంకట్, చిత్ర దర్శకుడు ఈషాన్ సూర్య, జి..నాగేశ్వర్‌రెడ్డి, సినిమాటోగ్రాఫర్ చోటాకె.నాయుడు తదితరులు ప్రసంగించారు.

## 'ఢీ' కంటే 10 రెట్లు ఎక్కువ విజయం సాధించాలని కోరుకుంటున్నా: మోహన్‌బాబు



# తీన్మార్ స్టెప్పులతో రచ్చ



స్టార్‌భామ కీర్తిసురేష్ ప్రస్తుతం నాచురల్‌స్టార్ నాని సరసన 'దసరా' చిత్రంలో నటిస్తోంది. ఈచిత్రానికి శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు.. మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్‌గా రూపొందుతోంది ఈచిత్రం.. కాగా కీర్తిసురేష్ పుట్టినరోజు సందర్భంగా దసరా చిత్రంలో ఆమె లుక్ ఎలా ఉంటుందో రివీల్ చేశారు. ఈచిత్రాలో నాని మాస్ పాత్రలో కన్పించబోతున్నట్టుగా తెలుస్తోంది.. తాజాగా కీర్తి సురేష్ పోస్టం కూడా అలాగే ఉంది.. ఇందులో ఆమె మరో సారి తన ప్రతిభను చూపించబోతోందని తెలిసింది.. ఈ సినిమాలో కాస్త డీగ్లామర్‌గా కన్పించి నటనకు ఆస్కారం ఉన్న పాత్రలో కన్పించబోతోంది.. ఈచిత్రం వచ్చే ఏడాది మార్చి30న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల చేయనున్నారు.

# 'పెద్దహిట్టవ్వాలని కోరుకుంటున్నా: రామ్‌చరణ్



విశ్వక్‌సేన్, మిథిలా పాల్కర్, ఆశా భట్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 'ఓరి దేవుడా'.. ఈసినిమాను అనౌన్స్‌చేసినప్పటి నుంచి అందరి దృష్టిని ఆకర్షించింది.. ప్రసాద్ వి.పొట్లూరి నిర్మాతగా, అశ్వత్ మారిముత్తు ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.. స్టార్ హీరో వెంకటేష్, ఇందులో దేవుడ పాత్రలో కన్పించ బోతున్నారు. ఈసినిమాను దీపావళి కానుకగా అక్టోబర్ 21న విడుదల చేస్తున్నారు.. ఈ క్రమంలో తాజాగా రాజమండ్రిలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రామ్‌చరణ్ మాట్లాడుతూ, పివిపి సంస్థ ఎపుడు మంచి సినిమాలను నిర్మిస్తుం దన్నారు. ఈచిత్రం కోసం తాను కూడ ఎదురుచూస్తున్నానని అన్నారు.. మా వెంకటేష్‌గారు చేసిన రోల్ చాలా ఇంపాక్ట్‌గా ఉందన్నారు. వెంకటేష్ కోసమైనా ఈచిత్రాన్ని చూస్తానని అన్నారు. నటీనటులందరికీ ఆల్‌ది బెస్ట్ అని అన్నారు.. తెలుగు రాష్ట్రాల్లో విశ్వక్‌సేన్ గురించి తెలియని వారు లేరన్నారు.. ఆయనకు చాలా మంది అభిమానులున్నారని అన్నారు. ఈచిత్రానికి అందరి ఆశీస్సులు ఉండాలన్నారు. విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, రామ్‌చరణ్‌లా ఎంతో క్రమశిక్షణతో ఉండాలని అనుకుంటానని అన్నారు.. ఇది నా లైఫ్ టైం గుర్తుపెట్టుకుంటానన్నారు.ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ వంశీ కాక, డైరెక్టర్ అశ్వత్ , మిథిలా పాల్కర్, సంగీత దర్శకుడు లియో జేమ్స్, కెమెరామెనన విదు అయ్యన తదితరులు మాట్లాడారు.



# కొత్త కంటెంట్.. సమంత 'యశోద'

పాన్‌ఇండియా స్టార్ సమంత ప్రధానపాత్రలో నటించిన సినిమా 'యశోద'. శ్రీదేవి మూవీస్ పతాకంపై ప్రొడక్షన్ ,నెం14గా శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మిస్తున్నారు. హరి, హరీష్ ఈచిత్రానికి దర్శకులు.. నవంబర్ 11న తెలుగు, తమిళ, కన్నడ మలయాళ, హిందీ భాషలోన్ల ఈచిత్రాన్ని విడుదల చేయనున్నట్టు వెల్లడించారు.. కథ,కథనం, నిర్మాణ విలువల్లోనే కాక చిత్రానికి సంబంధించిన ప్రమోషన్స్‌లోకూడ రొటీన్‌కు భిన్నంగా వెళ్తున్నయూనిట్ విడుదల తేదీ పోస్టర్‌ను వినూత్నంగా అభిమానులు ద్వారా విడుదల చేశారు.. చిత్ర నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, ఇదొక న్యూఏజ్ థ్రిల్లర్ మూవీ అన్నారు. సాధారణంగా థ్రిల్లర్ అంటనే మిస్టరీ అనుకుంటారని, కానీ ఇందులో హ్యూమన్ ఎమోషన్స్ ఉన్నాయన్నారు. మహిళా ప్రేక్షకులను ఆకట్టుకునే అంశాలున్నాయన్నారు. వినూత్నమైన కథతో రూపొందిన సీట్ ఎడ్జ్ థ్రిల్లర్ అన్నారు. యశోద టైటిల్ పాత్రలో సమంత అద్భుతంగా నటించిందన్నారు. యాక్షన్ సన్నివేశాల కోసం ఆమె శిక్షణ తీసుకున్నట్టు తెలిపారు. మణిశర్మ సంగీతం అందించారు.. ఈ వారంలో సెన్సార్ పూర్తవుతుందని, సాంకేతికంగా ఎక్కడా రాజీపకుండా ఖర్చుకు వెనుకాడకుండా భారీనిర్మాణ వ్యయంతో 100 రోజుల్లో చిత్రాన్ని పూర్తిచేశామన్నారు. కొత్త కంటెంట్ కావాలని కోరుకునే ప్రేక్షకులను ఆకట్టుకునే కథ, కథనం యశోదలో ఉంటాయన్నారు. నవంబర్ 11న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా భారీఎత్తున విడుదల చేస్తున్నామని మేకర్స్ తెలిపారు.

# 'సలార్'లో వరదరాజ్ మన్నార్...



పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్, డైరెక్టర్ ప్రశాంత్‌నీల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ బడ్జెట్ పాన్‌ఇండియా మూవీ 'సలార్'.. ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ నుంచి నిర్మాత విజయ్ కిరగందూర్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. మలయాళ సూపర్‌స్టార్ పృధ్వీరాజ్ సుకుమారన్ ఇందులో ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. తాజాగా ఆయన పుట్టినరోజు సందర్భంగా సలార్‌లో ఆయన చేస్తున్న వరదరాజ్ మన్నార్ పాత్రకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు.. మలయాళంలో పృధ్వీరాజ్ సుకుమార్‌కు ఉన్నక్రేజ్ అందరికీ తెలిసిందే.. అలాంటి ఓ స్టార్ యాక్టర్ సలార్ సినిమాలో నటిస్తుండటం అనేదిసినిమాపై ఆసక్తి పెంచుతోంది.. సలార్ చిత్రంలో పృధ్వీరాజ్ సుకుమారన్ ఫస్ట్‌లుక్ పోస్టర్ ఆకట్టుకుంది.. వరదరాజ్ మన్నార్ పాత్రలో ఆయన కన్పించారు. ఈ పాత్ర ప్రభాస్ పాత్రకు ధీటుగా ఉంటుందని అంటున్నారు. ఇద్దరు హీరోల మధ్యల గొప్ప డ్రామాను ఈచిత్రంలోచూపించబోతున్నామని మేకర్స్ తెలిపారు. దర్శకుడు మాట్లాడుతూ, మలయాళంలో సూపర్‌స్టార్ పృధ్వీరాజ్‌గారు మా చిత్రంలోచేయటం ఆనందంగా ఉందన్నారు. ఇద్దరు ప్రముఖ నటులను డైరెక్టు చేయటం గ్రేట్ ఎక్స్‌పీరియన్స్ అని అన్నారు. ఈచిత్రం కోసం అభిమానులు ఎంతగానో వెయిట్ చేస్తున్నారు.. జగపతిబాబు, ఈశ్వరీరావు, శ్రియారెడ్డి తదితరులు కీలకపాత్రల్లో కన్పించనున్నారు.వచ్చే ఏడాది సెప్టెంబర్ 28న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# 'తెలిసినవాళ్లు' రాబోతున్నారు



సిరెంజ్ సినిమా పతాకంపై కేస్వీ సమర్పణలో విప్లవ్ కోనేటి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం తెలిసిన వాళ్లు..విభిన్న కథాంశంతో రొమాన్స్, ఫ్యామిలీ, థ్రిల్లర్ జోనర్స్ కలిసి ఒక కొత్త తరహా కథనంతో రూపొం దుతున్న ఈచిత్రంలో హీరోగా రామ్‌కార్తీక్ నటిస్తున్నారు. ఆయన సరసన హీరోయిన్‌గా హెబ్బాపటేల్ నటిస్తోంది. ఈచిత్రానికి శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు.. ఇదివరకే ఈచిత్రం నుంచి వచ్చిన శశివదనే పాటకు మంచి స్పందన వచ్చింది. అలాగే ఫ్యామిలీ సూసైడ్ నేపథ్యలో వచ్చిన ఈచిత్రం టీజర్ కూడ ఆద్యంతం ఆసక్తికరంగా ఉంది. త్వరలో సెన్సార్ పనులు పూర్తిచేసుకోనుంది.. నవంబర్ నెలలో ఈచిత్రాన్ని విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# 'ప్రేక్షకుల మదిని దోచేలా 'మది' ట్రైలర్

ఆర్‌వి రెడ్డి సమర్పణలో ప్రగతి పిక్చర్స్ బ్యానర్‌పై శ్రీరామ్ నిమ్మల , రిచా జోషి జంటగా నాగ ధనుష్ దర్శకత్వంలో రామ్‌కిషన్ నిర్మిస్తున్న చిత్రం 'మది'.. ఆర్వీ సినిమాస్ సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈసినిమా త్వరలోనే విడుదల కాబోతోంది.. పివిఆర్ రాజా సంగీతం అందిస్తున్నారు. పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈచిత్రం సెన్సార్ జరుపుకుంటోంది.. ఈ సందర్భంగా యూనిట్ ట్రైలర్‌ను విడుదల చేసింది.. సీనియర్ నటుడు సుమన్, నటి ఆమని ట్రైలర్‌ను విడుదల చేశారు.. మండలి' సభ్యుడు దయానంద్ గుప్తా, కిరణ్, బిసి కమిషన్ ఉపేంద్ర, ఫుడ్ కమీషన్ గోవర్ధనరెడ్డి, నటి నవీన రెడ్డి, దర్శకుడు జైశంకర్ తదితరులు పాల్గొన్నారు. సుమన్‌మాట్లాడుతూ, మంచి యూత్ ఫుల్ కథతో వస్తున్న ఈచిత్రం ట్రైలర్, పాటలు బాగున్నాయన్నారు. దర్శకుడు, నిర్మాత ఇద్దరూ చక్కటి కథను ఎంచుకున్నారన్నారు. నేటి యువతకు నచ్చేలా ఉంటుందన్నారు.. ఈచిత్రం బిగ్ హిట్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. ఆమని మాట్లాడుతూ, మది ట్రైలర్ అందరి మదిని దోచేలా ఉందన్నారు. దర్శకుడు నాగ ధనుష్‌మాట్లాడుతూ, యువత ఆలోచనా విధానానికి అద్దం పట్టేలా సినిమా ఉంటుందన్నారు.. ఆర్‌విరెడ్డిగారు మాకు సపోర్ట్‌గా రావటం చాలా సంతోషంగా ఉందన్నారు. నిర్మాత రామ్ కిషన్ మాట్లాడుతూ, ఆర్టిస్టుగా అవుదామనుకుని వచ్చిన తాను నా ఫ్రెండ్ బాధ చూడలేకనే నిర్మాతగా మారటం జరిగిందన్నారు.. ఆర్‌విరెడ్డి గారికి ధన్యావాదాలు అని అన్నారు. మంచి కంటెంట్‌తో వస్తున్న ఈచిత్రం ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుందన్నారు. కార్యక్రమంలో చిత్ర హీరో శ్రీరామ్ నిమ్మల, హీరోయిన్ రిచా జోషి, తదితరులు పాల్గొన్నారు.





# సోయగాల విందు

'నటసింహ' నందమూరి బాలకృష్ణతో కలిసి 'రూలర్' సినిమాలో మెప్పించింది వేదిక.. తెలుగుతోపాటు ఇతర భాషా చిత్రాల్లో కూడ ఆమె నటించింది. కాగా సినిమాల విషయం పక్కన పెడితే సోషల్‌మీడియాలో అమ్మడు చాలా యాక్టివ్.. నిత్యం ఫొటో షూట్లతో అంతర్జాలాన్ని హీటెక్కిస్తోంది.. అందాలను ఆరబోస్తూ అభిమానులకు నిండైన సోయగాలను వడ్డిస్తూ ఉంటోంది.. తాజాగా కొత్త ఫొటోను అభిమానులతో పంచుకుంది.. నాభి అందా లను చూపిస్తూ కుర్రకారు మతి పోగొడుతోందనే కామెంట్లు విన్పి స్తున్నాయి.. యంగ్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా ఈమె మారే ఛాన్స్ ఉందంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

# 'హంట్' టైటిల్ మాదే అంటున్న నిక్షిత్



శ్రీ క్రియేషన్స్ పతాకంపై నిక్షిత్ హీరోగా, దర్శకుడిగా నర్సింగ్ రావు నిర్మాతగా నిర్మితమవుతున్న చిత్రం హంట్... ఈ చిత్రం మోషన్ టీజర్‌ను విడుదల చేశారు.. అయితే హంట్ అనే పేరుతో హీరోసుధీర్‌బాబు చిత్రం కూడ విడుదలకు సిద్ధంగాఉంది.. చిత్ర వివరాలు తెలియ జేయటానికి మీడియాతో మాట్లాడారు.. ఎంఎస్ ఆర్ట్స్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ తల్లాడ సాయికృష్ణ, హీరో, దర్శకుడు నిక్షిత్, డాన్స్‌మాస్టర్ బషీర్, నిర్మాత నర్సింగ్‌రావు పాల్గొన్నారు.. హీరో, డైరెక్టర్ నిక్షిత్ మాట్లాడుతూ, మేం హంట్ చిత్రం మోషన్ టీజర్ ను విడుదల చేశామన్నారు. షూటింగ్ జరుగుతోందన్నారు. హంట్ అనే టైటిల్ ను 6 నెతలల క్రితం ఫిలిం ఛాంబర్‌లో రిజిస్టర్ చేయటం జరిగిందన్నారు. ఇపుడు అదే చిత్రం టైటిల్‌తో భవ్యక్రియేషన్స్ వారు సుధీర్‌బాబు హీరోగా పెట్టి సినిమా చేస్తున్నారని అన్నారు. ఫిలింఛాంబర్‌లో మా సమస్యను వెళ్లబుచ్చా మన్నారు. మేం రిజిస్టర్ చేసుకున్న తర్వాత భవ్యక్రియేషన్స్ బ్యానర్‌వారు ఎలా హంట్ చిత్రం టైటిల్ ను వాడుకుంటారని మేం ప్రశ్నిస్తున్నామన్నారు. మాకు న్యాయం కావాలన్నారు.

# 'బాగ్ సాలే' నుంచి 'కూత రాంప్' సాంగ్



నేటితరం యువతను ఆకట్టుకునే సరికొత్త కథతోకొత్త దర్శకుడు ప్రణీత్‌సాయి నేతృత్వంలో యువ నటుడు శ్రీసింహా హీరోగా రూపొందుతున్న చిత్రం బాగ్ సాలే... ఫస్ట్‌లుక్ నుంచే ఈచిత్రంపై ఆసక్తి పెంచుతూ తాజాగా విడుద లచేసిన కూత రాంప్ పాట యువతకు ఈజీగా కనెక్ట్ అయ్యేలా ఉంది.. సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ కాలభైరవ మంచి సంగీతం అందించిన ఈపాటకు కెకె అంఅందించిన లిరిక్స్ క్రేజీగా ఉన్నాయి. ఈ లిరికల్ వీడియోలో హీరోవేసిన హుక్ స్టెప్ చాలా కొత్తగా ఉంది.. వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్, బిగ్‌బెన్ సినీ వ్యాలీ మూవీస్ సినిమా బ్యానర్లపై అర్జున్ దాస్యన్, యష్ రంగినేని , కళ్యాణ్ సింగమనల ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. నేహాసోలంకి హీరోయిన్‌గా నటిస్తోంది. జాన్ విజయ్, నందిని రాయ్ విలన్‌పాత్రల్లో నటిస్తున్నారు.

| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 280 | 108/5 | గ్రామ కంఠం | 1-47 | 2 | పాయం రాములమ్మ తండ్రి కోనయ్య | RCC ఇల్లు గదులు -4, హాల్ | -- | తారు రోడ్ | చిచ్చడి లక్ష్మీదేవి | రోడ్ | ఖాళీస్థలం | ACC బాత్ రూమ్ -1, వంటగది -1, బోర్ నుయ్యి -1 |
| 281 | 108/5 | గ్రామ కంఠం | 1-48 | 3 | చిచ్చడి లక్ష్మీదేవి భర్త చినరాజయ్య | ACC ఇల్లు గదులు -4, హాల్ | -- | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | -- |
| 282 | 108/5 | గ్రామ కంఠం | -- | 4 | MPP స్కూల్ | RCC బిల్డింగ్ | -- | ఖాళీస్థలం | ఖాళీస్థలం | చిచ్చడి లక్ష్మీదేవి | ఖాళీస్థలం | ACC బాత్ రూమ్ -1 |
| 283 | 109/2 | పట్టా భూమి | 1-33 | 5 | పూసం చంద్ర రావు తండ్రి రాజయ్య | RCC ఇల్లు గదులు -4, ACC ఓపెన్ షెడ్ | -- | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ACC బాత్ రూమ్ -1, వంటగది -1, పందిరి , మేకల పాక -2 |
| 284 | 109/2 | పట్టా భూమి | 1-34 | 6 | పూసం రాములమ్మ భర్త రాజయ్య | RCC ఇల్లు గదులు -1 | -- | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | -- |
| 285 | 109/1 | పట్టా భూమి | -- | 7 | చర్చి | ACC ఓపెన్ హాల్ | -- | ! | ! | ! | ! | ACC బాత్ రూమ్ -1 |
| 286 | 109/1 | పట్టా భూమి | 2-235 | 8 | బొడ్డు శశికళ తండ్రి పిచ్చయ్య | RCC ఇల్లు గదులు -4 | ప్రహరీ గోడ ఒక వైపు | చర్చి | ఖాళీస్థలం | తుర్రం బుల్లమ్మ | ఖాళీస్థలం | ACC బాత్ రూమ్ -1 |
| 287 | 109/1 | పట్టా భూమి | 1-37 | 9 | తుర్రం బుల్లమ్మ తండ్రి జోగయ్య | RCC ఇల్లు గదులు -3, హాల్ | ప్రహరీ గోడ ఒక వైపు | చర్చి | ఖాళీస్థలం | పూసం సీతయ్య | బొడ్డు శశికళ | ACC బాత్ రూమ్ -1, పశువుల షెడ్ -1 |
| 288 | 109/1 | పట్టా భూమి | 1-38 | 10 | పూసం సీతయ్య తండ్రి తమ్మయ్య | పెంకిటిల్లు గదులు -4, హాల్ | ప్రహరీ గోడ ఒక వైపు | ఖాళీస్థలం | ఖాళీస్థలం | చిచ్చడి మహాలక్ష్మి | తుర్రం బుల్లమ్మ | ACC బాత్ రూమ్ -1, పశువుల షెడ్ -1, పందిరి , వంటగది -1, ACC షెడ్ -1 |
| 289 | 109/1 | పట్టా భూమి | 1-39 | 11 | చిచ్చడి మహాలక్ష్మి భర్త బాలకృష్ణ | RCC ఇల్లు గదులు -4, హాల్ | -- | ఖాళీస్థలం | చిచ్చడి సతీశ్ | చిచ్చడి ముత్తమ్మ | పూసం సీతయ్య | ACC బాత్ రూమ్ -1, పశువుల షెడ్ -1, పందిరి |
| 290 | 109/1 | పట్టా భూమి | 1-40 | 12 | చిచ్చడి సతీశ్ తండ్రి బాలకృష్ణ | RCC ఇల్లు గదులు -2, హాల్ | -- | చిచ్చడి మహాలక్ష్మి | పాయం తమ్మయ్య | చిచ్చడి ముత్తమ్మ | పూసం సీతయ్య | ACC బాత్ రూమ్ -1, మేకల పాక -1 |
| 291 | 109/1 | పట్టా భూమి | 1-41 | 13 | చిచ్చడి ముత్తమ్మ భర్త కన్నయ్య | RCC ఇల్లు గదులు -2, ACC వంటగది -1 | -- | ఖాళీస్థలం | ఖాళీస్థలం | పండా భద్రమ్మ | చిచ్చడి మహాలక్ష్మి | ACC బాత్ రూమ్ -1, కోళ్ళ పాక -1, పందిరి |
| 292 | 109/1 | పట్టా భూమి | 1-42 | 14 | పండా భద్రమ్మ తండ్రి బన్నయ్య | తాటియాకుల ఇల్లు గదులు -2 | -- | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | చిచ్చడి ముత్తమ్మ | ACC బాత్ రూమ్ -1 |
| 293 | 110P | పట్టా భూమి | 1-31 | 15 | పాయం తమ్మయ్య తండ్రి కన్నయ్య | RCC ఇల్లు గదులు -4, హాల్ | -- | చిచ్చడి సతీశ్ | ఖాళీస్థలం | ఖాళీస్థలం | పాయం రాజు | ACC బాత్ రూమ్ -1, మేకల పాక -1, ACC షెడ్ , తాటియాకుల వంటగది |
| 294 | 110P | పట్టా భూమి | 1-32 | 16 | పాయం రాజు తండ్రి తమ్మయ్య | తాటియాకుల ఇల్లు గదులు -2, హాల్ | -- | పూసం సీతయ్య | ఖాళీస్థలం | పాయం తమ్మయ్య | ఖాళీస్థలం | ACC బాత్ రూమ్ -1, ACC షెడ్ |
| 295 | 110P | పట్టా భూమి | 1-29 | 17 | సొందే నాగేశ్వర రావు తండ్రి బుచ్చయ్య | RCC ఇల్లు గదులు -1, ACC హాల్ | -- | ఖాళీస్థలం | చిచ్చడి నాగేశ్వర రావు | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ACC బాత్ రూమ్ -1, వంటగది |
| 296 | 110P | పట్టా భూమి | 1-35 | 18 | కూర రాము తండ్రి చంద్రయ్య | RCC ఇల్లు గదులు -2, ACC హాల్ -2 | -- | ఖాళీస్థలం | పాయం నర్సమ్మ | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ACC బాత్ రూమ్ -1, మేకల పాక -1 |
| 297 | 111P | పట్టా భూమి | 1-20 | 19 | కూర చంద్రయ్య తండ్రి పుల్లయ్య | RCC ఇల్లు గదులు -2, ACC హాల్ -2 | -- | ఖాళీస్థలం | కూర లక్ష్మయ్య | పాయం నర్సమ్మ | ఖాళీస్థలం | ACC బాత్ రూమ్ -1, మేకల పాక -1, పందిరి , పశువుల షెడ్ |
| 298 | 111P | పట్టా భూమి | 1-21 | 20 | కూర లక్ష్మయ్య తండ్రి చంద్రయ్య | తాటియాకుల ఇల్లు గదులు -2 | -- | కూర చంద్రయ్య | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | -- |
| 299 | 111P | పట్టా భూమి | 1-2011 | 21 | శ్యామల కన్నయ్య తండ్రి ముత్తయ్య | తాటియాకుల ఇల్లు గదులు -1 | -- | ఖాళీస్థలం | దారి | ఖాళీస్థలం | తారు రోడ్ | -- |
| 300 | 110P | పట్టా భూమి | 1-22 | 22 | పాయం నర్సమ్మ భర్త బొజ్జి | తాటియాకుల ఇల్లు గదులు -2, హాల్ | -- | దారి | ఖాళీస్థలం | కూర రాఘవయ్య | కూర లక్ష్మయ్య | ACC బాత్ రూమ్ |
| 301 | 110P | పట్టా భూమి | 1-23 | 23 | కూర రాఘవమ్మ తండ్రి పుల్లయ్య | RCC ఇల్లు గదులు -2, ACC హాల్ -2 | -- | దారి | కూరం రామయ్య | చిచ్చడి నాగేశ్వర రావు | పాయం నర్సమ్మ | ACC బాత్ రూమ్ , పశువుల షెడ్ -1, మేకల పాక -1 |
| 302 | 110P | పట్టా భూమి | 1-24 | 24 | చిచ్చడి నాగేశ్వర రావు తండ్రి రాజులు | RCC ఇల్లు గదులు -2 | -- | కోత నాగేశ్వర రావు | ఖాళీస్థలం | చిచ్చడి వెంకటేష్ | కూర రాఘవయ్య | ACC బాత్ రూమ్ , పశువుల షెడ్ -1, తాటియాకుల వంటగది |
| 303 | 110P | పట్టా భూమి | 1-25 | 25 | చిచ్చడి వెంకటేష్ తండ్రి నాగేశ్వర రావు | తాటియాకుల ఇల్లు గదులు -2 | -- | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | చిచ్చడి నాగేశ్వర రావు | -- |
| 304 | 110P | పట్టా భూమి | 1-26 | 26 | సొందె జోగయ్య తండ్రి కన్నయ్య | RCC ఇల్లు గదులు -4, ACC ఓపెన్ షెడ్ | -- | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ACC బాత్ రూమ్ , మేకల పాక -1 |
| 305 | 110P | పట్టా భూమి | | 27 | కారం రామయ్య తండ్రి పుల్లయ్య | RCC ఇల్లు గదులు -2, ACC హాల్ | -- | కూర రాఘవయ్య | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ACC బాత్ రూమ్ , మేకలు షెడ్ -1 |
| 306 | 110P | పట్టా భూమి | 1-27 | 28 | బొడ్డు గోపయ్య తండ్రి పిచ్చయ్య | RCC ఇల్లు గదులు -4, ACC హాల్ | -- | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ACC బాత్ రూమ్ , వంటగది -1, మేకల పాక -1, పశువుల షెడ్ -1 |
| 307 | 111P | పట్టా భూమి | 1-19 | 29 | పూసం సంకురు తండ్రి రాజయ్య | RCC ఇల్లు గదులు -2, ఐరన్ హాల్ | -- | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | కారం సంకురు | తాటియాకుల వంటగది -1, ACC షెడ్ -1, ACC బాత్ రూమ్ |
| 308 | 111P | పట్టా భూమి | 1-58 | 30 | కారం సంకురు తండ్రి పుల్లయ్య | RCC ఇల్లు గదులు -4, ACC హాల్ | -- | దారి | ఖాళీస్థలం | పూసం సంకురు | తారు రోడ్ | తాటియాకుల వంటగది -1, మేకల పాక , పందిరి , ACC బాత్ రూమ్ |

సం/-
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (యల్.ఎ)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్,
కూనవరం యూనిట్, చింతూరు

# ఢిల్లీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ ఇంటిపై దాడి
# కార్లు ధ్వంసం చేసిన దుండగులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** ఢిల్లీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ స్వాతిమలివాల్ ఇంటిపై సోమవారం కొందరు దుండగులు దాడి చేశారు. ఆ సమయంలో ఆ ఇంట్లో ఉన్న కార్లను ధ్వంసం చేశారు. ఈ ఘటనను ఓ ట్వీట్ ద్వారా మలివాల్ వెల్లడించారు, ఆ సమయంలో తానుగానీ, తన తల్లిగానీ ఇంట్లో లేమని, ఉండిఉంటే ఏమి జరిగి ఉండేదోనని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. తమ ఇద్దరి కార్లను ధ్వంసం చేశారంటూ..ఆ ఫోటోలను షేర్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి ఓ నిందితుడిని అరెస్ట్ చేశామని పోలీసులు తెలిపారు. ఉత్తర ఢిల్లీలోని సివిల్ లైన్స్ ఏరియాలో స్వాతిమలివాల్ నివాసమున్నది. ఈ ఘటనపై ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ ఘాటుగా స్పందించారు. ఢిల్లీలో శాంతిభద్రతల పరిస్థితి బాగాలేదన్నారు. బహిరంగంగానే హత్యలు జరుగుతున్నాయన్నారు. ఢిల్లీ పోలీసులు అక్కడి లెఫ్టినెంట్ గవర్నర్(ఎల్‌జి) ఆదేశాలకనుగుణంగా పని చేస్తారన్నది గమనార్హం. ఢిల్లీలో లా అండ్ ఆర్డర్ ఎల్‌జి చేతుల్లోనే ఉంటాయి. స్వాతి ఇంటిపై దాడికి పాల్పడింది ఎవరన్నదానిపై ఇంకా స్పష్టత రాలేదు. ఆమె ఇటీవల చేసిన కామెంట్స్‌పై



కొందరు తీవ్రంగా స్పందించారు. దాంతో, ఆ వర్గాలకు చెందిన వారెవరైనా దాడికి పాల్పడి ఉంటారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఢిల్లీ యూనివర్సిటీ మిరండా హౌస్ ఘటనపై ఆందోళన వ్యక్తం చేస్తూ ఆమె ఒక ట్వీట్ చేసిన కొన్ని గంటలకే ఈ దాడి ఘటన జరిగింది. ఈ నెల 14న మహిళా కళాశాల ప్రాంగణం మిరండా హౌస్‌లో దివాళీ మేళా నిర్వహించారు. ఆ కార్యక్రమానికి పురుషులకు అనుమతి లేదు. కాగా, కొందరు యువకులు కళాశాల గోడలు ఎక్కి సెక్సియెస్ట్ నినాదాలు చేశారని, విద్యార్థినులను వేధించారన్న ఆరోపణలొచ్చాయి. దీనిపై ఆగ్రహించిన స్వాతిమలివాల్ ఢిల్లీ పోలీసులతోపాటు యూనివర్సిటీ అధికారులకు నోటీసులు జారీ చేశారు.
విద్యార్థినులకు తగిన భద్రత కల్పించకపోవడాన్ని తప్పు పట్టారు. కొన్నిరోజుల క్రితం రియాల్టీ షో బిగ్‌బాస్ నుంచి బాలీవుడ్ దర్శకుడు సాజిద్‌ఖాన్‌ను తొలగించాలని కోరుతూ స్వాతిమలివాల్ కేంద్రానికి లేఖ రాశారు. దానిపై ఆగ్రహించిన కొందరు తనను రేప్ చేస్తామంటూ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా బెదిరింపులకు పాల్పడ్డారని స్వాతి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడ్డట్లు సాజిద్‌ఖాన్‌పై ఆరోపణలున్నాయి.

## ఒక్కరోజులో కరోనా కేసులు 2056, మృతులు 6

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,30,888

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్17:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2675 కేసులు నమోదయ్యాయి. ఏడుగురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,23,997కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,68,557 మంది కోలుకోగా 26,583మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,857కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,27,699కి చేరగా, 79,76,507మంది వరకు కోలుకున్నారు.



# గంగూలీని తొక్కేస్తున్నారు

### మీరు జోక్యం చేసుకోండి
### మోడీకి మమతా బెనర్జీ విజ్ఞప్తి

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** రెండో పర్యాయం బిసిసిఐ అధ్యక్షుడిగా కొనసాగాలని భావించిన సౌరవ్ గంగూలీకి బోర్డులో వ్యతిరేకత ప్రతికూలంగా మారిందన్న వాదనలు వినిపిస్తున్నాయి. అటు ఐసిసి ఛైర్మన్‌గా వెళ్లేందుకు అవసరమైన మద్దతు కూడా గంగూలీకి లభించడం లేదని ప్రచారం జరుగుతోంది. దాంతో గంగూలీ చివరికి తన సొంత రాష్ట్రం పశ్చిమ బెంగాల్ క్రికెట్ సంఘం కార్యకలాపాలు చూసుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. దీనిపై పశ్చిమ బెంగాల్ సిఎం మమతా బెనర్జీ తీవ్రంగా స్పందించారు. సౌరవ్ గంగూలీ అణచివేతకు గురవుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. గంగూలీని అంతర్జాతీయ క్రికెట్ మండలి ఛైర్మన్‌గా పంపాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. 'ఏం తప్పు చేశాడని గంగూలీని తొక్కేస్తున్నారు? ఈ పరిణామాల పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాను. గంగూలీ పరిస్థితి పట్ల దిగ్భ్రాంతికి కూడా గురయ్యాను. సౌరవ్ ఎంతో ప్రజాదరణ ఉన్న వ్యక్తి. భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించినవాడు. భారత క్రికెట్‌కు ఎంతగానో సేవలందించాడు. అతడు బెంగాల్‌కు మాత్రమే కాదు, భారతదేశానికే గర్వకారణం. ఎందుకు అతడిని ఇంత అమర్యాదకర రీతిలో సాగనంపుతున్నారు? అంటూ మమతా బెనర్జీ ఆవేదక వ్యక్తం చేశారు. కోల్‌కతా ఎయిర్‌పోర్టులో విలేకరులతో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. సౌరవ్ గంగూలీ విషయంలో ప్రధాని మోడీ జోక్యం చేసుకోవాలని, ఐసిసి పదవి కోసం పోటీపడేందుకు గంగూలీకి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. బిసిసిఐ అధ్యక్షుడిగా సౌరవ్ గంగూలీ త్వరలోనే పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో మాజీ క్రికెటర్ రోజర్ బిన్నీ బోర్డు పాలనా పగ్గాలు అందుకోనున్నారు.

# భారత్‌లో నాలుగురోజులపాటు ఇంటర్‌పోల్ వార్షిక సమావేశాలు
## తొలిరోజు సర్వప్రతినిధుల సభలో ప్రధాని మోడీ ప్రసంగం



**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** రాజధానిలోని ప్రగతిమైదాన్‌లోజరిగే 90వ ఇంటర్‌పోల్ సర్వసభ్యసమావేశంలో ప్రధానిమోడీ ప్రసంగించనున్నారు. 25 ఏళ్ల తర్వాత అంతర్జాతీయ నేరదర్యాప్తుసంస్థ ఇంటర్‌పోల్ తన సర్వసభ్యసమావేశాలను భారత్‌లోనిర్వహిస్తోంది. ఈనెల 18 నుంచి 21వ తేదీవరకూ ఈ సమావేశాలు జరుగుతాయి. మొత్తం 195 ఇంటర్‌పోల్ సభ్యదేశాలనుంచి ప్రతినిధులు, మంత్రులు, ఆదేశాల పోలీస్‌చీఫ్‌లు, వివిధ దేశాల సెంట్రల్ బ్యూరోలు, సీనియర్‌పోలీస్ అధికారులు పాల్గొంటారని ప్రధాని కార్యాలయం వెల్లడించింది. ఇంటర్‌పోల్ పనివిధానం మెరుగుపరచుకునేందుకు ఏడాదికి ఒకసారి సమావేశం అవుతుంది. వివిధ అంశాలపై చర్చలు అనంతరం కీలక నిర్ణయాలు కూడా తీసుకుంటుంది. 1997లో భారత్‌లో నిర్వహించిన తర్వాత మళ్లీ ఈనెల్లోనే జరుగుతోంది. భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల సందర్భంగానే ఇంటర్‌పోల్ అంతర్జాతీయ సమావేశాలను భారత్‌లోనిర్వహించాలని భారత్‌ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనకు ఐక్యరాజ్యసమితిలోకూడా పూర్తిమెజార్టీతో ఆమోదం పొందింది. భారత్‌లోని శాంతిభద్రతల వ్యవస్థను ప్రపంచానికి చాటిచెప్పేందుకు ఈ సమావేశాలు వేదిక అవుతాయని పిఎంఒ వెల్లడించింది. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, ఇంటర్‌పోల్ అధ్యక్షుడు అహ్మద్ నాసర్ ఆల్ రైసీ, సెక్రటరీజనరల్ జుర్గెన్‌స్టాక్, సిబిఐ డైరెక్టర్లు కూడా ఈ సమావేశాల్లో పాల్గొంటారు. ప్రధానిమోడీ తొలిరోజు సమావేశాలను ప్రారంభిస్తారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ముగింపు సమావేశాల్లో 21వ తేదీ పాల్గొంటారు. జనరల్ అసెంబ్లీ అనేది ఇంటర్‌పోల్‌కు సుప్రీం పాలకమండలి మొత్తం 195 దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తుంది. సాలీనా సమావేశాలు నిర్వహిస్తుంది. ప్రతిదేశంనుంచి ఒకరు లేదా కొందరుప్రతినిధులు పాల్గొంటారు. వీరంతా మంత్రులు, పోలీస్ చీఫ్‌లు, ఇంటర్‌పోల్ నేషనల్ సెంట్రల్ బ్యూరోల చీఫ్‌లు, ఇతర సీనియర్ మంత్రిత్వశాఖల అధికారులు మాత్రమే పాల్గొంటారు.

# ప్రపంచదేశాల్లో 63 కోట్లకుపైబడిన వైరస్ కేసులు
## 65.71 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, అక్టోబరు 17:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా సోమవారం నాటికి 63కోట్లమందికిపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 65.71 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. మరో 38,611 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 60.91 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.43 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా కేసులు 23.15 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 19.30 లక్షలమంది చనిపోయారు. మరో 10,057 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.39 కోట్లకుపైగా నమోదుకాగా మరో 56.64 లక్షలమంది ఇప్పటికీవైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.72 కోట్లకుపైగా కరోనాబాధితులుంటేవారిలో 15.46 లక్షలమంది చనిపోయారు. మరో 7777మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.25 కోట్లకుపైగా నమోగయ్యాయి. మరో 31.84 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 19.18కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 14.84 లక్షలమంది చనిపోయారు.మరో 9520 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 18.59 కోట్లకుపైగా నమోదుకాగా 44.99 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే ఉన్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.42కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.31 లక్షలమంది చనిపోయారు.

### రాళ్లతో కొట్టి చంపుతారన్న అవమానంతో..
# అఫ్ఘాన్ మహిళ ఆత్మహత్య

**కాబూల్, అక్టోబరు17:** తాలిబన్ల చేతిలో అవమానకర మరణం ఇష్టంలేక ఓ మహిళ ముందుగానే ఆత్మహత్యకు పాల్పడిన ఘటన అఫ్ఘానిస్థాన్‌లో జరిగింది. ఈ కథనాన్ని స్థానిక మీడియా ఖామా ప్రెస్ బహిర్గతం చేసింది. పెళ్లైన ఓ వ్యక్తిని ఇష్టపడిన మహిళ అతడితో కలిసి వెళ్లిపోయింది. ఆ తర్వాత ఆ జంట తాలిబన్ల చేతికి చిక్కింది. అతణ్ని ఈ నెల 13న తాలిబన్లు ఉరితీసి చంపారు. ఆ తర్వాత ఆమెను రాళ్లతో కొట్టి చంపాలని తీర్మానించారు. దాంతో, ఆమె వారి చేతిలో అవమానకరంగా చనిపోవడానికి ఇష్టంలేక చున్నీతో ఉరేసుకొని చనిపోయింది. ఈ ఘటన ఘోరీ రాష్ట్రంలో జరిగింది. ఆ రాష్ట్ర పోలీస్ చీఫ్ అబ్దుల్ రహ్మాన్ దీనిపై వివరణ ఇచ్చారు. మహిళలకు జైళ్ల కొరత ఉన్నందున బహిరంగంగా రాళ్లతో కొట్టి చంపాలని తీర్పు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఇటీవల ఘోరీ రాష్ట్రంలోని మహిళలు ఇండ్లు వదిలి పారిపోతున్న ఘటనలు ఎక్కువయ్యాయి. చిన్న పొరపాట్లకే తాలిబన్లు వారికి పెద్ద శిక్షలు విధించడమే అందుకు కారణమని భావిస్తున్నారు. విద్యాసంస్థలు, పని ప్రదేశాల్లోనూ మహిళలపై తాలిబన్లు కఠిన ఆంక్షలు అమలు చేస్తున్నారు. తాలిబన్లు అధికారం చేపట్టిన తర్వాత మీడియా రంగంలో 80 శాతంమంది మహిళలు ఉద్యోగాలు మానేశారు. వైద్య, సామాజిక సేవా రంగాల్లోనూ మహిళలను ఉద్యోగాల నుంచి తొలగించారు. తాలిబన్ల అనుమతి లేకుండా మహిళలు ట్యాక్సీల్లో వెళ్లడంపైనా నిషేధం ఉంది.

### పన్నుకోత నిర్ణయాలను రద్దుచేసిన బ్రిటన్ ఆర్థికమంత్రి
### పార్లమెంటులో సుదీర్ఘ ప్రకటన చేసేందుకు కసరత్తులు

**లండన్, అక్టోబరు 17:** బ్రిటన్ ఆర్థికమంత్రి జెరెమీ హంట్ ఎన్నికలకుముందు ప్రకటించిన పన్నులకోత నిర్ణయాలను పూర్తిగా వెనక్కి తీసుకున్నారు. రెండువారాలక్రితం ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు ఆదాయపు పన్నులో కోత విధిస్తామని హామీలిచ్చినసంగతి తెలిసిందే. ఈ నిర్ణయం ఆర్థిక మార్కెట్లకు ప్రతికూలంగా మారింది. మొత్తం అన్ని పన్నులకోతలను రద్దుచేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే ప్రభుత్వ వ్యయంలోకూడా కోతపెడుతున్నట్లు ప్రకటించారు. ఆదాయపు పన్నులో వ్యూహాత్మకంగా ఒక పర్సంటేజిపాయింట్‌కోతను వచ్చే ఏడాదినుంచి అమలుచేయాలని భావించామని, ఇకపై ఆ నిర్ణయం అమలుకాబోదన్నారు. అలాగే ఇంధన ధరలపై పరిమితులు విధించారు. దీనివల్ల గృహావసరాల వినియోగదారులు వారి బిల్లులను చెల్లించుకోగలుగుతారు. మరోసారి వచ్చే ఏప్రిల్‌లో సమీక్షచేస్తామని కూడా ప్రకటించారు. కొత్త ఆర్థికమంత్రిగా క్వాసి క్వార్టెంగ్‌ను తొలగించిన తర్వాత ప్రధాని లిజ్‌ట్రస్ హంట్‌ను ఆర్థిక మంత్రిగా నియమించారు. అంతకు ముందున్న క్వార్టెంగ్ కనీసం ఆరువారాలుకూడా పట్టుమని ఆర్థికశాఖలో లేరు. ఎన్నికల్లో 45 బిలియన్ పౌండ్లు అంటే 50 బిలియన్ డాలర్ల పన్నులకోతను తీసుకువచ్చే హామీలు గుప్పించారు. ఎన్నికలయిన తర్వాత అధికారంలోకి వచ్చినవెంటనే నిర్ణయాలపై సమీక్షచేయడంతో ఆర్థిక మార్కెట్లకు విఘాతం కలిగింది. దీనితో బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ అత్యవసర చర్యలు చేపట్టాల్సి వచ్చింది. భారీ ఆదాయవనరులున్న వారికి కూడా ఆదాయపు పన్నుల్లో తగ్గింపులపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది.

పౌండ్ మారకం విలువలు రికార్డుస్థాయికి పడిపోయాయి. దీనివల్ల ప్రభుత్వ రుణపరపతి కూడా పెరిగిపోయింది. ప్రభుత్వ బాండ్లను కొనుగోలుచేయడంద్వారా బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ కొంతమేర ఆర్థికసంక్షోభాన్ని కట్టడిచేసింది. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ గవర్నర్ ఆండ్రూ బెయిలీ, ప్రధాని లిజ్‌ట్రస్‌లతో సుదీర్ఘచర్చలు కూడా జరిపారు. పార్లమెంటులో ఇందుకు సంబంధించి ఆర్థికమంత్రి ప్రకటన కూడా చేయనున్నారు. బ్రిటన్ కరెన్సీ పౌండ్ ఈ పన్నులకోత రద్దునిర్ణయాలతో 0.5శాతం పెరిగింది. లండన్‌లో ఒక పౌండ్‌కు 1.1229 డాలర్లుగా చెలామణి అయింది. పదేళ్ల ప్రభుత్వ బాండ్లపై రుణపరపతి వ్యయాలు 4.060శాతంగా ఉన్నాయి.



# అన్నాడిఎంకె ఫౌండేషన్‌డే
# ఒపిఎస్,ఇపిఎస్ వర్గాల పోటాపోటీ

**చెన్నై, అక్టోబరు 17:** అన్నా డిఎంకె 51వ వ్యవస్థాపక దినోత్సవంరోజున పార్టీ వైరివర్గాలు వేరువేరుగా వేడుకలునిర్వహించాయి. తాత్కాలి ప్రధాన కార్యదర్శి మాజీ సిఎం ఎడప్పాడి పళనిసామి, మాజీ కోఆర్డినేటర్ ఒ పన్నీర్‌సెల్వం వర్గాలమధ్య పోటాపోటీ వేడుకలునిర్వహించారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో పళనిసామి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. పన్నీర్‌సెల్వం పార్టీ వ్యవస్థాపకుడు ఎంజి రామచంద్రన్ స్మారకవనంలోకి వెళ్లి అక్కడ నివాళులర్పించారు. ఆర్కాట్ వీధిలోని స్మారకవనంవద్ద ఆయన పతాకావిష్కరణచేసారు. సరిగ్గా ఏడాదిక్రితం ఇక్కడే ఆనాటి పార్టీ తాత్కాలిక ప్రధాన కార్యదర్శి వికెశశికళ ఎంజిఆర్ స్మారక ఇంటివద్దనే గోల్డెన్‌జూబ్లీ వేడుకలునిర్వహించాలని నిర్ణయించారు. పన్నీర్‌సెల్వం ఇందుకు వీలుకాదని ధ్వజమెత్తారు. మిఠాయిలు పంచిన పళనిసామి ఈసందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. లబ్దిదారులకు ధోతీలు, చీరెలను పంపిణీచేసారు. కెపి మునుస్వామి, నాథన్ ఆర్ విశ్వనాథన్, డిజయకుమార్, ఇతర మాజీ మంత్రులందరూ పాల్గొన్నారు. పన్నీర్‌సెల్వంవైపు ఆయన సహచరులు ఆర్ వైతిలింగమ్, జెసిడి ప్రభాకర్ తదితరులు వచ్చారు. ఎంజిఆర్, జయలలిత హయాంలో పార్టీకి ఇవనిచేసిన వారంతా కలిసిరావాలని పార్టీకోసం పనిచేయాలని పన్నీర్‌సెల్వం పిలుపునిచ్చారు. అసెంబ్లీ బిఎసికి హాజరైన తర్వాత మాజీ కోఆర్డినేటర్ సెల్వం మాట్లాడుతూ పార్టీ సంస్థాగత బైలాలను సవరించడం ప్రమాదకరమైన చర్య అని అన్నారు. క్షేత్రస్థాయి కార్యకర్తలను కూడా పార్టీకోసం గుర్తించిన పరిస్థితి ఉండేదని, ఇపుడు కొత్త నియమనిబంధనలు కేవలం పార్టీ ప్రధాన కార్యదర్శి పదవికోసం పుట్టించారని ఆరోపించారు. జులై 11వ తేదీ పార్టీ సర్వసభ్య మండలి సమావేశంలోనే ఈనిర్ణయాలు జరిగాయని ఆయన అన్నారు. అదేరోజు పన్నీర్‌సెల్వంను పార్టీనుంచి బహిష్కరించిన సంగతి తెలిసిందే.

### ఉత్తర-దక్షిణ కొరియాల మధ్య మళ్లీ యుద్ధ వాతావరణం

**ప్యాంగ్యాంగ్, అక్టోబరు 17:** ఎప్పుడూ ఉప్పు-నిప్పులా ఉండే శత్రు దేశాలు ఉత్తర కొరియా, దక్షిణ కొరియా మధ్య మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. ఇరుపక్షాల సైనిక కార్యకలాపాలు రెండు దేశాల మధ్య వాతావరణాన్ని వేడెక్కించాయి. ఉత్తర కొరియా అణ్వాయుధాలు, క్షిపణులను పరీక్షించాలని చూస్తుండగా, దానికి దక్షిణ కొరియా దీటుగా స్పందించేందుకు సంసిద్ధం అవుతోంది. తమ ఆయుధ సామర్థ్యాన్ని పరీక్షించుకుంటోంది. ఈ క్రమంలో తమ వార్షిక హోగుల్ మిలటరీ డ్రిల్‌ను దక్షిణ కొరియా దళాలు సోమవారం ప్రారంభించాయి. అమెరికా, జపాన్ ఉమ్మడి మిలటరీ డ్రిల్స్ ఈ శనివారం ముగియనున్నాయి. మరోవైపు ఉత్తర కొరియా ఈ యేడాది వేగంగా ఆయుధ పరీక్షలను నిర్వహిస్తోంది. భారీ ఆయుధాలతో కూడిన అంతర్-కొరియా సరిహద్దు సమీపంలో స్వల్ప-శ్రేణి బాలిస్టిక్ క్షిపణులను పరీక్షించింది. దాంతో దక్షిణ కొరియా కూడా ఆయుధ పరీక్షలకు దిగింది. అమెరికాతో కలిసి దాయాది దేశం ఉమ్మడి సైనిక కార్యకలాపాలపై ఉత్తర కొరియా కోపంగా ప్రతిస్పందించింది. ఇది తమను రెచ్చగొట్టడం, ప్రతిఘటనలను పురిగొల్పడం అని పేర్కొంది. దక్షిణ కొరియా ప్రభుత్వం మాత్రం ఇది తాము నిర్వహించే రక్షణ కార్యక్రమాలు అని చెబుతోంది. గత వారం ఉత్తర కొరియా క్షిపణిని ప్రయోగించడం, దాదాపు 500 రౌండ్ల ఫిరంగులను కాల్చడంతో పాటు సముద్ర సరిహద్దు సమీపంలో అనేక యుద్ధ విమానాలను ఎగురవేయడంతో ఉద్రిక్తతలు చెలరేగాయి. ఈ చర్యను దక్షిణ కొరియా ఖండించింది. సరిహద్దు ప్రాంతంలో శత్రు చర్యలను నిషేధించే ఒప్పందాన్ని ఉల్లంఘించి నట్లు అభివర్ణించింది.

18-10Pg10:Layout 1 10/18/22 12:13 AM Page 1



# టి20 ప్రాక్టీస్ మ్యాచ్‌లో భారత్ విక్టరీ



## ఆరుపరుగుల తేడాతో ఆసీస్ జట్టు ఓటమి

**బ్రిస్బేన్:** ఆస్ట్రేలియాలోని గబ్బా వేదికగా జరిగిన తొలిప్రాక్టీస్ మ్యాచ్‌లోభారత్ విక్టరీని నమోదు చేసింది. టాస్ గెలిచిన ఆసీస్ కెప్టెన్ ఆరోన్‌ఫించ్ ముందు బౌలింగ్ ఎంచుకోగా రాహుల్, సూర్య కుమార్‌లు అర్ధసెంచరీలు చేయడంతో భారత్ 20 ఓవర్లలో ఏడు వికెట్లనష్టానికి 186 పరుగులు చేసింది. ఒకమాదిరి లక్ష్యంతోబరిలోకి దిగిన ఆస్ట్రేలియా కెప్టెన్ ఫించ్ 79, మార్ష్ 35పరుగులతో రాణించినప్పటికీ చివరిలో తడబడి 20 ఓవర్లలో 180 పరుగులకే ఆలౌట్ అయింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న భారత్‌కు ఓపెనర్లు కెఎల్‌రాహుల్ 33 బంతుల్లో 57 పరుగులుచేసాడు. రోహిత్‌శర్మ 15 పరుగులతో ఓపెనింగ్ ఇచ్చాడు. భారత్ పవర్‌ప్లే ముగిసేసరికి 69 పరుగులుచేసింది. తర్వాత రోహిత్ వరుస ఓవర్లలో ఔట్ కావడంతో భారత్‌కష్టాల్లోపడింది. హార్దిక్ పాండ్య రెండుపరుగులకే ఔట్ అయ్యాడు. కోహ్లీ 19, కార్తీక్ 20 పరుగులతో కుదురుకునే సమయంలో పెవిలియన్ చేరడంతో భారత్ ఇబ్బందుల్లోపడింది. మరోఎండ్‌లో దూకుడుగా ఆడిన సూర్యకుమార్ యాదవ్ 32 బంతుల్లో అర్ధ శతకం నమోదు చేసాడు. చివరి ఓవర్‌లో సూర్యతో పాటు సిక్స్ బాదిన అశ్విన్ ఔట్ అయ్యారు. దీనితో 20 ఓవర్లలో టీమిండియా ఏడు వికెట్ల నష్టానికి 186 పరుగులుచేసింది. 187 లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియాకు ఓపెనర్లు మిచెల్ మార్ష్18 బంతుల్లో 35 ఆరోన్‌ఫించ్‌బోణి చేసారు.స్మిత్ 11, గ్లెన్ మాక్స్ వెల్ 23లను భువీ పెవిలియన్‌కు పంపిం చాడు. కానీ మరో ఎండ్‌లో ఫించ్ చెలరేగి ఆడాడు. 56 బంతుల్లో 74 పరుగులుచేసిన ఆసీస్ కెప్టెన్‌జట్టు విజయతీరాలకు చేర్చేలా కనిపించాడు. కానీ ఇక్కడే మ్యాచ్ అనూహ్యంగా మలుపు తిరిగింది. 19వ ఓవర్ తొలిబంతికే హార్షల్‌పటేల్ స్లోడెలివరీతో ఫించ్‌ను బౌల్డ్‌చేసాడు. తర్వాత బంతికి టిమ్‌డేవిడ్‌ను కోహ్లీ అద్భుతమైన త్రోవిసిరి రనౌట్ చేసాడు. చివరి ఓవర్‌లో ఆసీస్‌విజయానికి 11 పరుగులు అవసరం అయితే ప్రాక్టీస్‌మ్యాచ్ వెసులుబాటును ఉపయోగించుకున్న రోహిత్‌శర్మ అప్పటివరకూ బౌలింగ్‌చేయని షమీచేతికి బంతిని ఇచ్చాడు.

తొలి రెండు బంతుల్లో నాలుగుపరుగులు చేసిన కమిన్స్ మూడోబంతికి సిక్స్‌బాదే ప్రయత్నం చేసాడు. బౌండరీలైన్‌దగ్గరున్న కోహ్లీ ఒంటిచేత్తో అద్భుతంగా క్యాచ్‌అందుకోవడంతో కమిన్స్ పెవిలియన్‌చేరాడు. మరుసటిబంతికి అగర్‌ను షమీ రనౌట్ చేసాడు. తర్వాత వరుసబంతుల్లో ఇంగ్లిస్, రిచర్డ్‌సన్‌ను షమీ ఔట్‌చేయడంతో భారత్ ఆరు పరుగులతేడాతో విజయంసాధించింది.

చివరి నాలుగుబంతుల్లో ఆసీస్‌నాలుగువికెట్లు నష్టపోయింది.




## కోహ్లీ అద్భుత ఫీల్డింగ్‌తో రోహిత్‌సేన విక్టరీ

### చివరి ఓవర్‌లోనే నలుగురు ఆసీస్ బ్యాటర్లు ఔట్

**బ్రిస్బేన్, అక్టోబరు 17:** తొలిప్రాక్టీస్‌మ్యాచ్‌లో అద్భుత విజయానికి కోహ్లీ పట్టిన సూపర్ క్యాచ్ కీలకం అయింది. ఆరువికెట్లు చేతిలో ఉండటంతో విజయంపై ధీమాతో ఉన్న ఆసీస్‌జట్టుకు భారత బౌలర్లు చుక్కలుచూపించారు. కోహ్లీ ఫీల్డింగ్‌మెరుపులకు హర్షల్, షమీ క్రమశిక్షణతో బౌలింగ్‌చేయడంతో భారత్‌కు విజయం చేకూరింది. 19వ ఓవర్‌తొలిబంతిని తక్కువ స్పీడ్‌తో వేసిన హర్షల్‌పటేల్ ఆరోన్ ఫించ్‌ను బౌల్డ్‌చేసాడు. మరుసటి బంతికే డేంజరస్ క్రికెటర్ టిమ్‌డేవిడ్‌ను కోహ్లీ అద్భుత త్రోవిసిరి రనౌట్‌చేసాడు. చివరి ఓవర్‌లో బౌలర్‌గా వచ్చిన మహ్మద్‌షమీ డెత్‌ఓవర్‌లో ఆతడికి పరీక్షపెట్టాడు. చివరి ఓవర్ తొలిరెండు బంతులకు రెండు రెళ్లు కొట్టిన కమిన్స్ మూడోబంతిని సిక్స్‌బాదే యత్నంచేసాడు. కాని బౌండరీ దగ్గరే ఉన్న కోహ్లీ గాల్లోకి ఎగిరి ఒంటిచేత్తో బంతిని అద్భుతంగా ఒడిసిపట్టుకున్నాడు. దీనితో కమిన్స్ పెవిలియన్‌కు చేరాడు. తర్వాత బంతికి లేనిపరుగుకుయత్నించిన అగర్‌ను షమీ రనౌట్‌చేసాడు. చివరి రెండుబంతుల్లో ఇంగ్లిస్, రిచర్డ్‌సన్‌ను బౌల్డ్‌చేసినషమీ టీమిండియాను గెలిపించాడు. ఈ మ్యాచ్‌లో చివరి ఓవర్‌లో ఆసీస్ నాలుగు వికెట్లు నష్టపోయింది. బ్యాటింగ్‌లోనిరాశపరిచిన కోహ్లీ అద్భుత ఫీల్డింగ్‌తో జట్టు విజయంలో కీలకపాత్రపోషించాడు.

## స్కాట్‌లాండ్‌చేతిలో విండీస్ అనూహ్య ఓటమి

### 118 పరుగులకే ఆలౌట్ అయిన విండీస్




**హోబర్ట్:** టి20 ప్రపంచకప్ టోర్నీలో తొలిరోజు తొలిమ్యాచ్‌కేపరిమితం కాలేదు. రెండోరోజుజరిగిన మ్యాచ్‌లలో స్కాట్లాండ్ జట్టు బలమైన వెస్టిండీస్‌జట్టును ఓడిం చింది. బ్యాటింగ్, బౌలింగ్‌ల్లో అంచనాలకు అందని విధంగా రాణించింది. రెండుసార్లు టి20 ప్రపంచకప్‌ను ముద్దాడిన కరేబియన్ వీరులను ముప్పుతిప్పలుపెట్టింది. 20 ఓవర్లను కూడా విండీస్ ఆడలేకపోయింది. ఊహాకందని ఓటమితో ఆజట్టు ప్రస్థానం ప్రమాదంలో పడింది. తొలిత బ్యాటింగ్ చేసిన స్కాట్లాండ్ 160పరుగులుచేసింది. ఓపెనర్ జార్జ్ మున్సే 66 పరుగులతో కదం తొక్కాడు. జట్టును ముందుండి నడిపించాడు. 53 బంతుల్లో తొమ్మిదిఫోర్లతో 66 పరుగులుచేసాడు. మైఖేల్‌జోన్స్ 20 మ్యాథ్యూక్రాస్ మూడు, కెప్టెన్ రిచీ బెర్రింగ్టన్ 16, కాలమ్‌మెక్‌లియోడ్ 23, మైఖెల్ లీస్క్ నాలుగు,క్రిస్‌గ్రీవ్స్ 16 పరుగులుచేసారు. విండీస్‌బౌలర్లు అల్జారీ జోసెఫ్, జేసన్ హోల్డర్ రెండేసి చొప్పున వికెట్లు తీసారు. ఓడియన్‌స్మిత్ ఒక వికెట్ తీసుకున్నాడు. ఒకమోస్తరు లక్ష్యం ఛేదించడంలోనే విండీస్ తడబడింది. వందపరుగులు దాటించడానికే నానా అవస్థలుపడ్డారు. 18.3 ఓవర్లలో 118 పరుగులకు ఆలౌట్ అయ్యారు. ఆరంభంనుంచే వికెట్లనునష్టపోతూవచ్చింది. జట్టుస్కోరు 20 పరుగులవద్ద తొలివికెట్ కోల్పోయింది. ఓపెనర్లు కైలే మేయర్స్ 20, ఎవిన్ లెవిస్ 14, బ్రాండన్‌కింగ్17, కెప్టెన్ నికోలస్‌పూరన్‌ఐదు, షమాచాబ్రూక్స్ నాలుగు, రౌమన్ పావెల్ ఐదు, అకీల్‌హోస్సేన్ ఒకటి అల్జారీ జోసెఫ్ పరుగులులేకుండానే వెనుదిరిగారు. ఆల్‌రౌండర్‌జేసన్ హోల్డర్ ఒక్కటే స్కాట్లాండ్‌బౌలింగ్‌ను ధీటుగా ఎదుర్కొన్నాడు. స్కాట్లాండ్ బౌలర్లలో మార్క్‌వాట్ మూడు వికెట్లతో చెలరేగాడు. బ్రాండన్‌కింగ్, అల్జారీ జోసెఫ్, ఓడియన్ స్మిత్ వికెట్లను తీసుకున్నాడు. బ్రాడ్ వీల్, మైఖేల్ లీక్స్ రెండుచొప్పున జోష్ డవే, సఫ్యాన్ షరీఫ్ ఒక్కోవికెట్‌ను పడేసాడు.

## లిటిల్‌మాస్టర్‌తో పాక్ కెప్టెన్ ముచ్చట్లు!



**బ్రిస్బేన్:** ఆస్ట్రేలియాలో జరిగే టి20 ప్రపంచకప్‌టోర్నీలో టీమిండియాతోపోరుకు ముందు పాకిస్థాన్ కెప్టెన్ భాబర్ ఆజామ్ భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్‌ను కలిసాడు. లిటిల్ మాస్టర్ పాక్‌సారథితో ఆత్మీయంగా ముచ్చటించాడు. ఆతడి క్యాప్‌పై తన ఆటోగ్రాఫ్ ఇచ్చి ఖుషీచేసాడు. ఈ విడియోను పాకిస్తాన్ క్రికెట్‌బోర్డు విడుదల చేసింది. గవాస్కర్‌ను కలిసిన బాబర్ ఆజం కొంతసేపు ముచ్చటించాడు. నీ పుట్టినరోజు ఎప్పుడు, ఈరోజా లేదంటే నిన్ననే అయిపోయిందా అని అడిగితే బాబర్ నిన్న అక్టోబరు 15నే అయిపోయిందని జవాబిచ్చాడు. తర్వాత టీమిండియా దిగ్గజం నీ షాట్ సెక్షన్ బాగుందంటే ఇక ఏసమస్యా ఉండదు అంటూ ఆటలోని మెళకువలగురించి సలహాలిచ్చాడు. ప్రస్తుతం వీరిద్దరిఫోటోలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. పాక్‌తో మ్యాచ్‌కుముందు సునీల్ గవాస్కర్ ఇలా బాబర్‌ను కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. వార్మప్‌మ్యాచ్‌లో ఇంగ్లండ్‌చేతిలో పాకిస్తాన్ ఆరువికెట్ల తేడాతో ఓటమి పాలయింది. ఐసిసి ఈవెంట్‌లో పాక్ ఈనెల 23న భారత్‌తో ఆరంభ మ్యాచ్ ఆడనున్నది.

## ఐర్లాండ్‌పై జింబాబ్వే గెలుపు

### 31పరుగుల తేడాతో ఐర్లాండ్ ఓటమి



**బ్రిస్బేన్:** ఆస్ట్రేలియాలో జరుగుతున్న టి20 ప్రపంచకప్‌లో గ్రూప్‌మ్యాచ్‌ల్లో ఐర్లాండ్‌జట్టుపై జింబాబ్వే 31పరుగులతేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన జింబాబ్వే 20 ఓవర్లలో ఏడు వికెట్లు నష్టపోయి 174 పరుగులు చేసింది. జింబాబ్వే ఆటగాళ్లలో రజా 48 బంతుల్లో ఐదు సిక్స్‌లు ఐదు ఫోర్లతో 82 పరుగులుచేసాడు. మిగిలిన ఆటగాళ్లు తక్కువ స్కోర్లకే ఔట్ అయ్యాడు. ఐర్లాండ్ బౌలర్లలో జాషువా లిటిల్ మూడు వికెట్లు తీస్తే మార్క్ ఆదిర్, సిమి సింగ్ రెండేసి వికెట్లు తీసారు. 175 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఐర్లాండ్ 20 ఓవర్లకు తొమ్మిది వికెట్లు కోల్పోయి 143 పరుగులుచేసింది. ఐర్లాండ్ ఆటగాళ్లలో కర్టిస్ కాంఫర్ 27 పరుగులతో టాప్‌స్కోరర్‌గా నిలిచాడు.జింఆబ్వే బౌలర్లలో ముజారబానీ మూడు వికెట్లుతీసాడు. టెండై చతర, రిచర్డ్ నగరవ రెండేసి వికెట్లు తీయగా సికిందర్‌రజా, సీన్ విలియమ్స్ ఒక్కో వికెట్‌తీసారు. ప్రంచకప్‌టోర్నీ గ్రూప్ స్టేజి మ్యాచ్‌ల్లో మొత్తంఎనిమిది జట్లు ఉన్నాయి. వాటిలో టాప్‌లో ఉన్న నాలుగు సూపర్12 దశకు అర్హత సాధిస్తాయి. గ్రూప్‌స్టేజిలో శ్రీలంక, వెస్టిండీస్ ఫేవరేట్లుగా ఉన్నాయి. పాయింట్లపరంగాచూస్తేగ్రూప్ ఎలో నమీబియా, నెదర్లాండ్స్ జట్లు అగ్రస్థానంలో ఉంటే గ్రూప్‌బిలో జింబాబ్వే, స్కాట్లాండ్‌లు అగ్రస్థానంలో ఉన్నాయి.

# వాణిజ్యం

## తొలిరోజే బజాజ్ ఎలక్ట్రానిక్స్ ఐపిఒ భేష్

**ముంబై, అక్టోబరు 17:** బజాజ్ ఎలక్ట్రానిక్స్ పేరిట ఎలక్ట్రానిక్స్ గృహోపకరణాల విక్రయశాలలను నిర్వహిస్తున్న ఎలక్ట్రానిక్స్ మార్ట్ ఇండియా లిమిటెడ్ షేర్లు సోమవారం తొలిసారి స్టాక్ ఎక్చేంజీల్లో నమోదయ్యాయి. ఇష్యూ ధర 51శాతం ప్రీమియంతో లిస్టయ్యాయి. కంపెనీ ఐపిఒలో షేర్స్ ఎలాటైన ఇన్వెస్టర్లు లిస్టింగ్‌తోనే ఒక్కో షేరుకు రూ.30 లాభాన్ని పొందారు. అదే సమయంలో స్టాక్ ఎన్ఎస్ఇలో 52శాతం కంటే ఎక్కువ ప్రీమియంతో లిస్ట్‌కానుంది. ఈ ఐపిఒ ద్వారా ఎలక్ట్రానిక్స్ మార్ట్ ఇండియా లిమిటెడ్ కంపెనీ రూ.500 కోట్లను పబ్లిక్ నుంచి సమీకరిస్తోంది. కంపెనీ షేరు ధర రూ.56-59గా నిర్ణయించింది. ఒక్క లాట్‌లో 254 షేర్లను కంపెనీ అందిస్తోంది. ఎవరైనా ఇన్వెస్టర్ గరిష్టంగా 13 లాట్‌లకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఐపిఒలో 50 శాతం వాటా సంస్థాగత పెట్టుబడిదారులకు రిజర్వ్ చేయబడింది. రిటైల్ ఇన్వెస్టర్లకు 35శాతం, మిగిలిన 15శాతాన్ని నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు కేటాయించబడింది. కంపెనీ ప్రస్తుత ఐపిఒ ద్వారా సమీకరించిన మొత్తాన్ని కేపిటల్ ఎక్స్పెండిచర్, వర్కింగ్ కేపిటల్ అవసరాలు, రుణాల చెల్లింపు కోసం ఉపయోగిస్తుంది.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 17:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు కాసేపటికే లాభాల్లోకి మళ్లాయి. బ్యాంకింగ్, మెటల్, రియాల్టీ రంగాల్లో కొనుగోళ్ల మద్దతు లభించింది. మరోవైపు అమెరికా ఫ్యూచర్ మార్కెట్లు పుంజుకోవడం, ఐరోపా మార్కెట్ల సానుకూల ప్రారంభం ఈక్విటీ మార్కెట్లకు కలిసొచ్చింది. ఉదయం సెన్సెక్స్ 57,752.50 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమై, చివరికి 491 పాయింట్లు లాభపడి 58,410.98 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 128.10 పాయింట్లు పెరిగి 17,311.80 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.24 వద్ద స్థిరపడింది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, యాక్సిస్ బ్యాంకు, ఎన్‌టిపిసి, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసిఐసిఐ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకు, మారుతి సుజుకి, అల్ట్రాటెక్ సిమెంట్స్, బజాజ్‌ఫైనాన్స్ వంటి షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. ఎల్‌అండ్‌టి, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టాటా స్టీల్, విప్రో, నెస్లే ఇండియా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. బిపిసిఎల్, హెచ్‌పిసిఎల్ షేర్లు ఇంట్రాడేలో యేడాది కనిష్టానికి చేరాయి. సెప్టెంబర్ త్రైమాసికంలో ఈ కంపెనీ భారీ నష్టాల్ని ప్రకటించే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో షేరు దిగజారింది. చివరకు బిపిసిఎల్ 0.15 శాతం క్షీణించి 297.40 రూపాయల వద్ద నిలవగా, హెచ్‌పిసిఎల్ 1.29శాతం నష్టపోయి 202.30 రూపాయల వద్ద నిలిచింది.



## టెస్లాకు ఓలా ఝలక్

**వాషింగ్టన్, అక్టోబరు 17:** ఓలా అధినేత భవిష్ అగర్వాల్ టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌కు మరోసారి ఝలక్ ఇచ్చారు. టెస్లాకు ధీటుగా తక్కువ ధరకే ఖరీదైన కార్లను పోలి ఉండేలా ఎలక్ట్రిక్ కార్లను మార్కెట్లో విడుదల చేయనున్నట్లు స్పష్టం చేశారు. భారత్‌కు చెందిన ఓలా ఎలక్ట్రిక్, అమెరికాకు చెందిన టెస్లాకు గట్టిపోటీ ఇస్తుంది. బిలియనీర్లు వినియోగించే పాష్ కార్లతో పోలి ఉండేలా ఓలా ఈవీ వెహికల్‌ను తక్కువ, సరసమైన ధరకు అందిస్తున్నట్లు తెలిపారు. చీపెస్ట్ టెస్లా కారు ధర 50 వేల డాలర్లు. అంత భారీ మొత్తంలో వెచ్చించి ఆ కారును కొనలేం. అందుకు ఈవీ మార్కెట్లో సరికొత్త రెవెల్యూషన్‌తో టెస్లా కార్ల ధరల్ని 1000 డాలర్ల నుంచి 50 వేల డాలర్ల మధ్య ధరలతో వివిధ వేరియంట్ల కార్లను మార్కెట్‌కు పరిచయం చేయనున్నట్లు బ్లూంబెర్గ్ ఇంటర్వ్యూలో భవిష్ అగర్వాల్ పేర్కొన్నారు.



## ఎల్‌అండ్‌టి ఇన్ఫో నికర లాభం రూ.680 కోట్లు

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ఐటి సేవల మధ్యస్థాయి కంపెనీ ఎల్‌అండ్‌టి ఇన్ఫోటెక్ పటిష్ట ఫలితాలు సాధించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జులై-సెప్టెంబర్‌లో నికర లాభం 23శాతం పెరిగి 680 కోట్ల రూపాయలకు చేరింది. గతేడాది ఇదే కాలంలో 552 కోట్ల రూపాయలు మాత్రమే సాధించింది. మొత్తం ఆదాయం మరింత అధికంగా 28శాతానికిపైగా పెరిగి 4,837 కోట్ల రూపాయలకు చేరింది. గత రెండవ త్రైమాసికంలో 3,767 కోట్ల రూపాయలు టర్నోవర్ నమోదైంది. క్లౌడ్, అనలిటిక్స్ విభాగంలో పటిష్ట వృద్ధి బాటన సాగుతున్నట్లు కంపెనీ సేల్స్ ప్రెసిడెంట్ అన్నారు. గ్రూప్‌లోని సాఫ్ట్‌వేర్ సేవల మరో కంపెనీ మైండ్‌ట్రీని విలీనం చేసుకునే ప్లాన్‌లో ఉన్నారు. ఇందులో గత నెల 10న వాటాదారులు, అన్‌సెక్యూర్డ్ రుణదాతలు అనుమతించినట్లు ప్రస్తావించారు. పూర్తి షేర్ల జారీ ద్వారా ఈ లావాదేవీ జరగనున్న విషయం విదితమే.




## ప్రత్యర్థి సంస్థలతో జియో కీలక ఒప్పందం

**ముంబై, అక్టోబరు 17:** దేశంలో అత్యంత వేగవంతమైన 5జి సేవల విషయంలో శరవేగంగా అడుగులు వేస్తున్న టెలికం సంస్థ రిలయన్స్ జియో తాజాగా నోకియాతో కీలకమైన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. దీంతోపాటు ఎరిక్‌సన్ కంపెనీతో కూడా మరో ముఖ్యమైన డీల్ కుదుర్చుకుంది. ఈ కంపెనీల ద్వారా 5జి రేడియో యాక్సెస్ నెట్‌వర్క్ పరికరాలను కొనుగోలు చేయనుంది. ఈ మేరకు టెలికం పరికరాల తయారీ సంస్థ నోకియా సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఇందుకోసం ముఖ్యంగా నోకియాతో మల్టీ-ఇయర్ డీల్



చేసుకుంది. నోకియా, జియో కలిసి పని చేయడం ఇదే తొలిసారి. అంతేకాకుండా బహుళ-సంవత్సరాల ఒప్పందం కాబట్టి భారతీయ మార్కెట్లో నోకియాకు ఇది భారీ విజయమని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. అలాగే తద్వారా సాధారణ వినియోగదారులకు కూడా 5జి స్టాండ్‌లోన్ నెట్‌వర్క్‌ను అందించే దేశీయ తొలి టెల్కోగా జియో అవతరించనుంది. నోకియా డీల్‌పై రిలయన్స్ జియో చైర్మన్ ఆకాష్ అంబానీ సంతోషం వ్యక్తం చేశారు. నోకియాతో తమ భాగస్వామ్యం ప్రపంచవ్యాప్తంగా అత్యంత అధునాతన 5జి నెట్‌వర్క్‌ని అందించే సంస్థగా తాము నిలవనున్నట్లు చెప్పారు. నోకియా ప్రెసిడెంట్, సిఇఒ పెక్కా లండ్‌మార్క్ మాట్లాడుతూ ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌తో లక్షలాది మంది ప్రీమియం 5జి సేవలు ఆస్వాదించనున్నారని తెలిపారు.

## ఆర్‌బిఐకి సుప్రీం కోర్టు నోటీసులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా, దర్యాప్తు సంస్థ సిబిఐకి సోమవారం నోటీసులు జారీచేసింది. బ్యాంకు రుణాల మోసం కేసుల్లో ఆర్‌బిఐ నామినీ డైరెక్టర్, ఇతర సిబ్బంది పాత్రపై సిబిఐ విచారణ జరిపించాలని కోరుతూ బిజెపి నేత సుబ్రమణ్య స్వామి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు తాజాగా నోటీసులు ఇచ్చింది. వివిధ బ్యాంకింగ్ స్కామ్‌లలో ఆర్‌బిఐ అధికారుల పాత్రపై విచారణ జరపాలని కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటీషన్‌ను సుప్రీం విచారణకు స్వీకరించింది. జస్టిస్ బిఆర్ గవాయి, వివి నాగరత్నలతో కూడిన ధర్మాసనం బిజెపి నేత పిటిషన్‌పై సమాధానం ఇవ్వాలని ఆర్‌బిఐని కోరింది. కాగా కింగ్ ఫిషర్, బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర, ఎస్ బ్యాంకు లాంటి వివిధ కుంభకోణాల్లో ఆర్‌బిఐ అధికారుల ప్రమేయంపై విచారణ జరగలేదని స్వామి ఆరోపించారు. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా యాక్ట్, బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా చట్టంతో సహా, పలు చట్టాలను ప్రత్యక్షంగా ఉల్లంఘిస్తూ ఆర్‌బిఐ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని విమర్శించారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.